# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

శుక్రవారం, డిసెంబరు 18, 2015

**FRIDAY, THE 18th DECEMBER, 2015**

14వ శాసన సభ 6 వ సమావేశం, వాల్యూం– 10 నంబరు–2

**14TH L.A. VI – SESSION, VOL**-10 **No.2**

శక సంవత్సరం–1937, మార్గశిర –7

**7- Margasira, 1937 – S.E.**

**శాసన సభ సచివాలయం**

**పబ్లిక్ గార్డెన్స్**

**హైదరాబాదు– 500 004.**

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS, NAMPALLY**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | డా. కోడెల శివప్రసాదరావు |
| ఉప సభాపతి | : | శ్రీ మండలి బుద్ధప్రసాద్ |
| కార్యదర్శి(ఇంచార్జ్) | : | శ్రీ కె.సత్యనారాయణ రావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎం. విజయరాజు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి.వి.సుబ్బారెడ్డి<br>శ్రీ కె.రాజకుమార్<br>శ్రీమతి ఆర్.వనితారాణి<br>శ్రీ పి.నరసింహ<br>శ్రీ బి.కమలాకర్<br>శ్రీమతి డా.వై.కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె.వెంకటేశ్వరరావు<br>శ్రీ డి.జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి.ప్రభాకర్‌రావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ శ్రీనివాస్ అల్లాడి |

---

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

**(14వ శాసన సభ)**
**(ఆరవ సమావేశము ః రెండవ రోజు )**

**శుక్రవారం, డిసెంబరు 18, 2015**
**సభ ఉ.గం.09.00.లకు ప్రారంభమైనది**
**(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)**

--------------

## విషయ సూచిక


| | | | పుట సంఖ్య |
|---|---|---|---|
| 1. | సభ సమావేశం (ఉ.గం.9.00.) | ..... | 5 |
| 2. | వాయిదా తీర్మానం తిరస్కృతి<br>(మహిళలపై జరుగుచున్న అఘాయిత్యాలపై అభియోగం) | ..... | 5 |
| 3. | సభా కార్యక్రమం | ..... | 5-20 |
| 4. | సభ ముందు ఉంచిన పత్రములు | ..... | 20-21 |
| 5. | సంతాప తీర్మానం | ..... | 21 |
| 6. | డా.బి.ఆర్.అంబేడ్కర్ గారిపై చర్చ<br>(125వ జన్మదినం సందర్భంగా) | ..... | 21-34 |
| 7. | ప్రతిపక్ష సభ్యుల సస్పెన్షన్ | .... | 34-39 |
| 8. | సభా కార్యక్రమం | ..... | 39-40 |
| 9. | అంబేడ్కర్ గారిపై చర్చ కొనసాగింపు | ..... | 41-105 |
| 10. | కాల్‌మనీపై ముఖ్యమంత్రిగారిచే ప్రకటన | ..... | 105 |
| 11. | సభా కార్యక్రమం మరియు కాల్‌మనీపై చర్చ | ..... | 105-200 |
| 12. | సభా వాయిదా (రాత్రి గం.7.17ని.లకు) | ..... | 200 |

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ**

**హైదరాబాద్**

**14వ శాసనసభ, 6వ సమావేశం**

**శుక్రవారం 18వ తేది, డిసెంబరు 2015**

*** 

**(సభ ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

***

**వాయిదా తీర్మానం**

**మిస్టర్ స్పీకర్ః విజయవాడలో రుణాల పేరిట మహిళలపై జరుగుచున్న అఘాయిత్యాలపై వచ్చిన అభియోగం గురించి శ్రీమతి ఆర్.కె.రోజా మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైనది.**

(ఆ సమయంలో ప్రధాన ప్రతిపక్షానికి చెందిన వైఎస్సార్ సీపీ సభ్యులు వారి వారి స్థానాలలో నిలబడి ఈ అంశం ముఖ్యమైందని, వాయిదా తీర్మానాన్ని ఆమోదించాలని, దానిపై చర్చ జరగాలంటూ గౌరవ సభాపతిని కోరసాగారు)

ఇందులో మీరు (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) చెప్పిన crux మొత్తం నిన్న చెప్పాం. నిన్న కూడా ఇదే అంశంపై మీరు వాయిదా తీర్మానం ఇచ్చారు. దీనిపై కూలంకషంగా చర్చిద్దామని ప్రభుత్వం ఈరోజు ప్రకటన చేస్తుంది. ఇదే అంశం మీరు నిబంధన 344 కింద ఇచ్చారు. వీటిపై ఈరోజు ఎంతసేపు చర్చిద్దామన్నా అభ్యంతరం లేదు. నిన్న కూడా క్వశ్చన్ అవర్ వేస్ట్ అయ్యింది. ఈరోజు సమయం వృథా కాకుండా క్వశ్చన్ అవర్ పూర్తి చేసుకుంటే వాటిపై చాలా మందికి, చాలా విషయాలపై మాట్లాడే అవకాశం వస్తుంది. ఈ Adjournment Motion చర్చ పేరిట సమయాన్ని తీసుకోవడం సరికాదు. Please co-operate with us. Let us go into the Question Hour.

(ఈ సందర్భంలో వారి వారి స్థానాలలో నిలబడి ఉన్న వైఎస్సార్ సీపీ సభ్యులు తమ నాయకుడు మాట్లాడడానికి అవకాశం కల్పించాలని గౌరవ సభాపతిని కోరసాగారు)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల) : అధ్యక్షా, నాకు నిజంగా అర్థం కావడం లేదు. ఎంతోపెద్ద టాపిక్ ఇది అధ్యక్షా.

(ఈ సమయంలో ప్రతిపక్ష నాయకుడు న్యూస్ పేపర్ ప్రతులను సభలో ప్రదర్శించసాగారు. "ఒకే ఇంట్లో ఉన్నా... నాకు తెలియదు – చంద్రబాబుకు వీర విధేయుడిలా కాళ్లు మొక్కుతున్న ఈయన టీడిపి ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న, ఇతని సోదరుడు కాల్ మనీ, సెక్స్‌రాకెట్‌లో మరో కీలక నిందితుడు. ఇద్దరూ ఒకే ఇంట్లో ఉంటున్నా... సోదరుడు నడుపుతున్న సెక్స్ రాకెట్‌తో తనకు ఎలాంటి సంబంధం లేదని బుద్ధా పేర్కొనడం రాష్ట్ర ప్రజలను విస్మయానికి గురిచేస్తోంది",

"ఆత్మీయ హస్తం . . . . కాల్ మని కేసులో నిందితుడైన విద్యుత్ డీఈ సత్యానందంపై చేయివేసి మాట్లాడుతున్న చంద్రబాబు" మరియు "నిఘాతో నిందితుడు .. చంద్రబాబు నాయుడు గారు నిందితుడితో, అదే నిందితుడు డిజీ–ఇంటెలిజెన్స్‌తో. . . ఎమ్మెల్యే నిందితుడితో విదేశాలకు వెళుతాడు, ఎమ్మెల్యే తిరిగివస్తాడు, కాని నిందితుడు అక్కడే ఉండిపోతాడు.")

(అధికారపక్ష సభ్యుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి)

ఎమ్మెల్సీ పదవి ఇస్తారు, ఎమ్మెల్సీ సొంత తమ్ముడు. . .

(మైక్ కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్ : జగన్మోహన్ రెడ్డి గారు, దయచేసి నేను చెప్పేది వినండి.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

ఒకసారి సబ్జెక్ట్‌పై మీరు చూపించే ఫోటోగ్రాఫ్స్ కావచ్చు, మీరు మాట్లాడే మాటలు కావచ్చు, ఆ సబ్జెక్ట్ వచ్చినపుడు కూలంకషంగా మాట్లాడడానికి అవకాశం వస్తుంది. Now, let us go to the question hour. Question No. 1757 Minister for Municipal Administration.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు పోడియం మరియు వెల్‌లోకి వచ్చి ప్లకార్డులు ప్రదర్శించసాగారు. "***లో టీడిపి నాయకుల దందా, వారికి చంద్రబాబు అండ", "***వీరులు బుద్ధావెంకన్న, బోడే ప్రసాద్‌లను వెంటనే అరెస్ట్ చేయాలి", "***లో టీడీపి నాయకుల దందా సూత్రధారులకు చంద్రబాబు అండ")

దయచేసి కూర్చోండి. You are wasting your time and also the time of the House.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

దయచేసి కూర్చోండి. మీరు మాట్లాడే ప్రతి మాట మీరు చూపించుకునే పద్ధతిలో మీరు చూపించుకోవచ్చు. మీరు మాట్లాడానికి తగిన సమయం కేటాయిస్తానని చెప్పాను. ఈరోజే ఇస్తాను.

(అంతరాయం కొనసాగింపు)

నిన్న ఇచ్చిన Adjournment Motion ఈరోజూ ఇచ్చారు, same content. మీరు మాట్లాడానికి సమస్య లేదు because, you are the Leader of the Opposition. But you shall not go into the Subject. సబ్జెక్ట్‌లోకి వెళ్ళే సమయం ఉంటే మీరు కావలసినంత మాట్లాడవచ్చు, ఎంతకావాలంటే అంత మాట్లాడవచ్చు.

SRI KOTAMREDDY SRIDHAR REDDY (NELLORE RURAL) : Sir, whether it is statement or discussion ?

మిస్టర్ స్పీకర్ :స్టేట్‌మెంట్ ఇచ్చినా ఆ తరువాత చర్చ చేయవచ్చు, చర్చించడానికి అవకాశం వస్తుంది. మీకు చర్చించే అవకాశం ఇస్తాను.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

దయచేసి కోడిగుడ్డు మీద ఈకలు పీకొద్దండి.

*** Expunged as ordered by the Chair

(ఈ సందర్భంలో వెల్‌లోనున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి గౌరవ సభాపతితో మాట్లాడుతూ స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత చర్చ వస్తుందా అన్నారు)

స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత చర్చ వస్తుంది. ప్రకటనపై మొదటగా మీరే మాట్లాడవచ్చు. శ్రీకాంత్ రెడ్డి గారు సభా సమయాన్ని వృథా చేసుకుంటున్నారు. దయచేసి కోఆపరేట్ చేయండి.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు "*** సీఎం డౌన్ డౌన్", "బాబు రాజ్యంలో మహిళలు బలి" "*** చంద్రబాబు డౌన్ డౌన్", అని నినాదాలు చేయసాగారు)

ప్రకటనపై మీరు మాట్లాడడానికి పూర్తిగా అవకాశం వస్తుంది మాట్లాడండి.

(అంతరాయం కొనసాగింపు)

మీరు ఎవరెవరు మాట్లాడాలనుకుంటే మాట్లాడొచ్చు. వర్కింగ్ లంచ్ పెడతాం సాయంత్రం దాకా మాట్లాడండి, దయచేసి కూర్చోండి. What more do you want? Let us go to the Question Hour please.

(ఈ సందర్భంలో పోడియంలో మరియు వెల్‌లోనున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు సెక్స్‌రాకెట్‌పై చర్చ జరగాలి, ముందు చర్చ జరిపిన తరువాత స్టేట్‌మెంట్ ఇవ్వాలి, 'కావాలి కావాలి చర్చ కావాలి', 'జరపాలి జరపాలి చర్చ జరపాలి' అని పెద్దఎత్తున నినాదాలు చేయసాగారు)

మీరు ఇలా మొండిపట్టు పడితే సభా సమయం చాలా వృథా అవుతుంది. అచ్చెన్నాయుడు గారూ.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు "*** సీఎం డౌన్ డౌన్", "బాబు రాజ్యంలో మహిళలు బలి" "*** చంద్రబాబు డౌన్ డౌన్" అని మరలా పెద్దఎత్తున నినాదాలు చేయసాగారు.)

మీరిలా మొండిపట్టు పడితే సభా సమయం వృథా అయిపోతుంది.

*** Expunged as ordered by the Chair
*** Expunged as ordered by the Chair

శ్రీ కె. అచ్చెన్నాయుడు (టెక్కలి) ః అధ్యక్షా, ప్రతిపక్ష సభ్యులకు ప్రభుత్వం పక్షాన విజ్ఞప్తి చేస్తున్నాను. నిన్న కూడా సమయమంతా వృథా చేశారు. ప్రభుత్వం ఇంత క్లారిటీగా నిన్ననే గౌరవ ముఖ్యమంత్రిగారు శాసనసభలో ప్రకటించారు. ఈరోజు మళ్లీ మేము కూడా ప్రభుత్వ పక్షాన తెలియజేస్తున్నాము. క్వశ్చన్ అవర్ జరిపించండి. తర్వాత అంబేడ్కర్గారి 125వ జయంతి గురించి కూడా చర్చిద్దాం. దాని తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారు కాల్‌మనీ మీద స్టేట్‌మెంట్ కూడా ఇస్తారు. అవసరమైతే వర్కింగ్ లంచ్ పెట్టుకుని ఎంత రాత్రైనా సరే కాల్‌మనీ మీద కూలంకుషంగా చర్చిద్దాము. ప్రతిపక్షం దగ్గర ఏ ఆధారాలున్నా వాటిని ఇవ్వమని చెప్పి నిన్నటి నుంచి చెబుతున్నప్పటికీ సభా సమయాన్ని కావాలని వృథా చేస్తున్నారు. ప్రతిపక్షానికి అసలు కాల్ మనీ మీద గానీ, ఏ అంశం మీద గానీ, ఈరోజు జగన్మోహన్‌రెడ్డి గారికి, వారి పార్టీకి మాట్లాడే నైతిక హక్కు లేదు. నేను జగన్మోహన్‌రెడ్డికి, వారి పార్టీకి ఒకటే అడుగుతున్నాను.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

ఏ కుంభకోణంలో మీకు సంబంధం లేదో చెప్పండి. అన్ని కుంభకోణాల్లో సంబంధమున్న వ్యక్తులు ఈరోజు మీరు శాసనసభకు వచ్చి ఈ రకంగా మాట్లాడటం మంచి విధానం కాదు. సమయం వృథా చేయడం సమంజసం కాదు.(మైక్ కట్ చేయబడింది)

(ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్. దయచేసి కూర్చోండి.. జగన్మోహన్‌రెడ్డిగారూ మీ సభ్యులను కూర్చోమనండి. నేను విజ్ఞప్తి చేస్తాను. ప్లీజ్ మీరు కూర్చోండి. విజ్ఞప్తి చేస్తాను. Please go back to your seats.. దయచేసి కూర్చోండి.. నేను మాట్లాడతాను. నేను విజ్ఞప్తి చేస్తాను, కూర్చోండి. Please go back to your seats.. దయచేసి కూర్చోండి..

(ప్రతిపక్ష సభ్యులచే నినాదాలు కొనసాగింపు)

ప్లీజ్. నిన్నటి రోజున బీఏసీలో ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన చేస్తానంటే మీ సభ్యులు శ్రీకాంత్‌రెడ్డి గారు సరే అన్నారు. ఈరోజు ప్రకటన చేయడానికి వీల్లేదని అంటున్నారు, ఎట్లా అండీ? పైగా వాళ్లు (అధికారపార్టీ సభ్యులనుద్దేశించి) చెబుతోన్నదేంటంటే వర్కింగ్ లంచ్ పెట్టుకొని ఎంత సమయమైనా చర్చిద్దామని అంటున్నారు. ఇంకేం కావాలి మీకు? నిజంగా ఇవాళ అంబేడ్కర్ గారి జయంతి సందర్భంగా వారి గురించి మాట్లాడటానికి, తర్వాత మీరు

కోరుకున్న Call Money, sex harassments ఉన్నట్లయితే మొత్తం మీరు మాట్లాడటానికి సమయమిస్తాం. మీరు ఎంతమందైనా మాట్లాడండి  నాకు అభ్యంతరం లేదు.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

Please go back to your seats..  ఇవన్నీ కూడా మీరు అంగీకరించకపోతే సభా సమయం వృథా అవుతుంది. Please go back. You are loosing your chance.

(శ్రీ   జి.  శ్రీకాంత్‌రెడ్డి వెల్‌లోనుంచి మాట్లాడుతూ బీఏసీలో ఏం జరిగిందో మీరు చెప్పండి సర్ అని అన్నారు)

బీఏసీలో జరిగిందే  నేను చెప్పాను.  నేను చెప్పినది వాస్తవం కాదని మీరు మాట్లాడతారా?

(శ్రీ  జి. శ్రీకాంత్‌రెడ్డి వెల్‌లోనుంచి మరలా మాట్లాడుతూ నేను కాదనడం లేదు సార్. . . .. అన్నారు)

I told only the facts  నేను నిజమే చెప్పాను మీకు.  నిన్న బీఏసీలో గౌరవ ముఖ్యమంత్రి మరియు సభా నాయకుడు...

(ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

Minister for Legislative Affairs.

శ్రీ యనమల రామకృష్ణుడు (ఆర్థిక మరియు శాసనసభా వ్యవహారాల శాఖా మంత్రి)ః అధ్యక్షా, Government is very committed to go according to the Agenda. అందుచేత ఏదైతే బీఏసీలో అజెండా నిర్ణయించబడిందో ఆ అజెండా ప్రకారంగానే ప్రభుత్వం ముందుకు పోవడానికి సిద్ధంగా ఉంది.  గౌరవ మంత్రి శ్రీ అచ్చెన్నాయుడుగారు చెప్పినట్లుగా ముందు క్వశ్చన్ అవర్, తర్వాత అంబేడ్కర్‌గారి గురించి చర్చ, అటు  తర్వాత కాల్‌మనీ గురించి గౌరవ ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ ఇస్తారు.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్: (పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యులతో) మీరు ఒప్పుకున్నారు గదా! ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ ఇస్తానంటే ఒప్పుకున్నారు గదా!

(ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, Government is very clear to do the business. Business కి అడ్డం వస్తే మాత్రం rules లో as per the Law మీరు చర్యలు తీసుకోవడానికి అధికారం ఉంది. మీకున్న పవర్స్ ప్రకారం కూడా చర్యలు తీసుకోవాలి. రోజూ ఇదే తంతు.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్: ప్లీజ్..

శ్రీ యనమల రామకృష్ణుడు: ఏదోవిధంగా శాసనసభ సమావేశాలు జరగకుండా అడ్డు పడాలనే ఈ దుష్ట సంప్రదాయానికి మీరు అడ్డుకట్ట వేయవలసిన అవసరముంది. అదేవిధంగా లాంగ్‌టైం ఈవిధంగా పోతే ఎలా? 5 రోజులలో ఆల్‌రెడీ ఒకరోజు అయిపోయింది. ఇది రెండవ రోజు. ఈవిధంగా టైం వృథా చేయడమే ప్రధాన విషయంగా ప్రధాన ప్రతిపక్షం పెట్టుకోవడం జరిగింది. ఇదంతా చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లుగా ఉంది. అధ్యక్షా, వీళ్లకి నిజాయితీ గురించి, కాల్‌మనీ గురించి, మంచి విషయాలు గురించి, ఇంకొక విషయం గురించి కానీ మాట్లాడే హక్కే లేదు. అందుచేత మాట్లాడాలి అని అనుకున్నప్పుడు డిస్కషన్‌లో మీరు మాట్లాడండి. ఏమీ అభ్యంతరం లేదు. కానీ ఈ విధంగా స్టాల్ చేస్తే మాత్రం Government cannot spare anyone.

9.10am

(నినాదాల కొనసాగింపు)

(ప్రతిపక్ష సభ్యులు "బాబు రాజ్యంలో మహిళలు బలి" అంటూ నినాదాలు చేయసాగారు)

మిస్టర్ స్పీకర్: ప్లీజ్, ప్రతిపక్ష సభ్యులకు నేను అప్పీల్ చేస్తున్నాను. జగన్మోహన్ రెడ్డి గారూ దయచేసి మీ సభ్యులను కూర్చోమనండి. సభను నడవనియ్యండి. మీరు కోరుకున్న అంశాలు రెండు. ఒకటి అంబేద్కర్ జన్మదినంపై మాట్లాడటం, రెండు కాల్‌మనీపై మాట్లాడటం.

(కాల్‌మనీ గురించే కాదు సార్, సెక్స్‌రాకెట్‌పై  కూడా  అని మైకు లేకుండా శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మరియు కొంతమంది ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

నేను చెప్పేది వినండి. నిన్న అంబేడ్కర్ జయంతిపైన చర్చ  అర్ధాంతరంగా ఆగిపోయింది. దానిని పూర్తి చేసిన తరువాత కాల్‌మనీపైన, సెక్స్ harassment పైన ఎంతసేపు మాట్లాడదామన్నా, సాయంత్రం వరకూ కూడా వర్కింగ్ లంచ్ పెట్టి మాట్లాడడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. మీరు ఎంతమంది అయినా మాట్లాడవచ్చు, ఏమైనా మాట్లాడవచ్చు.

('సి.ఎం.డౌన్ డౌన్'అని ప్రతిపక్షసభ్యుల  నినాదాలచే అంతరాయం, చర్చ పెట్టండి సార్ అని మైకు లేకుండా శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డి అన్నారు)

నిన్న చర్చ అర్ధాంతరంగా ముగిసింది కాబట్టి దానిని కంటిన్యూ చెయ్యవలసిన బాధ్యత ఉంది. ఎప్పుడు  కూడా ఒక అంశం తీసుకునే ముందు అంతకుముందు అంశం పూర్తి కావాలి.

(నినాదాల కొనసాగింపు)

(ప్రతిపక్ష నాయకునిగా తనకు  మైకు ఇవ్వమని జగన్మోహన్ రెడ్డి కోరారు.)

మీకు మైకు ఇవ్వడానికి నాకు అభ్యంతరం లేదు. తిరస్కరించబడిన సబ్జెక్ట్‌పై మాట్లాడటం కరెక్ట్ కాదు.  అది కాకుండా మీరు  ఏదైనా మాట్లాడాలంటే మాట్లాడండి.

('***సి.ఎం.డౌన్ డౌన్','సెక్స్ రాకెట్‌పై చర్చ జరగాలి' అని ప్రతిపక్ష సభ్యులచే నినాదాల కొనసాగింపు)

(తమ నాయకునికి మైకు ఇవ్వాల్సిందిగా ప్రతిపక్షసభ్యులు కోరారు)

I will give  chance to the Leader of the Opposition. దయచేసి కూర్చోండి. సబ్జెక్ట్‌లోకి పోకుండా మాట్లాడమనండి.

(నినాదాల కొనసాగింపు)

*** Expunged as ordered by the Chair

తిరస్కరించబడిన సబ్జెక్ట్‌పై మాట్లాడడానికి లేదు. అది కాకుండా ఏ అంశంమో చెప్పమనండి.

('సెక్స్ రాకెట్‌పై చర్చ జరగాలి' అని ప్రతిపక్ష సభ్యులచే నినాదాల కొనసాగింపు)

Please go back to your seats. జగన్మోహన్‌రెడ్డిగారూ తిరస్కరించబడిన సబ్జెక్ట్‌లోకి పోకుండా మీరు ఏదైనా చెప్పాలంటే మాట్లాడవచ్చు.

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

దయచేసి కూర్చోండి. (ప్రతిపక్షనాయకుడిని ఉద్దేశించి) తిరస్కరించబడిన సబ్జెక్ట్‌లోకి పోకుండా మీరు ఏదైనా చెప్పదలుచుకుంటే చెప్పండి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, ఇక్కడ ఒక విషయం మాకు క్లారిటీగా క్లియర్‌గా ఉండాలి. స్టేట్‌మెంట్ అనేది చంద్రబాబునాయుడు గారు ఇస్తే, దాని తరువాత మీరు ఏమి చేస్తారంటే స్టేట్‌మెంట్ అంటే మీకు తెలియదా క్లారిఫికేషన్స్‌కే మీకు పర్మిషన్ ఇస్తున్నాం. స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత క్లారిఫికేషన్ మాత్రమే ఇవ్వాలి కాబట్టి చంద్రబాబునాయుడు గారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌కు మాత్రమే confine అయ్యి, మీరు క్లారిఫికేషన్ మాత్రమే అడగండి అని పది నిమిషాలు ఇచ్చి చర్చ ముగించేస్తారు.

(అధికారపక్ష సభ్యులచే స్వల్ప అంతరాయం)

అలా కాదు అధ్యక్షా, ఈ టాపిక్‌పై ముందు చర్చ జరిపించండి. సుదీర్ఘంగా మావాళ్లు చెప్పేది కూడా పూర్తిగా వినండి. ఆ తరువాత ఆయన ప్రభుత్వం తరఫు నుంచి ఏ స్టేట్‌మెంట్ ఇస్తారో ఆ స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. ఆ తరువాత మేం క్లారిఫికేషన్ అడుగుతాం. అంతేకానీ ఆ కార్యక్రమమే జరగకుండా చంద్రబాబునాయుడుగారు స్టేట్‌మెంట్ ఇచ్చేస్తారట, ఆ తరువాత క్లారిఫికేషన్‌కి మాత్రమే మాకు తావు ఇస్తారట, ఒక పదినిమిషాలలో అవ్వగొడతారట, ఆ సబ్జెక్ట్ కూడా కేవలం ఆయన మాట్లాడిన ఆ స్టేట్‌మెంట్‌పై మాత్రమే మాట్లాడాలట ఏంటి అధ్యక్షా ఇది?

(ప్రతిపక్ష సభ్యులు వాళ్ల స్థానాలలో నిల్చుని అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

మిస్టర్ స్పీకర్ః నేను చెబుతాను దయచేసి కూర్చోండి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, ఎంత దయనీయమైన పరిస్థితి అంటే చివరకు అంబేడ్కర్ గారిని కూడా రాజకీయ అవసరాల కోసం వాడుకుంటున్న అధ్వాన పరిస్థితి బహుశా దేశ చరిత్రలో ఏది ఉండదు.

(అధికార పక్ష సభ్యులు మరియు ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

(ఈసందర్భంలో శాసనసభ వ్యవహారాల శాఖమంత్రి మైకు ఇవ్వవలసిందిగా కోరారు)

శ్రీ యనమల రామకృష్ణుడు ః అధ్యక్షా, ('అంబేడ్కర్ గారికి మీరు ఇచ్చే గౌరవం ఇది' అని ఒక ఫొటోను సభకు చూపిస్తూ) అంబేద్కర్ గారి గురించి కూడా ప్రధాన ప్రతిపక్షం మాట్లాడలేనటువంటి పరిస్థితిలో ఉన్నారు. అంబేడ్కర్ ఒక మహనీయుడు. పార్లమెంట్ కూడా డిస్కస్ చేసింది. పార్లమెంట్‌లో డిస్కస్ చేసిన ఇష్యూయే ఇక్కడ డిస్కస్ చేస్తున్నాము. అదేవిధంగా ఆయన బలహీనవర్గాలకు సంబంధించినటువంటి ప్రధానమైన వ్యక్తి. ఆ వ్యక్తి రాసినటువంటి రాజ్యాంగం గురించి, ఆ రాజ్యాంగంలో ఉన్నటువంటి అంశాల గురించి...ఇవన్నీ కూడా పేదవాళ్ళ గురించి రాశారు. వీళ్లకి పేదవాళ్ళ గురించి చర్చించడం అవసరం లేదు.

(పేదవాళ్ల గురించి చర్చ కావాలని అడుగుతున్నాము అని శ్రీ జ్యోతుల నెహ్రూ మైకు లేకుండా అన్నారు)

రాజ్యాంగం గురించి చర్చించవలసిన అవసరం లేదు. అంబేడ్కర్ గారి గురించి మాట్లాడవలసిన అవసరం లేదు. ప్రతిపక్ష నాయకులు దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఆయన చెప్పిందే వినాలి అనే సంప్రదాయం సరి కాదు.

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

రెండవది, స్టేట్‌మెంట్ గురించి ప్రధాన ప్రతిపక్ష నాయకుడు అడిగారు.

('స్టేట్‌మెంట్ వద్దు చర్చ కావాలి' అని కొందరు ప్రతిపక్షసభ్యులు అన్నారు)

ముఖ్యమంత్రి గారు  అంబేద్కర్ ఇష్యూ అయిపోయిన తరువాత స్టేట్‌మెంట్ ఇస్తారు. స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత మీరు డిస్కస్ చేయండి. రూల్స్ ప్రకారంగా, స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత only clarification ఇస్తారన్న మాట నిజమే. అయినప్పటికీ కూడా, extraordinary situations'లో మనం డిస్కస్ చేసినటువంటి సందర్భాలున్నాయ్.  మీరు స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత డిస్కస్ చేయండి. అంతేగానీ, స్టేట్‌మెంట్ ఇవ్వకుండా, ఏమీ ఇవ్వకుండా, undemocratic'గా ఈ హౌస్‌ను స్టాల్ చేయాలనేటువంటి ఉద్దేశంతో ఉన్నారే తప్ప,  డిస్కస్ చేయాలనేటువంటి ఆలోచన మీకు లేదు.

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : విష్ణుకుమార్ రాజు గారూ.

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు (విశాఖపట్నం ఉత్తరం) : అధ్యక్షా, దీన్ని extraordinary situation క్రింద treat చేసి...

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింపు)

జగన్మోహన్ రెడ్డి గారూ, దయచేసి మీ సభ్యులను నిశ్శబ్దంగా ఉండమనండి సార్. స్పీకర్ గారూ, మీద్వారా జగన్మోహన్ రెడ్డి గారిని కోరుకుంటున్నాను.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులు నిశ్శబ్దంగా ఉన్నారు)

ఇది extraordinary issue కాబట్టి, government statement ఇచ్చిన తరువాత,

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

నేను చెప్పేది వినండి...,

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులు శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు గారి మాటలకు అభ్యంతరం తెలుపసాగారు)

అరే..., నేను చెప్పేది వినండి, మీరు ఆయనతో మాట్లాడండి..

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులు శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు గారి మాటలకు అభ్యంతరం కొనసాగింపు)

ఒక్కసారి నేను చెప్పేది వినండి. అధ్యక్షా, స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత ఎంత సమయం మీరు కేటాయిస్తారో చెప్పండి. మధ్యాహ్నం కూడా కావాలంటే extraordinary case క్రింద treat చేసి, మధ్యాహ్నం కూడా, ఆ స్టేట్‌మెంట్‌తో లిమిట్ అవ్వకుండా, కంప్లీట్‌గా అన్ని అంశాలు కూడా ప్రతిపక్షం ఏవిధంగా మాట్లాడాలనుకుంటే ఆ విధంగా మాట్లాడడానికి అనుమతిస్తున్నామని మీరు ఒక్కసారి దయచేసి చెప్తే, తప్పనిసరిగా ఈ issue sort out అవుతుంది.

('సెక్స్ రాకెట్‌పై చర్చ జరగాలి' అని ప్రతిపక్ష సభ్యులచే నినాదాల కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్ః జగన్మోహన్ రెడ్డి గారూ, రెండు విషయాలు మీ దృష్టికి తీసుకువస్తాను. ఒకటేమిటంటే, నిన్న Business Advisory Committeeలో సభానాయకుడు categorically' చెప్పిందేమిటంటే, ఈరోజున మీరు 344 ఇచ్చారు. అదే మా ప్రధాన అంశం కూడా కాబట్టి, నేను స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత మీ అందరికీ sufficient time ఇచ్చి, మాట్లాడండి' అని వారన్నారు. అక్కడ బిజేపీ వారున్నారు, టిడిపి వారున్నారు, వైఎస్సార్‌సీ పార్టీవారున్నారు. దానికి ఒప్పుకున్నారు. అది ఒకటి. రెండవది...

(స్టేట్‌మెంట్ కాదు సార్, చర్చ కావాలి అని ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

రెండవది నేను చెప్తాను వినండి. Let me clarify. మీరు అప్పుడు లేరు కాబట్టి మీకు చెప్పాలి. రెండవది ఏమిటంటే అజెండాలోని ఒక అంశంపై ఇన్‌కంప్లీట్‌గా చర్చ జరిగినప్పుడు మరుసటి రోజు ఆ అంశం పూర్తి చేయడానికి ప్రయారిటీ వస్తుంది. మూడవదేమంటే, మీరు స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత, మాకు అవకాశాలు రావు' అంటున్నారు. స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత మీకు కావలసినంత టైమ్ తీసుకోండి. Not only clarifications, working lunch పెట్టుకొని మీరెంతసేపైనా మాట్లాడవచ్చు. What more do you want? I think, now we can go to the question hour.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : మీరు మాట్లాడిన తరువాత మాకు మాట్లాడే అవకాశం కూడా ఇవ్వాలి కదా అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ః తీసుకోండి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, ఎక్కడైనా ప్రధానమైన అంశం ఏదైనా ఉన్నప్పుడు, ఎవరైనా నాకు తెలిసినంతవరకూ చర్చ జరిగిన తరువాతే స్టేట్‌మెంట్ ఇస్తారు గానీ, స్టేట్‌మెంట్ నేను ఇచ్చేసిన తరువాత మీరు చర్చ జరుపుకోండి అన్న మాట నేను ఎక్కడా వినలేదు. అది కేవలం ఈ ఆంధ్ర రాష్ట్ర శాసనసభలో జరుగుతోంది అధ్యక్షా.

(అధికార పక్ష సభ్యులచే అభ్యంతరం వ్యక్తం చేయబడింది)

అక్కడ వారు స్టేట్‌మెంట్ ఇచ్చేసిన తరువాత ఇంక చర్చించేదానికి అవకాశమేముంది? స్టేట్‌మెంట్ ఇచ్చేసిన తరువాత ఇంక చర్చించేదేముంది? ఎక్కడైనా common sense ఉండాలి. చర్చ ముందు జరగాలి. ఆ తరువాత స్టేట్‌మెంట్ ఇవ్వాలి. అట్లాంటిది మీరు ఏం చెబుతున్నారంటే మొట్టమొదట స్టేట్‌మెంట్ ఇచ్చేస్తాడట..., ఆయన స్టేట్‌మెంట్ ఇచ్చేశాక ఇంక చర్చ జరిగేదేముంది అధ్యక్షా? ఒక ఆంధ్రరాష్ట్ర అసెంబ్లీలో మాత్రమే ఇలా జరుగుతున్నది.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : మీ సభ్యులు ఆ మాటబీఏసీ సమావేశంలో అని ఉండాల్సింది.

వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : మీరు ఇచ్చే ఈ స్టేట్‌మెంట్.... (మైకు నిలుపుదల చేయబడింది)

(అంతరాయం కొనసాగింపు)

9-20 AM

(అప్పటికే వెల్ మరియు పోడియంలోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు “వద్దు... వద్దు... స్టేట్‌మెంట్ వద్దు”, “చర్చ జరగాలి” అంటూ నినాదాలు చేయసాగారు)

శ్రీ యనమల రామకృష్ణుడు : జగన్మోహన్ రెడ్డి గారూ, మీరు రూల్స్ తెలుసుకోవలసిన అవసరముంది. Government has got every right to give a statement on the Floor of the House on any particular issue, or any issue arising recently. అంచేత, మా statement ఇచ్చిన తరువాత మాట్లాడొచ్చు. అంతేకాని statement ఇవ్వటానికే అవకాశం

లేదు, మాకు చర్చ పెట్టండి అనే right మీకు లేదు. ఎంచేతంటే, ఇక్కడ Government business కి priority ఇచ్చిన తరువాతే private business కు priority ఉంటుంది.

('సెక్స్ రాకెట్'పై చర్చ జరగాలనే ప్రతిపక్ష సభ్యుల నినాదాలతో సభకు తీవ్ర అంతరాయం కలుగసాగింది)

అదేవిధంగా ఏవైతే ప్రతిపక్షాలున్నాయో, ఆ ప్రతిపక్షాలతోటి చర్చించుకోవచ్చు. అంచేత మీకు కావాలని stall చేయాలనేటువంటి ఉద్దేశం ఉంది తప్ప వేరే కాదు. అందుచేత మేము స్టేట్‌మెంట్ ఇస్తాం. మీరు డిస్కస్ చేయండి. డిస్కస్ చేయొద్దంటే కదా మీకు ప్రాబ్లమ్. అన్నీ మీరే ఊహించుకుని ఈవిధంగా మాట్లాడి అసెంబ్లీని స్టాల్ చేయడం మంచిది కాదు. అధ్యక్షా, మీరు పర్మిషన్ ఇస్తే...., ఈ type of బిహేవియర్ మానుకోవాలి. మాట్లాడితే వెల్‌లోనికి రావడం మంచి పద్ధతి కాదు. దీనిని allow చేసినట్లైతే, మనకి business కాదు అధ్యక్షా. ఈరోజుతో పాటు ఇంకా నాలుగు రోజులే ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్ః మీరు raise చేసిన ప్రశ్నలన్నింటికీ సమాధానం చెప్పాం. మీరు వినకపోతే ఎట్లాండీ? ప్లీజ్ allow the House to transact the business. దయచేసి సహకరించండి.

(వైఎస్సార్ సీపీ సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింపు)

శ్రీ యనమల రామకృష్ణుడుః మీరు ఇచ్చినటువంటి ప్రశ్నలు కూడా ఉన్నాయి. ఇవన్నీ కూడా డిస్కస్ చేయాల్సినటువంటి అవసరముంది. మేము డిస్కస్ చేయం, మాకు చర్చే కావాలనంటే, Government will not accept. దానిలో అనుమానమే లేదు. Government will go in accordance with the decision taken by the BAC. ఆ BAC decision కు మీరు కట్టుబడి ఉండరు. మీ వాళ్ళు చెప్పినట్లు మీరు వినరు. మీకు వినే సంప్రదాయం లేదు. మీరు ***తో శాసనసభను అడ్డుకునేటువంటి ప్రయత్నం చేయొద్దండి. దయచేసి మీరు ఈ విధంగా continuous గా అడ్డుకున్నారంటే, I request the speaker to take necessary action.

(వైఎస్సార్ సీపీ సభ్యులు "కాల్ మనీ సెక్స్ రాకెట్'లో టిడిపి నాయకుల దందా, సూత్రధారులకు బాబు అండ ", "కాల్ మనీ సెక్స్ రాకెట్‌లో టిడిపి నాయకులకు చంద్రబాబు అండ"

*** Expunged as ordered by the Chair

అన్న ప్లకార్డులను సభలో ప్రదర్శించసాగారు.)

(ప్రతిపక్ష సభ్యులు "సెక్స్ రాకెట్" అంశంపై చర్చ జరగాలంటూ చేస్తున్న నినాదాలతో సభకు తీవ్ర అంతరాయం కలుగసాగింది)

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్. దయచేసి కూర్చోండి. నిన్న క్వశ్చన్స్ అన్నీ పోయాయి. ఇవాళ క్వశ్చన్ అవర్ కూడా పోతోంది. You are the looser. First Question Sri Ramakrishna Reddy garu వేశారు. అదికూడా మిస్సవుతున్నారు. ప్లీజ్...

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడుః అధ్యక్షా, ఎప్పుడైనా సరే కాల్‌మనీ వ్యవహారంలో ప్రభుత్వమే ముందు చర్య తీసుకొంది. రాష్ట్రం మొత్తం మీద చాలా పరిణామాలు జరిగాయి. అసలు ఏయే విషయాల మీద ప్రభుత్వం చర్య తీసుకుందో స్టేట్‌మెంట్ ఇచ్చిన తర్వాత, ఎన్ని గంటల సమయం కావాలంటే అంత సమయమిస్తామని చెప్పినా సరే వీళ్లు (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) కావాలని సభను stall చేస్తున్నారు. వీళ్ల వ్యవహారమంతా చూస్తే, నాకు ఒక అనుమానం వస్తోంది. ఈరోజు శుక్రవారం అధ్యక్షా.. జగన్మోహనరెడ్డి కోర్టుకు వెళ్లవలసిన అవసరం ఉంది. కాబట్టి ఈ రూపంలో బయటకు వెళ్లాలనే ప్రయత్నం జరుగుతోంది. దయఉంచి మీరు(ప్రతిపక్షం) చర్చించండి.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్ : దయచేసి కూర్చోండి. ప్లీజ్ .

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడుః అధ్యక్షా, మేము గత ఐదు రోజుల నుంచి దీని మీద ఏవిధంగా చర్యలు తీసుకున్నామో, ఆ వ్యవహారమంతా సభ ముందు పెడతాం. ఎన్ని గంటలు కావాలంటే, స్పీకరు గారు ఎన్ని గంటలు మాట్లాడమంటే అన్ని గంటలు మాట్లాడండి. అవసరమైతే వర్కింగ్ లంచ్ కూడా పెట్టుకుందామని ఇంత క్లారిటీ గా చెప్పినా సరే అవగాహన లేనటువంటి వ్యక్తి, అసెంబ్లీ రూల్స్ తెలియనటువంటి వ్యక్తి, ఈరోజు ప్రతిపక్ష నాయకులుగా ఉండడం వలన సమయం వృథా అవుతోంది. దయచేసి మీరు సభా సమయాన్ని కాపాడాలి.

(ప్రతిపక్ష సభ్యుల "సెక్స్ రాకెట్ అంశంపై చర్చ జరగాలనే" నినాదాలతో సభకు తీవ్ర అంతరాయం కలుగసాగింది)

మిస్టర్ స్పీకర్ః జగన్మోహన్‌రెడ్డి గారూ సహకరించండి. సభను నడిపేందుకు సహకరించండి.

(శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, శ్రీ కొడాలి శ్రీవెంకటేశ్వర రావు(నాని) మొదలగు ప్రతిపక్ష సభ్యులు మా నాయకుడుకి 5 నిమిషాలు సమయమివ్వమని స్పీకర్ గారిని కోరసాగారు.)

ప్లీజ్.. మీరు మాట్లాడాలంటే గంట మాట్లాడవచ్చు. అవకాశమిస్తాను. సభను మీరు నడవనీయడం లేదు.

(గౌరవ సభాపతి సూచన మేరకు వారి వారి స్థానాల్లోకి వెల్ మరియు పోడియంవద్దనున్న ప్రతిపక్ష సభ్యులు వెళ్ళారు. ఆ సమయంలో తమ స్థానంలోకి వెళ్తున్న శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి 'మైకు కోసం పోరాటం చేయాల్సి వస్తోంది సార్, ఏమి చేస్తాం' అనడం వినిపించింది)

(అదే సమయంలో ప్రధాన ప్రతిపక్షనాయకుడుకి మైకు ఇవ్వబడింది)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ః అధ్యక్షా, పూర్తి క్లారిటీతో అబేండ్కర్ గారిని కూడా వీళ్ల రాజకీయ అవసరాల కోసం ఉపయోగించుకునే కార్యక్రమం చేస్తూ...

(అధికారపక్ష సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేయసాగారు)

అధ్యక్షా నేను ఒక్కటే అడుగుతూ ఉన్నాను. సెషన్స్ ఐదే ఐదు రోజులు ఎందుకు పెట్టారు? కేవలం మధ్యాహ్నం వరకు మాత్రమే ఎందుకు పెట్టారు? సెషన్ ఇంకా రెండు రోజులు పెంచండి. అంబేడ్కర్ గారి మీద రెండు రోజులు సుదీర్ఘంగా చర్చిస్తాం. ఈ ఎజెండా అయిపోయిన తరువాత సమస్యలు రాకుండా చూడాలని చెప్పి, సెక్స్ రాకెట్ స్కామ్‌ల మీద పేర్లు ఏవైతే బయటకు వచ్చాయో, చంద్రబాబునాయుడు దగ్గర్నుంచి, చంద్రబాబునాయుడు కొడుకు దగ్గర్నుంచి, ఎమ్మెల్యేల దగ్గర్నుంచి, ఎమ్మెల్సీల దగ్గర్నుంచి మంత్రులుగా...

(అధికారపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్.. మీరు అవకాశం వచ్చినప్పుడు మాట్లాడుదురుగానీ..

డీజీ ఇంటెలిజెన్స్ ఈ మాదిరిగా కూర్చొని (వార్తాపత్రికల్లో ప్రచురించిన కథనాల నకలు ప్రతిని సభకు చూపిస్తూ) నిందితులతో... మీరు ఏమి చెబుతున్నారు?

మిస్టర్ స్పీకర్: ప్లీజ్.. అవకాశం వచ్చినప్పుడు మాట్లాడుదురుగానీ..

ఈ టాపిక్ జరగకుండా చూడడానికి మీరు అంబేద్కర్ గారిని టాపిక్‌గా తీసుకువచ్చారు. అంబేద్కర్ మీకు ఎందుకు గుర్తు రాలేదు? మీకు ఏప్రెల్ 14న అబేండ్కర్‌గారి జయంతి రోజు మీకు గుర్తుకు రాలేదా? ముఖ్యమంత్రి గారికి ఎందుకుగుర్తుకు రాలేదు?

మిస్టర్ స్పీకర్ : దీని మీద మీ పాయింట్ ఏమిటో చెప్పండి.

(సభకు అంతరాయం)

The House is adjourned for 10Minutes.

**(Then the House is adjourned for 10Minutes at 9.25am)**

10.10am

**(విరామం అనంతరం సభ ఉదయం 10.14 గంటలకు మరల సమావేశమయింది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

MR.SPEAKER: All the questions are deemed to have been answered.

All the papers included in the agenda are deemed to have been laid on the Table of the House.

## PAPERS LAID ON THE TABLE OF THE HOUSE

1. "A copy in each of the 38th and 39th Annul Reports of the Andhra Pradesh State Film Television and Theatre Development Corporation Limited, for the Years, 2012-13 and 2013-14

respectively, as required under Section 619-A(3) of the Companies Act, 1956."

2. "A copy in each of the 2nd, 3rd, 4th and 5th Annual Reports of the Andhra Pradesh Gas Infrastructure Corporation (P) Limited for the Years, 2010-11, 2011-12, 2012-13 and 2013-14 respectively, as required under Section 619-A(3) of the Companies Act, 1956.

3. "A copy in each of the 7th, 8th and 9th Annual Reports of the Infrastructure Corporation of Andhra Pradesh Limited for the Years, 2011-12, 2012-13 and 2013-14 up to 01.06.2014 respectively, as required under Section 619-A(3) of the companies Act, 1956."

4. "A copy of the Annual Accounts of the Andhra Pradesh Backward Classes Cooperative Finance Corporation Limited for the period from 2008-09 to 2013-14 and two months for 2014-15 i.e., April & May, 2014, as required under the Bye-Law No.40(f) of the Andhra Pradesh Backward Classes Cooperative Finance Corporation Limited."

## CONDOLENCE MOTION

ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ గొడ్డేటి దేముడు గారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబసభ్యులకు తన ప్రగాడ సానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీ గొడ్డేటి దేముడు గారు 1994 - 1999 మరియు 2004- 2009 కాలంలో విశాఖపట్నం జిల్లా చింతపల్లి శాసన సభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజకవర్గం అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2015 అక్టోబర్ 26వ తేదీన మరణించారు. వీరి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారి మృతికి సంతాపంగా కొద్దిసేపు ఈ సభ మౌనం పాటిస్తుంది. ( సభ కొద్దిసేపు మౌనం పాటించింది)

శ్రీ పెద్దిరెడ్డిగారి రామచంద్రా రెడ్డి (పుంగనూరు): సర్, మా నాయకుడు కాల్ మనీ అంశం మీద, సెక్స్ రాకెట్ అంశం మీద డిస్కషన్ జరపాలని తమరిని కోరడం జరిగింది. కాల్ మనీ అంశం మీద, సెక్స్ రాకెట్ అంశం మీద ఇప్పుడు డిస్కషన్ చేపడతారా అని నేను అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః రామచంద్రా రెడ్డి గారూ, నేను ఇంతకుమునుపు కూడా అపీల్ చేశాను. నిన్నటి అజెండాలో అసంపూర్తిగా మిగిలిపోయిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గారి 125వ జయంతి సందర్భంగా చేపట్టదలచిన చర్చను ఇప్పుడు పూర్తిచేయడం జరుగుతుంది కాబట్టి దానిపై మీరందరూ మాట్లాడవచ్చు. (వైఎస్సార్సీపీ సభ్యులచే అంతరాయం )

రామచంద్రా రెడ్డి గారూ, మీరేమైనా చెప్పదలచుకుంటే చెప్పండి.

శ్రీ పెద్దిరెడ్డిగారి రామచంద్రా రెడ్డిః సార్, ఇంతకంటే ప్రధానమైన అంశం ఏదీ లేదు. దీనిపై డిస్కషన్ జరిగిన తరువాతనే మీరు ఇతర ప్రొసీడింగ్స్ చేపట్టండి. ఇంతకంటే ప్రధానమైన అంశం ఏదీ లేదు. ఈ రాష్ట్రంలోనే కాదు భారతదేశంలోనే ఇంత అన్యాయం ఏదీ జరగలేదు.

మిస్టర్ స్పీకర్ః రామచంద్రా రెడ్డి గారూ, సభా నిబంధనలు మీకు తెలియనివి కాదు. ఒకరోజు అజెండాలో చేర్చబడిన అంశం ఇన్కంప్లీట్గా మిగిలిపోతే మరుసటి రోజు దానిని ముగించుకున్న తరువాత నెక్స్ట్ ఐటెమ్లోకి వెళతాం. (వైఎస్సార్సీపీ సభ్యులచే అంతరాయం )

ప్లీజ్ దయచేసి వినండి...... నిన్న మీరిచ్చిన కాల్మనీ అంశం మీద , సెక్స్ హెరాస్మెంట్ అంశం మీద ఇవాళ ప్రకటన మాత్రమే కాదు. కూలంకషంగా చర్చించడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఎంతసేపైనా మీరు మాట్లాడవచ్చు.

శ్రీ పెద్దిరెడ్డిగారి రామచంద్రా రెడ్డి (మైకు లేకుండా) స్టేట్మెంట్కు డిస్కషన్కు చాలా తేడా ఉంది సార్ అది తమరికి కూడా తెలుసు.

మిస్టర్ స్పీకర్ః స్టేట్మెంట్ ఫాలోడ్ బై డిస్కషన్ అన్నారు. వర్కింగ్ లంచ్ పెట్టి సాయంత్రం వరకు ఎంతసేపైనా డిస్కస్ చేయవచ్చన్నారు. దీనిమీద మీరు వేరేవిధంగా పోవద్దు. దయచేసికోఆపరేట్ చేయండి. (అంబేడ్కర్ గారి మీద మాట్లాడవలసిన అంశం అసంపూర్తిగా ఉంది. కాబట్టి ముందు అది పూర్తి కానివ్వండి.

(కొంతమంది వైఎస్సార్సీపీ సభ్యులు పోడియం వద్దకువెళ్లి ముందుగా కాల్మనీ అంశం, సెక్స్ రాకెట్ అంశం చర్చకు చేపట్టాలని డిమాండ్ చేయసాగారు)

మీరు సభను డిక్టేట్ చేయలేరు. You cannot dictate I say. మీ లిమిట్స్‌లో మీరుండండి. మీ 67 మంది సభ్యులూ మాట్లాడవచ్చు. అజెండా ఐటెమ్స్ ఇంకా పూర్తి చేయా ల్సివుంది. You cannot dictate the Chair.

(పోడియంవద్దనున్న వైఎస్సార్సీపీ సభ్యులు గౌ.సభాపతితో వాదనకు దిగి అంతరాయం కలి గించసాగారు)

దయచేసి వెళ్లి కూర్చోండి... బగ్గు రమణ మూర్తి గారూ.....

(వెల్‌లోకి, పోడియంవద్దకు చేరిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు సెక్స్ రాకెట్‌పై చర్చ జరగాలని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

మిస్టర్ స్పీకర్ః బగ్గు రమణమూర్తిగారూ.

10.20am

శ్రీ బగ్గు రమణమూర్తి (నరసన్నపేట)ః అధ్యక్షా, డా.బాబాసాహెబ్ అంబేడ్కర్‌గారు చాలా గొప్ప వ్యక్తి. ఈరోజు వారి 125వ జయంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళులు అర్పించాల్సిన ఈ సభ ఈ విధంగా నడవడం చాలా దురదృష్టకరం. ప్రతిపక్ష సభ్యులకు రాజ్యాంగంపట్ల గానీ, డా.బాబాసాహెబ్ అంబేడ్కర్‌పట్ల గాని ఉండే విశ్వాసం ఎలాంటిదో వారు చేసే చర్యలు, కార్యక్రమాల ద్వారా ఆంధ్ర ప్రజానీకమంతా చూస్తున్నారు. ఇవాళ రాజ్యాంగ నిర్మాత రచించిన రాజ్యాంగంవల్ల ఈ సభలో సభ్యులుగా ఉన్నాం కాబట్టి వారి స్ఫూర్తితో సభద్వారా కల్పించిన హక్కులను ఈవిధంగా కాలరాస్తున్నారంటే చాలా సిగ్గుచేటుగా, బాధాకరంగా ఉంది. ఇదొక దుర్దినంగా భావించాలి. భారతదేశంలో ప్రజాస్వామ్యం వర్ధిల్లుతున్నదంటే అందుకు కారణం డా.బాబాసాహెబ్ అంబేడ్కర్‌గారు. వారు రచించిన రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రజాస్వామ్యం నడుస్తున్నది. ఇవాళ ఈ సభను స్తంభింపజేసి బడుగు, బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీలను అవమానించే విధంగా ప్రవర్తిస్తున్నారు. ఆ విధంగా మా హక్కులను కాలరాస్తున్నారు. ఇది చాలా అన్యాయం. తెలుగుదేశం పార్టీ మొదటి నుంచీ దళితులు, గిరిజనుల సంక్షేమానికి ముందుండే పార్టీ.

(నిరంతరాయంగా నినాదాల కొనసాగింపు)

తెలుగుదేశం పార్టీ సామాజిక న్యాయాన్ని అమలుచేసి అన్ని రంగాలలో సమాన భాగస్వామ్యం అన్ని వర్గాలకు కల్పించింది. దళితుల అభ్యున్నతికోసం తెలుగుదేశం పార్టీ చిత్తశుద్ధితో కృషి చేస్తున్నది. దేశంలోనే మొట్టమొదటిసారిగా ఎస్సీ, ఎస్టీ కమీషన్ వేసి ఎస్సీ, ఎస్టీలపై జరిగే అన్యాయాలను, అణచివేతలను నిరోధించేందుకు జస్టిస్ కె.పున్నయ్య అధ్యక్షతన ఒక కమీషన్‌ను ఏర్పాటుచేశారు. ఎస్సీ, ఎస్టీలకు పలు సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తున్నది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం.

(నిరంతరాయంగా నినాదాల కొనసాగింపు)

ఎస్సీ, ఎస్టీల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన పెద్దలు ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన నిధులను హుస్సేన్‌సాగర్ అభివృద్ధికి, ఔటర్‌రింగ్‌రోడ్డు నిర్మాణానికి కేటాయించారు. ఆ విధంగా ఎస్సీ, ఎస్టీ నిధులను గత ప్రభుత్వాలు పక్కదారి పట్టించాయి. ఆ ప్రభుత్వాలలోని పెద్దలకు ఎస్సీ, ఎస్టీలపై ఎటువంటి అభిమానం ఉందో, డా.బాబాసాహెబ్ అంబేడ్కర్‌గారి పట్ల ఎటువంటి అభిమానం ఉందో ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారు. వారి ప్రవర్తన చాలా ఘోరం. తెలుగుదేశం పార్టీ ఎపుడు కూడా ఎస్సీ, ఎస్టీలకు భారతదేశంలో ఏ పార్టీ కూడా కల్పించని విధంగా గౌరవం కల్పించింది. శ్రీ జీఎంసి బాలయోగిగారిని లోక్‌సభ స్పీకర్‌గా చేసినది తెలుగుదేశం పార్టీ. అదే విధంగా ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటిసారిగా శ్రీమతి కె. ప్రతిభా భారతిగారిని స్పీకర్‌గా చేసింది. తెలుగుదేశం పార్టీకి ఎస్సీ, ఎస్టీ, బడుగు బలహీనవర్గాలపట్ల విశ్వాసం ఉంది. చట్టాలపైన, శాసనసభపైన గౌరవం ఉంది. ఈరోజు మహోన్నత వ్యక్తి అయిన అంబేడ్కర్‌గారి 125వ జయంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళులర్పించాలి.

(నిరంతరాయంగా నినాదాల కొనసాగింపు)

అందుకోసం ఈ సభ నిర్ణయిస్తే ఈ సభను స్తంభింపజేయడం చాలా ఘోరం. వారి చర్యలను రాష్ట్ర ప్రజలంతా చూస్తున్నారు. వారి విధానాన్ని ముక్తకంఠంతో ఖండించాలి.

(నిరంతరాయంగా నినాదాల కొనసాగింపు)

(స్పీకర్ నిరంకుశ వైఖరి నశించాలి అంటూ పోడియంలో, వెల్‌లో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు నిరంతరాయంగా నినాదాలు చేయసాగారు)

మిస్టర్ స్పీకర్ః అయితాబత్తుల ఆనందరావు గారూ.

డా. అయితా బత్తుల ఆనందరావు (అమలాపురం): అధ్యక్షా, డా.బాబాసాహెబ్ అంబేడ్కర్‌గారి పైన చర్చ సందర్భంగా మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు, గౌరవ ముఖ్యమంత్రిగారికి హృదయ పూర్వక ధన్యవాదాలు. మొట్టమొదటిసారిగా ఒక విషయం చెప్పాలి. ప్రతిపక్షసభ్యులు మాట్లాడుతూ ఈ సభలో డా.బాబాసాహెబ్ అంబేడ్కర్‌గారి పట్ల ప్రేమ లేదు, వారి గురించి మాట్లాడక్కరలేదు, మిగిలిన విషయాలేవీ ముఖ్యమైనవి కావని, కేవలం సెక్స్ రాకెట్ మాత్రమే ముఖ్యమని చెప్పడం చాలా అవమానకరం, చాలా అన్యాయం. ఎందుకంటే మీరు కోరేది కోరండి గానీ, అంబేడ్కర్‌గారిపైన చర్చను ముందు పెట్టుకొని ఆ చర్చ అక్కరలేదు, ఆ అంశం అంత ప్రాముఖ్యం కాదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బహిరంగంగా చెప్పడం చాలా సిగ్గుమాలిన చర్య. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దళితుల నుంచి ఓట్లు వేయించుకుంటున్నారు గానీ అలాంటి దళితులను రాష్ట్రవ్యాప్తంగా అవమానించే విధంగా ఈ సభలో ప్రవర్తిస్తున్నారు. వారికి ఏమాత్రం సిగ్గు ఉన్నా, అంబేడ్కర్‌గారిపైన చర్చ జరుగుతున్నప్పుడు కామ్‌గా సభలో కూర్చోవాలి. దళితులన్నా, అంబేడ్కర్‌గారు అన్నా వారికి గౌరవం లేకపోవడంవల్ల అంబేడ్కర్‌గారి గురించి చర్చ జరుగుతున్నప్పుడు సిగ్గులేకుండా వెల్‌లోకి, పోడియంవద్దకు చేరుకుని నిలబడి నినాదాలు చేస్తున్నారంటే అంబేడ్కర్‌గారిపట్ల మర్యాదగానీ, గౌరవం గానీ ఈ సభ్యులకు లేదని తెలియజేస్తున్నాను. ఆ పార్టీ సభ్యులొకరు మాట్లాడుతూ ఇవాళ ఈ చర్చ అక్కరలేదని చెప్పారు కాబట్టి ఆ సభ్యులు తప్పనిసరిగా దళిత సమాజానికి క్షమాపణ చెప్పాలని కోరుతున్నాను. ఎందుకంటే డా.బి.ఆర్.అంబేడ్కర్‌గారు ఈ భారతదేశంలో జన్మించబట్టి, రాజ్యాంగం రాయబట్టి ఈ సమాజంలో భారతదేశంగానీ, మన రాష్ట్రంగానీ ప్రజాస్వామ్య విధానంలో ముందుకు పోతున్నదంటే అందుకు కారణం డా.బి.ఆర్.అంబేడ్కర్‌గారు.

(బాబు రాష్ట్రంలో మహిళలు బలి అంటూ వైకాపా సభ్యులు నినాదాలు చేయసాగారు)

అధ్యక్షా, రాజ్యాంగంమీద ప్రమాణం చేసిన వైకాపా సభ్యులు ఈ విధంగా దుర్మార్గంగా ప్రవర్తించడం దురదృష్టకరం. దళితుడిగా నేనొక్కడినే కాదు, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దళితులు ఈ సభలో డా.అంబేడ్కర్‌గారిపై చర్చను అడ్డుకుంటూ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్‌రెడ్డిగారు ప్రవర్తించినందుకు ఆయనను దళిత సమాజం, దళిత కులాల ప్రజానీకం క్షమించరు. ఇవాళ ప్రతిపక్షంలో ఉన్న ప్రధాన ప్రతిపక్ష నాయకులు ఈ చర్చను గౌరవించాలి. కానీ గౌరవం లేకుండా, మర్యాద లేకుండా అంబేడ్కర్‌గారిని కించపరచే విధంగా జగన్మోహన్‌రెడ్డిగారు వారి పార్టీ సభ్యులందరినీ వెల్‌లోకి పంపించి ఈ విధంగా అంబేడ్కర్‌గారిపై చర్చను అడ్డుకోవడం చాలా దారుణం, దుర్మార్గం. రాష్ట్రవ్యాప్తంగా దళితులు జగన్మోహన్‌రెడ్డిగారిని క్షమించరు.

(నినాదాల కొనసాగింపు)

ఎందుకంటే ప్రస్తుతం చర్చ అంబేద్కర్‌గారిపై జరుగుతున్నది. వారంటే వీరికి గౌరవం లేదు. నాతోబాటు చాలామంది దళిత సభ్యులు మాట్లాడతారు. శాసనసభ వేదికగా ఈ రోజు డా.బి.ఆర్.అంబేద్కర్ గారు గొప్ప రాజ్యాంగం రచించారు. అటువంటి అంబేద్కర్‌గారిపై చర్చ జరుగుతున్నప్పుడు సిగ్గులేకుండా వారు రాసిన రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన ప్రధాన ప్రతిపక్ష నాయకులు వారి పార్టీ సభ్యులు ఈ విధంగా వెల్‌లోకి వచ్చి గొడవ చేయడం చాలా ఘోరం. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్న దళిత సభ్యులైనా కనీసం వారి నాయకులకు చెప్పాల్సి ఉంది. దళితులకు అంబేద్కర్‌గారు దేవుడు.

మిస్టర్ స్పీకర్ః చిరంజీవులు గారూ.

10.30am

మిస్టర్ స్పీకర్ః శ్రీ బి.చిరంజీవులు...... డా.స్వామి......

(పోడియం వద్ద వైసీపీ సభ్యులు "సెక్స్ రాకెట్‌పై చర్చ జరగాలి" అని నినాదాలు చేయసాగారు)

డా.డి.శ్రీ బాల వీరాంజనేయ స్వామి (కొండేపి)ః అధ్యక్షా, నమస్కారం. ఈరోజు భారత రాజ్యాంగ నిర్మాతగా భారతదేశంలోని దళితులు, గిరిజనులు, పేదవారికి ఆరాధ్య దైవమైనటువంటి డా.బి.ఆర్.అంబేద్కర్ గారి 125వ జన్మదినం సందర్భంగా, వారిని ఈ సభ ద్వారా గౌరవించడం కోసం చర్చను చేపడితే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు అంబేద్కర్ మీద గౌరవం లేకుండా ఈ చర్చను అడ్డుకోవడం చాలా హాస్యాస్పదం. ఈ సందర్భంగా వైఎస్ఆర్‌సీపీ ఎంఎల్ఏలకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను. దళిత సోదరులారా, గిరిజన సోదరులారా, మీ నాయకుని మాటలు విని అంబేద్కర్ గారి చర్చలో పాల్గొనకుండా దళితులకు అన్యాయం చేయవద్దు. ఈరోజు ఈ అత్యున్నత వేదికలో మనం ఉన్నామంటే అది అంబేద్కర్ గారి రాజకీయ భిక్ష మరియు రిజర్వేషన్ల వల్లనే ఈ అత్యున్నత సభలో ఉన్నాం. దయచేసి మీ నాయకునికి మీరు తెలియజెప్పండి. ఈరోజు అంబేద్కర్ గారికి నిజమైన నివాళి అర్పించడం కోసం మీరు మీ నాయకునితో విభేదించండి. ఈ సభలో అంబేద్కర్ గారి చర్చ జరిగే విధంగా మీరు సహకరించాలని కోరుతున్నాను.

(పోడియం వద్ద వైసీపీ సభ్యులు "బాబు పాలనలో మహిళలకు రక్షణ లేదు"
అని నినాదాలు చేశారు)

ఈరోజున యావత్ భారతదేశంలో కుల, మత వర్గాలకు అతీతంగా బిసిలు కావచ్చు, ఎస్సీ, ఎస్టీలు కావచ్చు, రాజ్యాంగం ద్వారా పదవులు అనుభవిస్తున్నారంటే, ఉన్నత పదవులు

అనుభవిస్తున్నారంటే అది మహానుభావులు అంబేడ్కర్ గారి పుణ్యమే. ఈరోజున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ, తెలుగుదేశం ప్రభుత్వం అంబేడ్కర్ గారి ఆశయాలకు అనుగుణంగా ప్రజా సంక్షేమం కోసం, పేదరిక నిర్మూలన కోసం అంబేడ్కర్ గారు రాజ్యాంగంలో ఏవైతే హక్కులు కల్పించారో, ఏవైతే రిజర్వేషన్లు కల్పించారో వాటి కోసం పాటుపడుతున్న పార్టీ తెలుగుదేశం పార్టీ. ఈరోజున మా నాయకులు అంబేడ్కర్ గారి జన్మదినం సందర్భంగా ప్రకటన చేయాలి, చర్చ చేయాలని నిర్ణయిస్తే అడ్డుకోవడం చాలా దారుణమైన విషయం. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కడపలో పెత్తందారీ వ్యవస్థ, భూస్వామ్య వ్యవస్థ చేస్తూ అదే విధంగా దళితులకు వ్యతిరేకంగా దళిత బాంధవుడైనటువంటి మన మహాత్ములు డా.బి.ఆర్.అంబేడ్కర్ గారి పట్ల వివక్ష చూపడం కూడా వాళ్ల యొక్క పెత్తందారీ వ్యవస్థకు నిదర్శనమని తెలియచేస్తున్నాను.

(సెక్స్ రాకెట్‌పై చర్చ జరగాలి అని వైసీపీ సభ్యులు నినాదాలు చేయసాగారు)

అధ్యక్షా, మీద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. అంబేడ్కర్ గారి 125 వ జయంతి వేడుకలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపక్ష సభ్యుల సహకారం కావాలని కోరుతున్నాను. అవసరమైతే వారిని ఈ సభ నుంచి పంపైనా సరే ఈ అంశం మీద చర్చించాలని కోరుతున్నాను. పేదరికంలో ఉండి కుల వివక్షతో ఎన్నో కష్టాలు పడి రాజ్యాంగాన్ని రచించిన మహామేధావి అంబేడ్కర్. రాజ్యాంగం ద్వారా దళితులకు ఎన్నో అధికారాలు సంక్రమించినప్పటికీ దళితుల్లో పేదరికం ఇంకా పోలేదు. దళితులు విద్యలో కూడా వెనుకబడి ఉన్నారు. అందువలన ఆ మహానుభావుడు అందించిన అవకాశాలను దళిత ప్రజలకు అందజేయాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. నేను ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చర్యలను తప్పుబడుతున్నాను. అంబేడ్కర్ గారి 125వ జయంతి వేడుకల్లో ప్రతిపక్ష సభ్యులు పాలుపంచుకుని తెలుగుదేశం పార్టీ చేస్తున్న కార్యక్రమానికి సహకారం అందించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

(వైసీపీ సభ్యులు ఈ సందర్భంలో పోడియం వద్ద చప్పట్లు కొడుతూ "సెక్స్ రాకెట్‌పై చర్చ జరగాలి" అని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

శ్రీ తలారి ఆదిత్య (సత్యవేడు) : అధ్యక్షా, ఈరోజు చాలా బాధాకరం. డా.బాబాసాహెబ్ అంబేడ్కర్ గారి గురించి పార్లమెంటులో మూడు రోజులు చర్చించారు. అంబేడ్కర్ గారు రాజ్యాంగం రాసి దళితులందరికీ ఒక దశ, దిశ చూపించిన వ్యక్తిగా మనం గౌరవించుకుందాం, చర్చిద్దామని ఈ సభలో మీరు మాకు మాట్లాడటానికి అవకాశమిస్తే ఎక్కడకో 50 ఏళ్ల క్రితానికి తీసుకు వెళ్లినట్లుగా ఉంది. ఇప్పుడు మీరు బాధ పెడుతున్నది బాబాసాహెబ్ అంబేడ్కర్‌నో, ఎస్సీలనో కాదు. యావత్ దేశాన్ని బాధపెడుతున్నారు. బాబాసాహెబ్ అంబేడ్కర్ రాజ్యాంగం

రాసినందు వలన మనం ఇక్కడున్నాం. మూడు గంటలు మీరు చర్చిస్తే..... మరలా సెక్స్ రాకెట్, మరొకటో ఉన్నా వాటిమీద చర్యలు చేపట్టారు కదా? ఎక్కడకు పోతున్నది? వైఎస్ఆర్ సభ్యులెవరైతే ఉన్నారో ఒక్కళ్లైనా మీ నాయకునికి చెప్పారా? ఒక్క మాటన్నా మీరు మీ నాయకుడితో మాట్లాడారా? బాబాసాహెబ్ అంబేడ్కర్ గురించి చర్చ జరిపిన తరువాత ఏ అంశాన్ని చర్చకు చేపట్టినా ప్రజలు హర్షిస్తారు. లేకపోతే ఇదే ఎస్సీ నియోజక వర్గ ఎంఎల్ఏలను వారు వారి నియోజక వర్గాలకు వెళ్లినప్పుడు ప్రజలు ప్రశ్నిస్తారు, నిలదీస్తారని మీ అందరికీ తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

("బాబాసాహెబ్ అంబేడ్కర్‌ని అవమానిస్తున్న సిఎమ్ చంద్రబాబు, డౌన్ డౌన్ అని పోడియం వద్ద వైసీపీ సభ్యులు నినాదాలు చేశారు)

శ్రీమతి బి.యామినీ బాల (శింగనమల): అధ్యక్షా, ధన్యవాదాలు. భారతరత్న, దళితుల ముద్దుబిడ్డ డా.బాబాసాహెబ్ అంబేడ్కర్ గారి రాజ్యాంగ నిర్మాణంతో ఈరోజు పార్లమెంటులోని ఉభయ సభలు, అసెంబ్లీలు, మండలి సభలన్నీ లిఖిత రాజ్యాంగంగా, దృఢమైన రాజ్యాంగంగా భారతదేశం గణతంత్ర రాజ్యాంగంగా ఈరోజు సార్వభౌమాధికారం కలిగి వుంది. అన్ని ఆర్టికిల్స్‌లో అన్ని వర్గాల ప్రజలకు, అన్ని స్థాయిల ప్రజలకు సామాజిక న్యాయం అన్న సూక్తి ప్రపంచ దేశాల్లో ఏ రాజ్యాంగం లోనూ లేనటువంటి సూక్తి ఇది. సామాజిక న్యాయం అన్నది రిజర్వేషన్ల ద్వారా కల్పిస్తూ అవకాశం అన్నది ఇచ్చినప్పుడే అభివృద్ధి జరుగుతుందని గట్టిగా నమ్మిన వ్యక్తి, ఆయన గొప్ప విద్యావేత్త, భారతరత్న ఎన్నో అభ్యుదయ భావాలు కలిగిన వ్యక్తి. తాను ఎదుర్కొన్న కష్ట నష్టాలు, వ్యతిరేక భావం, అణగదొక్కడం మొదలైన విషయాల్లో సామాజిక న్యాయంతో ముందుకు అడుగు వేయాలని ధీరోదాత్తుడిగా బాబాసాహెబ్ అంబేడ్కర్ గారు రాజ్యాంగాన్ని స్వహస్తాలతో లిఖించడం మనమందరం గమనించదగ్గ విషయం. ప్రపంచ స్థాయిలో భారతదేశం దృఢమైన రాజ్యాంగంగా ఉందంటే అది ఆయన స్ఫూర్తి. ఆయన ప్రపంచ దేశాల నుంచి తీసుకున్న మంచిని అంటే జపాన్ నుంచి న్యాయ వ్యవస్థను ఈ విధంగా ప్రత్యేకత కలిగిన అన్ని అంశాలను తీసుకుని ప్రపంచంలోనే అతి పెద్దదైన ప్రజాస్వామ్య దేశంగా భారతదేశ రాజ్యాంగాన్ని దృఢమైన రాజ్యాంగంగా రూపొందించిన విజ్ఞానవంతుడు. ఆయన 125వ జయంతి ఉత్సవాలను జరుపుకోవాలని పార్లమెంటులోని ఉభయ సభల్లో రెండు, మూడు రోజులు చర్చ జరిపి, ప్రపంచ దేశ స్థాయి గుర్తింపు కలిగిన వ్యక్తికి రాష్ట్రంలో మనం కూడా సంస్మరించుకోవాలని, గౌరవించాలని, ఆ విధంగా గౌరవిస్తే దళితులను, బడుగు, బలహీన వర్గాలను గౌరవించే విధంగా ఉంటుంది కాబట్టి గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ సభలో ఆ కార్యక్రమాన్ని రూపకల్పన చేయడానికి ప్రకటించబోతున్న సమయంలో ప్రతిపక్ష సభ్యులు వితండ ధోరణితో, నియంత పోకడలతో, దళితులు మాట్లాడకూడదనే ఉద్దేశంతో ప్రతిపక్షంలో

కూడా దళిత సభ్యులున్నప్పటికీ వారి నోరు నొక్కి  కొద్దిమంది అరుపులు, కేకలతో సభను అడ్డుకోవడం చాలా హాస్యాస్పదం. సభా ముఖంగా ప్రతిపక్ష నాయకులు ఆ పార్టీ దళిత సభ్యుల హక్కులను కాలరాస్తున్నారు. ఈ స్థాయిలో మేము నిలబడి మాట్లాడగలుగుతున్నామంటే అది బాబాసాహెబ్ అంబేడ్కర్ గారు పెట్టిన భిక్ష. కాబట్టి  దయచేసి సభను గౌరవించండి. రాజ్యాంగాన్ని గౌరవించండి.  రాజ్యాంగ రూపశిల్పి అంబేడ్కర్ గారిని గౌరవించాలని సభాముఖంగా దళిత వర్గాలందరి తరఫున వారి ముద్దుబిడ్డ అయినటువంటి అంబేడ్కర్ గారిని అవమానించవద్దని సభాముఖంగా ప్రతిపక్ష సభ్యులను కోరుతున్నాను. కాబట్టి కొద్ది సమయం అంబేడ్కర్ గారి చర్చ జరిగేందుకు సహకరించాలని కోరుతున్నాను. కాల్‌మనీ విషయంలో వారు కోరిన విధంగా కఠిన నిర్ణయాలు తీసుకుంటామని ముఖ్యమంత్రి గారు పదే పదే చెబుతున్నారు. ఎటువంటి వ్యక్తులు ఉన్నప్పటికీ వారిని చట్టపరంగా శిక్షిస్తామని చెప్పినప్పటికీ జాతీయ, అంతర్జాతీయ నాయకులైనటువంటి అంబేడ్కర్ గారిని అవమానించడం చాలా శోచనీయం. కాబట్టి ఇతరులను గౌరవించాలి. ఇతరులను మనం గౌరవించినప్పుడే వాళ్లు మనల్ని గౌరవిస్తారని తెలుసుకోవాలని మరొక్కసారి సూచిస్తూ దళితులను సభాముఖంగా అవమానిస్తున్న ప్రతిపక్ష సభ్యులకు ముందు అంబేడ్కర్ గారి గురించి చర్చించండని విజ్ఞప్తి చేస్తున్నాను. ధన్యవాదాలు.

10.40am

(వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల్లో కొందరు గౌరవ సభాపతి పోడియం దగ్గర మరికొందరు వెల్‌లో నిలబడి నినాదాలను చేయడం ద్వారా సభలో తీవ్ర అంతరాయం కొనసాగింది)

శ్రీ ఎన్.ఆనందబాబు (వేమూరు) ః ధన్యవాదాలు అధ్యక్షా. ఈరోజు ఒక మహనీయుడి మీద చర్చను చేపడతామంటే అడుగడుగునా అడ్డుతగులుతున్న వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాము. ఈరోజున ప్రపంచ మేధావుల్లో ఒకరిగా కీర్తించబడి, భారతరత్న డా.బాబాసాహెబ్ అంబేడ్కర్‌గారు ఈ దేశానికి అందించిన రాజ్యాంగం మీద  ఆ రాజ్యాంగ ఫలాలను అనుభవిస్తున్న మనం చర్చ జరుపుకోవడానికి అవకాశం లేకుండా చేస్తున్న ఈ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చర్యలను  తీవ్రంగా ఖండిస్తున్నాను. డా.బాబాసాహేబ్ అంబేడ్కర్ దళిత వర్గాల్లో జన్మించి ఆరోజు సమాజంలో ఉన్న అంటరానితనాన్ని అదేవిధంగా అస్పృశ్యతా నివారణ కోసం ఎన్నో శ్రమదమాదులకోర్చి పోరాటం చేసిన వ్యక్తి డా.బాబాసాహేబ్ అంబేడ్కర్. ప్రపంచంలో ఉన్న రాజ్యాంగాలన్నింటినీ అధ్యాయనం చేసిన అనంతరం భారతదేశానికి ఒక గొప్ప రాజ్యాంగాన్ని అందించిన ఒక గొప్ప వ్యక్తి డా.బాబాసాహేబ్ అంబేడ్కర్ గారు. అటువంటి గొప్ప వ్యక్తికి, ఆరోజున రాజ్యాంగాన్ని రచించే సమయంలో కూడా వీళ్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు అనేక రకాలుగా అవమానించిన పరిస్థితులను చూశాం. ఆ కాంగ్రెస్ పార్టీ  తానులో ముక్కలైన ఈ

వైఎస్ఆర్‌కాంగ్రెస్‌పార్టీ కూడా అదేవిధంగా అంబేడ్కర్ గారి మీద చర్చకు అడ్డుపడటమనేది శోచనీయం.

ఈరోజున డా.బాబాసాహేబ్ అంబేడ్కర్ గారు ఏదైతే ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంఘిక సమానత్వం కోసం పోరాటం చేశారో, అందరికీ సమాన హక్కులు కావాలని పోరాటాలను సల్పారో వాటిమీద మనం చర్చించాల్సిన అవసరం ఉంది. ఈరోజున రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను అనుభవిస్తున్న మేము మాత్రమే కాదు, భారతదేశంలో ఉన్న ప్రతి ఒక్క వ్యక్తి అంబేడ్కర్ గారిని గుర్తించాల్సిన అవసరం గౌరవించాల్సిన అవసరం ఉంది. అంబేడ్కర్‌ని కేవలం ఒక్క దళితులకే నాయకుడిగా అభివర్ణిస్తూ ఆయన స్థాయిని తగ్గించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అది కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే జరిగింది. 1947లో స్వాతంత్ర్యనంతరం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌పార్టీ, సుమారు 42 సంవత్సరాల పాటు ఈ దేశాన్ని పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ, డా.బాబా సాహేబ్ అంబేడ్కర్‌కి తగిన గౌరవాన్ని గుర్తింపును ఏరోజునా ఇవ్వలేదు. ఆరోజున 1989వ సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం, అన్న నందమూరి తారక రామారావు గారు కన్వీనర్‌గా ఉన్న నేషనల్‌ఫ్రంట్ ప్రభుత్వంలో ఆరోజు డా.బాబాసాహేబ్ అంబేడ్కర్‌కి భారతరత్న బిరుదునిచ్చి గౌరవించడం జరిగింది.

అదేవిధంగా పార్లమెంటు సెంట్రల్ హాల్లో ఆయన పోర్‌ట్రెయిట్‌ను పెట్టుకొని ఆయన్ని గౌరవించుకున్నాము. అదే అంబేడ్కర్ గారిని ఈరోజున మరలా నరేంద్రమోడీ గారి ప్రభుత్వం జాతీయ స్థాయిలో, నరేంద్రమోడీగారి ప్రభుత్వంలో భాగస్వామ్య పక్షంగా ఇక్కడ ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం సముచిత గౌరవాన్నిచ్చి, భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని జరుపుకొని, 125 సంవత్సరాల డా.బాబా సాహేబ్ అంబేడ్కర్ గారి జన్మ దినోత్సవ వేడుకలను ఈ సంవత్సరమంతా జరపాలనే ఒక మంచి నిర్ణయంతో అంబేడ్కర్ వాదాన్ని భారతదేశ వ్యాప్తంగా, ఆంధ్రరాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రాచుర్యం కల్పించాలి, అంబేడ్కర్ యొక్క గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పాలి, ఆయన భారతదేశ ప్రజలకే కాదు, ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉన్న గొప్ప వ్యక్తి. అటువంటి మహనీయుడ్ని మనం గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉంది. అతని యొక్క చరిత్రను ఈ దేశ ప్రజానీకానికి తెలియజెప్పాలనే సంకల్పంతో ఈరోజున మేమంతా కృషి చేస్తుంటే వైఎస్ఆర్‌సిపి ఈ విధంగా అడ్డు తగలడం చాలా బాధాకరం.

(ఈ దశలో వెల్‌లో కొందరు, గౌరవ సభాపతి పోడియం దగ్గర మరి కొందరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు నిలబడి 'కా.మ సిఎం డౌన్ డౌన్ ' ' రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న సిఎం, మరియు 'అంబేడ్కర్‌ను అవమాన పరుస్తున్న చంద్రబాబు' అంటూ నినాదాలను చేయసాగారు)

డా.బాబాసాహేబ్ అంబేడ్కర్ గారు మన రాజ్యాంగంలో కూడా చెప్పారు. స్వేచ్ఛ అన్ని రాజ్యాంగాల్లో మొదటి ప్రాథమిక హక్కుగా ఉండాలన్నారు. అంటే ఇక్కడ సమానత్వాన్ని కోరారు. ప్రాథమిక హక్కుల్లో మొదటి హక్కుగా సమానత్వం లేనటువంటి స్వేచ్ఛ అనవసరం అని చెప్పిన వ్యక్తి అంబేడ్కర్‌గారు. ఈరోజున మేమందరం డా.బాబాసాహేబ్ అంబేడ్కర్ గారి గురించిన చర్చపైన మాట్లాడుతుంటే, ఆ అంబేడ్కర్ గారి మీద చర్చను పక్కదారి పట్టించడానికి ప్రయత్నం చేస్తున్న వీళ్ల యొక్క చర్యలను మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. డా.బాబాసాహేబ్ అంబేడ్కర్ విగ్రహాలను దళిత వాడల్లోనే కాదు యావత్ దేశంలో, అగ్ర వర్గాలు అన్ని వర్గాల ప్రజలు నివసించే ప్రాంతాల్లో నెలకొల్పాల్సిన అవసరం ఉంది. డా.బాబాసాహేబ్ అంబేడ్కర్ దళితులకే కాదు, భారతదేశానికే ఒక దశ, దిశను నిర్దేశించిన ఒక గొప్ప వ్యక్తి. దానిని గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉంది. ఈ రోజున తెలుగుదేశం ప్రభుత్వం శ్రీ నారా చంద్రబాబు నాయుడి గారి నాయకత్వంలో డా.బాబాసాహేబ్ అంబేడ్కర్ గారికి 125వ జయంతి ఉత్సవాలను ఈ సంవత్సరం ఘనంగా నిర్వహించడానికి నిర్ణయం తీసుకుంటుంది. తప్పనిసరిగా డా.బాబాసాహేబ్ అంబేడ్కర్‌గారి ఆశయ సాధన కోసం ఏ విధంగా ముందుకెళ్లాలో గౌరవ ప్రతిపక్షం కూడా సూచనలు సలహాలను ఇవ్వాల్సింది పోయి, సభలో చర్చను ప్రక్కదారి పట్టించడానికి, అసలు చర్చకే అంబేడ్కర్ గారి విషయాన్ని రాకుండా చేయడానికి ప్రయత్నం చేయడమనేది సిగ్గుమాలిన చర్య. ఇటువంటి విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. డా.బాబా సాహేబ్ అంబేడ్కర్ గారు దళితులకు రిజర్వేషన్లను కల్పించడం మాత్రమే కాదు. ఈ సమాజంలో ఉన్న అంటరానితనాన్ని నిర్మూలించడం కోసం, అస్పృస్యతా నివారణ కోసం పాటు పడిన వ్యక్తి, మహిళల్లో విద్యావ్యాప్తికి కృషి చేసిన వ్యక్తి. జ్యోతిరావ్ పూలే, సావిత్రిబాయ్ పూలే యొక్క ఇన్‌స్పిరేషన్‌తో ఆ రోజుల్లోనే మహిళల చదువు కోసం పాటుపడిన వ్యక్తి. హిందు కోర్టు బిల్లును మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పిస్తూ ఆ రోజున రాజ్యాంగంలో పొందుపరిస్తే ఆరోజున అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు అనేక రకాలుగా అడ్డు తగిలి ఆ హిందూ కోర్టు బిల్లుని రాజ్యాంగంలో పొందుపరచకుండా ప్రక్కకు పంపించిన పరిస్థితి. దానికి చింతించిన డా.బాబా సాహేబ్ అంబేడ్కర్ గారు ఆరోజున కేంద్ర మంత్రి మండలి నుంచి బయటకు వచ్చిన సంగతిని మనం గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉంది.

అదేవిధంగా డా.బాబా సాహేబ్ అంబేడ్కర్‌ని కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ బ్లడ్డే అయిన ఈ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కూడా రాజశేఖరరెడ్డి గారి దగ్గర నుంచి రాజశేఖర రెడ్డి గారి తన యుని వరకు ఒకటే కాబట్టే కాంగ్రెస్ పార్టీ ఆరోజున డా.బాబా సాహేబ్ అంబేడ్కర్‌గారు ఎన్నో సార్లు పార్లమెంటుకు పోటీ చేసినా, రాజ్యాంగ పరిషత్తు ఎన్నికల్లో పోటీ చేసినా ఆయన్ని ఓడించింది కాంగ్రెస్ పార్టీ. కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చిన ఈ వైఎస్ఆర్ పిల్ల కాంగ్రెస్ పార్టీ

ఈరోజున డా.బాబా సాహేబ్ అంబేడ్కర్ గారి మీద చర్చను ఈ శాసనసభలో అడ్డుకోవడమనేది సిగ్గుమాలిన చర్యగా భావిస్తున్నాను. ఈ రోజు ఇప్పటికైనా అర్థవంతమైన చర్చ జరగాలి, అంబేడ్కర్ వాదం ప్రజల్లోకి వెళ్లాలి. మా ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఈ ప్రజలందరూ తెలుసుకునే దానికి ఈ 125వ జన్మ దినోత్సవ వేడుకల్లో ప్రతి ఒక్కరు ఈ రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్రం యావత్తు జరుపుకునే దానికి, ఘనంగా నిర్వహించుకునే దానికి అవకాశం కల్పించే దానికి ఈ చర్చ అర్థవంతంగా జరపడానికి అందరూ సహకరించాలని ఈ సందర్భంగా తెలియజేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలను తెలియజేసుకుంటూ ముగిస్తున్నాను.

(అంతరాయం కొనసాగింది)

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, డా.బాబా సాహేబ్ అంబేడ్కర్ గారి 125వ జన్మదిన సంవత్సరం సందర్భంగా ఈ చర్చా కార్యక్రమం పార్లమెంటులో జరిగింది. పార్లమెంటులో జరగడమే కాకుండా ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా సంబరాలను చేసుకోవాలి, ఉత్సవాలను చేసుకోవాలని నిర్ణయించిన సంగతి కూడా మనందరికీ తెలుసు. దానిని పురస్కరించుకొని ఈరోజున మనం కూడా మన శాసనసభలో పార్లమెంటులో ఏ విధంగా జరిగిందో, ఏ సబ్జెక్టు మీదైతే జరిగిందో మనం కూడా ఈరోజున ఇక్కడ డిస్కస్ చేయాలని నిర్ణ యించడం జరిగింది. ఈవెన్ పార్లమెంటులో సభ స్తంభించినప్పటికీ అక్కడ ఉండే ప్రతిపక్షాలన్నీ కూడా అంబేడ్కర్ గారి ఇష్యూ వచ్చేటప్పటికీ వాళ్లందరూ కోఆపరేట్ చేశారు. కోఆపరేట్ చేసి అంబేడ్కర్ గారి యొక్క ఈ అంశం మీద చర్చించిన తర్వాత చర్చ పూర్తయిన తర్వాతనే మిగతా అపోజిషన్ అంతా కూడా including Main Congress Party మిగతా విషయాల మీద మామూలుగా స్పందించారు. కాని ఇక్కడ పరిస్థితి దురదృష్టకరంగా ఉంది. ఎందుచేతనంటే ఇక్కడ చూస్తుంటే అంబేడ్కర్ లేరు, జగ్జీవన్ రాం లేరు, గాంధీ లేరు, సత్యం లేదు, జయం లేదు, ఏదీ లేకుండా వీళ్లు ఒక్కటే కార్యక్రమం పెట్టుకున్నారు. శాసనసభ జరగకూడదు, మేము అనుకున్నవే జరగాలనే రీతిలో వ్యవహారిస్తున్నారు. మరొక్కసారి మీరు అవకాశం ఇవ్వండి అంబేడ్కర్ గారి గురించి ఏమైనా మాట్లాడతారేమో ఈ సబ్జెక్టు మీద మాట్లాడేటట్లయితే మాకు అభ్యంతరం లేదు. కానీ అంబేడ్కర్ గారి మీద డిస్కషన్ పూర్తయిన తర్వాత మాత్రమే కాల్ మనీ మీద స్టేట్‌మెంట్ ఇస్తాము. కాల్ మనీ మీద స్టేట్‌మెంట్ ఇచ్చిన తర్వాతే ప్రతిపక్షాలు గానీ మిగతా వాళ్లు ఎవరైనా గానీ మాట్లాడటానికి, ఆ విధంగా చర్చించుకోవడానికి అవకాశం ఉంది. ఇది గవర్నమెంటు యొక్క స్టాండు.

(ఈ దశలో వెల్‌లో కొందరు, గౌరవ సభాపతి పోడియం దగ్గర మరి కొందరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు నిలబడి 'కా.మ సిఎం డౌన్ డౌన్ ' అంటూ నినాదాలను చేయసాగారు)

అందుచేత ఈ విధంగా కంటిన్యూస్‌గా చేయడం మంచి పద్ధతి కాదు. ఆ రోజున రాజ్యాంగాన్ని నిర్మించింది మనం ప్రజాస్వామ్యాన్ని ఏర్పాటు చేసుకోవడానికి చేసిన ఆలోచనను అంబేడ్కర్ గారు చేశారు. కానీ ప్రజాస్వామ్యం అంటే మంచిగా ప్రజలకు ఉపయోగపడే సంస్థగా ఉండాలని ఈ చట్టసభల యొక్క ప్రధాన ఉద్దేశం. ఈ చట్ట సభలను అందుకు క్రియేట్ చేశారు తప్ప రౌడీల గురించి, గుండాల గురించి, అవినీతి పరుల గురించి చట్ట సభలను క్రియేట్ చేయలేదు. ఎందుచేతంటే అంబేడ్కర్‌గారు చాలా స్పష్టంగా రాజ్యాంగంలో ప్రజాస్వామ్యం కావాలి.

ఉ.10.50

పార్లమెంట్‌లో ప్రజాస్వామ్యం కావాలి. ఈ పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో మంచి నాయకులు కావాలనేటటువంటిది. కానీ, మనం ఈరోజున ఉన్నటువంటి పరిస్థితిని చూస్తుంటే ఇటువంటి క్రిమినల్స్ అంతా కూడా చార్జ్‌షీట్‌లో ఉన్నటువంటి వాళ్లు, క్రిమినల్ యాక్టివిటీస్ ఉన్నటువంటి వాళ్లు, అనేక రకాలుగా తప్పుడు పనులు చేసినటువంటి వాళ్లు ఈనాడు చట్ట సభల్లోకి వచ్చి ఈ విధమైనటువంటి కార్యక్రమాలు చేస్తున్నారంటే వాళ్ల యొక్క క్యారెక్టర్ నిరూపణ జరుగుతుందనేటటువంటిది చాలా స్పష్టంగా అర్థమవుతుంది. మరొకసారి నేను ప్రతిపక్షనాయకులకు విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు డా.బి.ఆర్.అంబేడ్కర్ గారి యొక్క అంశంపైన మాట్లాడండి. మాకేమి అభ్యంతరం లేదు. మీరు మాట్లాడేటట్లైతే గౌరవ స్పీకర్ గారు కూడా టైమ్ ఇస్తారు. లేదంటే గౌరవ స్పీకర్ గారు గానీ, గవర్నమెంట్ గానీ necessary action తీసుకోవడం జరుగుతుంది.

(ప్రతిపక్షపార్టీ సభ్యులు శ్రీమతి ఆర్.కె.రోజ, శ్రీమతి వి.కళావతి, శ్రీమతి జి.చరితా రెడ్డి, సర్వశ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, పి.రాజన్నదొర, కె.సర్వేశ్వరరావు, శ్రీమతి పి.పుష్పశ్రీవాణి, కుమారి అఖిలప్రియ, శ్రీమతి వి.రాజేశ్వరి, శ్రీమతి ఉప్పులేటి కల్పన, పి.రవీంద్రనాథ్ రెడ్డి తదితరులు "కాల్‌మనీ - సెక్స్ రాకెట్‌లో టి.డి.పి. నాయకుల దందా..... వారికి చంద్రబాబు అండ" "కాల్‌మనీ - సెక్స్ రాకెట్‌లో టి.డి.పి. నాయకుల దందా....... సూత్రధారులకు చంద్రబాబు అండ" "ఇదేనా అంబేడ్కర్ గారికి మీరిచ్చే గౌరవం?" అని వ్రాసి ఉన్న ప్లకార్డ్స్ చేతబూని, పోడియం వద్ద నిల్చొని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

(ప్రతిపక్షపార్టీ సభ్యుల చేత పోడియం వద్ద నుంచి నినాదాలు కొనసాగింపు, సభకు అంతరాయం)

MR SPEAKER: Jagan Mohan Reddy garu....... మీ సభ్యులందరు కూడా దయచేసి కూర్చోని ఈ సబ్జెక్ట్ పైన మాట్లాడాలని కోరుతున్నాను. దయచేసి ఎవరైనా మాట్లాడాలనుకుంటే, ఎంత మందైనా మాట్లాడవచ్చు. I appeal to all of you to please go back to your seats. Then, I will give your leader an opportunity to speak about Dr.B.R.Ambedkar. దయచేసి కూర్చోండి. శ్రీమతి పీతల సుజాత గారు..........

శ్రీమతి పీతల సుజాత (చింతలపూడి): థ్యాంక్యూ అధ్యక్షా, ఈరోజున ఒక మంచి డిస్కషన్ మన క్రొత్త అసెంబ్లీలో జరగడానికి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ప్రతిపాదన తీసుకొస్తే, అది కూడా మన భారత రాజ్యాంగ నిర్మాత, పీడిత, తాడిత బడుగు, బలహీన వర్గాలకు ఆరాధ్యదేవుడైనటువంటి డా.బి.ఆర్.అంబేడ్కర్ గారి యొక్క జయంతి ఉత్సవాలు, అదే విధంగా భారత రాజ్యాంగం 125 సంవత్సరాల ఉత్సవాలు జరుపుతున్న సందర్భంగా, అసలు ఆ మహానీయున్ని స్మరిస్తూ అందరికి కూడా ఇంకా మంచి డిబేట్ ఈ అసెంబ్లీలో జరగాలని, అదే విధంగా ప్రతి ఒక్కరికి కూడా ఇదొక దశ, దిశ నిర్దేశంగా ఉండాలని, Youth లో గానీ, దేశ, రాష్ట్ర ప్రజల్లో గానీ ప్రత్యేకమైన చర్చ అనేది డా.బి.ఆర్.అంబేడ్కర్ గారి గురించి చేస్తే definite గా మన రాజ్యాంగానికి వారు ఎంతగానో రూపకల్పన చేసి, మనకెన్ని విధి విధానాలు తీసుకువచ్చారో, అదే విధంగా పీడిత, తాడిత, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి గాను ఆయన ఎంతగా కృషి చేశారనే విషయాన్ని మనం మననం చేసుకోవాల్సిన అవసరముంది. ఇట్లాంటి చర్చ సభ ముందుకు రావడం ఒక మంచి అవకాశంగా భావించాల్సిన అవసరముంది. ఇదొక శుభపరిణామం. నాకు చాలా గర్వంగా ఉంది. ఈరోజున డా.బి.ఆర్.అంబేడ్కర్ గారి యొక్క మాటను మన చట్ట సభలో మాట్లాడుకునే అవకాశం, ఆ చర్చను సభ ముందు పెట్టే అవకాశం గౌరవ ముఖ్యమంత్రి గారికి రావడం నిజంగానే మేమంతా దళితులుగా చాలా గర్వపడుతున్నాం. ఈరోజున మేమంతా కూడా చాలా సంతోషపడుతున్నాం. ఇట్లాంటి శుభ తరుణంలో ఒక శని లాగా, "డా.బి.ఆర్.అంబేడ్కర్ గారి పేరునే అసెంబ్లీలో ఉచ్చరించడానికి వీలు లేదు" అనే ఒక నిరంకుశ వైఖరితో ఈరోజున గౌరవ ప్రతిపక్షనాయకులు సభలో వ్యవహరిస్తున్న తీరు ఏదైతే ఉందో అది చాలా సిగ్గుచేటు. "క్రూరత్వం కంటే భిన్నత్వం చాలా నీచమైనది" అని మన డా.బి.ఆర్. అంబేడ్కర్ గారు చెప్పారు. అందులో భాగంగానే ఈరోజున ఎంత నీచాతినీచంగా వీళ్లు సభను స్టాల్ చేస్తున్నారో, సభ్య సమాజం ముఖ్యంగా పేద, బడుగు, బలహీన వర్గాలు చాలా బాధ పడుతున్నాయి. ఆయా వర్గాల ఆగ్రహా, వేశాలకు వీళ్లు గురికాక తప్పదు. ఈరోజున మనకు దిశ దశ నిర్దేశం చేసినటువంటి నాయకుడు, మహానుభావుడు డా.బి.ఆర్. అంబేడ్కర్ గారు. అట్లాంటి మహా నాయకుడు వారు. వారి పేరు ఉచ్చరిస్తేనే మన జన్మ ధన్యమవుతుంది. ఆయనకు సంబంధించిన డిస్కషన్ సభలో చేస్తే వీళ్లకెందుకు అంత బాధ? ఆయన మాటను ఇట్లాంటి చట్ట

సభలో మాట్లాడుతుంటేనే  ఎవరికైనా ఒళ్ళు పులకించిపోతుంది. ఇట్లాంటి శుభ తరుణంలో ప్రతిపక్షం వాళ్ళు తీరు చాలా బాధాకరం. "మాకు డా.బి.ఆర్.అంబేడ్కర్ గారి డిస్కషన్ ఇంపార్టెంట్ కాదు, మాకు వేరే విషయాలు ఇంపార్టెంట్" అనే దోరణిలో ప్రతిపక్షనాయకులు మాట్లాడుతున్నారంటే, వాళ్ల పతనానికి ఇదే నాంది.  అటు వైపు కూడా దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల ఓట్లతో గెలిచి అసెంబ్లీలో ఎమ్మెల్యేలుగా అడుగుపెట్టిన వాళ్లున్నారు. అదే విధంగా ప్రతిపక్షపార్టీ నాయకులందరు కూడా బడుగు, బలహీన, దళిత వర్గాల యొక్క ఓట్లతో గెలిచి వచ్చారు. ఈ రకంగా దళితులను అవమానించే విధంగా, దేశ ప్రజలను, రాష్ట్ర ప్రజలను అవమానించే విధంగా  సభను స్టాల్ చేస్తున్నారంటే చరిత్ర ప్రతిపక్షపార్టీ సభ్యులను క్షమించదు. ముఖ్యంగా ఎస్సీలు గానీ, బడుగు, బలహీన వర్గాలెవరూ వీళ్లను క్షమించరు. కచ్చితంగా ఈ విషయాన్ని చాలా తీవ్రంగా పరిగణించాల్సి ఉంది. మేం దీన్ని చాలా ఖండిస్తున్నాం. ప్రజలందరు కూడా మీకు చెప్పుదెబ్బలు కొడతారు. దయచేసి మీరు విజ్ఞతతో వ్యవహరించండి. డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు ఒక మహానుభావుడు మరియు దేవుడు.

(ప్రతిపక్షపార్టీ సభ్యుల చేత పోడియం వద్ద నుంచి నినాదాలు కొనసాగింపు, సభకు అంతరాయం)

శ్రీ యనమల రామకృష్ణుడు:  అధ్యక్షా...........

MR SPEAKER: Yes.  Minister for Legislative Affairs…

(INTERRUPTIONS)

దయచేసి మీరు మీ స్థానాల్లోకి వెళ్లి కూర్చోండి. మీరు కూడా మాట్లాడుదురు. దయచేసి వెళ్లి కూర్చోండి. మీరు కూడా మాట్లాడండి.

శ్రీ యనమల రామకృష్ణుడు:  అధ్యక్షా,  ప్రధాన ప్రతిపక్షానికి డా.బి.ఆర్.అంబేడ్కర్ గారి గురించి మాట్లాడే అవకాశం ఇచ్చినప్పటికి కూడా, అనేక సార్లు  మేం అప్పీల్ చేసినప్పటికి కూడా వాళ్లు డా.బి.ఆర్.అంబేడ్కర్ గారి గురించి మాట్లాడటానికి ఇష్టపడటం లేదు.  ఇష్టపడకపోగా మరొకవైపు శాసనసభ జరగకూడదనే పట్టుదలే తప్ప వాళ్లకు  మరొక కార్యక్రమం లేదు. అందుచేత, ఈ విధంగా ప్రతిపక్షపార్టీ సభ్యులు continuous గా సభను స్టాల్ చేస్తున్నందుకు గౌరవ సభ్యులను సస్పెండ్ చేయడానికి పర్మిషన్ ఇవ్వవల్సిందిగా మిమ్మల్ని కోరుతున్నాను.

SRI YANAMALA RAMAKRISHNUDU (Minister for Legislative Affairs): Sir, with your permission, I beg to move:

"That under sub rule (2) of Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the

following Members named by the Hon'ble Speaker, be suspended from the service of the House till the end of the discussion on Dr.B.R.Ambedkar."

SARVASRI:

01. N.AMARNATHA REDDY

02. S.B.AMZAD BASHA

03. P.ANIL KUMAR

04. M.ASHOK REDDY

05. CHEVIREDDY BHASKAR REDDY

06. A.CHAND BASHA

07. SMT G.CHARITA REDDY

08. P.DAVID RAJU

09. MEKAPATI GOWTHAM REDDY

10. KAKANI GOVARDHAN REDDY

11. Y.ISAIAH

12. C. JAGGI REDDY

13. G. JAYARAM

14. T. JAYARAMULU

15. K. JOGULU

16. SMT. V.KALAVATHI

17. SMT. U. KALPANA

18. M. MANI GANDHI

19. S.V.MOHAN REDDY

20. SHAIK MOHAMMAD MUSTAFA

21. B.MUTYALA NAIDU

22. BHUMA NAGI REDDY

23. K. NARAYANA SWAMY

24. JYOTHULA NEHRU

25. R.PRATAP KUMAR REDDY
26. SMT. PUSHPA SRI VANI
27. K. RAGHUPATHI
28. S. RAGHURAMI REDDY
29. PEEDIKA RAJANNA DORA
30. B.RAJASEKHAR REDDY
31. B.RAJENDRANATH
32. SMT. V. RAJESWARI
33. K.RAKSHANA NIDHI
34. CH.RAMACHANDRA REDDY
35. P.RAMACHANDRA REDDY
36. A.RAMAKRISHNA REDDY
37. P. RAMA RAO
38. GOTTIPATI RAVI KUMAR
39. P.RAVINDRANATH REDDY
40. SMT R.K. ROJA
41. Y.SAI PRASADA REDDY
42. K.SANJEEVAIAH
43. K. SARVESWARA RAO
44. KORAMUTLA SRINIVASULU
45. K.SRIDHAR REDDY
46. GADIKOTA SRIKANTH REDDY
47. G.SRINIVASA REDDY
48. K.SRI VENKATESWARA RAO
49. V.SUBBA RAO
50. P. SUNIL KUMAR
51. M.SUNIL KUMAR

52. A.SURESH

53. D.THIPPA REDDY

54. MEKA VENKATA PRATAP APPA RAO

55. K.VENKATA RAMANA MURTHY

56. J. VENKATA REDDY

57. Y. VISWESWARA REDDY

58. KUM. AKILA PRIYA

MR SPEAKER: Motion moved. Now, the Question is:

"That under sub rule (2) of Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following Members named by the Hon'ble Speaker, be suspended from the service of the House till the end of the discussion on Dr.B.R.Ambedkar."

SARVASRI:

01. N.AMARNATHA REDDY

02. S.B.AMZAD BASHA

03. P.ANIL KUMAR

04. M.ASHOK REDDY

05. CHEVIREDDY BHASKARA REDDY

06. A.CHAND BASHA

07. SMT G.CHARITA REDDY

08. P.DAVID RAJU

09. MEKAPATI GOWTHAM REDDY

10. KAKANI GOVARDHAN REDDY

11. Y.ISAIAH

12. C. JAGGI REDDY

13. G. JAYARAM

14. T. JAYARAMULU

15. K. JOGULU
16. SMT. V.KALAVATHI
17. SMT. U. KALPANA
18. M. MANI GANDHI
19. S.V.MOHAN REDDY
20. SHAIK MOHAMMAD MUSTAFA
21. B.MUTYALA NAIDU
22. BHUMA NAGI REDDY
23. K. NARAYANA SWAMY
24. JYOTHULA NEHRU
25. R.PRATAP KUMAR REDDY
26. SMT. PUSHPA SRI VANI
27. K. RAGHUPATHI
28. S. RAGHURAMI REDDY
29. PEEDIKA RAJANNA DORA
30. B.RAJASEKHAR REDDY
31. B.RAJENDRANATH
32. SMT. V. RAJESWARI
33. K.RAKSHANA NIDHI
34. CH.RAMACHANDRA REDDY
35. P.RAMACHANDRA REDDY
36. A.RAMAKRISHNA REDDY
37. P. RAMA RAO
38. GOTTIPATI RAVI KUMAR
39. P.RAVINDRANATH REDDY
40. SMT R.K. ROJA
41. Y.SAI PRASADA REDDY

42. K.SANJEEVAIAH

43. K. SARVESWARA RAO

44. KORAMUTLA SRINIVASULU

45. K.SRIDHAR REDDY

46. GADIKOTA SRIKANTH REDDY

47. G.SRINIVASA REDDY

48. K.SRI VENKATESWARA RAO

49. V.SUBBA RAO

50. P. SUNIL KUMAR

51. M.SUNIL KUMAR

52. A.SURESH

53. D.THIPPA REDDY

54. MEKA VENKATA PRATAP APPA RAO

55. K.VENKATA RAMANA MURTHY

56. J. VENKATA REDDY

57. Y. VISWESWARA REDDY

58. KUM. AKILA PRIYA

(PAUSE)

The motion was carried and the Members were suspended from the service of the House till the end of the discussion on Dr.B.R.Ambedkar.

Now, I request the suspended Members to leave the House. The suspended Members may please leave the House.

11.00am

MR. SPEAKER : Suspended Members may please leave the House.

(ఈ దశలో శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు శ్రీ కె. శ్రీనివాసులు, శ్రీ చెవిరెడ్డి భాస్కరరెడ్డి కొద్ది నిమిషాలపాటు, పోడియం ముందు నిలుచుండి పోయారు. శ్రీ వెంకటేశ్వరరావు "కాల్‌మనీ,

సెక్స్ రాకెట్‌లో టిడిపి నాయకుల దందా" "సూత్రధారులకు చంద్రబాబు అండ" అని రాసి ఉన్న ప్లకార్డును ప్రదర్శిస్తూ ఇది అన్యాయం సార్ అన్నారు)

(ప్రతిపక్ష సభ్యుల్లో కొందరు పోడియం ముందు కూర్చుండగా, కొద్దిమంది సభ్యులు నిలుచుని "ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం" "*** రాజ్యం, *** రాజ్యం" అంటూ నినాదాలు చేయసాగారు. సభ్యులు శ్రీ కె.శ్రీధర్ రెడ్డి అంబేడ్కర్‌ను అవమానిస్తున్న "సీఎం చంద్రబాబు డౌన్ డౌన్" " సీఎం చంద్రబాబు డౌన్ డౌన్" అంటూ నినాదాలు చేయసాగారు. శ్రీమతి ఆర్.కె. రోజ, శ్రీమతి ఉప్పులేటి కల్పనలు "మహిళల జీవితాలు సర్వనాశనం చేసిన చంద్రబాబు డౌన్ డౌన్" ***.. అన్నారు)

MR. SPEAKER : Please leave the House. Suspended Members may please leave the House..

(పోడియం ముందున్న ప్రతిపక్ష సభ్యులు "ప్రజాధనాన్ని తూట్లు పొడుస్తున్న చంద్రబాబు డౌన్ డౌన్, "ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం" "దోపిడి రాజ్యం, దొంగల రాజ్యం" "రాజ్యాంగాన్ని అవమానిస్తున్న సీఎం చంద్రబాబు డౌన్ డౌన్" అంటూ నినాదాలు కొనసాగించారు.)

MR. SPEAKER: Please leave the House.

(శ్రీమతి ఆర్‌కె.రోజ, శ్రీమతి ఉప్పులేటి కల్పనలు "చంద్రబాబు నిరంకుశ వైఖరి నశించాలి", "మహిళల జీవితాలు సర్వనాశనం చేస్తున్న తెలుగుదేశం నశించాలి" "మహిళల జీవితాలు సర్వనాశనం చేస్తున్న చంద్రబాబు డౌన్‌డౌన్" "*** సీఎం డౌన్‌డౌన్" *** సీఎం డౌన్‌డౌన్" "*** సీఎం డౌన్ డౌన్" " *** సీఎం డౌన్ డౌన్" "రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న చంద్రబాబు డౌన్‌డౌన్" "చంద్రబాబు నిరంకుశ వైఖరి నశించాలి" "ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్న చంద్రబాబు డౌన్ డౌన్" అంటూ నినాదాలు చేయసాగారు)

MR.SPEAKER : Please leave the House.

(ఈదశలో అధికారపక్ష సభ్యులు శ్రీమతి వి.అనిత, శ్రీమతి ఎం.గీత, శ్రీ వి. హనుమంతరాయ చౌదరి, మరికొంతమంది తమతమ స్థానాలనుండి లేచి నిలుచున్నారు)

*** Expunged as ordered by the Chair

*** Expunged as ordered by the Chair

(ఈ దశలో అధికార, ప్రతిపక్ష సభ్యులచే నినాదాలు, ప్రతినినాదాలు .... సభకు అంతరాయం )

(ఈ దశలో  ప్యానల్ ఛైర్మన్ శ్రీ బి.కె.పార్థసార్థసారధి అధ్యక్ష స్థానంలో ఉన్నారు. )

ఛైర్మన్  ః  సభ్యులు సహకరించాలి. దయచేసి సహకరించండి.

(పోడియం ముందున్న ప్రతిపక్ష సభ్యులచే నినాదాల  కొనసాగింపు)

ఛైర్మన్ః సస్పెండ్ అయిన ఎంఎల్ఏలను మరొక్కసారి రిక్వస్ట్ చేస్తున్నాను, దయచేసి సహకరించండి. మార్షల్స్..

(ఈ దశలో మార్షల్స్ సభలోకి ప్రవేశించారు. ప్రతిపక్ష సభ్యులను సభ నుండి వెలుపలకు పంపించ సాగారు. ప్రతిపక్ష సభ్యులు ఇది అన్యాయం సార్ అంటూ సభనుండి బయటకు వెళ్లారు.)

**11.10am**

ఛైర్మన్ః యామిని బాలగారు.

శ్రీమతి  బి. యామిని బాలః అధ్యక్షా, చాలా సంతోషం. మీరు జిల్లా పార్టీ అధ్యక్షులుగా, మేము ఎమ్మెల్యేలుగా, తిరిగి మీరు స్పీకర్‌గా మీ ముందు మేము మాట్లాడటం చాలా సంతోషదాయకం. ముఖ్యంగా ప్రపంచ ఖ్యాతి గడించిన డా. బి.ఆర్.అంబేడ్కర్ గారి గురించి నాలుగు మంచి మాటలు మాట్లాడటానికి కూడా ఇష్టపడని ప్రతిపక్ష సభ్యులు, పలుమార్లు సభను స్టాల్ చేస్తూ, ప్రతిపక్ష సభ్యులైన ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలకు కూడా మాట్లాడటానికి అవకాశం లేకుండా, మహా నాయకుని గురించి చర్చించే అవకాశం ఇవ్వకుండా, నియంత ధోరణితో వారి అధినాయకుడు పలుమార్లు కేకలు, గోలలకే పరిమితం చేసి సభనుండి  నిష్క్రమించిన తరువాత మాకు మాట్లాడడానికి అవకాశం కలిగించిన మీకు మా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే మా దళిత బిడ్డలు ఈ స్థాయికి రావడం చాలా గొప్ప అవకాశం.  అవకాశం కల్పించిన డా.బాబా సాహెబ్ అంబేడ్కర్ గారికి సభాముఖంగా మా ధన్యవాదాలను తెలుపుతున్నాం అధ్యక్షా.

(ఈ సందర్భంలో సభా నాయకుడు గౌరవ ముఖ్యమంత్రి సభలోకి వచ్చారు)

ఛైర్మన్ః గోరంట్ల బుచ్చయ్య చౌదరిగారు.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి గ్రామీణం)ః అధ్యక్షా, ప్రజాస్వామ్యంలో అధికార పక్షానికి, ప్రతిపక్షానికి ప్రధాన బాధ్యతలుంటాయి. ప్రభుత్వం చేసే తప్పొప్పులను విమర్శణాత్మకంగా, constructive criticism' తో చెప్పేందుకు కూడా అవకాశం ఉంటుంది. అలాగే చట్ట సభకు, సభ్యులకు కూడా కొన్ని హక్కులున్నాయి. ఏదైనా సరే ప్రజా సమస్యని ఇక్కడ వెలుగులోకి తెచ్చి, వాటి పరిష్కారం కోసం, లేదా ప్రభుత్వంలో గానీ, అధికారులలో గానీ ఎక్కడైనా లోపాలుంటే వాటిని సరిచేసే దానికి ముఖ్య వేదిక శాసనసభ.

ముఖ్యంగా క్వశ్చన్ అవర్. క్వశ్చన్ అవర్ అనేది శాసనసభ్యుల యొక్క హక్కు. అటు అధికార పక్షం, ప్రతిపక్షం, అన్ని పక్షాలకు కూడా అవకాశం వస్తుంది. ఆయా నియోజకవర్గాల్లో, ఆయా జిల్లాల్లో, రాష్ట్రంలో ఉన్న ప్రధాన సమస్యలపైన చర్చించేదానికి ఒక పరిష్కార మార్గం కనుక్కొనేందుకు ఈ సభ ఒక వేదికగా ఉంటుంది. అనుకోకుండా రాష్ట్ర పునర్విభజన తర్వాత వచ్చిన ఈ సభలో ప్రధాన ప్రతిపక్షంగా వైఎస్సార్ పార్టీ, ఆ నాయకుడు ఉన్న తర్వాత ఇప్పటివరకూ ఏరోజూ కూడా క్వశ్చన్ అవర్ మాక్జిమమ్ ఒకటి లేదా రెండు సార్లు తప్పితే ఏనాడూ కూడా చర్చించబడలేదు. నా వరకు నాకు నా నియోజకవర్గ ప్రజలు నా దృష్టికి అనేక సమస్యలు తెచ్చారు. ఈ రోజున పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి సంబంధించిన క్వశ్చన్ కూడా ఉంది. అక్కడ జీతాలు లేక ఇబ్బంది పడుతున్నారు. దానిని కూడా పునర్నిర్మాణం చేయవలసిన అవసరం ఉంది. కానీ డిబేట్‌కు అవకాశం లేకుండా, పరిష్కార మార్గం లేకుండా పోయింది. ఇలాగే అందరివీ. వైఎస్సార్ పార్టీ వాళ్లవి కావొచ్చు, అధికార పక్షం వాళ్లవి కావొచ్చు. మరి ఏ ఉద్దేశంతోనో స్టాల్ చేయటం, ప్రతీసారీ కూడా వాయిదా తీర్మానం ఇవ్వడం మనమూ చూశాం. తమకి, మా అందరికీ కూడా సుదీర్ఘ అనుభం ఉంది. ఏదైనా వాయిదా తీర్మానం ఇస్తే దానిని తమరు తిరస్కరించిన తర్వాత దానిని వేరే ఫార్మ్‌లో చర్చిస్తారు. కానీ అదే మొండిపట్టుదలగా పడుతున్నారు. కారణం ఒకటే వాళ్లది ఒకటే ధ్యేయం. వాళ్లని వాళ్ల నాయకుడే నడపడం, నాయకుడే పోడియం దగ్గరకు పంపించేసి, హావభావాలతో సభను స్టాల్ చేసే విధానాన్ని మనం ఖండించాల్సిన అవసరముంది. వాళ్లు లేరు అని నేను మాట్లాడటం లేదు. ఇది చాలా దురదృష్టం. ఈ విషయం ప్రజలకు వెళ్లాలి. రాష్ట్రంలో ప్రజలు తెలుసుకోవల్సి ఉంది. 6 కోట్ల సీమాంధ్ర ప్రజానీకం ఇక్కడ జరుగుతోన్న చర్చల సారాంశం మీద అటు ప్రభుత్వాన్ని కూడా విమర్శించకుండా మీరు చూసుకోవలసిన అవసరం ఉంది. ప్రతిపక్ష పాత్ర ఎలా ఉందీ, ప్రతిపక్షం వలన ఈ సభలో ఏ విధమైన చర్చలూ జరగకుండా పోతున్నాయన్నది ప్రజలకు తెలియాల్సిన అవసరముంది. భర్తృహరి సుభాషితము ఒకటి ఉంది. "తివిరి ఇసుమము నుండి తైలంబు తీయవచ్చు గానీ, చేరి మూర్ఖుని మనస్సు రంజింప జేయలేము". జగన్మోహనరెడ్డిగారిది అదే విధానం. ఈ మూర్ఖుని మనసుని ఎవరం రంజింపజేయలేం. మీరు, మేము ఎవరు చెప్పినా, ప్రజలు చెప్పినా ఆయనకు అర్థం కాదు.

ఆయన పార్టీ శాసనసభ్యులు బలి పశువులు అయిపోతున్నారు. మేం బలిపశువులు అయిపోతున్నామని వాళ్లు చెబుతూ ఉన్నారు. (అధికార పార్టీ సభ్యుల నుండి చప్పట్లు) "వధ్య శిలకి తరలి వెళ్తున్న బలి పశువులు" లాగా వైఎస్సార్ పార్టీ శాసనసభ్యులు వెళ్తున్నారంటే ఎంత బాధాకరమో మీరే ఆలోచించండి. మనమేమైనా సరదా పడుతున్నామా? గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు ఎంతో సంయమన విధానంలో సస్పెండ్ చేయకుండా చూడాలన్న ఆలోచనతోనే ఎప్పుడూ చెబుతారు. మాలాంటి వాళ్లం ఆవేశపడినా కూడా కాదు కాదు ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం వాళ్లూ కూడా ఏదో చెబుతారులే అంటే ఇవాళ పరిస్థితి ఏంటి అధ్యక్షా? ఎందుకిలా జరుగుతోంది? కనీసం బాధ్యత లేని ప్రతిపక్షం నాయకులు, ఇవాళ డా.బి.ఆర్.అంబేడ్కర్ లాంటి మహాశయుడు భారతదేశ రాజ్యాంగాన్ని రచించి, అన్ని సామాజిక వర్గాలకు సమానత్వాన్ని ప్రసాదించి పెట్టిన మహానుభావుడుకి నివాళులు అర్పించే దానికి కూడా అవకాశం లేకుండా చేయడం ఎంత దురదృష్టం?

ఎస్.. కాల్ మనీ మీద చర్చిస్తాం. ఒకవేళ ఎవరైనా sex scandal చేస్తే వాళ్ల మీద కూడా చర్యలు తీసుకొంటారు. అన్నింటిమీద చర్చ జరుగుతుంది. ముఖ్యమంత్రిగారు గానీ, లేదా శాఖామంత్రిగానీ ప్రకటన చేసిన తర్వాత చర్చ జరుగుతుంది. వేరే ఫార్మ్‌లో చర్చ జరుగుతుంది. ఎప్పుడైనా మనం చూశామా అధ్యక్షా? (ప్రతిపక్ష నేత శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డినుద్దేశించి) ఆయన చెప్పిందే జరగాలని అంటాడు. నేనే ముందు చర్చించాలి. తర్వాతే ముఖ్యమంత్రి, ఎవరైనా చెప్పాలీ. ఇదేమి వితండ వాదన? ఆయన్ని పెట్టుకోమనండి. లోటస్‌పాండ్‌లో పెట్టుకోమనండి. లోటస్‌పాండ్‌లో పెట్టుకుని, ఆయన పట్ల కొలువుదీరి ఆయన ఒక స్పీకర్‌ని పెట్టుకుని, చర్చించుకోమనండి. ఈ చట్ట సభలు ఎందుకు? చట్ట సభలు ఎందుకని అడుగుతున్నాను. ఈ విధానం తప్పు అని ఖండించాల్సిన అవసరముంది. ఆంధ్ర ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నాము. ఇలాంటి తప్పుడు విధానంలో వెళ్తున్న నాయకుడు వల్ల ప్రజాస్వామ్యం అపహాస్యం పాలైపోతోంది.

11.20am

విధి విధానాలన్నీ కూడా చెడిపోతున్నాయి. సమస్యల పరిష్కారానికి వేదికగా నిలవాల్సిన ఈ శాసనసభను ఈవిధంగా స్టాల్ చేయడం దురదృష్టకరం. దీనిని మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇప్పటికైనా దయచేసి, అనేకమంది సామాజికవర్గాల వారు కూడా వైఎస్సార్ పార్టీలో ఉన్నారు. ప్రతీ ఒక్కరికీ మాట్లాడే అవకాశం ఉండాలి. వైఎస్సార్ పార్టీలో కూడా మేధావులు ఉన్నారు. వాళ్లు చెప్పేది కూడా సహృదయంతో తీసుకోవడానికి మనం సిద్ధంగా ఉన్నాం. మన లోపాలను సరిదిద్దుకోవడానికీ సిద్ధంగా ఉన్నాం. దీనిని మేం ఖండిస్తున్నాం. ఇలాంటి విధానాలు రాకుండా, క్వశ్చన్ అవర్ గానీ ఇతర బిజినెస్ కానీ అజెండా ప్రకారం నడవాలి. మనం చూశాం, గత బడ్జెట్

సమావేశంలో ఒక్క బడ్జెట్ మీదైనా మనం చర్చించామా, ఒక అంశం మీదైనా మనం చర్చించామా? రోజూ ఇదే తంతాయె. ఎన్నిసార్లు, ఎన్ని రోజులు.. కొంతమంది అంటారు, ఎందుకు ఎక్కువ రోజులు పెట్టకూడదా అని. ఏంటి ఉపయోగం? 60 రోజులు పెట్టినా, 100 రోజులు పెట్టినా ఇదే తంతు నడిచినప్పుడు, ఎన్ని రోజులు పెడితే ఏంటి...? అని నేను అడుగుతున్నాను. కనుక దయచేసి దీని మీద కూడా ఆలోచించమని సీమాంధ్ర ప్రజానీకానికి మేము విజ్ఞప్తి చేస్తున్నాము. ఇలాంటి బాధ్యతారాహిత్యంతో కూడిన ప్రతిపక్ష నాయకుడు కనీసం రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేడ్కర్ గారికి కూడా ఘనంగా నివాళిలు అర్పించుకోవడానికి అవకాశం లేకుండా చేస్తున్న ఇలాంటి నాయకుడి వల్ల ప్రజాస్వామ్యం అపహాస్యమైపోతోంది. దయచేసి ఆలోచించమని విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు ముఖ్యమంత్రి గారు డా.బి.ఆర్.అంబేడ్కర్ గారి 125వ జయంతి సందర్భంగా స్టేట్‌మెంట్ ఇస్తారు.

శ్రీ నారా చంద్రబాబునాయుడు (కుప్పం) : అధ్యక్షా, ఈరోజు ఒక ముఖ్య పవిత్రమైన కార్యక్రమం, పవిత్రమైన భావంతో చేయవలసిన కార్యక్రమం. డా.బి.ఆర్.అంబేడ్కర్ గారి 125వ జయంతి ఉత్సవాలు మనం చేస్తున్నాం. మన కంటే ముందు పార్లమెంటు సమావేశాలు అయ్యాయి.

శ్రీ నరేంద్రమోదీ గారి నాయకత్వంలో పార్లమెంటులో అన్ని రాజకీయ పార్టీలు కలిసి ఒక భక్తి భావంతో, ఒక పవిత్రమైన భావంతో నివాళులు అర్పించడమే కాకుండా రాజ్యాంగ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకుపోవాలని ఒక నిర్ణయం చేశారు. అలాంటి సందర్భంలో మనమిప్పుడు సమావేశమయ్యాం.

మనం సమావేశమైనప్పుడు, మనం కూడా డా. బి.ఆర్.అంబేడ్కర్ గారి యొక్క 125వ జయంతి ఉత్సవాలను జరిపి, ఈ అసెంబ్లీలో ఘనమైన నివాళి అర్పించడమే కాకుండా ప్రజల్లో కూడా ఈ స్ఫూర్తిని తీసుకుపోవాలి, ప్రజలను కూడా చైతన్యవంతులను చేయాలి అనే కార్యక్రమానికి నాంది పలికాం. అయితే, మీరు బీఏసీలో కూడా చూశారు. బీఏసీలో నేనే ముందుగా ప్రపోజ్ చేశాను. ఫ్లోర్ లీడర్‌గా బీజేపీ తరపున రాజుగారు కూడా ఉన్నారు. నేను ప్రపోజ్ చేసినప్పుడు ఇద్దరు మెంబర్లు (వైఎస్సార్‌సీపీ) ఎవరైతే వచ్చారో, వాళ్ళు ఒప్పుకున్నారు. ఒప్పుకుని, అదేవిధంగా చేయమని చెప్పారు. చెప్పిన తరువాత ఇక్కడకు వచ్చి, ఏవిధంగా

ప్రవర్తించారో అందరం చూశాం. ఇదొక ఉదాహరణ మాత్రమే. నేను అక్కడ కూడా చెప్పాను. మేము స్టేట్‌మెంట్ ఇస్తామని. అదేవిధంగా హౌస్‌లో కూడా నిన్న మాట్లాడుతూ, నేను ఈ చర్చ ప్రారంభిస్తూ, మేము స్టేట్‌మెంట్ ఇస్తాము, మీరు చర్చించండి, మీకు ఎంత కావాలో అంత టైమ్ కూడా తీసుకుని మీరు చర్చించండి అని నేను కూడా అప్పీల్ చేశాను. మెంబర్స్ చాలా మంది అప్పీల్ చేశారు. మీరు కూడా అప్పీల్ చేశారు. అదేమాదిరిగా రాజు(బీజేపీ ఫ్లోర్ లీడర్) గారైతే 'మీరు(గౌరవ సభాపతి) ఎంత టైమ్ ఇస్తారో ఒక క్లారిటీ ఇవ్వమని' అంటే, మీరు(గౌరవ సభాపతి) ఎంతైనా సరే, unlimited time మీరు(వైఎస్సార్‌సీపీ) తీసుకోండి, మీరు మాట్లాడండి, మధ్యాహ్నం లంచ్ అరేంజ్ చేస్తాను, సాయంత్రం వరకు మీరు మాట్లాడండి అని మీరు(గౌరవ సభాపతి) పదే పదే విజ్ఞప్తి చేశారు.

అధ్యక్షా, నేను మళ్ళీ కూడా మిమ్మల్ని రిక్వెస్ట్ చేస్తున్నాను. ఈ చర్చ అయిన తరువాత మీరు ఆ సబ్జెక్ట్ తీసుకోండి. మేము కూడా సిద్ధంగా ఉన్నాం. అన్ని విషయాలూ కూలంకషంగా చర్చించి, ఎవ్వరైనా సరే, అలాంటి చర్యలకు పాల్పడిన వారిపైన యాక్షన్ తీసుకోవలసిన అవసరముంది. ఆ సంగతి నేను చెప్తాను. అయితే, ఇక్కడికి వచ్చేసరికి, బాధేమిటంటే, ఒక పవిత్రమైన కార్యక్రమాన్ని ఏవిధంగా అపవిత్రం చేశాడు. రాజకీయాలను ఏవిధంగా కలుషితం చేశారంటే, చాలా బాధేస్తుంది. ఇది ఎక్కడా జరగని సంఘటన. అలాంటి సంఘటన పట్ల నేను చాలా బాధపడుతూ, చాలా తీవ్రంగా ఖండిస్తున్నాను. ఏదేమైనా ప్రజలకు కూడా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఈరోజు ఇలాంటి కార్యక్రమాన్ని వీళ్ళు(వైఎస్సార్‌సీపీ) ఈవిధంగా చేయగలిగారంటే, ఏవిధంగా వీళ్ళు ప్రవర్తిస్తున్నారు. ఏవిధంగా ప్రజాస్వామ్య విలువలను కాపాడుతున్నారనేది చాలా ముఖ్యం. ఆ విషయం ఆంధ్రప్రదేశ్‌లో ఉండే ప్రజానీకం కూడా గుర్తుపెట్టుకోవాల్సిందిగా, ఒకసారి ఆలోచించాల్సిందిగా వాళ్ళకు కూడా విజ్ఞప్తి చేస్తూ, బాబా సాహెబ్ అంబేడ్కర్ గారి గురించి మనమందరం ఆలోచించాలి.

ఈరోజు ఆయన 125వ జన్మదినోత్సవాన్ని మనం జరుపుకుంటున్నాం. పార్లమెంటులో రెండు రోజులు సుదీర్ఘ చర్చలు జరిగాయి. ఇంకొక ప్రక్కన ఆయన రాసిన రాజ్యాంగాన్ని ప్రపంచం మొత్తం ప్రశంసించే పరిస్థితి వచ్చింది. ఆయన జీవితాన్ని కూడా ఒకసారి చూస్తే, ఎంత స్ఫూర్తిదాయకమంటే, ఆయన చేసిన పనులే కాకుండా ఆయన జీవితం కూడా స్ఫూర్తిదాయకం. మహారాష్ట్రలో కొంకణ్ అనే ప్రాంతంలో రత్నగిరి జిల్లాలోని అంబవడే గ్రామంలో పుట్టారు. రామ్‌జీ అనే ఆయన మాళోజీ మహరాజ్ సైన్యంలో హవల్దార్‌గా పనిచేసేవాడు. రామ్‌జీ భార్య పేరు రమాబాయి. అదేమాదిరిగా, వీరి యొక్క జాతి కూడా చూస్తే, మెహ్తార్ జాతి. ఇది షెడ్యూల్డ్ కులాల్లో ఒక జాతి. అయితే, ఈ జాతి నీతికి, నిజాయితీకి, వీరత్వానికి, పరాక్రమానికి

పెట్టింది పేరు. అదేమాదిరిగా, ఈయన్ను సైన్యంలో సుబేదార్ అంటారు. రామ్‌జీ కొంతకాలం ఆ పదవిలో పనిచేశారు.

డా.బాబాసాహెబ్ అంబేడ్కర్ గారు 14వ సంతానం. 1891లో ఏప్రిల్ 14వ తేదీన, 14 వ సంతానంగా ఆయన పుట్టారు. వారి తండ్రి ఈయన్ను బాగా చదివించాలనే పట్టుదలతో ఉండేవారు. అయితే, వారికి 6 సంవత్సరాల వయస్సులోనే వారి తల్లి చనిపోవడంతో అన్నలు, అక్కల ఆదరాభిమానాలతో పెరిగారు. ఇంకోపక్క చూస్తే 1898లో మొదటి తరగతి ఇంగ్లీష్‌లో నవంబర్ 7 న చేరాడు. పాఠశాలలో చాలా అవమానాలు భరించాడు. అప్పట్లో చిన్న వయస్సులో వివాహాలు జరిగేవి. 1905లో ఆయనకు వివాహం జరిగింది. ఆయన వయస్సు అప్పటికి 14 సంవత్సరాలు. ఆ తరువాత మెట్రిక్యులేషన్ 1907లో పాస్ అయ్యారు. 1912లో బీఏ పాస్ అయ్యారు. 1913 ఫిబ్రవరి 2 న వారి తండ్రి మరణించారు. అప్పుడు భీమ్‌రావు వయస్సు 22 సంవత్సరాలు.

ఆత్మవిశ్వాసానికి మారుపేరు అంబేడ్కర్ గారు. అందుకనే, 1913 జూలై 4న బరోడా మహరాజ్ సహాయంతో అమెరికాలోని కొలంబియా విశ్వవిద్యాలయానికి వెళ్ళి, అక్కడ పీహెచ్‌డీ చేశారు. రోజుకు 18 గంటలు కష్టపడ్డారు. అంతేకాకుండా, ఆయన ఒక పొలిటికల్ లీడరే కాకుండా, ఒక Intellectual. ఆయన చరిత్ర, సాంఘిక శాస్త్రం, మానవ శాస్త్రం, మనో వైజానిక శాస్త్రం, అర్థ శాస్త్రం ఇవన్నీ కూడా చదివారు. విశ్వవిద్యాలయంలో చేరిన రెండు సంవత్సరాలకే ఎం.ఏ. పాస్ అయ్యారు. . కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పీహెచ్‌డీ తీసుకున్నారు. లండన్‌లో న్యాయశాస్త్రం, మరియు అర్థశాస్త్రం చదివారు.

అంతేకాకుండా బరోడా మహరాజ్ దగ్గర ఉద్యోగం చేస్తూ తోటి ఉద్యోగులతో ఎన్నో అవమానాలను భరించారు. అందుకనే ఆయన 1919లో 'మూక్ నాయక్' అనే పత్రిక ప్రారంభించారు. దళిత జాతి విముక్తి కోసం ఈ పత్రిక నడిపారు. మూక్ నాయక్ అంటే మూగవాళ్ళకు నాయకుడు అని అర్థం. ఆరోజుల్లోనే ఆయన ఎంత ప్రగాఢంగా దాన్ని ఏర్పాటు చేశారనేందుకు ఇదొక ఉదాహరణ మాత్రమే. అదేవిధంగా మళ్ళీ 1920 జూలైలో తిరిగి లండన్‌కు వెళ్ళారు. అక్కడ లైబ్రరీలో ఎన్ని పుస్తకాలుంటే, అన్ని పుస్తకాలు అధ్యయనం చేసి ఆయన ఒక intellectual గా తయారు చేయడం కోసం ప్రపంచంలో ఉండే సమస్యలన్నింటినీ అధ్యయనం చేసి, నిమ్నజాతుల ప్రగతి కోసం న్యాయవాదిగా అంబేడ్కర్ గారు బొంబాయిలో స్థిరపడ్డారు. ఆయన జీవితాంతం ఏవిధంగా కష్టపడ్డారనే దానికి ఇదొక ఉదాహరణ మాత్రమే. ఆయన బొంబాయి యూనివర్శిటీ నుండి ఎకనామిక్స్ మరియు పొలిటికల్ సైన్స్ డిగ్రీ కూడా

తీసుకున్నాడు. సాయాజీరావ్ గైక్వాడ్ సహకారంతో 1913లో ఆయన ఆరోజు కొలంబియాకు వెళ్ళడం జరిగింది.

11.30am

అంతే కాకుండా 1917 నాటికే London School of Economics నుండి డాక్టరేట్ పట్టాను పొందడమే కాకుండా అనేక పుస్తకాలు రాశారు. The problem of the Rupee it's origin and it's solution అనే పుస్తకానికి విశేష ఆదరణ వచ్చింది. ఆయన చదువుకునే రోజుల్లో రెండు గ్లాసుల విధానం ఉండేది. ఆయన చిన్నప్పుడు ఎండ్లబండ్లు ఎక్కడానికి వీలులేదు. తరగతిలో తోటి విద్యార్థులతో సమానంగా కూర్చోడానికి వీలులేదు. బావిలో నీరు తీసుకోడానికి వీలులేదు, గుడికి కూడా పోవడానికి కూడా వీలులేదు. ఇలాంటి సామాజిక దౌర్భాగ్యాల్ని భరించారు. అప్పటి నుంచి ఆయనలో రోజురోజుకు పట్టుదల పెరిగింది. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత ఇలాంటి సమస్యలుంటే జస్టిస్ పున్నయ్య కమీషన్‌ను వేశాం.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

రాష్ట్రం మొత్తం అధ్యయనం చేసి అంబేడ్కర్ స్ఫూర్తిని అధ్యయనం చేసిన తరువాత రాజ్యాంగాన్ని పరిరక్షించడం కోసం ఆ స్ఫూర్తితో పనిచేయడం కోసం ఆరోజు ఎస్సీ ఎస్టీ కమీషన్‌ను ఏర్పాటుచేసింది మొదటిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం ప్రభుత్వం అధ్యక్షా.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ఆయన చేసిన కాంట్రిబ్యూషన్‌కు British Government ఆరోజు ఒక అవార్డ్ కూడా ఇచ్చారు. 1932లో Ramsay MacDonold బ్రిటీష్ ప్రధాని Communal Awardను ఇచ్చారు. దానిప్రకారం, అగ్రవర్ణ, నిమ్న, దళిత, ముస్లిం, సిక్కు, భారత క్రిష్టియన్స్‌కు, ఆంగ్లో ఇండియన్స్‌కు రాజ్యాధికారంలో వాటా కల్పించే స్ఫూర్తిని తెచ్చుకోవడం జరిగింది. రాజ్యాంగాన్ని రాసేటప్పుడు, ఆర్థిక, న్యాయ, సామాజిక శాస్త్రాల్లో సంబంధం ఉన్నవారు అంబేడ్కర్ దగ్గర ఎవరూ లేరు. అలాంటి రాజ్యాంగాన్ని రాయడం ఒక్క అంబేడ్కర్ గారికే సాధ్యమని ఆరోజు వారికి అప్పజెప్పారు.

టి.టి.కృష్ణమాచారి చేసిన వ్యాఖ్యలు చెబుతున్నాను. రాజ్యాంగ ముసాయిదా సంఘంలోని ఏడుగురు సభ్యులలో ఒకరు చనిపోయారు, మరొకరు అమెరికాకు వెళ్ళిపోయారు,

ఇంకొకరు రాష్ట్ర వ్యవహారాలలో ఎడతెరిపి లేకుండా ఉన్నారు, మరో ఇద్దరు సభ్యులు ఆరోగ్య కారణాల రీత్యా ఢిల్లీకి దూరంగా ఉన్నారు. ఇక మిగిలింది రాజ్యాంగ ముసాయిదా సంఘ అధ్యక్షులు అంబేడ్కర్ మాత్రమే. అందువల్ల రాజ్యాంగ రచనా భారమంతా పూర్తిగా ఆయన ఒక్కరే మోశారు. అంత ఒత్తిడిలోనూ అద్భుత రాజ్యాంగాన్ని రూపొందించినందుకు మనమంతా ఆయనకు ఋణపడి ఉన్నామని సాక్షాత్తు రాజ్యాంగపరిషత్తులో టి.టి.కృష్ణమాచారి చేసిన వ్యాఖ్యలివి. ఈ వ్యాఖ్యలను గమనిస్తే ఆయన ఎంత ఎఫిషియంట్‌గా పనిచేశారో అర్థమవుతుంది.

అదేవిధంగా సామాజిక ప్రజాస్వామ్య సూత్రంతో భారత రాజ్యాంగాన్ని పరిపుష్టిచేయడం ద్వారా అంబేడ్కర్ గారు ఈ వ్యవస్థలకు గట్టి పునాదులు ఏర్పరిచారు. రాజ్యాంగంలో చాలా విషయాలు వారు తీసుకొచ్చారు. ఆ విషయాలను మనం ఒకసారి గమనిస్తే, సామాజిక స్పృహ లేకుండా కేవలం న్యాయ సూత్రాలతో రాజ్యాంగాన్ని రూపొందిస్తే దానివల్ల అసమానతల చట్రంలో చిక్కుకున్న దేశం నడవడికలో గుణాత్మక మార్పు రాదని అంబేడ్కర్ గారు గుర్తించారు. అందుకే రాజ్యాంగంలోని మూడవ భాగంలో ప్రాథమిక హక్కులకు స్థానం కల్పించారు. ఇది భారత ప్రజలకు అందించిన పరమాద్భుతమైన బహుమతి. భవిష్యత్తులో ఎవరి ద్వారా అయినా పౌరుల హక్కులకు తూట్లుపడే ప్రమాదాన్ని ముందే పసికట్టిన అంబేడ్కర్ గారు 32,226 అధికరణల ద్వారా న్యాయ సమీక్ష కోరే అవకాశాన్ని కూడా వారికి కల్పించడం జరిగింది. హక్కుల పరిరక్షణ కోసం పోరాడి ఆయుధాలుగా నిలిచే ఈ అధికరణలే రాజ్యాంగానికి హృదయం, ఆత్మ అని అంబేడ్కర్ గారు వర్ణించారు.

అంతేకాకుండా, చట్టాలు,  విధానాల రూపకల్పనలలో రాష్ట్రం, కేంద్ర ప్రభుత్వాలు తప్పనిసరిగా దృష్టిలో ఉంచుకోవలసిన కీలకాంశాలుగా ఆదేశిక సూత్రాలకు రాజ్యాంగంలోని నాల్గవ భాగంలో చోటు కల్పించారు. సంక్షేమ రాజ్య ఆవిష్కరణకు ఆదేశిక సూత్రాలను కీలక పునాదిగా అభివర్ణించిన బాబాసాహెబ్, సమున్నత ఆదర్శాలకు, నైతిక విలువలకు కట్టుబడి ఉండాల్సిన అవసరాన్ని పాలకులకు గుర్తుచేశారు. సమాఖ్య విధానాలకు ఆయన నాంది పలికారు. కేంద్రం, రాష్ట్రం ఏవిధంగా ఉండాలో రాజ్యాంగంలో చాలా స్పష్టంగా చెప్పారు. యుద్ధం వచ్చినపుడు, దేశ భద్రత కోసం, కేంద్రానికి అసాధారణ పరిస్థితులలో పూర్తి హక్కులను కేంద్రానికి వచ్చే విధంగా రాజ్యాంగంలో రాశారు. లోకల్ బాడీస్‌కు కూడా ఎనలేని అవకాశాలు ఇచ్చి, స్థానిక స్వపరిపాలన స్ఫూర్తిని ఏ మాత్రం విస్మరించకుండా వారికి కూడా అధికారాలు ఇచ్చిన ఘనత అంబేడ్కర్ గారిదే. ఇలాంటివన్నీ ఆయన ఆరోజు క్రియేట్ చేశారు. ఈ రాజ్యాంగం ద్వారా కొన్ని ఇబ్బందులు కూడా తలెత్తాయి. 1949 నవంబర్ 26వ తేదీన రాజ్యాంగ పరిషత్ సమావేశం  బాబాసాహెబ్ అంబేడ్కర్ సారథ్యంలో ఢిల్లీలోని రాజ్యాంగ హాలులో జరిగింది. ముసాయిదా కమిటీ హిందీ, ఇంగ్లీష్ భాషలలో రాసిన రాజ్యాంగ ముసాయిదాను ప్రజల

ముందు పెట్టారు. దీనిని ఆనాటి రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ గారు, సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వీకరించి ఆమోదించారు. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ యూరోపియన్ దేశాలన్నింటినీ కలిపితే ఎంత జనాభా ఉంటుందో అంతకంటే ఎక్కువ జనాభా కలిగిన భారతదేశానికి రాజ్యాంగాన్ని రూపొందించడం అంటే మాటలు కాదు, రష్యా మినహా యూరప్ దేశాలు ఎప్పుడూ ఒక తాటిపై నడవలేదు. అంతకంటే అధిక జనాభా, అదికూడా భిన్న కులాలు, మతాలు, భాషలు, ఆర్థిక స్థితిగతులకు చెందిన ప్రజలున్న భారతదేశం రాజ్యాంగాన్ని రూపొందించుకోవడం చారిత్రాత్మకం అని వ్యాఖ్యానించారు. 2 సంవత్సరాల 11 నెలల 11 రోజులలో సుధీర్ఘ కసరత్తు చేసి, ఒక ఆదర్శమైన, సమగ్రమైన, ప్రపంచం మొత్తం మెచ్చుకొనేటటువంటి రాజ్యాంగాన్ని అంబేడ్కర్ గారు మనకు అప్పజెప్పారు. 1950, జనవరి 26 నుంచి రాజ్యాంగాన్ని మనం అమలుచేసుకుంటున్నాం. ఆ స్ఫూర్తితో ఈ సభలో సభ్యులు స్వేచ్ఛగా మాట్లాడేందుకు, బడుగు, బలహీన వర్గాలకు రిజర్వేషన్లు వచ్చినా దానికి కారణం ఆయన పొందుపరచిన రాజ్యాంగం తప్ప ఇంకొకటి కాదు. ఆ విషయాన్ని మనందరం గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది.

కొంతమంది విమర్శలు కూడా చేశారు. రాజ్యాంగాన్ని రూపొందించుకునేటప్పుడు ప్రాచీన భారతీయ విలువలు, మనుధర్మ సూత్రాల స్ఫూర్తికి బదులు, బ్రిటన్, అమెరికా, కెనడా తదితర దేశాల రాజ్యాంగంలోని అంశాలు ఇందులో ఎక్కువగా ఉన్నాయని విమర్శించారు. గడిచిన సంవత్సరాలలో అనేక సమస్యలు కూడా వచ్చాయి. ఇందిరాగాంధీ గారు దాదాపు 42 సవరణలు తీసుకొచ్చారు. స్వార్థం కోసం కొందరు ఆ సవరణలు తీసుకొచ్చారు. ఎమర్జెన్సీలో కూడా చేశారు. వీటన్నింటినీ తట్టుకొని, రాజ్యాంగంలో పొందుపరచిన విధానాల వల్ల ముందుకుపోగలిగాం. 43, 44 సవరణల ద్వారా తరువాత వచ్చిన జనతా ప్రభుత్వం ఆ అపసవ్యాలన్నింటినీ సరిచేసి ముందుకు తీసుకువెళ్లారు. జస్టిస్ వెంకటాచలయ్య ఆధ్వర్యంలో రాజ్యాంగ సమీక్షా కమీషన్ ఒకటి వేశారు. వారు కూడా కొన్ని సిఫారసులు చేశారు. ప్రాథమిక హక్కులు, లౌకికవాదం, మానవ హక్కులు, ప్రభుత్వ నిర్వహణ, ఎన్నికల సంస్కరణల వంటి వివిధ అంశాలపై ఈ కమీషన్ సిఫారసులను ఇంకా పూర్తిగా అమలు చేయలేదు. అలాంటి సమస్యలు కూడా కొన్ని ఉన్నాయి.

ఆరోజుల్లో అంబేడ్కర్ గారు నిర్దిష్టమైన ఆలోచనలతో ముందుకు వెళ్లారు. జమ్మూ, కశ్మీర్ విషయంలో చాలా స్పష్టంగా 370 అధికరణ ద్వారా ప్రత్యేక ప్రతిపత్తి కల్పించాలనే ఆలోచన సరైంది కాదంటూ దానిని వ్యతిరేకించారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఉపాధికల్పన కార్యాలయాలు ఏర్పాటుచేయాలనే ఆలోచన కూడా అంబేడ్కర్ గారిదే. వైస్రాయ్ కార్యనిర్వాహక్ మండలిలో కార్మిక మంత్రిగా అంబేడ్కర్ గారు కార్మికులపై పడే పని భారాన్ని

చూసిన తరువాత కార్మికులు పనిచేయాల్సింది 12 గంటలు కాదు 8 గంటలు మాత్రమేనని చాలా స్పష్టంగా చెప్పారు. దానికోసం కృషి చేశారు, సాధించారు.

**ఉ.11.40**

అధ్యక్షా, అదేవిధంగా దామోదర్ వ్యాలీ ప్రాజెక్టు, హీరాకుడ్ ప్రాజెక్టు, సువర్ణదీప్ ప్రాజెక్టు ఏర్పాట్లలో వారి చొరవ, కృషి చాలా ఎక్కువగా ఉంది. అలాంటి ప్రాజెక్టులను సాధించగలిగారు. అదేవిధంగా 1955 సంవత్సరంలోనే బిహార్‌ను పట్నా రాంచీలుగా రెండుగా విభజించాలని, మధ్యప్రదేశ్‌ను ఉత్తర, దక్షిణ ప్రాంతాలుగా విడగొట్టాలని వారు సపోర్టు చేశారు.

అధ్యక్షా, అదేవిధంగా ఇంకొకపక్కన చాలా దేశాలు ఇటీవల కాలంలో మనం చూస్తున్నాం. మనతో సమానంగా స్వాతంత్ర్యం పొందిన చాలా దేశాలు సంక్షోభంలో చిక్కుకుపోయే పరిస్థితి వచ్చింది. కానీ మన రాజ్యాంగంలో పొందుపరిచిన విధానాల వల్ల, ప్రజాస్వామ్య సూత్రాల వల్ల ఇప్పటికీ కూడా మనం ఏమాత్రం ఇబ్బంది లేకుండా ముందుకు పోగల్గుతున్నాం. అంబేడ్కర్‌గారు ఎప్పుడూ చెప్పే విషయాల గురించి మీరు ఒకసారి చూస్తే మనం రాజకీయ సమానత్వాన్ని సాధించాం కానీ, సామాజిక, ఆర్థిక జీవితంలో అత్యధికులం దానిని నిరాకరిస్తున్నాం. ఈ వైరుధ్యాన్ని సాధ్యమైనంత త్వరలో పరిష్కరించకపోతే ఈ అసమానతల కారణంగా బాధలకు లోనయ్యేవారు రాజకీయ, ప్రజాస్వామ్య నిర్మాణాన్ని ధ్వంసం చేస్తారని ఆయన హెచ్చరించారు. ఎప్పుడూ కూడా ఆయన ఒక మాట చెప్పేవారు. సమాజంలో అందరికీ సమానత్వం వస్తే తప్ప, అందరికీ అవకాశాలు వస్తే తప్ప సమాజంలో ఏ కొంతమంది అవకాశాలు అందిపుచ్చుకుంటే అది అశాంతికి దారి తీస్తుంది. దానివల్ల రాబోయే రోజులలో వాళ్లు ఏయే దారులలో వెళతారో చెప్పలేం కాబట్టి ఆర్థికాభివృద్ధి రేటును కలుపుకొని ఆర్థిక అసమానతలను రూపుమాపమని ఆరోజే ఆయన చెప్పారు. అదేవిధంగా మీరు ఇంకొక విషయం చూస్తే రాజ్యాంగం ఎంత మంచిదైనా కావచ్చు దానిని అమలుచేసేవారు చెడ్డవారు అయితే అది చెడ్డది అవుతుంది. మంచివారు అయితే అది మంచిది అవుతుంది అన్నారు. రాజ్యాంగంలో నిబంధనలు కన్నా 'పాలకుల స్వీయ నైతికతే దేశ భవిష్యత్తును నిర్దేశిస్తుంది' అని అంబేడ్కర్ చాలా సూటిగా చెప్పారు. అందుకనే ఈరోజు మనం ఒకసారి ఆలోచిస్తే మనదేశంలో వనరులు, మనకి ఉండే అవకాశాలు ప్రపంచంలో ఎక్కడా లేవు. కానీ ఒకసారి చూసినప్పుడు ఇవన్నీ ఉన్నప్పటికీ కూడా మనం అనుకున్న ప్రగతిని సాధించలేకపోయాం. దానికి కారణం ఒక్కొక్కసారి వచ్చిన నాయకులు స్వార్థం కోసం పనిచేయడం, నిస్వార్థంగా పనిచేయలేకపోవడం. దానివల్ల కూడా సమస్యలు వచ్చాయి. కానీ ఇప్పటికైనా సరే మనం ఎప్పటికప్పుడు ఈ రాజ్యాంగ స్ఫూర్తిని నెమరువేసుకోవలసిన అవసరం ఉంది. గతంలో ఏవిధంగా నాయకులు నిస్వార్థంతో జీవితాలను త్యాగం చేశారో అదేవిధంగా సర్వ ఆస్తులను, కుటుంబాలను త్యాగాలు చేసి ముందుకు వెళ్లారో

అవన్నీ కూడా మనం గుర్తు పెట్టుకుని, మనం కూడా ఏ ప్రజలైతే మన మీద అభిమానం, విశ్వాసాన్నీ, నమ్మకాన్ని పెట్టుకుని ఓట్లు వేశారో, మనల్ని గెలిపించారో, ఈ స్థానాలు మనకిచ్చారో, అలాంటి వ్యక్తులకు మనం పనిచేయవలసిన అవసరం ఉంది. రాజ్యాంగ స్ఫూర్తితో పనిచేయవలసిన అవసరం ఉంది. అందుకనే అధ్యక్షా, ఒకసారి చూస్తే ఎన్.టి.రామారావుగారు పార్టీ పెట్టినపుడు ఒక్క విషయం చెబుతూ నాకు ఆదర్శం, స్ఫూర్తి డా.అంబేద్కర్ గారు అని చెప్పిన వ్యక్తి ఎన్.టి.రామారావుగారు అని మీకు తెలియజేసుకుంటున్నాను.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షధ్వానాలను తెలియజేశారు)

ఎన్.టి.రామారావు గారు ఎప్పుడు మాట్లాడినా సామాజిక న్యాయం గురించి మాట్లాడారు. జరిగిన విషయాల గురించి ఆలోచిస్తే ఒకొక్కసారి బాధ కల్గుతుంది. నాయకుల ప్రవర్తన వల్ల ఏవిధంగా ఇబ్బందులు వచ్చాయో చూస్తే, ఒకొక్కసారి ప్రజలను మభ్యపెట్టే విధంగా జరిగాయి. మొట్టమొదటిసారిగా చూస్తే రాజ్యాంగాన్ని రూపొందించడానికి ఎంపికచేసిన 296మంది  సభ్యుల రాజ్యాంగ సభలో మొదట అంబేద్కర్‌గారికి స్థానం రాలేదు. తూర్పు బెంగాల్‌నుండి ఒక దళిత నాయకుడు తాను రాజీనామా చేసి ఆ స్థానంలో అంబేద్కర్‌గారిని సభ్యునిగా పంపించడం జరిగింది.  తరువాత మొదటిసారి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఏర్పడిన మధ్యంతర తాత్కాలిక ప్రభుత్వంలో మహాత్మాగాంధీగారు గట్టిగా పట్టుబడితే అప్పుడు అంబేడ్కర్‌గారికి అందులో స్థానం కల్పించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ  సభ్యులు ఇప్పుడు ఇన్నీ మాట్లాడుతున్నారు. తరువాత దురదృష్టవశాత్తు 1952వ సంవత్సరంలో ఉత్తర బొంబాయి నుండి ప్రథమ పార్లమెంటు ఎన్నికలు జరిగితే అందులో కాంగ్రెస్‌పార్టీ అంబేద్కర్‌గారిని ఓడించింది. 1954వ సంవత్సరంలో బండార లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేస్తే, అప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీ ఓడించింది. అదేవిధంగా మొట్టమొదటిసారిగా అంబేద్కర్‌గారికి భారతరత్న వచ్చిందంటే ఎన్.టి.ఆర్ నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్‌గా, వి.పి.సింగ్ కన్వీనర్‌గా, ప్రధానమంత్రిగా ఉన్నపుడు ఇచ్చారు.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరుస్తూ తమ తమ హర్షధ్వానాలను వ్యక్తం చేశారు)

ఆ తరువాత కూడా అంబేద్కర్‌గారి ఫొటో పార్లమెంటులో పెట్టకపోతే  తరువాత వచ్చిన ఎన్.డి.ఏ ప్రభుత్వం ఆయన ఫొటోను పార్లమెంటులో పెట్టింది. ఏదైనా ఈరోజు అంబేద్కర్ చేసిన సేవలను ప్రజలలోకి తీసుకువెళ్లడం కానీ, వారికి గుర్తింపు ఇవ్వడం కానీ రాజ్యాంగాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడంలో  కాని గట్టిగా మిగిలిన పార్టీలు కృషి చేశాయి తప్ప, ఏ రోజూ కాంగ్రెస్ పార్టీ చెయ్యలేదు అనే విషయం మనం గుర్తు పెట్టుకోవలసిన అవసరం ఉంది.

అదేవిధంగా ఈరోజు చూస్తే ఎన్.టి.రామారావుగారు ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాతనే ఈ రాష్ట్రంలో సామాజిక న్యాయం అందించడం కోసం రూ.2కి కిలో బియ్యం కానీ, పేదలకు పక్కా ఇళ్ల నిర్మాణంతోబాటు ఇలాంటి బడుగు బలహీన వర్గాలకు చాలా సంక్షేమ కార్యక్రమాలకు నాంది పలికారు. అప్పుడే దళితులకు నిజమైన న్యాయం జరిగింది తప్ప అంతకు ముందువరకూ ఎప్పుడు కూడా దళితులను, పేదలను మాటలతో మభ్యపెట్టారు తప్ప ఇంకోటి కాదని మీకు తెలియజేసుకుంటున్నాను. ఇంకొక్క పక్క మీరు చూస్తే ఈరోజు నేను కూడా వచ్చిన తరువాత జస్టిస్ పున్నయ్య కమీషన్ వెయ్యడమే కాకుండా చాలావరకు వాళ్లకి న్యాయం చేయడం కోసం చాలా కార్యక్రమాలు తీసుకువచ్చాం. అందులో కూడా బాలయోగి గారిని మొదటిసారి భారతదేశంలో అత్యున్నత స్థానమైన లోకసభ స్పీకర్‌గా ఎంపిక చేసిన ఘనత ఆరోజు ఎన్.డి.ఏ ప్రభుత్వానిది, అందులో భాగస్వామి అయిన తెలుగుదేశం పార్టీది.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాతిరేకలను తెలియజేశారు)

అదేవిధంగా ఇదే అసెంబ్లీకి మొదటిసారి ఒక దళిత మహిళ అయిన శ్రీమతి ప్రతిభాభారతిని స్పీకర్‌గా ఎంపిక చేసిన ఘనత కూడా తెలుగుదేశం పార్టీది.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాతిరేకలను తెలియజేశారు)

అదే విధంగా డా.కె.ఆర్.నారాయణ్‌ని రాష్ట్రపతిగా నియమించేటప్పుడు ఆరోజు యునైటెడ్ ఫ్రంట్ గవర్నమెంటులో తెలుగుదేశం పార్టీ కీలకపాత్ర పోషించింది. అదేమాదిరిగా జస్టిస్ పున్నయ్య కమీషన్ 42 సిఫార్సులు చేస్తే, వాటిని యథాతథంగా అమలుచేశాం. అదే విధంగా శాశ్వతంగా అవన్నీ అమలు చేసే విధంగా 2003, నవంబరు 7న ఎస్సీ, ఎస్టీ కమీషన్‌ని కూడా వేశాం. తరువాత వచ్చిన ప్రభుత్వాలు కమీషన్ ఏర్పాటును కూడా మర్చిపోయాయి. మళ్లీ రాబోయే రోజులలో ఎస్సీ, ఎస్టీ కమీషన్ వేసి అన్ని విధాలుగా ఎస్సీ, ఎస్టీ ప్రజలు ఎవరైతే ఉన్నారో వాళ్ల హక్కులు కాపాడడం కోసం ఈ ప్రభుత్వం ముందుకు పోతుందని మీకు తెలియజేస్తున్నాను. చీఫ్ సెక్రటరీగా మొదటిసారిగా దళితవర్గానికి చెందిన మాధవరావుని నియమించిన ఘనత కూడా తెలుగుదేశం ప్రభుత్వానిది. ఆ విధంగా వారిని గౌరవించాం. ఇంకొకపక్కన చూస్తే ఎస్సీ, ఎస్టీలకు 14శాతం రిజర్వేషన్లు ఉంటే దానిని పెంచాం. ఇంకొకపక్కన ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లలో కూడా రిజర్వేషన్లు పెట్టింది మొట్టమొదటిసారి భారతదేశంలో ఆంధ్రప్రదేశ్‌లోని తెలుగుదేశం ప్రభుత్వం అనే విషయం కూడా మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాతిరేకలను తెలియజేశారు)

ఎస్సీ, ఎస్టీ పిల్లల భవిష్యత్తు కోసం 294 రెసిడెన్షియల్ స్కూల్స్ తీసుకువచ్చాం. బ్యాక్‌లాగ్ ఉద్యోగాలన్నీ భర్తీ చేశాం. ఎక్కడ సమస్యలు ఉంటే అవన్నీ కూడా పరిష్కరిస్తూ ముందుకు పోయామని మీకు తెలియజేస్తున్నాను. అదేవిధంగా ఇప్పుడు కూడా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలోకి వచ్చిన తరువాత ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ తీసుకువచ్చాం. బి.సి.లకు కూడా సబ్‌ప్లాన్ తీసుకువచ్చాం. మైనారిటీలకు గణనీయంగా నిధులు పెంచాం. కాపులకి డబ్బులు రూ.100కోట్లు ఇచ్చి ఒక కార్పోరేషన్ ఏర్పాటుచేశాం. తొందరలోనే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం పేదరిక నిర్మూలన కోసం ముందుకు వెళ్తుంది. ఆర్థిక అసమానతలు నివారించడం కోసం అన్ని విధాలా ప్రయత్నం చేస్తామని కూడా మీకు తెలియజేసుకుంటున్నాను. అదేవిధంగా మొదటిసారి డా.అంబేడ్కర్ ఓవర్‌సీస్ విద్యా నిధి పథకం తీసుకువచ్చి పది విదేశాలలో ఉన్నత విద్యాభ్యాసంకోసం వెళ్లే వారందరికీ అవకాశం కల్పించాం. ఇంకొకపక్క ప్రభుత్వ విభాగాలలో రూ.5కోట్ల అంచనా వ్యయంతో ఉన్న కాంట్రాక్టు పనుల టెండర్లను ఎస్సీ, ఎస్టీలకు కేటాయించే విధంగా కార్యక్రమం తీసుకువచ్చాం. ప్రతి నెలా ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు 50 యూనిట్లు ఉచితంగా కరెంటు ఇచ్చే ఏర్పాటు తీసుకురావడం జరిగింది. ఎస్సీ, ఎస్టీ రైతులకు వ్యవసాయ పరికరాల కొనుగోలుకు సబ్సిడీ 50శాతం ఉంటే దానిని 70శాతానికి పెంచాం. కుల ధ్రువీకరణ పత్రాల జారీని సులభతరం చేసిన ఘనత కూడా ఇప్పటితెలుగుదేశం ప్రభుత్వానికే దక్కిందని మీకు తెలియజేస్తున్నాను. ఇంకొక పక్కన ఎస్సీ నిరుద్యోగ యువతకు వ్యాపార, పారిశ్రామిక అవకాశాలు కల్పించాలని రూ.430కోట్లతో ప్రణాళిక కూడా తయారు చేశాం.

కాంగ్రెసు హయాంలో అయితే ఎస్సీ ఫైనాన్స్ కార్పోరేషన్ కూడా సంక్షోభానికి గురైంది. కేంద్రం ఇచ్చే నిధులను కూడా తీసుకురాలేకపోయారు. మాటల్లో చెప్పారు తప్ప చేతల్లో ఏమీ చెయ్యలేకపోయారు. అయితే ఈ రోజు మనం చెయ్యవలసింది చాలా ఉంది. కొంతవరకూ బడుగు బలహీన వర్గాలకు జరిగిన ఆర్థిక అసమానతలు తగ్గాలంటే, వారిలో కూడా అభివృద్ధి రేటు పెరగాలంటే ఇంకా వారిని అన్నీ విధాలా పైకి తీసుకురావల్సిన అవసరం ఉంది.

**11.50am**

ఇవన్నీ ఒకపక్క చేస్తూనే అంబేడ్కర్ రాసినటువంటి ఈ రాజ్యాంగం యొక్క స్ఫూర్తిని ప్రజల్లోకి మనం తీసుకుపోవలసిన అవసరముంది. అందుకనే ఈరోజు నుంచి మొదలుకొని అంబేడ్కర్ జన్మదినం ఏప్రిల్ 14వ తారీఖున 2016లో వస్తుంది కాబట్టి అప్పటివరకు రాజ్యాంగాన్ని ప్రజల్లోకి తీసుకుపోవడం కోసం పూర్తిగా ఈ సంవత్సరం మొత్తం ఈ

కార్యక్రమానికి ఉపయోగిస్తామని నేను మీకు తెలియజేసుకుంటున్నాను. వన్ ఇయర్ సెలబ్రేషన్స్ మేము పెట్టుకుంటాం. ఎక్కడికక్కడ.., నియోజకవర్గం లెవల్‌లో గానీ, జిల్లా లెవల్‌లో గానీ మీటింగ్‌లు పెడతాం. ఈ అసెంబ్లీకే పరిమితం కాదు. ఇక్కడ నివాళులు అర్పించిన తరువాత ఈ పవిత్రమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన తరువాత, దీనిని ప్రతి ఒక్కరికీ చేరవేయడంలో ప్రజల్లో చైతన్యం తేవడం కోసం ఈ ప్రభుత్వం పని చేస్తుంది.

అదేవిధంగా, నూతన రాజధాని అమరావతిలో ఒక 10-15 ఎకరాల్లో అంబేద్కర్ స్ఫూర్తి భవన్ అని పేరు పెట్టి, మొత్తం ఆయన జీవిత చరిత్రే కాకుండా, రాజ్యాంగ విలువలను ఏవిధంగా ప్రమోట్ చేయాలి. చైతన్యం ఎట్లా తేవాలి అనే అంశాలను పొందుపరిచే విధంగా ఒక మ్యూజియం ఏర్పాటు చేసి దానికి అంబేద్కర్ గారి పేరు పెట్టి... అవసరమైతే ఏవేవి చేయాలో అవన్నీ చేస్తామని తెలియజేస్తున్నాను. ఇదికాకుండా, ఏ జిల్లాల్లో అయితే అంబేద్కర్ భవనాలు లేవో ఆ భవనాలు కట్టించే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని తెలియజేసుకుంటున్నాను.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాతిరేకాలు వ్యక్తపరిచారు)

మొట్టమొదటిసారిగా హైద్రాబాదులో అంబేద్కర్ భవనం కట్టించింది ఎన్టీరామారావుగారు. ఆయన వచ్చిన తరువాత కట్టారు. అలాంటివి అన్ని జిల్లాల్లో కట్టి, ఎక్కడికక్కడ యాక్టివిటిస్ ప్రమోట్ చేస్తామని తెలియజేసుకుంటూ, మరొక్కసారి ఇక్కడ ఉండే మెంబర్స్‌ను, రాష్ట్రంలో ఉండే ప్రజలను కోరుతున్నాను. ప్రజల్లో నిరంతరం చైతన్యం ఉండవలసిన అవసరముంది, మనం నిరంతరం స్ఫూర్తిదాయకమైన పనులు చేయవలసిన అవసరముంది. ఈరోజు అంబేద్కర్ గారి 125వ జయంతి సందర్భంగా ఆ మహానీయున్ని గుర్తు పెట్టుకున్నామంటే, ఆయన చేసిన పనుల వలన మనం గుర్తు పెట్టుకుంటున్నాం. ప్రజల మనసుల్లో చిరస్థాయిగా, శాశ్వతంగా ఉండే ఏకైక వ్యక్తి డా.అంబేడ్కర్ గారే అన్న విషయం గుర్తు పెట్టుకోవలసిన అవసరం ఉంది. అలాంటి మహానీయునికి మనం ఘనమైన నివాళులు అర్పించాలంటే, ఆయన ఏ ఆశయాల కోసం అయితే, ఏదైతే నిర్ధిష్టంగా ఒక గోల్ పెట్టుకొని ముందుకు పోయారో, రాజ్యాంగంలో పొందు పరిచిన ప్రతీ ఒక్క విషయాన్నీ మనం ఒక స్ఫూర్తిగా తీసుకోవాలి. తు.చ. తప్పకుండా పాటించాలి. అప్పుడే ఇలాంటి మహానుభావులకి నిజమైన నివాళులు అర్పించినట్లవుతుంది. ఈ ఒక్క సంవత్సర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాల్సిందిగా మరొక్కసారి మిమ్మల్ని కోరుకుంటున్నాను. ఇంకా ఏవిధంగా చేస్తే బాగుంటుందో రాబోయో బడ్జెట్‌లో మనం చర్చిదాం. ఇంకా ఇంప్రూవ్ చేద్దాం. ఈ ప్రభుత్వం యొక్క ప్రధానమైన ఉద్దేశం బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలి. ఇన్‌క్లూజివ్ గ్రోత్ రేట్ పెరగాలి. అందరికీ న్యాయం జరిగి, ఏవైతే ఎన్టీ రామారావు గారు ఆరోజు ఆలోచించారో ఆ

ఆలోచన, ఎలాంటి స్ఫూర్తిని అయితే అంబేడ్కర్ గారు ఇచ్చారో, ఆ స్ఫూర్తిని ముందుకు తీసుకుపోవడం కోసం అన్ని విధాలా ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంది. అదే సందర్భంలో ఒక మంచి కార్యక్రమానికి నాంది పలికినటువంటి నరేంద్ర మోడీ గారిని కూడా మనం మనస్ఫూర్తిగా అభినందిస్తూ, ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం అందరూ కృషి చేయాల్సిందిగా మరొక్కసారి అప్పీల్ చేస్తూ సెలవు తీసుకుంటున్నాను. Thank you.

MR SPEAKER: Now, Anitha garu.

శ్రీమతి వంగలపూడి అనిత: ధన్యవాదాలు అధ్యక్షా, ఈరోజు ఇది ఒక మంచి కార్యక్రమం. ఒక మహానుభావునికి నివాళులు అర్పించుకునే కార్యక్రమం. ముఖ్యంగా చెప్పాలంటే మన ప్రజాస్వామ్యానికి ఒక ప్రతీకగా మంచి రాజ్యాంగానికి రూపకల్పన చేసిన రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేడ్కర్ గారి జయంతి ఉత్సవాలను నిర్వహించడంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ గారు చూపిన చొరవ గానీ, దానిని బేస్ చేసుకొని ఈరోజు రాజ్యాంగ నిర్మాతగా ఆయనకు దేశవ్యాప్తంగా ఇచ్చే గౌరవానికి గాని, ఈరోజు మన రాష్ట్రంలో కూడా ఆయనకు ఇచ్చే ఎనలేని గౌరవానికి గాని చొరవ చూపిన మన గౌరవ ముఖ్యమంత్రి గారికి ముందుగా మనందరం ధన్యవాదాలు తెలియజేయాల్సిన అవసరముందని నేను మనవి చేస్తున్నాను. ఈ విషయంలో ప్రతిపక్ష నాయకులు ఎంత గొడవ పెట్టినప్పటికీ, దీనిని ఒక దిశా నిర్దేశంగా తీసుకోవడానికి, ప్రజలందరికీ ఒక మంచి సందేశం పంపించడానికి ఏర్పాటు చేసిన ఈ మంచి చర్చా కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన గౌరవనీయులైన చంద్రబాబునాయుడు గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ముఖ్యంగా మన దేశంలో అమలు జరుగుతున్న ప్రజాస్వామ్య విధానానికి రాజ్యాంగంలో సర్వసత్తాక సార్వభౌమ లౌకిక గణతంత్ర రాజ్యమని ఒక మంచి పేరు పెట్టి, దానికి సంబంధించి రాజ్యంగ నిర్మాణానికి శ్రీకారం చుట్టిన దళిత నాయకుడు డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ గారు. అటువంటి దళిత నాయకుడి 125వ జయంతి ఉత్సవాల్లో మేము పాలుపంచుకునే అవకాశం కల్పించిన మా గౌరవ ముఖ్యమంత్రివర్యులకు, మా ప్రజలకు మరొక్కసారి అభినందనలు తెలియజేసుకుంటున్నాను. ముఖ్యంగా మనందరికీ తెలిసిన అంబేడ్కర్ గారు, ఈ దేశ రాజ్యాంగ నిర్మాత కావడానికి సంబంధించి ఒక విషయం మీకు తెలియజేస్తున్నాను. మా ముఖ్యమంత్రివర్యులు ఎప్పుడూ crises నుంచే success అనేది బయటకు వస్తుందనే మాట చెబుతూ ఉంటారు. దానికి మొదటి నిదర్శనం అంబేడ్కర్ గారు. అంబేడ్కర్ గారు ఎన్నో కష్టాలు పడిన తర్వాత, ఎన్నో అవమానాలు పడిన తర్వాత, ఆయన రాజ్యాంగ నిర్మాతగా ఎదిగారంటే, ఆయన పడ్డ కష్టాలు గానీ, ఆయన చేదు అనుభవాలు గానీ, దానికి మరో పరాకాష్ట. అందువలనే రాజ్యాంగ నిర్మాణంలో అన్ని విషయాలూ క్రోడికరించుకొని హక్కుల దగ్గర నుంచి, బాధ్యతల దగ్గర నుంచి, ఆదేశిక సూత్రాల

దగ్గర నుంచి, మహిళలకు విద్యాభ్యాసానికి సంబంధించి అన్ని విషయాలను క్రోడీకరించి ఈరోజు ముందుకు తీసుకువెళ్లగలిగారంటే ఆయన పడిన బాధ, ఆవేదన రాజ్యాంగ రూపంలో బయటకు వచ్చి మనందరి ముందుకొచ్చింది. ఈరోజు మనందరం ఈ పొజిషన్‌లో ఇక్కడ ఉన్నామంటే, రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేడ్కర్ గారి దయ, ఆయన భిక్ష. అటువంటి మహావ్యక్తి గురించి, ఈరోజు మీరు (ప్రతిపక్షనేతనుద్దేశించి) అక్కడ కూర్చొంటే ఆయన ప్రతిఫలం, ఆయన భిక్ష అని తెలిసి కూడా అటువంటి వ్యక్తి గురించి మాట్లాడడానికి కూడా సాహసం చేయలేని పరిస్థితిలో ప్రతిపక్షం వాళ్ళున్నారంటే, వాళ్ల వైఖరి గురించి ఏమనుకోవాలో అర్థం కావడం లేదు. ఇక్కడ ఒక మాట. సాధారణంగా చాలా మంది అంబేడ్కర్ గారి గురించి అనేదేమిటంటే దళిత వర్గాల గురించి, అణగారిన వర్గాల గురించి అంటారు. కానీ, అంబేడ్కర్ గారు అన్ని వర్గాలకు సంబంధించిన ఏర్పాటు రాజ్యాంగంలో పొందుపరిచారు. ప్రతిపక్ష సభ్యులు ఎందుకు మరచిపోతున్నారో నాకు అర్థం కావడం లేదు. ముఖ్యంగా ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఎదిగిందంటే, దానికి రూపకల్పన చేసింది అంబేడ్కర్ గారు అధ్యక్షా. ఆయన పడిన శ్రమ, ఇంచుమించు ఓటు హక్కు సైతం ఎప్పుడో కానీ రాని ఓటు హక్కును కూడా, ఈరోజు ఓటు హక్కు రూపంలో ప్రతి ఒక్క సామాన్య మానవుడు కూడా ప్రజాస్వామ్యంలో భాగస్వామ్యం అయ్యేటట్టుగా చేసిన ఘనత మన బాబా సాహెబ్ అంబేడ్కర్ గారిది. అటువంటి మంచి, ఉన్నతమైన వ్యక్తి గురించి చర్చించే అవకాశం వచ్చినందుకు నేను చాలా సంతోషంగా ఫీల్ అవుతున్నాను. ముఖ్యంగా ప్రతిపక్ష నాయకులు గానీ, ప్రతిపక్షంలో ఉన్న దళిత సభ్యులు గానీ ఈ విషయంలో సిగ్గు పడాలి. ఒక మంచి వ్యక్తి గురించి ఒక మూర్ఖపు ప్రతిపక్ష నాయకుడు ఉన్న హయాంలో మీరు ఉండగా, ఒక దళితుడుకి అవమానం జరిగింది. ముఖ్యంగా నేను చెప్పేది ఏమిటంటే, ప్రతిపక్ష నాయకులెవ్వరికీ దళితుల మీద ఎటువంటి గౌరవమూ లేదు. కనీసం రాజ్యాంగ నిర్మాతగానైనా అంబేడ్కర్ గారిని ఆహ్వానించ లేకపోయారంటే వాళ్ల తాలుకు అవివేకత్వానికి ఈరోజు మేము ఏమనుకోవాలో కూడా అర్థం కావడం లేదు. ఆయన యొక్క ***ఈరకంగా అర్థమవుతోంది.

ఇంకొక విషయం నేను ప్రస్తావించాలి. ప్రతిపక్ష నాయకులు ఒక ఆరోపణ చేశారు. అంబేడ్కర్ గారిని మేము అడ్డం పెట్టుకుంటున్నామని అంటున్నారు. అది నిజంగా చాలా పొరపాటు. ప్రతి విషయంలో అంబేడ్కర్ గారున్నారు. ఈరోజు మనం ఇక్కడ కూర్చున్నామంటే దానికి కారణం అంబేడ్కర్ గారు. ఈరోజు బడుగు, బలహీన వర్గాలు ఈ స్థానంలో కూర్చొని అసెంబ్లీలో చట్టాలు ప్రిపేర్ చేసే స్థాయికి వెళ్లారంటే అంబేడ్కర్ గారి భిక్ష. అటువంటి అంబేడ్కర్ గారిని అడ్డం పెట్టుకోవాల్సిన అవసరం మాకు లేదు. ఈరోజు ఒక సందర్భం వచ్చింది. 125

*** Expunged as ordered by the Chair

సంవత్సరాలు పూర్తి చేసుకొన్న సందర్భంగా డా.అంబేద్కర్ గారి జయంతి ఉత్సవాలు మనం చేసుకుంటున్నాం. ఈ సందర్భంగా ఆయనను గౌరవించవలసిన బాధ్యత మనందరి మీద ఉంది. ఆయనను గౌరవించాల్సిన పరిస్థితి ఈ రోజు వచ్చింది. అందుకు ఒక మంచి సమయం వచ్చింది. దానిని వినియోగం చేసుకోకుండా అతనితోపాటు ఉన్న దళిత సభ్యులనే కాకుండా ఈరోజు దళితులందరిని అవమానించేవిధంగా ప్రతిపక్ష నాయకుడు మరియు ప్రతిపక్షాలు ఈ రోజు ఈ సభలో వ్యవహరించిన తీరుకు మరియు వారు చేసిన కార్యక్రమాలకు దళితులందరి తరపున మేము ఖండిస్తున్నాం.

అదేవిధంగా,ఈరోజు అసెంబ్లీ బయట పాలాభిషేకం చేశారని బయట వర్గాలు చెబుతున్నాయి. ఈరోజు అంబేద్కర్ విగ్రహాన్ని ముట్టుకునే అర్హత కూడా ప్రతిపక్షనాయకులకు లేదు. అటువంటి వ్యక్తి ఈరోజు పాలాభిషేకం చేశారంటే, దళితులనే కాదు, అంబేద్కర్‌గారితోపాటు దళితులందరినీ కూడా అవమానపరిచే కార్యక్రమం ప్రతిపక్ష నాయకులు చేశారు. కాబట్టి, ఇటువంటి ప్రతిపక్ష నాయకులకు ఒక మాట చెప్పాలి. అంబేద్కర్ గారు రాజ్యాంగ రచన చేసేటప్పుడు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడేటప్పుడు రాజ్యాంగం మీద గౌరవం, రాజ్యాంగం మీద మంచి అభిప్రాయం కలిగేది... రాజ్యాంగం నిర్వర్తించే చట్టాల మీద గానీ, ప్రజాప్రతినిధుల నడవడిక మీద గానీ ఆధారపడి ఉంటుందని ఆయన రాజ్యాంగంలో రాసి పెట్టారు. ఇటువంటి వ్యక్తులు ఉన్న చోట రాజ్యాంగానికి కూడా అవమానం. నాకు అర్థం కానిది ఏమిటంటే, అప్పట్లో అంబేద్కర్ గారు అంతవరకూ ఊహించలేదు. ఇటువంటి మూర్ఖపు ప్రతిపక్ష నాయకులు ఉంటారని, ఏరోజూ ఊహించలేకపోయారు. కాబట్టి, అతనికి తగ్గ పరిస్థితులు కూడా ఇందులో లేవు. దానికి సంబంధించి మేము చాలా సిగ్గు పడుతున్నాం. అటువంటి మూర్ఖపు ప్రతిపక్ష నాయకుడు ఉన్నందుకు సిగ్గుపడుతున్నాం. ఈరోజు అంబేద్కర్ గారి ఆశయాలకు గానీ, అంబేద్కర్ గారిని గానీ మేము ఒక దిక్సూచిగా చూపించడానికి ప్రధాన కారణం ఆయన మోటివేషన్‌తోనే ఈరోజు తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించింది. ఎందుకంటే తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన తర్వాత ఒక సామాన్యుడికి కూడా రాజకీయ అవగాహన కలిగిందంటే అది especially తెలుగుదేశం పార్టీ తాలూకు గొప్పతనం. ఈరోజు ప్రతి యొక్క సభ్యునికి కూడా, ప్రతి ఒక్క మనిషికి కూడా రాజకీయం మీద అవగాహన కలిగిందంటే అది తెలుగుదేశం పార్టీ యొక్క ఔన్నత్యం. మరియు తెలుగుదేశం పార్టీ పేదలకు, బడుగు బలహీన వర్గాలకు వేసే పెద్ద పీట. అది మనందరం గ్రహించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

**మ.12.00**

అప్పటి మన నాయకుడు ఎన్‌టీ రామారావు గారు అమలు చేసిన కార్యక్రమాలు కూడా అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగానే ఉన్నాయి గనుకే తెలుగుదేశం పార్టీ ఒక

ప్రాంతీయ పార్టీగా ఆవిర్భవించి ఎంతో ఎదిగి 30 ఏళ్లలో ప్రాంతీయ పార్టీ స్థాయి నుండి జాతీయ పార్టీ స్థాయికి ఎదిగింది. దాని ప్రధాన కారణం మా పార్టీ అంబేడ్కర్ గారి ఆశయాలకు అనుగుణంగా ముందుకు వెళ్తుండడమేనని మా ఉద్దేశం. దానిని కాపాడే నాయకులు కూడా ఉండడం ఎంతో ముఖ్యం. అలాంటి మా నాయకులు చంద్రబాబు నాయుడు గారు ముఖ్య మంత్రిగా ఉన్నందుకు మేమంతా ఆనందిస్తున్నాం. ముఖ్యంగా గతంలో చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా అధికారంలో ఉన్న పది సంవత్సరాల సమయంలో కూడా అంబేడ్కర్ గారి ఆశయాలకనుగుణంగానే ఎస్సీసబ్ ప్లాన్ నిధులకోసం ఒక సబ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఆ సబ్ ప్లాన్ నిధులన్నీ గత కాంగ్రెస్ పార్టీ హయాంలో ఎలా దారి మళ్లాయో అందరికీ తెలిసిందే. ఆ రోజున రింగ్ రోడ్ ఏర్పాటు విషయంలో కాని ట్యాంక్‌బండ్ వ్యవహారంలో కాని వాళ్లు సబ్ ప్లాన్ నిధులను పూర్తిగా దారి మళ్లించిన పరిస్థితి ఉంది. కనీసం దళితులను ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి వెచ్చించాల్సిన నిధులను కూడా ఖర్చు పెట్టడానికి మనసొప్పక దారి మళ్లించారు కాబట్టే ఈ రోజున ఆ పార్టీ భూస్థాపితమైంది. దళితులను, అణగారిన వర్గాలను పైకి తీసుకొచ్చినప్పుడే మన రాజ్యం కూడా అభివృద్ధి చెందుతుంది. ఈ రోజు భారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశంగా ఉండి రేపు అభివృద్ధి చెందిన దేశంగా మారడా నికి, సమాజంలోని ఆర్థిక అసమానతలను తొలగించడానికి రాజ్యాంగంలో పొందుపరచబడిన అనేక అంశాలను పరిగణనలోకి తీసుకొని ఈ రోజున గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు గాని మన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు గాని తీసుకున్న ఇనీషి యేషన్ చాలా మంచి ఇనీషియేషన్. ఈ రోజున మేం మహిళలుగా ముందుకొచ్చి మాట్లాడినా మహిళల పట్ల అసమానతలను, దురాచారాలను అరికట్టగలిగినా అలాంటివన్నీ ప్రతి కోణంలోనూ ముందుగానే ఆలోచించి వాటిని రాజ్యాంగంలో పొందుపరిచారంటే ఆయనకు నిజంగా జోహార్లు అర్పించాల్సిన మంచి తరుణమిది. ఇలాంటి తరుణంలో అంబేడ్కర్ గారి గురించి మాట్లాడలేని పరిస్థితి తెచ్చుకున్న ప్రధాన ప్రతిపక్ష నాయకులను, ఆ పార్టీ సభ్యు లను చూస్తే నిజంగా జాలేస్తుంది. ఎందుకంటే వాళ్లు ఒక మంచి అవకాశాన్ని చేజార్చుకున్నారు. వాళ్లు ప్రజల్లోకి, దళితవాడల్లోకి ఏ మొహం పెట్టుకొని వెళతారో, నాకు అర్థం కావడం లేదు. ఇం దాక మా సభ్యులు చెప్పినట్లు వాళ్ల అవివేకం వల్ల మూర్ఖత్వం వల్ల దళితులకు వీళ్లిచ్చే గౌరవం ఇదా అని వాళ్లతో రాళ్లచే కొట్టించుకునే పరిస్థితి తెచ్చుకుంటున్నారు. సభ తరఫున ఇక్కడున్న మనందరం కూడా అంబేడ్కర్ గారికి నివాళులర్పించవలసిన అవసరమున్నది. అంబేడ్కర్ గారి 125వ జయంతి ఉత్సవాల సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయాలను దళితులుగా మేమంతా స్వాగతిస్తున్నాం.

రాష్ట్రంలో మొట్టమొదట అంబేడ్కర్ భవన్‌ను ఎన్‌టీ రామారావు గారు హైదరాబాదులో నిర్మించారు. అదే స్ఫూర్తితో అంబేడ్కర్ భవనాలను రాష్ట్రవ్యాప్తంగా నిర్మించాలన్న నిర్ణయాన్ని మా

ముఖ్యమంత్రి గారు తీసుకోవడం దళితులుగా మేమందరం గర్వించాల్సిన విషయం. అంబేడ్కర్ గారి ఆశయాలను విధానాలను, పద్ధతులను బహిర్గతం చేసి ప్రజల్లోకి తీసుకెళ్లి వాటిని ఆచరణ లోకి తీసుకురావడానికి ముఖ్యమంత్రిగా ఆయన చూపిన చొరవ, చేసిన  కృషి ఎంతైనా ప్రశంస నీయం. అంబేడ్కర్ గారి ఆశయాలు, విధానాలు, పద్ధతులకు సంబంధించిన ఒక ఫోటో ఎగ్జిబిష న్‌ను ఏర్పాటు చేస్తామని గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రకటించటం  ఎంతో ముదావహం.  ఈ విషయంలో గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న చొరవకు దేశంలోని దళితులందరి తరఫున మేమందరం ఆయనకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గౌతు శ్యామ సుందర శివాజి (పలాస)ః  అధ్యక్షా,  అంబేడ్కర్ గారి గురించి  మాట్లాడే అవకాశం రావడమే ఒక గర్వకారణం. ముందుగా అంబేడ్కర్ గారి  గురించి మాట్లాడిన తరు వాత  వాళ్ల (ప్రతిపక్షం) గురించి  రెండు మాటలు  మాట్లాడే అవకాశం కల్పించాలని కోరుతున్నా ను. నా  సహచర శాసనసభ్యులకు నా విజ్ఞప్తి  ఏమిటంటే అంబేడ్కర్ గారిని కేవలం ఒక్క దళితు లకు ప్రతినిధిగానే  ఎందుకు భావిస్తున్నారో నాకు అర్థం కాక అందుకు నేను బాధపడుతున్నా ను. ఇందాక ఒక గౌరవ శాసనసభ్యులొకరు మాట్లాడుతూ  ఆయన  ప్రతి ఒక  భారతీయ పౌరుడికీ  ఆరాధ్యుడు అని చెప్పారు.  అటువంటి ఆరాధ్యుడిని ఒక సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిగా  మాత్రమే ఎందుకు పరిమితం చేస్తున్నారని నేను చాలా బాధపడుతున్నాను. అసలు ఆయన చేసిన కృషి రాజ్యాంగ నిర్మాణం, రాజ్యాంగ రచన.    రాజ్యాంగ నిర్మాణమన్నది మాట లతో అయ్యే పని కాదు. అది ఆయనకు ఎవరో దయాభిక్షగా ఇచ్చింది కూడా కాదు. దాని గురించి మనకిచ్చిన నోట్‌లో ముఖ్యమంత్రి గారు ప్రస్తావించడం జరిగింది. ఆర్థిక, న్యాయ, సామాజిక శాస్త్రాల్లో  అంబేడ్కర్ గారి దరిదాపుల్లోకి ఎవరూ రాలేకపోవడాన్ని బట్టి  ఆయనకు ఈ అవకాశం సహజ   సిద్ధంగా దక్కింది. అలాంటి వ్యక్తి నిర్దేశించిన మన రాజ్యాంగంలో చట్టాలకు లోబడి అటు పార్లమెంటు కాని ఇటు శాసన సభలు కాని రాజ్యాంగ సూత్రాలకనుగుణంగానే పని చేస్తున్నాయి.  అందువల్లనే  అనేక చీకటి రోజులు మనకొచ్చినా ఎన్ని ఆటుపోటులు వచ్చినా తట్టుకొని  మన భారత దేశం  ఈనాటికి కూడా  ప్రపంచ స్థాయి దేశాలలో  ఒక అగ్రరాజ్యంగా, ఒక ప్రజాస్వామిక రాజ్యంగా నిలదొక్కుకోగలిగింది.  అలాంటి ఆటుపోటులను, చీకటి రోజులను ఎదుర్కొని ఈనాడు  అగ్రరాజ్యస్థాయికి చేరుకుని విరాజిల్లగలిగిందంటే  దానికి కారణం అంబే డ్కర్ గారు భవిష్యత్ సమస్యలను ముందుగానే ఊహించి వాటి పరిష్కార మార్గాలను రాజ్యాంగ సూత్రాల రూపంలో పొందుపరిచి వారు మనకు  పెట్టిన దయాభిక్షనే అని చెప్పవచ్చును. అలాంటి  మహా వ్యక్తి గురించి ఈనాడు మన శాసన సభ్యులకెంతమందికి తెలుసు? అందుకనే ఆయన 125వ  జయంతి ఉత్సవాల సందర్భంగా  ఆయన  కొనసాగించిన  రాజ్యాంగ రచన, రాజ్యాంగ నిర్మాణం ద్వారా ఆయన మన దేశానికి చేసిన సేవల గురించి, ఆయన ఆశయాల గురించి  పార్లమెంటులో  స్మరించుకోవాలన్న సదుద్దేశంతో గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర

మోడి గారు ప్రత్యేకంగా రెండు రోజులపాటు చర్చించడానికి చొరవ తీసుకున్న నేపథ్యంలో ఇటు మన శాసనసభలో కూడా ఆ రాజ్యాంగ నిపుణుని గురించి, రాజ్యాంగ నిర్మాణం వెనుక ఆయన చేసిన కృషి గురించి ఆయన గొప్పతనం గురించి కూడా చర్చించాలన్న చరిత్రాత్మక నిర్ణయం మన ముఖ్యమంత్రి గారు తీసుకున్న పరిస్థితుల్లో ఆ అవకాశాన్ని కూడా కొంత మంది శాసనస భ్యులు సక్రమంగా వినియోగించుకోవటం లేదంటే మరి ఏమనాలో తెలియడం లేదు. ప్రతి పక్షం లేవనెత్తిన సమస్య కూడా తెలుగువారి ఆత్మ గౌరవానికి సంబంధించి ప్రధానమైనదే అయి నప్పటికీ రెండింటినీ ఒకసారి బేరీజు వేసుకున్నట్లయితే అంబేడ్కర్ గారి గురించిన చర్చ ఎంతో ప్రధానాంశం. ఎందుకంటే అంబేడ్కర్ జాతీయ, అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన మహానుభావు డు. ఆ తరువాతనే మన రాష్ట్రానికి సంబంధించిన స్థానిక అంశానికి ప్రాధాన్యతనివ్వాల్సిన అవస రముంటుంది. అంబేడ్కర్ గారి గురించి అందరూ తెలుసుకోవలసిన అవసరముంది. అటు స్కూలు పిల్లలూ ఇటు మేమూ ఎంతో తెలుసుకోవలసిన అవసరముంది. ఏదో వారి జయంతికి ఒక దండతోనే సరిపెట్టకుండా వారి జయంతి సందర్భంగా వారి చరిత్ర తాలూకు అనేక అంశా లను ముఖ్యమంత్రిగారు ప్రస్తావించారు. కాని పదవ తరగతి లోపల ఎక్కడో ఒక చోట వారి తాలూకు జీవితచరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని నేను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారికి ఒక సూచన చేస్తున్నాను. ఆయనను ఒక దళిత జాతికి చెందిన వ్యక్తిగానే పరిమితం చేయటాన్ని నేను వ్యతిరేకిస్తున్నాను. ఆయన భారత జాతిరత్నం. అందుకే ఆయన భారత రత్న అయ్యారు. ఆయన ఎంతో దూరదృష్టితో ఆలోచించి కొన్ని సంవత్సరాల పాటు రిజర్వేషన్ విధానాన్ని అమలు చేయకపోతే సమానత్వం రాదని రాజ్యాంగంలో పొందుపరిచిన కారణంగానే మనం ఇవ్వాళ ఈ విధంగా మాట్లాడుకుంటున్నాం. అయినప్పటికీ వారి గురించి ఇంకా తెలుసుకోవల సిన అవసరముంది. ఆయన కొనసాగించిన ఆశయాలను, విధానాలను వారి ప్రత్యేకతలను మనం చిరస్థాయిగా కొనసాగించవలసిన ధర్మముంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడినప్పట్నుంచి ఈ సభలో జరిగిన చర్చలను గమనించే అవకాశం దొరకడం నా అదృష్టంగా భావిస్తున్నాను. అలాగే నేను ఈసభలో సభ్యుడిగా ప్రవేశించిన తరువాత కూడా ఎవరూ వెల్‌లోకి వచ్చే ప్రసక్తే లేదు. అందరూ అటు గాని ఇటు గానీ ఎవరి స్థలంలో వాళ్లు నుంచునే వారు. తెలుగుదేశం పార్టీ కూడా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సభాధ్యక్షుని దృష్టికి తీసుకెళ్లడానికి వెల్‌లోకి రావడం జరి గింది కానీ వాళ్లు కూర్చునివున్న చోటికి వెళ్లిన పరిస్థితి ఉండేది కాదు. ఒకసారి స్టాటిస్టిక్స్ గనుక చూసినట్లయితే వాళ్లు తమ స్థానాల్లో కూర్చున్నదానికంటే ఇక్కడ నుంచున్న సమయమే ఎక్కువుంది.

**మ.12.10**

ఒకసారి స్టాటిస్టిక్స్ చూడండి. ప్రస్తుతం పరిస్థితి అలా ఉంది. ఇక్కడ నిలబడడమే కాదు, మీరు ఎంత ఓర్పుగా ఉంటున్నారో మాకు అర్థం కావడంలేదు. మీ పక్కకు కూడా వచ్చి వారి అసమ్మతి తెలియజేస్తున్నారు. మీ మీదకు కూడా పడిపోయినట్లుగా మాట్లాడడం, వాగ్వివాదం చేయడం బాగాలేదు. స్పీకర్ అంటే ఒక జస్టిస్. జస్టిస్ స్థానంలో ఉన్న వ్యక్తితో వాదులాడడం ఏమిటి? నిరసన తెలియజేయవచ్చు, తరువాత మీరు చర్యలు తీసుకొంటారు. ఈ ఒక్క విషయంలో సోదరీమణి చెప్పినట్లుగా ఇటువంటివారు చట్టసభలలోకి వస్తారని అంబేడ్కర్‌గారు రాజ్యాంగ రచన సమయంలో ఊహించి ఉండరు. అందుకని అటువంటివారి విషయంలో ఏమి చర్యలు తీసుకోవాలో రాజ్యాంగంలో పొందుపరచారో, లేదో నాకు తెలియదు. లేదనే నేను అనుకొంటున్నాను. మీరు మాత్రం కఠినమైన నిర్ణయాలు తీసుకోవాలి. ఇక్కడ మీరు క్షోభ అనుభవిస్తున్నారు. మీతోబాటు మేం కూడా క్షోభ అనుభవిసున్నాం. సభలో జరుగుతున్న విషయాలు చూస్తుంటే వారి కేకలకు తలనొప్పి వస్తుంది కాబట్టి అమృతాంజనం ఉంటే అందించాలి. అంత తలనొప్పి వస్తుంది. ఏదైనా కానీ అంబేద్కర్‌గారి గురించి చంద్రబాబునాయుడు గారు ప్రవేశపెట్టిన అంశాలతో పూర్తిగా ఏకీభవిస్తూ ఇందాక నేను చెప్పినట్లుగా ఆయన చరిత్రను తప్పనిసరిగా మీరు ఈ చట్టసభలోకి వచ్చే శాసనసభ్యులకు కూడా అందించాల్సిన అవసరముంది. ఎందుకంటే చట్టసభల నిర్మాణం చేసిన వ్యక్తి చరిత్రను చట్టసభల సభ్యులుగా మేమందరం కూడా తెలుసుకోవాలి. భావిభారత పౌరులకు కూడా తెలియజేయాలి. ముఖ్యమంత్రిగారు నా విజ్ఞాపన మేరకు వారి తాలూకు పాఠ్యాంశం ఎక్కడో ఒకచోట చేర్చాలి. వారి జయంతికి ముందు రోజు ఉన్నతపాఠశాల విద్యార్థులకు సంబంధించి డిబేట్ కానీ, వ్యాసరచన పోటీలు కానీ నిర్వహించే కార్యక్రమం పెడితే బాగుంటుందని నేను సూచన చేస్తున్నాను. అటువంటి మహావ్యక్తి గురించి మాట్లాడే అవకాశం వచ్చిన సందర్భంలో ఎందరో ప్రముఖులు, పూర్వీకులు కూర్చొన్న ఈ సభలో సభ్యులుగా ఉండడం నా అదృష్టంగా మరొకసారి భావిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు (విశాఖపట్నం ఉత్తరం): అధ్యక్షా, ఇటువంటి మంచి కార్యక్రమంలో ప్రధాన ప్రతిపక్ష నాయకులు, సభ్యులు సభలో లేకపోవడం దురదృష్టకరం. వారు మాట్లాడే అవకాశం కోల్పోయారు. కనీసం బయట అయినా టీవీలలో చూడవలసిందిగా మీద్వారా ప్రధాన ప్రతిపక్ష సభ్యులను కోరుతున్నాను. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీగారి నేతృత్వంలో గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఎన్డీయే ప్రభుత్వం రాజ్యాంగ దినోత్సవంగా ముసాయిదా బిల్లు ఆమోదం పొందిన రోజును డిక్లేర్ చేయడం, యావత్ జాతి కూడా అంబేడ్కర్‌గారిని గౌరవించినట్లుగా మనమందరం భావించాల్సిన అవసరముంది. గౌరవ ముఖ్యమంత్రిగా శ్రీ చంద్రబాబునాయుడుగారు ఎంతో ప్రేమతో అంబేడ్కర్‌గారి ఆశయాలను దృష్టిలో పెట్టుకొని నిన్న కూడా ఈ అంశంపై చర్చ ప్రారంభిద్దామని అనుకొన్నప్పుడు ప్రధాన

ప్రతిపక్ష సభ్యులు అడ్డుకోవడం, అదే విధంగా ఈరోజు కూడా అడ్డుకోవడం చాలా దురదృష్టకరం. ఏది ఏమైనప్పటికీ గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఈ చర్చను ఈరోజు కొనసాగించినందుకు మనస్ఫూర్తిగా వారికి అభినందనలు తెలియజేస్తున్నాను. పేదరికంతో దళితవర్గంలో పుట్టినప్పటికి  ఎన్నో అవమానాలు, వివక్షకు గురైనప్పటికీ ఆ అవమానాలను ఒక ఆయుధంగా మార్చుకొని బరోడా మహారాజుగారు అందించిన స్కాలర్‌షిప్పులతో ఉన్నత చదువులు చదువుకొని ఎన్నో పట్టాలు పొంది విశ్వవిద్యాలయంలో అత్యున్నత స్థానానికి ఎదిగి మన భారత రాజ్యాంగ నిర్మాణకర్తగా ఉన్నందుకు మనమందరం గర్వించాలి. ఇటువంటి సందర్భంలో మనం ఆయనకు ఘన నివాళులు అర్పించి అంబేద్కర్‌గారి పట్ల మనకున్న గౌరవాన్ని చాటి చెప్పాల్సిన సమయంలో ఇపుడు జరిగిన దురదృష్టకరమైన సంఘటనల విషయం చూస్తుంటే మంచి పాలలో విషం కలిపినట్లుగా కనిపిస్తున్నది. అది ఏమాత్రం సమంజసం కాదు. ఆ విషయం తెలియజేయడానికి కూడా చాలా ఇబ్బంది కలిగించే పరిస్థితి ఉంది. ముఖ్యమంత్రివర్యులు చెప్పారు. తరువాత వంగలపూడి అనిత గారు, శివాజీ గారు కూడా చెప్పారు. చాలా మందికి అంబేడ్కర్‌గారంటే ఒక దళిత నేత అనే ఒక భావన ఉంది. అది మాత్రమే కాదని నిరూపిస్తూ పాఠ్యాంశాలలో గానీ, ప్రచురణల ద్వారా గానీ శాసనసభ్యులకు కూడా తెలియపరచి ఆ విషయాలను పాఠ్యాంశాలలో కూడా పెడితే భవిష్యత్ తరాలకు చాలా బాగుంటుందని తెలియజేస్తూ తప్పనిసరిగా ముఖ్యమంత్రివర్యులు దీనిమీద దృష్టి సారించి పాఠ్యాంశాలలో చేర్చేందుకు తగు ఆదేశాలు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. ఆర్థిక అసమానతలు లేకుండా చేయడంకోసం కాపు వర్గానికి రూ.1000కోట్లు కేటాయించారు. బ్రాహ్మణులకు రూ.30కోట్లు కేటాయించారు. అంబేడ్కర్ గారి స్ఫూర్తితో ఉన్నతకులాలలోని అన్ని వర్గాలకు అనగా కమ్మ, రెడ్డి, క్షత్రియ, వైశ్యులకు కూడా కొంత మొత్తం కేటాయించాలని నేను ఇదివరకు కూడా విన్నవించాను. నేను చెప్పినపుడు అపుడపుడు ముఖ్యమంత్రిగారు విననట్లుగా ఉంటారు. ఇపుడు మాత్రం అంబేడ్కర్‌గారి 125వ జయంతి సందర్భంగా మరొకసారి ముఖ్యమంత్రివర్యులు నాలుగు వర్గాలకు మాత్రమే కాకుండా ఇంకా ఏమైనా అగ్రకులాలు ఉంటే వారిలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఉపయోగపడేటట్లు తప్పనిసరిగా ఫండ్ కేటాయించాల్సిందిగా కోరుతున్నాను. అంబేడ్కర్‌గారి ఆశయాలను దృష్టిలో పెట్టుకొని వారికి కూడా న్యాయం చేయమని కోరుతున్నాను. దీనికి కూడా ముఖ్యమంత్రిగారు సహకరించి తప్పనిసరిగా ఈ కోరికను తీరుస్తారని భావిస్తున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు, సభ్యులందరికీ మనస్ఫూర్తిగా నమస్కారాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పులపర్తి నారాయణమూర్తి (పి.గన్నవరం) : అధ్యక్షా, నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు నమస్కారం. ఈ రోజు డా.బి.ఆర్.అంబేడ్కర్‌గారి 125వ జయంతి సందర్భంగా తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పేద దళిత బడుగు బలహీన వర్గాలు వచ్చారంటే ఆనాడు

గతంలో ఎన్నో బాధలు పడిన వ్యవస్థలో నందమూరి తారకరామారావుగారు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో పేద, దళిత వర్గాలకు మొట్టమొదటిగా పట్వారీ వ్యవస్థను రద్దు చేస్తానని చెప్పి పేదలు, బడుగు బలహీన వర్గాలకు ఆదుకొనేందుకు చర్యలు తీసుకున్నారు. అపుడు తెలంగాణలో పట్వారీ, పటేల్ వ్యవస్థ, ఆంధ్ర, రాయలసీమ ప్రాంతంలో మునసబు, కరణాల వ్యవస్థ ఉండేది. పేదలు, దళితవర్గాలకు కూడు, గూడు, గుడ్డ అందించే కార్యక్రమం చేస్తానని చెప్పడంతో మాలాంటి వారందరూ రాజకీయాలలోకి వచ్చారు. గతంలో మేం కుల ధ్రువీకరణ పత్రం కావాలన్నా, చదువుకోవాలన్నా అప్పట్లో మునసబు, కరణాల దగ్గరకు వెళ్లాల్సి వచ్చేది. తెలంగాణలో పటేల్, పట్వారీ వ్యవస్థ ఉంది. మొట్టమొదటగా ఆ మహానాయకుడు పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దుచేస్తానని చెప్పారు. ఆ విధంగా ఆ వ్యవస్థను రద్దుచేసిన వారికి, మాలాంటివారికి అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈరోజు అంబేడ్కర్‌గారి 125వ జయంతి సందర్భంగా చెప్పాల్సి వస్తే గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ కాంపొనెంట్ నిధులను చెరువులలో పూడికతీతకు, ఇతర కార్యక్రమాలకు వెచ్చించారు. ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన నిధులను ఆయా వర్గాలకు ఖర్చు చేయకుండా నిర్ణయం తీసుకొని అపుడు కార్యక్రమాలు చేశారు. సోదరి అనితగారు చెప్పినట్లుగా ఆ ప్రభుత్వ కాలంలో పేద, బీద, బడుగు, బలహీనవర్గాలను అణగదొక్కే కార్యక్రమాలు చేశారు. అంబేడ్కర్ గారు రాజ్యాంగంలో రిజర్వేషన్లు కల్పించగలిగారు కాబట్టే మేం ఇవాళ ఇక్కడ నిలబడి మాట్లాడగలుగుతున్నామంటే అది వారి ఘనతే.

**మ.12.20**

అధ్యక్షా, నాది ఒక కోరిక. చాలా మంది సభ్యులు మాట్లాడారు కానీ మనం ఇక్కడ నుంచి రాష్ట్ర రాజధాని అమరావతికి వెళుతున్నాం. అందరికీ గుర్తుండి పోయే విధంగా భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేడ్కర్ యొక్క విగ్రహం ఆ ఆవరణలో పెట్టాలని కోరుకుంటూ మన శాసన సభ్యులందరూ ఈ విషయంలో తీర్మానం చేయాలని కోరుకుంటూ నాకు ఈ అవకాశం ఇచ్చిన పెద్దలందరికీ నమస్కారం.

డా.ఆకుల సత్యనారాయణ (రాజమండ్రి నగరం)ః అధ్యక్షా, డా.బి.ఆర్.అంబేడ్కర్ రాజ్యాంగ కర్త, భారతరత్న అయినటువంటి వ్యక్తి గురించి, అటువంటి మహనీయుడు గురించి మాట్లాడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ముందుగా చిన్న అబ్జర్వేషన్ ఏమిటంటే 'common sense is not commonly found' ఎందుకంటున్నానంటే గౌరవ ముఖ్యమంత్రి గారి స్టేట్‌మెంటు మొదలు పెట్టింది ఉ.11.00 గం.లకు, ఇప్పుడు సమయం మ.12.21 గం.లు. కరెక్ట్‌గా నిన్న పొద్దున నుంచి చూస్తే ఈ చర్చ కోసం జరిగే ఈ సమయాన్ని కూడా కేటాయించలేని గౌరవ ప్రతిపక్ష నాయకుడిని ఏమనాలో

అర్థం కావడం లేదు. ఎందుకంటే రెండు గంటలు కాంప్రమైజ్ అయ్యి, ఇగో పక్కకు బెడితే ఈ చర్చంతా అయిన తరువాత ఏదైతే బర్నింగ్ ఇష్యూ ఉందో, సీరియస్ ప్రాబ్లమ్ ఉందో, ఏదైతే సోషల్ ఈవిల్ గురించి చర్చ చేయాల్సిన అవసరముందో దానిపైన కూడా చర్చ జరిగేది. అలాకాకుండా పూర్తిగా సభా సమయాన్ని అర్థవంతమైన చర్చ లేకుండా, సభా సమయమంతా ఏ విధంగా వృథా అవుతుందో కొత్తగా వచ్చిన మాలాంటి వాళ్లకు అర్థం కావడం లేదు.

ఎవరి జెండాలు వాళ్లవి. ఎవరి ఎజెండాలు వాళ్లవి. ఇటువంటి పరిస్థితుల్లో ఈనాటి ఎన్‌డిఏ ప్రభుత్వం ఆనాడు గౌరవ డా.బి.ఆర్.అంబేద్కర్ గారు రాజ్యాంగ రచన చేసి ఆ ముసాయిదా ఆమోదం కోసం పొందుపరచిన రోజుని రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించడం ఆహ్వానించదగ్గ పరిణామం. ఎందుకంటే చాలా మంది వక్తలు చెప్పారు. డా.బి.ఆర్.అంబేద్కర్ ఏ వర్గానికో, ఏ కులానికో చెందిన నాయకుడు కాదు. యావత్ భారతదేశానికి చెందిన నాయకుడిగా ఆర్థికవేత్తగా, సామాజిక వేత్తగా పేరొందారు. ఆయన మాటలు కొన్ని చూస్తే, కొన్ని విషయాల మీద చర్చ జరుగుతుంటే ఇవాళ్టికి  కూడా ఆయన అబ్జర్వేషన్స్ still hold good. ఇటువంటి మేథావి మన దేశంలో ఉండటం, ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థగా మన దేశం మన్ననలు పొందడానికి ముఖ్య కారకుడైన అంబేద్కర్ గారి గురించి చాలా మంది వక్తలు చెప్పారు. ఏ విషయమైనా సరే రేప్పొద్దున ఏమి జరగబోతోంది, ఈ ఆర్టికల్ పెట్టడం వలన దీనిని ఎవరు ఉపయోగిస్తారు, ఎవరు కరెక్ట్‌గా వాడతారనే ఉద్దేశాన్ని కూడా కరెక్ట్‌గా ఊహించిన వ్యక్తి. ఈరోజు మనమంతా predictive analysis అని మాట్లాడుతున్నాం. రేప్పొద్దున జరగబోయే విషయాల గురించి కంప్యూటరైజేషన్ గురించి మాట్లాడుతున్నాం. ఆరోజున ఒకే వ్యక్తి తన మేథస్సునుపయోగించి ఇటువంటి రాజ్యాంగాన్ని రాసిన ఆ మహా మేథావి గురించి చర్చించడానికి, ఆ మేథావి స్ఫూర్తిని తీసుకుని సమాజంలో సామాజిక రుగ్మతలు గానీ, అసమానతలు గానీ తొలగించడానికి చేసే ప్రయత్నంగా ఈనాడు మనమందరం కలసికట్టుగా ముందుకు వెళ్లాలని కోరుకుంటూ నాకీ అవకాశం ఇచ్చినందుకు మీకు, అందరు సభ్యులకూ ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి.చిరంజీవులు (పార్వతీపురం) : అధ్యక్షా, బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 125వ జయంతి వేడుకల్లో నన్ను భాగస్వామిని చేసినందుకు మీకు, మా పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారికి, పొలిట్‌బ్యూరో సభ్యులందరికీ నమస్కారాలు తెలియచేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం బాబా సాహెబ్ అంబేద్కర్ గొప్పతనాన్ని గుర్తించి ఈ సంవత్సరం ఏప్రిల్ 14వ తేదీ వరకు జయంతి వేడుకలు కల్పించడానికి అవకాశం కల్పించింది. ఆరోజు మాపార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు గారు ఆయనకు

భారతరత్న బిరుదు ఇవ్వడంలో కీలక పాత్ర పోషించి ఆయనని సత్కరించిన పరిస్థితులు కూడా మా జాతికి, మాకు గర్వ కారణమని తమరి ద్వారా తెలియచేస్తున్నాను.

ముఖ్యంగా ఈరోజు భారతదేశం యావత్తూ ఈ స్థితిలో ఉన్నదంటే దానికి కారణం బాబాసాహెబ్ అంబేడ్కర్ గారు రాసిన రాజ్యాంగమని తమరి ద్వారా మనవి చేసుకుంటున్నాను. ప్రపంచం యావత్తూ విపత్కర పరిస్థితుల్లో ఉన్నప్పుడు కూడా భారత రాజ్యాంగాన్ని పరిశీలన చేసి, మన తాలూకు రాజ్యాంగ పీఠికను పరిశీలన చేసిన తరువాతనే సమస్యలు పరిష్కరించడానికి రాజ్యాంగం మార్గం చూపుతుందని తమరి ద్వారా మనవి చేసుకుంటున్నాను. భారతదేశం మొత్తం మీద దళిత నాయకుడైనప్పటికీ భారత రాజ్యాంగంలోని జాతీయ సమైక్యత, లౌకికవాదాల గురించి రాసి భారత జాతి మొత్తం ఎన్ని మతాలున్నా, ఎన్ని జాతులున్నా లౌకికవాదంతో మనగలిగే విధంగా ముందుచూపుతో రాజ్యాంగాన్ని రాసినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో ఎస్సీ, ఎస్టీల కొరకు ప్రవేశపెట్టిన సబ్‌ప్లానుకు రూ.5817 కోట్లు కేటాయించి జాతి అభివృద్ధికి కృషి చేస్తున్నటువంటి మహా నాయకులు, మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం సబ్‌ప్లాను నిధులని మూసీ నదికి వాడుకోవడానికో, కడపలో ఇడుపులపాయలో తోటలు బాగుచేసుకోవడానికో చేసినట్లుగా కాకుండా మా గౌరవ ముఖ్యమంత్రి, మా నాయకులు కేవలం ఎస్సీల కొరకే ఉన్న అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యా నిధి లాంటివి సక్రమంగా అమలు చేస్తున్నారంటే తెలుగుదేశం పార్టీ హయాంలోనే జరుగుతున్నాయని మనవి చేసుకుంటున్నాను. ముఖ్యంగా నేను శాసన సభలో అడుగు పెట్టగలిగానంటే, ఆరోజు రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ గారి దయతో, మాపార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, పొలిట్‌బ్యూరో సభ్యుల తాలూకు దయతోనే ఈ సభలో అడుగుపెట్టగలిగానని మనవి చేసుకుంటున్నాను.

ఓట్ల కోసం రాజకీయం చేసే ప్రతిపక్ష వైకాపాలో కూడా మాలాంటి సభ్యులు చాలా మంది ఉన్నారు. వారు కూడా నిమ్మకునీరెత్తినట్లుగా, మౌనంగా ఉండి వారి ఆవేదనను బయటకు చెప్పని పరిస్థితుల్లో ఆ సభ్యులను తయారు చేసిన వైఎస్ఆర్ పార్టీకి, చర్చించడానికి మా ముఖ్యమంత్రి గారు అవకాశమిస్తే దానిని కూడా వినియోగించుకోకుండా అసెంబ్లీనే కట్టడి చేస్తున్న చరిత్ర తమకు తెలుసు. నేను ఒక మనవి చేస్తున్నాను. ప్రభుత్వం ఏదైతే చేస్తుందో అందుకు ప్రతిపక్ష పార్టీ కూడా మద్దతు ఇచ్చి మాలాంటి బడుగు వర్గాల వారికి చేయూతనిస్తూ ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు నడుస్తున్న సమయంలో అందరం ప్రభుత్వానికి సహాయ

సహకారాలను అందించి ముందుకు నడిపించడానికి అవకాశం కల్పించాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ (పిఠాపురం): అధ్యక్షుల వారికి ధన్యవాదాలు. ఈరోజు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు అంబేడ్కర్ గారి 125వ జయంతి ఉత్సవాలను ఘనంగా చేయాలనే ఆలోచన చేయడం ఈ రాష్ట్ర ప్రజలందరికీ ఎంతో ఆనందదాయకం. అంబేడ్కర్ గారి ఆశయాలకు అనుగుణంగా తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలన్నీ... ఎస్సీ సబ్‌ప్లాను లాంటివన్నీ పారదర్శకంగా అమలు చేయాలనే ఆలోచనతో ముందుకు వెళ్లడం జరుగుతోంది. చాలా చోట్ల వెనుకబడిన ఏరియాల్లో ఎస్సీ యువతీ, యువకులు ఎవరైతే టెన్త్ క్లాసు, ఇంటర్మీడియట్ తరువాత కొంత మంది డిప్లమా  కోర్సులకు గానీ, ఇంజనీరింగ్ కోర్సులకు కానీ వెళ్లే విద్యార్థులకు ప్రభుత్వం తరఫున కోచింగ్  ఇస్తే ఆ యువతీ, యువకులు మెరిట్ ద్వారా అడ్మిషన్లు పొందే పరిస్థితి ఉంటుంది. అంబేడ్కర్ విగ్రహాలు చాలాచోట్ల ఎండలో ఉండిపోయే పరిస్థితి ఉంది. అందు కొరకు ప్రభుత్వం తరఫున ఆ విగ్రహాలకు పైన ఏదైనా షెల్టర్ వేసే అవకాశం ఉంటే పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

వైఎస్ఆర్ పార్టీ నాయకులు రెండు రోజులుగా కనీసం పావు గంట, అర గంట కూడా చర్చకు సమయాన్ని ఇవ్వలేని పరిస్థితుల్లో ఉన్నారు. ఆ పార్టీలో ఉన్న దళిత సభ్యులు కూడా చాలా ఇబ్బందిపడుతున్నారు. ఇటువంటి చర్చలో పాల్గొననీయకుండా ఉన్న నాయకుడు వాళ్లకు ఉండటం దౌర్భాగ్యమని వాళ్లందరూ బాధాతప్త హృదయంతో ఉన్నారు. ఈ చర్చలో పాల్గొనకుండా ఉన్న వైఎస్ఆర్ పార్టీ నాయకులకి అంబేడ్కర్ గారి మీద ఏవిధమైన అభిమానం ఉందో, ఆయన స్ఫూర్తిని ఏ విధంగా ఆ పార్టీ ముందుకు తీసుకు వెళ్లాలనే ఆలోచన చేస్తుందో ప్రజలకు అర్థమైందని తెలియచేసుకుంటూ ఎస్సీ యువతకు టెన్త్ క్లాసుకి గానీ, ఇంటర్, డిప్లమా, ఇంజనీరింగ్ కొరకు కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

12.30pm

శ్రీ తెనాలి శ్రావణ్ కుమార్ (తాడికొండ): ధన్యవాదాలు అధ్యక్షా డా.బాబా సాహేబ్ అంబేడ్కర్ గారి 125వ జయంతి ఉత్సవాల సంవత్సరంలో బయట వేదికల మీద సభలు సమావేశాల్లో మాట్లాడటం వేరు, సాక్షాత్తు శాసన వ్యవస్థను నిర్మించే ఈ శాసనసభలో, డా.బాబా సాహేబ్ అంబేడ్కర్ గారు రాసిన రాజ్యాంగం యొక్క కలల్లో ఆయన గురించి ఒక్క నిమిషమైన మాట్లాడే అవకాశం ఇవ్వమని  తమరిని నేను అభ్యర్థించినందుకు తమరు అవకాశం ఇచ్చారు అందుకు ధన్యవాదాలు.

డా.బాబా సాహేబ్ అంబేడ్కర్ గారిని అర్థం చేసుకోవాలంటే, గౌరవ సభ్యులు శివాజీగారు, రాజుగారు చెప్పినట్లు వారు ఏ ఒక్క జాతికో చెందిన వ్యక్తి కాదు. స్పష్టంగా ఆయన చెప్పిన మాటల్లోనే ఉంది. కులం పునాదుల మీద ఒక జాతిని ఒక నీతిని నిర్మించలేమని. ఒక కులానికి ఆయన్ని ప్రతినిధిగా ఆలోచన చేయడమనేది కరెక్టు కాదు. ఆ విషయాన్ని గుర్తించిన మొట్టమొదటి రాష్ట్రపతి శ్రీ బాబు రాజేంద్రప్రసాద్‌గారు ఆయన రాజ్యాంగ సభలో 40 నిమిషాల పాటు మాట్లాడిన మాటలు, సుధీర్ఘంగా చేసిన ప్రసంగాన్ని దృష్టిలో పెట్టుకొని ఇంత గొప్ప జాతీయ నాయకుడు దేశం పట్ల దేశ సమైక్యత పట్ల దేశంలో ఉన్న ప్రజల పట్ల ఒక అంకిత భావం ఉన్న నాయకుడు లేడనే విషయాన్ని గమనించిన తర్వాత, ఆయనకు రాజ్యాంగ నిర్మాణానికి అవకాశం దొరికింది. ఆయనకు నాలుగు భాషల్లో ప్రావీణ్యత ఉంది. ఇంగ్లీషు, హిందీ, మరాఠీ మరియు జర్మనీ. సంస్కృతం కూడా ఆయన చదివారు. మానవ శాస్త్రం, సాంఘిక శాస్త్రం, ఆంత్రొపాలజీ, ఎకానమి, ఎకనామిక్స్ మరియు న్యాయ శాస్త్రం మొత్తం ఆయన అవపాశన పట్టిన తర్వాత, భారతదేశం కులాలు, మతాలు, జాతులు, భాషలు, విభిన్న సంస్కృతులు ఉన్న ఈ దేశంలో ఇలాంటి గొప్ప రాజ్యాంగాన్ని రాయడానికి అంతకన్నా గొప్ప వ్యక్తి దొరకడనే ఆలోచనతో, ఆనాడు దేశం పట్ల జాతి పట్ల ఆయనకున్న నిబద్ధత, దేశ స్వాతంత్ర్యం పట్ల ఆయనకు ఉన్న భవిష్యత్తు దర్శనం, ఆయనకున్న ఆలోచన విధానాన్ని గుర్తించి ఇచ్చిన గుర్తింపే రాజ్యాంగాన్ని రాసే అవకాశం.

అంతేకాదు, నవంబర్ 26న గౌరవ ప్రధాన మంత్రివర్యులు శ్రీ నరేంద్రమోడీగారు రాజ్యాంగ ఆమోద దినోత్సవంగా జరపాలని ఒక ప్రత్యేక పార్లమెంటు సమావేశాన్ని ఏర్పాటు చేసినపుడు ఆ సందర్భంలో ఆయన విధానాలకు వ్యతిరేకంగా ఉన్న కాంగ్రెస్‌పార్టీ ఇతర పార్టీలు కూడా అందరూ కలిసి కూర్చొని ఆ మహానుభావుడికి నివాళులర్పించాలన్న ఇంగితం ప్రదర్శించిన పరిస్థితులను గమనిస్తే అలాంటి ఇంగితం ఈరోజున ఇక్కడ కనపడడం లేదు. బుచ్చయ్య చౌదరి గారు చెప్పారు. 'తివిరి ఇసుమమున తైలంబు తీయవచ్చు, తవిరి మృగతృష్ణలో నీరు త్రాగవచ్చు, తిరిగి కుందేటి కొమ్ము సాధించవచ్చు, మూర్ఖుడి మనస్సు రంజింపజేయలేమని'. తివిరి ఇసుమున తైలంబు అంటే ఇసుక నుండి కూడా తైలం తీయవచ్చుంట, తవిరి మృగతృష్ణలో నీరు త్రాగవచ్చు అంటే ఎండమావుల్లో నీళ్లు ఉన్నాయనేది మనం చూస్తు వెళుతూ ఉంటాం గానీ ఆ ఎండమావుల్లో నీళ్లను కూడ త్రాగవచ్చుంట, తిరిగి కుందేటి కొమ్ము సాధించవచ్చు అంటే కుందేలుకు కొమ్ము ఉందంటే అది నమ్మి దానిని వెతికి సాధించవచ్చు కానీ రెండ్రోజుల నుండి ప్రయత్నం చేస్తుంటే ప్రతిపక్ష నాయకుడి గారి మనస్సు ఒక్క నిమిషం కూడా మార్చలేకపోయాము.

డా. బాబా సాహేబ్ అంబేడ్కర్ ఒక టవరింగ్ పర్సనాలిటీ. ఉత్కృష్టమైన భారతీయ వ్యక్తులు ఎవరున్నారని ఒక సర్వేని నిర్వహిస్తే, నెంబర్ వన్‌గా వచ్చిన వ్యక్తి డా.బాబా సాహేబ్ అంబేడ్కర్‌గారు. అటువంటి వ్యక్తి గురించి మాట్లాడటానికి 10 నిమిషాల సమయం కేటాయించడానికి ఆయన ససేమిరా ఒప్పుకోకపోవడమనేది నిజంగా ఆయన ఆలోచనా విధానాన్ని అర్థం చేసుకోలేని వాతావరణం ఈ అసెంబ్లీలో ఉండటం నిజంగా దురదృష్టకరం. సరే ఆయన మాట్లాడకపోవడం అది వేరే విషయం. ఆయనతోబాటు ఉన్న శాసనసభ్యుల్లో దళితులు ఉన్నారు, గిరిజనులు ఉన్నారు, బీసీలు ఉన్నారు. వీళ్లందరూ ఎందుకు ప్రశ్నించలేకపోతున్నారనేది. ఇది ఎవరికోసమో కాదు. ఎవరి గురించో కాదు. డా.బాబా సాహేబ్ అంబేడ్కర్ అంటే ఈ యొక్క జాతి గర్వించదగ్గ ఒక గొప్ప వ్యక్తి.

చంద్రబాబు నాయుడు గారు మరి కొందరు పెద్దలు చెబుతున్నట్లుగా భారతదేశంతోబాటు ఆ తర్వాత స్వాతంత్ర్యాన్ని సాధించిన అనేక దేశాలు ఉన్నాయి. ఈ ప్రపంచం మొత్తం మీద భారతదేశంతోబాటు స్వాతంత్ర్యం వచ్చిన మన ప్రక్కనే ఉన్న పాకిస్తాన్‌ను చూడండి. సైనిక పాలన, నియంతల పాలన. ఈ ప్రక్కనే ఉన్న బంగ్లాదేశ్‌ని చూడండి. నియంతలు పరిపాలిస్తున్నారు, సైనికవేత్తలు పరిపాలిస్తున్నారు. అనేక దేశాల్లో తిరుగుబాట్లు జరిగాయి. కానీ ఈ ఒక్క దేశంలోనే తిరుగుబాట్లు రాకపోవడానికి గల కారణమేమంటే ఆయన చూపించిన దూరదృష్టి, స్వాతంత్ర్యం సాధించడం ద్వారా రాజకీయ సమానత్వం సాధించాము. కానీ ఆర్థిక పరమైన సమానత్వాన్ని మరియు సాంఘిక సమానత్వాన్ని సాధించలేని ఈ దేశంలో, రాబోయే రోజుల్లో ఖచ్చితంగా అంతర్యుద్ధాలు వస్తాయని ఊహించి అందుకు అవసరమైన అనేక అంశాలను ఇందులో పొందుపరిచారు. అందుకోసమే ఈ దేశం యునైటెడ్‌గా ఉంది. అంతేకాదు ఈ విషయాన్ని ముందే ఊహించి పాకిస్తాన్ ఏర్పాటును ప్రత్యేకంగా సమర్థించిన నాయకుడు డా.బాబా సాహేబ్ అంబేడ్కర్ గారు. అదర్‌వైజ్ ఈ దేశంలో అంతర్యుద్ధం తప్పకుండా జరిగేది. ఇంత దూరదృష్టి గల ఒక మహానేత గురించి, ఇంత ఆలోచనా శక్తి గల ఒక గొప్ప వ్యక్తి గురించి, ఈ అసెంబ్లీ చర్చించకపోవడం ఏమిటి? డా.బాబా సాహేబ్ అంబేడ్కర్ గారి గురించి శ్రీ నరేంద్ర మోడీ గారు, ఒక బలహీన వర్గాలకు చెందిన మొట్టమొదటి ప్రధాన మంత్రిగా ఒప్పుకోవడం కాదు, చంద్రబాబు నాయుడు గారు ఈ అసెంబ్లీలో చర్చించాలనే ఒక ఆలోచన చేయడమే ఒక గొప్ప విషయం. అలాంటి ఆలోచనను అందిపుచ్చుకొని మనందరం ఆయనకు నివాళ్లు అర్పించాలి. గొప్పగా నివాళ్లు అర్పించాలి. అలాంటి అంశాల మీద మనం మాట్లాడాల్సిన అవసరం ఉంది. అంతేకాదు ఆయనేమి ఆషామాషీగా రాజ్యాంగాన్ని రాయలేదు. రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులపాటు ఒక్కడే రాశాడని ఆ రాజ్యాంగ సభలో టిటి కృష్ణమాచారిగారు కితాబిచ్చారు. అది బాబు గారు చదివి వినిపించారు. స్పష్టంగా ఉంది. సింగిల్‌గా ఒక్కడే అర్థరాత్రి కూడా కూర్చొని రాసుకుంటూ, ఈ రాజ్యాంగంలో ఉన్న ప్రతి ఆర్టికల్‌ను

ఎందుకు పెట్టారు? ఆ ఆర్టికల్ వల్ల ఏమి సమస్యలు వస్తాయి? రాబోయే సమస్యలేమిటి? అని రాజ్యాంగ పరిషత్తు వేసిన ప్రతి ఒక్క ప్రశ్నకు సమాధానాలను చెప్పిన గొప్ప రాజకీయ న్యాయశాస్త్ర కోవిదుడు డా.బాబా సాహేబ్ అంబేడ్కర్ గారు. అంతేకాదు ఈరోజు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు ఎదైతే మహిళలకు ఆస్తి హక్కును కల్పించారో ఆ ఆస్తి హక్కును కల్పించడానికి పునాది డా.బాబా సాహేబ్ అంబేడ్కర్ గారు రాసిన హిందూ కోర్టు బిల్లు అధ్యక్ష.

హిందూ కోర్టు బిల్లులో మహిళలకు సమానత్వం కావాలని, ఏ మాత్రం కూడా న్యాయ సూత్రాలుగా పనికిరాని మనుధర్మ శాస్త్రం నుంచి తీసుకున్న న్యాయం ఈ దేశం అప్రకటితంగా అమలు పరుస్తోంది. మనుధర్మ శాస్త్రానికి శాస్త్రీయ ఆధారం లేదు. శాస్త్రీయ ఆధారంలేని మనుధర్మ శాస్త్రాన్ని ఒక ఆధారంగా ఉపయోగించుకుంటూ ఈ దేశం సర్వనాశనమై పోతోంది. సగం మందిగా ఉన్న మహిళలకు హక్కులు లేవు. అటువంటి హక్కులన్నింటినీ కూడా పునరుద్ధరించాలని హిందూ కోర్ట్ ద్వారా సమూలంగా సంస్కరించాలని ఎన్నో వ్యయప్రయాసల కోర్చి న్యాయశాఖ మంత్రిగా హిందూ కోర్ట్ బిల్లును తయారు చేసిన డా.బాబా సాహేబ్ అంబేడ్కర్ గారు ఆ బిల్లుకు సభ ఆమోదం లభించకపోతే, అభ్యుదయవాదిగా భావించిన జవహర్‌లాల్ నెహ్రూ దీనిని వ్యతిరేకించి ఉపసంహరించమని కోరడం వల్ల న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేసిన గొప్ప మహానుభావుడు డా.బాబా సాహేబ్ అంబేడ్కర్. అటువంటి గొప్ప వ్యక్తి యొక్క ఆలోచనా విధానాన్ని ప్రతిపక్షం వారు చర్చించకపోవడం చాలా దురదృష్టకరమని నేను భావిస్తున్నాను.

అంతేకాదు అనేక సందర్భాల్లో భారత రాజ్యాంగంలో రాయబడిన అనేక అంశాలను మనం చూస్తున్నాం. వాక్ స్వాతంత్ర్యం ఉందంటే భారతీయుడికి కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు అహమదాబాద్ నుండి ఈ చివర తూర్పు ప్రాంతం వరకు వాక్ స్వాతంత్ర్యం ఉంది. ఎక్కడైనా జీవించే హక్కు ఉంది. ఏ మతాన్నైనా ఆచరించే హక్కు ఉంది. ఏ విధంగానైనా ఏ ఒక్కరైనా సరే బ్రహ్మాండంగా గౌరవంగా గర్వంగా భారతీయుడిగా తలెత్తుకొని తిరగగలిగే హక్కుని ఇచ్చింది భారత రాజ్యాంగం. ఆ రాజ్యాంగంలోని హక్కులను ఇచ్చింది డా.బాబా సాహేబ్ అంబేడ్కర్ గారు. దీనికి ఒక నీతి న్యాయాన్ని కల్పించిన వ్యక్తి, అంతేకాదు భారతదేశంలో పరిపాలించే ప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వం బలంగా ఉండాలని రాష్ట్రాలు కూడా అవసరమైనంత శక్తియుక్తులను కలిగి ఉండాలని, కేంద్ర-రాష్ట్ర సంబంధాలను గురించి ప్రత్యేకమైన ఆలోచన చేసింది డా.బాబా సాహేబ్ అంబేడ్కర్ గారు. అంతేకాదు ప్రాథమిక సూత్రాలతోబాటు సంక్షేమ పథకాలకు కారణమైన ఆదేశిక సూత్రాలన్నింటినీ రాజ్యాంగములోని పార్ట్-4లో పొందుపరచి, డైరెక్ట్ ప్రిన్సిపుల్స్ ఆఫ్ స్టేట్ పాలసీలో డిస్కస్ చేసి భారతదేశానికి రాజ్యాంగం ద్వారా ఇంత గొప్ప

అవకాశాన్ని కల్పించిన డా.బాబా సాహేబ్ అంబేద్కర్ గారి గురించి చర్చకు తీసుకురావాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక ఆలోచన చేయడం, దానిని విశాలమైన దృక్పథంతో ఆలోచించాలే తప్ప సంకుచిత దృష్టితో ఒక స్మాల్ ఇష్యూని పట్టుకొని, చిన్న విషయం ఇదేమి కొత్త విషయం కూడా కాదు. ఎన్నోసార్లు ఈ అసెంబ్లీలో దాని మీద చట్టాలను కూడా చేశారు. అనేక ఇబ్బందులు కూడా ఉన్నాయి. అది ఒక చిన్న అంశం. అంబేద్కర్ ఎక్కడా..? కాల్ మనీ ఎక్కడా..? అంబేద్కర్ గురించి చర్చించడానికి వారికి మనసు రాలేదంటే నిజంగా చాలా దురదృష్టకరమని నేను భావిస్తూ గౌరవ ముఖ్యమంత్రి గారికి ఎందుకు ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

12.40pm

ఈ రోజు కొత్తగా ఏర్పడబోయే అమరావతిలో అంబేద్కర్ గారి స్మారకంగా ఒక మ్యూజియం గాని, ఒక కన్వెన్షన్ సెంటర్ గాని తప్పకుండా ఏర్పాటు చేస్తామని, అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రపంచవ్యాప్తంగా తెలియచేయడానికి గౌరవ ముఖ్యమంత్రి గారు సంకల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ, అనేక సంక్షేమ పథకాలు తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత తూచా తప్పకుండా అమలుజరుపుతున్నందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు నమస్కారం తెలియజేస్తున్నాను.

శ్రీ తోట త్రిమూర్తులు (రామచంద్రాపురం)ః నమస్కారం అధ్యక్షా. ఈరోజు ఈ శాసనసభలో భారతదేశం గర్వించదగ్గ ఒక గొప్ప వ్యక్తి గురించి మాట్లాడే అవకాశం కల్పించిన మీకు నమస్కారం తెలుపుతున్నాను. చాలా మంది పెద్దలు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గురించి అనేక విషయాలు చెప్పారు. అయితే ఈరోజు ప్రపంచంలో మనదేశం చాలా గొప్ప దేశంగా, గొప్ప రాజ్యాంగం అని చెప్పుకొనే పరిస్థితి రావటానికి, ఈ రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ అని మన అందరికి తెలిసిన విషయమే. ఆ గొప్ప వ్యక్తి గురించి ఎప్పుడు పడితే అప్పుడు మాట్లాడే అవకాశం ఉండదు. అవకాశం వచ్చినప్పుడు అటువంటి మహానీయుడిని గురించి మాట్లాడే పరిస్థితి కూడా ప్రతిపక్షాలు లేకపోవటం చాలా దౌర్భాగ్యమైనది అధ్యక్ష. నిన్న జరిగిన చర్చలో మీ సమక్షంలో సభానాయకుడుగా ముఖ్యమంత్రిగారు నిన్ననే అంబేద్కర్ గురించి మనం మాట్లాడాలనే అంశాన్ని ప్రవేశపెడితే, అది కుదరదు అని ప్రతిపక్ష సభ్యులు దెబ్బలాడారు. ఈరోజు అదే విషయం గురించి మాట్లాడతానంటే మరలా ఇంకో కారణం కాల్‌మని అనే సమస్యను తీసుకొచ్చి మాట్లాడారు. కాల్‌మనీ గురించి మాట్లాడటం అనేది చాలా పెద్ద సమస్య. అవసరం అయితే దాని గురించి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుంది. స్టేటుమెంట్ రూపంలో ఇస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఇటువంటి ఒక మహనీయుని

గురించి మాట్లాడటానికి ఇష్టంలేని విధంగా దాటవేస్తూ వచ్చారు కాని నిజంగా అతనికి ఎటువంటి చిత్తశుద్ధి లేదు. ఈరోజు చాలామంది సభ్యులు మాట్లాడినట్లు అంబేడ్కర్ గారి గురించి ఇక్కడకు వస్తూ పాలాభిషేకం చేస్తున్నటువంటి పరిస్థితి ఉందన్నారు. నిజంగా ఆయన ఆత్మ క్షోభిస్తుంది. ఎందుకంటే అటువంటి వ్యక్తి ఇటువంటి సభలో నాగురించి నేను రాసినటువంటి రాజ్యాంగం గురించి మాట్లాడలేని పరిస్థితుల్లో ప్రజలను మభ్య పెట్టటం కోసం, కొంత మందిని తప్పు దారి పట్టించడంకోసం చేసిన ప్రయత్నమే. నిజమైన చిత్తశుద్ధి లేదన్నది వారి చర్యల ద్వారా అర్థమవుతుందని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. అంబేడ్కర్ గారి విగ్రహాల గురించి ఇందాక సోదరులు మాట్లాడారు. అంబేడ్కర్ విగ్రహాలు ఎందుకు పెడతారంటే భవిష్యత్తు తరాల వారికి ఒక స్ఫుర్తిదాయకంగా ఉండటంకోసం, ఏవిధంగా ఆయన కష్టపడి ఆస్థాయికి, ప్రపంచం గర్వించదగ్గ ప్రపంచస్థాయి గుర్తింపు పొందిన వ్యక్తిగా మన భారతదేశం గర్వింగదగ్గ వ్యక్తి కావడం దానివెనక ఆయన పడ్డ కష్టం, ఆయన చేసిన కృషి, అటువంటి వ్యక్తికి సంబంధించిన విగ్రహాలు బహిరంగ ప్రదేశాల్లో పెట్టినప్పుడు వాటిపై నుంచి కాకులు, పిట్టలు రెట్టలు వేసే పరిస్థితి ఉండడం చాలా బాధాకరమైన విషయం. మా నియోజకవర్గంలో కొన్ని వందల విగ్రహాలకు నేను షెల్టర్లు వేయించాను. ఈరోజు ముఖ్యమంత్రి గారు ఒక నిర్ణయం తీసుకొని వాటికి ఎస్టిమేట్ వేయించండీ అంటే నేను ఎస్టిమేషన్ వేయించాను. ఒక్కొక్క షెల్టరుకు రూ.4 లక్షలు అవుతుంది. వాటిపై ముఖ్యమంత్రిగారు ఒక నిర్ణయం తీసుకోవాలని ఈ సందర్భంగా మనవి చేస్తూ, ఆ మహనీయుని స్ఫూర్తితో, ఈ ప్రపంచంలో ఆయనకు ఉన్న గుర్తింపు ఏమిటో అందరికీ తెలుసు. ఆయన స్ఫూర్తిని ముందుకు తీసుకువెళ్లడానికి ముఖ్యమంత్రిగారు చేస్తున్న ప్రయత్నానికి గాను ప్రతి జిల్లాలో అంబేడ్కర్ భవనాలు నిర్మించాలని తలబెట్టారు. గతంలో 1994 నుంచి 2004 వరకు ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో మా జిల్లాలో ఒక బ్రహ్మాండమయిన అంబేడ్కర్ భవనం కట్టించడం జరిగింది. ఎటువంటి పెద్ద కార్యక్రమమైనా, అతి ముఖ్యమైన కార్యక్రమం జరిగినా మా జిల్లాలో అంబేడ్కర్ ఫంక్షన్‌హాలులో ఈ రోజుకీ జరుగుతున్న పరిస్థితి ఉంది. ఆవిధంగా భవిష్యత్తు తరాలవారికి, చదువుకునే వారికి ఒక స్ఫూర్తిదాయకంగా ఉండాలనే ఉద్దేశంతో ఆయన విగ్రహాలు ఉన్నాయో వాటినన్నింటిని కూడా రక్షణ కల్పించే విధంగా ముఖ్యమంత్రిగారు కార్యక్రమాన్ని తీసుకోవలసిందిగా కోరుకుంటూ ఒక మంచి గొప్ప వ్యక్తి గురించి మాట్లాడే అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

డా.బి.జయనాగేశ్వర రెడ్డి (ఎమ్మిగనూరు) : ధన్యవాదాలు అధ్యక్షా. రాజ్యాంగ నిర్మాణనేత, మహాను భావుడు అంబేడ్కర్ గారిని స్మరించుకోవడం ఈ రోజుచరిత్రాత్మకమైన ఘట్టం. 125 వ సంవత్సర జయంతి సందర్భంగా ఈరోజు ఈ సభలో మాట్లాడే అవకాశం కలగడం, వారిని మననం చేసుకోవడం కూడ గొప్ప అదృష్టంగా భావిస్తున్నాను. ఈరోజు

ముందుగా మన ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ నారాచంద్రబాబు గారికి ధన్యవాదాలు తెలుపవలసిన సమయం. దేశం గర్వించదగ్గ మహానుభావుని గురించి వారిని జ్ఞప్తి చేసుకుంటూ, వారు చేసిన సేవలుగాని ముఖ్యంగా రాజ్యాంగపరంగా ప్రతి శాసనసభ్యుడు కూడా రాజ్యాంగం మీద ప్రమాణంచేసి ఈ సభలో కూర్చోనే అవకాశం కల్పించిన వ్యక్తిగురించి మననం చేసుకోవాలని, దాదాపు నిన్నటినుంచి కూడా పోరాటం చేయవలసిన పరిస్థితి ఈ సభలో జరుగుతూ ఉంది. ఈరోజు శాసనసభ్యులందరూ మాట్లాడారు. దేశంలో వారు చేసిన గొప్ప సంస్కరణలు గాని ముఖ్యంగా ఇంతకు ముందు చెప్పిన విధంగా ఈ సభలో వారిని మననం చేసుకొనే సమయంలో ప్రతిపక్ష నాయకుడు గాని ప్రతిపక్ష శాసనసభ్యులు లేకపోవటం దురదృష్టకరం. అటువంటి గొప్ప మహానుభావుడు, బహుభాషాకోవిదుడు అనేక శాస్త్రాలలో పట్టభద్రులు, ఒకవర్గానికి చెందినవాడుగా కాకుండా అందరివాడుగా చూడాల్సిన అవసర ముంది. ముఖ్యంగా వారి స్పూర్తితో, వారి స్పూర్తి పునాదులతో నిర్మించబడింది మన తెలుగుదేశంపార్టీ. అదేవిధంగా ముఖ్యమంత్రిగారు చెప్పిన విధంగా అమరావతిలో వారి స్పూర్తిని గుర్తు చేసుకుంటూ, మననం చేసుకుంటూ వారి స్పూర్తి చిహ్నంగా ఒక భవనాన్ని నిర్మించాలనుకోవడంతో పాటు ప్రతి ఒక్క కార్యక్రమంలో వారిని జ్ఞప్తికిచేసుకుంటూ, వారిని స్మరించుకోవడంలో దాదాపు రెండు గంటల సమయం పట్టింది. ఈరోజు వారిని మననం చేసుకునే సమయంలో జగన్మోహన్ రెడ్డి గారు లేకుండాపోవడం దురదృష్టకరం. వారు చెప్పిన మాటగా రాజ్యాంగం ఎంతమంచిదైనా కావచ్చు దానిని అమలు జరిపేవారు చెడ్డవారైతే అది చెడ్డదవుతుంది, మంచివారైతే అది మంచిదవుతుంది. ఈ సూచిక ఖచ్చితంగా ప్రతిపక్ష పార్టీకి వర్తిస్తుంది. బాబాసాహెబ్ గారు మళ్లీ జన్మించినా ఈ రాజ్యాంగంలోనున్న చట్టాల గురించి రాయాల్సిన శక్తి వారికి ఉండకపోవచ్చు. వారిని జ్ఞాపకం చేసుకొని, మననం చేసుకొనే అవకాశాన్ని మాకు కల్పించినందుకు తమకు, ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలుపుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ బొండా ఉమమహేశ్వర రావు (విజయవాడ సెంట్రల్) ః అధ్యక్షా, ఈరోజు బాబాసాహెబ్ బి.ఆర్.అంబేడ్కర్ గారి 125వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఆ మహానుభావుడు, మహనీయున్ని, ఈ జాతి కోసం చేసిన అనేక సేవలు ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్మరించుకోవడం, రాజ్యాంగ స్ఫూర్తిని ఈ శాసనసభ ద్వారా తెలుగు జాతికి మరొక్కసారి గుర్తుచేయాలనే ఒక మంచి ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి గారు చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయం. బీఏసీ సమావేశంలో ఆ మహానుభావుడి స్పూర్తిని స్మరించుకోడానికి ప్రతిపక్ష పార్టీ సభ్యులు ఒప్పుకున్నారు. బీఏసీ సమావేశంలో ఒక నిర్ణయంతో, శాసనసభలో ఒక రకంగా, బయట మీడియాలో మరొక రకంగా ప్రవర్తిస్తున్నారు. ఒక విచిత్రమైన ధోరణితో, ఎప్పుడు ఏ రకంగా ప్రవర్తిస్తారో అర్థం కాని ప్రతిపక్ష నాయకులు ఈ శాసనసభ ఉన్నారు.

భారతజాతి మొత్తం కూడా భగవంతునిగా భావించే డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ గారి 125వ జయంతి ఉత్సవాలు అంత ప్రాధాన్యతా అంశం కాదు, దీనికన్నా మాకు చాలా ప్రాధాన్యత కలిగిన అంశాలు ఉన్నాయంటున్నారు. ఒక శాసనసభ్యునిగా ఆ వ్యాఖ్యను నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ గారి కన్నా అత్యంత ముఖ్యమైన విషయం మరొకటి ఏదీ లేదనే విషయాన్ని వాళ్లు అర్థం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. 125కోట్లు జనాభా కలిగిన ఈ దేశంలో విభిన్న కులాలు, మతాలు, జాతులు ఉన్నప్పటికీ యావత్ దేశం ఒకే మాట, ఒకే స్ఫూర్తితో ముందుకు పోతుందంటే, అదే మన రాజ్యాంగ స్ఫూర్తి. మన పెద్దలు డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ గారు ఒక చిన్న కులంలో జన్మించి, సాంకేతిక పరిజ్ఞానం, ఉన్నత విద్య సదుపాయాలు సరిగా అందుబాటులోకి రాని ఆ రోజుల్లోనే ఆయన కష్టపడి ఉన్నత చదువులు చదువుకొని అన్నిశాస్త్రాలను ఆకళింపు చేసుకున్నటువంటి గొప్ప మేధావి, మహానుభావుడు భారతీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ గారు.

అలాంటి వారి స్ఫూర్తిని చూడలేక పోవడం ప్రతిపక్ష పార్టీ చేసుకున్న దౌర్భాగ్యమే అధ్యక్షా. ఈరోజు తెలుగుదేశం ప్రభుత్వం డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ గారి ఆలోచనా విధానాలతో నడుచుకుంటోందని తమకు తెలియజేసుకుంటున్నాను. డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ గారు భారత రాజ్యాంగ రచయితగా గొప్ప వ్యక్తి అయ్యారు అంటే ఆయన చదువునే నమ్ముకొని కష్టపడి గొప్పగొప్ప చదువులు చదువుకున్నారు. చదువు పట్ల ఆయనకు ఉన్న ఆలోచనా విధానాలకు అనుగుణంగా ఆయన అడుగుజాడలలోనే ఈ రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు కూడా చదువుల పట్ల శ్రద్ధ చూపుతూ ప్రతి ఒక్కరూ చదువుకోవాలనే కోరుకుంటూ ముందుకు వెళుతున్నారు. పేద వర్గాల వారికి, బడుగు బలహీన, నిమ్న జాతుల వారికి ప్రభుత్వం అండగా ఉండాలని ఏ రాజ్యాంగ స్ఫూర్తిని ఆయన సూచించారో, రచించారో, ఆ స్ఫూర్తితోనే ఈరోజున రాష్ట్రప్రభుత్వం, ఆ ఆలోచనా విధానాలతోనే తెలుగు దేశం పార్టీ స్థాపించిన అన్న నందమూరి తారక రామారావు గారి దగ్గర నుండి, ఈనాటి జాతీయ అధ్యక్షులుగా ఉన్నటువంటి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి వరకు అందరం కూడా డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ గారి స్ఫూర్తితో ముందుకు వెళుతున్నాం.

ప్రజా ప్రయోజనమే లక్ష్యంగా నూతన సామాజిక ఉద్యమానికి శ్రీకారం చుట్టినటువంటి డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ గారిని మనం స్మరించుకోవడం, గుర్తు తెచ్చుకోవడం ఈనాటి తరానికి ఖచ్చితంగా ఉపయోగపడుతుంది. ఆయన ఆలోచనా విధానం, ఆయన రచించిన

రాజ్యాంగంలోని అంశాలను ప్రజలకు తెలియజేసేందుకు ఈ చర్చను ఏర్పాటు చేసిన గౌరవ ముఖ్యమంత్రి గారికి తమకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇలాంటి మహానుభావుల జీవిత చరిత్ర విద్యార్థులకు పాఠ్యాంశాలుగా ఉండాలని, అప్పుడే సమాజానికి మేలు జరుగుతుందని, మెరుగైన సమాజంగా ముందుకు వెళుతుందని తెలియజేసుకుంటున్నాను. ఆ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టాలని కోరుకుంటున్నాను. తొలిసారిగా శాసనసభ్యునిగా ఎన్నికై సభకు వచ్చిన మాలాంటి వారికి అలాంటి మహానుభావులు, గొప్ప వ్యక్తుల గురించి మాట్లాడుతుంటే, శరీరంపై రోమాలు నిక్కబొడుచుకుంటున్నాయి. అటువంటి గొప్ప వ్యక్తుల గురించి శాసనసభలో మాట్లాడే అవకాశం మాకు కలిగింది అంటే అది మా అదృష్టంగా భావిస్తున్నాను. అంతటి గొప్ప వ్యక్తుల గురించి సభలో మాట్లాడం మాకు ప్రాధాన్యత కాదు అని గొడవ చేసి నిష్క్రమణకు గురయ్యారో అటువంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాల్సిందిగా మనవి చేసుకుంటున్నాను. రాజ్యాంగ స్ఫూర్తిని గుర్తుంచుకునే విధంగా చర్చను ఏర్పాటుచేసిన తమకు, ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. నాకు మాట్లాడే అవకాశం కల్పించినందుకు తమకు మరొకసారి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ కె.ఎస్. జవహర్ (కొవ్వూరు) : ధన్యవాదాలు అధ్యక్షా, వివక్ష పూరితమైన వాతావరణంలో పెరిగి విషపు సంకెళ్లను తెంచుకొని ఈ దేశానికి, ప్రపంచానికి మేధావిగా మార్గదర్శకంగా నిలిచిన మహానుభావులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ గారు. వారి 125వ జన్మదిన వేడుకలు జరుపుకొనేందుకు ప్రకటనచేసి తమ ఉదారతను చాటుకొన్న గౌరవ ముఖ్యమంత్రిగారికి, మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ప్రాతఃస్మరణీయులైన ఆ మహానుభావుల జీవిత చరిత్ర, జ్ఞాపకాలను గురించి చర్చించుకునే అవకాశం మనకు కలిగింది. ఎవరైతే ప్రతిపక్షంలో ఉండి, చర్చల్లో పాల్గొనకుండా దురదృష్టకరమైన పరిస్థితిల్లో ఉన్నారో, ఆ పార్టీలో ఉన్న దళితులు వారికి ఉన్న సంకెళ్లను తెంచుకొని ముందుకు వచ్చి అంబేడ్కర్ గురించి వారిలో ఉన్నటువంటి స్వేచ్ఛా వాయువులు గురించి ఈనాటి సభలో చర్చించ్చుకునే అవకాశం పోగొట్టుకున్నారు. ఇక్కడ పోగొట్టుకున్నప్పటికీ ఆ మహనీయుల్ని గుర్తుంచుకోవాల్సిందిగా సోదర ప్రతిపక్ష సభ్యులను కోరుతున్నాను. డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ గారి స్ఫూర్తి, దూరదృష్టి, మార్గదర్శకత్వాన్ని, స్వేచ్ఛా వాయువుల్ని ప్రసాదంగా భావించాల్సిన నేటి పరిస్థితుల్లో రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో అంబేడ్కర్ భవనాన్ని నిర్మించాలని, నూతన రాజధాని అమరావతిలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ ఆచరించిన బౌద్ధిజాన్ని ఆదర్శంగా తీసుకొని స్థూపాన్ని నిర్మించాలని, ఆయన జీవిత చరిత్రను విద్యార్థులు తెలుసుకునే విధంగా పాఠ్యాంశాల్లో చేర్చాలని, ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను. అందుకు గౌరవ ముఖ్యమంత్రిగారు కృతనిశ్చయంతో ఉన్నారు. దానితోపాటు ప్రతి నియోజకవర్గంలో కూడా అంబేడ్కర్ గారి స్మారక

భవనాలు నిర్మించాలని కూడా కోరుకుంటున్నాను. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఆలోచనా మార్గాలు, ఏవైతే ఉన్నాయో అందుకు అనుగుణంగానే విష సంస్కృతి నుండి బయటపడి వివక్ష లేని సమాజంలో మేమంతా ఉన్నాం, ఆయన రూపకల్పన చేసిన రాజ్యాంగం యొక్క స్ఫూర్తితోనే ఉన్నాం. ఇదే స్ఫూర్తి ముందు తరాలకు కొనసాగాలని మనసారా కోరుకుంటూ ఈ చర్చలో భాగస్వామ్యం చేసినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటు సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : వాసుపల్లి గణేష్ కుమార్....

శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్ (విశాఖపట్నం దక్షిణం): "డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్.. జై భీం.. జైజై భీం.." అంటే వళ్లు పులకించి పోతోంది. అటువంటి మహనీయుల కోసం ఈరోజు చట్టసభల సాక్షిగా మాట్లాడటం నాకు ఒక అదృష్టంగా భావిస్తున్నాను. They should prevail an atmosphere of justice, freedom and co-operation అనేవి ప్రతి Governance లో ఉండాలని చెప్పిన మాటలు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారివి. ఎక్కడైతే justice ఉంటుందో, ఎక్కడైతే freedom ఉంటుందో, ఎక్కడైతే, co-operation ఉంటుందో, ఆ యొక్క Governance నిజంగా, ఒక కల, అది డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిది. ఆ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని ప్రతి యొక్క Governmentకు తెలియజేశారు. ఆ ఆశయాలను ఎవరు ముందుకు తీసుకు వెళుతున్నారంటే, ఆంధ్రరాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అని మనం ఈ సభలో గుర్తు చేసుకోవాలి. ఈరోజు కాల్‌మని కోసం ప్రతిపక్షం రచ్చరచ్చ చేస్తుంది, మనం ఒక విషయం అర్థం చేసుకోవాల్సి ఉంది ఏదైతే పత్రికల ద్వారా కాల్‌మనీ వార్త వచ్చిందో ఆ వార్త ఒక మహిళకు ఉన్న స్వేచ్ఛ అని నేను భావిస్తున్నాను. మా ప్రభుత్వం ఇచ్చిన Freedom, Co-operation, Justice, దాని మూలాన నాకు న్యాయం జరుగుతుందనే భావన ఆ మహిళలో ఉండడం వలన ఆ మహిళ పోలీసు కమీషనర్ దగ్గరకు వెళ్లడం జరిగింది అదే ఈ ప్రభుత్వంలో ఉండే గొప్పదనం. పాపం చేసిన వాళ్ల పాపం పండుతుందని అంటారు. అదెప్పుడు ఒక రామరాజ్యంలోనే. అటువంటి రామరాజ్యం చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం లోనే ఉంది.

**1.00pm**

అందుకే అన్యాయం జరుగుతున్న వాళ్లకేమో ఒక స్వేచ్ఛగా ఈరోజు వచ్చిందని చెప్పుకోవచ్చు. అది ఎవరు కల్పించారు? డా. బి.ఆర్.అంబేద్కర్‌గారు కల్పించారు. అటువంటి ఆశయాలను మళ్లీ మనం ఒకసారి ఈరోజు గుర్తు చేసుకొనేందుకు చర్చిస్తామంటే, దానినీ వద్దు

అంటుంది ఈ ప్రతిపక్షం సిగ్గు సిగ్గుగా. ఒకసారి మనం అర్థం చేసుకోవాలి. డా.బి.ఆర్.అంబేద్కర్‌గారి గురించి మనం మాట్లాడేటప్పుడు "ఇంటి చక్కదనం గానీ, ఇంటి అందం గానీ ఇంటి ఇల్లాలు చెబుతుంది" అని అనేవారు. మరి దేశం యొక్క అందం గానీ, చక్కదనం గానీ ఏమి చెబుతుందంటే రాజ్యాంగం చెబుతుంది. అటువంటి రాజ్యాంగం రచించింది ఎవరంటే డా.బి.ఆర్.అంబేద్కర్‌గారు. అటువంటి మహనీయుడికోసం ఈరోజు మనమందరం కూడా ఇక్కడ కూర్చొని మాట్లాడుతున్నామంటే చాలా గర్వంగా ఉంది. అతను అన్న ఒక విషయాన్ని ప్రతిపక్షం వాళ్లంతా ఒకసారి అర్థం చేసుకోవాలి. "Educate, Organize and hesitate" ఈ మూడు పదాలు కూడా చాలా ముఖ్యం. ప్రతిపక్షం వాళ్లు కేవలం ఏమంటే organize చేస్తున్నారు, ప్రతీ చిన్న విషయానికీ కూడా హెజిటేషన్ చేస్తున్నారు. ఒక నాలెడ్జ్ లేకుండా, ఒక ఎడ్యుకేషన్ లేకుండా ఈ విషయాన్ని కోల్పోయారని అందరూ కూడా అర్థం చేసుకోవాలి. ఈరోజు గానీ ఈ సభలో ప్రతిపక్షం వాళ్లు గానీ ఉండి ఉంటే, కనీసం ఇంతమంది అంబేద్కర్‌గారి కోసం మాట్లాడుతూ ఉంటే ఆ నాలెడ్జ్‌ను కొంతైనా గ్రహించి ఉంటే ప్రతిపక్షం వాళ్లకి కొంతైనా డిసిప్లిన్ వచ్చి ఉండేదని ఈ సభ ద్వారా నేను తెలియజేసుకొంటున్నాను.

అంబేద్కర్‌గారికి కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం 2011వ సంవత్సరంలో ఒక విషయాన్ని తెలియజేసింది. He is a mastery of 64 subjects. ప్రపంచంలో 64 సబ్జెక్టులలో మాస్టరీ పొందిన మేటి వ్యక్తి డా.బి.ఆర్.అంబేద్కర్‌గారే అని తెలియజేస్తున్నాను. ఇది ఎవరో అన్న విషయం కాదు, కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం 2011వ సంవత్సరంలో ఇచ్చిన నివేదిక. మరి Dr. Amarthyasen was the 6th noble prize winner of the Indian Economist. అతను ఏమన్నారంటే, "Father of the Economics" డా.బి.ఆర్. అంబేద్కర్‌గారు అని చెప్పడం జరిగింది. అటువంటి మహనీయులు ఎంతోమంది డా.బి.ఆర్.అంబేద్కర్‌గారిని పొగుడుతూ ఉంటే, మరి ఇక్కడుండే ప్రతిపక్ష నాయకుడు కనీసం ఇటువంటి వాతావరణంలో అతని పేరును కూడా ఎత్తనీయకుండా చేస్తున్నారంటే ఎంత సిగ్గు పడాలో ఒక్కసారి మనమందరం కూడా అర్థం చేసుకోవాలి.

1935వ సంవత్సరంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను ఫార్మ్ చేసినప్పుడు Hilton Young Commission కి మన డా.బి.ఆర్.అంబేద్కర్‌గారు ఐడియాలు ఇచ్చారు. అంటే, ఈరోజు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇంత చక్కగా పని చేస్తుందంటే డా.బి.ఆర్.అంబేద్కర్‌గారి వల్లే. ఆరోజునే ఆయన ఏమని తెలియజేశారంటే ప్రతీ భారతీయ పౌరుడికీ "బీమా" కల్పించాలని చెప్పారు. ఈరోజు మనం ఆయనకు నివాళులర్పిస్తున్నాము. ఈరోజు ఇక్కడినుంచి పార్లమెంట్‌కు, గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీకి కూడా ఒక విషయాన్ని తెలియజేయాలని అనుకొంటున్నాను. ముఖ్యంగా అసలు నివాళులర్పించే రోజు ఏరోజు

వస్తుందంటే అతని ఆశయాలను మనం నెరవేర్చిన రోజున. ప్రతీ భారతీయ పౌరునికి కూడా "బీమా" కల్పించవలసిందిగా ఈ వేదిక ద్వారా తెలియజేసుకొంటున్నాను.

జన్‌ధన్ యోజనలో "బీమా" ఉంది. అది కేవలం జన్‌ధన్ యోజనలో మెంబర్‌షిప్ తీసుకొన్నవాళ్లకి. ప్రతీ ఒక్కరికీ "బీమా" కల్పించాలని మీద్వారా మరొక్కసారి కోరుకొంటున్నాను.

డా.బి.ఆర్.అంబేద్కర్‌గారి గొప్పతనం చెప్పాలంటే, అతని చివరి రోజుల్లో అతని సొంత గార్డెనర్, అతని ఇంట్లో పనిచేసే ఒక వ్యక్తి బాగోలేక మంచం మీద పడిపోయి ఉంటే, డా.బి.ఆర్.అంబేద్కర్‌గారికి కూడా ఆ రోజుల్లో బాగోలేదు. అతను కూడా కొన్ని వ్యాధులతో బాధపడుతున్న రోజులవి. వృద్ధాప్యం వల్ల బాధపడుతున్న రోజులవి. అటువంటి సమయంలో కూడా, అయ్యో నా దగ్గర పనిచేసిన ఒక గార్డెనర్‌కి బాగోలేదే అని చెప్పి, కారు డ్రైవరు లేకపోయినా సరే సొంతంగా తనే కారుని తీసుకుని వారి ఇంటికి వెళ్లి పరామర్శించిన వ్యక్తి. అంత గ్రేట్ వ్యక్తిత్వం ఉన్న మహనీయుడు డా.బి.ఆర్.అంబేద్కర్‌గారు. అందుకే అతను ఏమన్నారంటే "ఎవరైనా సరే ఈ భారతదేశంలో ఒక హ్యూమన్‌గా పుట్టి, ఒక యానిమల్ కన్నా తక్కువ హీనంగా బతుకుతున్న వాళ్లని చూస్తే, నా యొక్క హార్ట్ మెల్ట్ అయిపోతుందని " ఆ సమయంలో చెప్పేవారు. అటువంటి వాళ్లకోసం ఈ రాజ్యాంగం పనిచేయాలని చెప్పిన మహనీయుడు డా.బి.ఆర్.అంబేద్కర్‌గారు. అటువంటి వారికోసం మాట్లాడటం నిజంగా చాలా అదృష్టం. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీక ప్రత్యేకంగా నా ధన్యవాదాలను తెలియజేసుకుంటూ సెలవు తీసుకొంటున్నాను. జైహింద్, జై భీమ్.

మిస్టర్ స్పీకర్ః పులపర్తి రామాంజనేయులుగారు.

శ్రీ పులపర్తి రామాంజనేయులు (భీమవరం)ః అధ్యక్షా, ఈరోజు మన శాసనసభలో ఒక గొప్ప మహనీయుడి గురించి చర్చించుకునే అవకాశం కలగడం, ఆ అవకాశం నాకు ఇచ్చినందకు మీకు మనస్ఫూర్తిగా అభినందనలను తెలియజేస్తున్నాను. 125వ జయంతి ఉత్సవాలు పార్లమెంట్‌లోనూ, అసెంబ్లీలోనూ ఎంతో ఘనంగా నివాళులర్పించాలనే ఆలోచనతో మన భారతదేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీగారు రెండు రోజులు పార్లమెంట్‌లో చర్చించి, మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు మన అసెంబ్లీలో కూడా అందరూ మాట్లాడాలి, డా.బి.ఆర్.అంబేద్కర్‌గారి గురించి తెలియాలి, వారి గొప్పతనం తెలియాలి అని ఆలోచన చేసి ఈ సభలో ప్రవేశపెట్టినందుకు మీకు మరియు ముఖ్యమంత్రిగారికి మనస్ఫూర్తిగా అభినందనలను తెలియజేస్తున్నాను.

ముఖ్యంగా అంబేడ్కర్‌గారు ఒక జాతి వారికి సంబంధించిన వారు కారు, యావత్ భారతదేశానికే సంబంధించిన వారు. నా బాధ ఏంటంటే అంబేడ్కర్‌గారి విగ్రహాలు ఒక ప్రాంతంలో, ఒక పేటలో పెట్టటం కాదు, భారతదేశంలో పుట్టిన ప్రతీ ఒక్క ఇంటిలో, ప్రతి ఒక్కరి జేబులో ఆయన ఫొటో ఉండాలి. అదీ నా ఆలోచన. ఎందుకంటే ఆయన రాజ్యాంగం రాసింది ఒక జాతి కోసం కాదు, ఒక మతం కోసం కాదు, ఒక కులం కోసం కాదు, ఒక ప్రాంతం కోసం కాదు, అందరికీ. ఈ భారతదేశంలో పుట్టిన ప్రతీ ఒక్కరూ కూడా గొప్పగా జీవించాలి, గౌరవంగా జీవించాలి, గౌరవంగా బతకాలి అని ఆలోచన చేసి రాజ్యాంగాన్ని రాశారు. ఆయన ఆరోజున రాసిన రాజ్యాంగం మరలా ఇంకో 100 సంవత్సరాల తర్వాత భారతదేశానికి ఉపయోగపడే విధంగా ఆరోజునే ఆలోచించి చేశారంటే ఎంత గొప్ప వ్యక్తి. ఆరోజు సైన్స్ లేదు, టెక్నాలజీ లేదు, అయినా కూడా భవిష్యత్‌లో ఇంకో 100 సంవత్సరాల తర్వాత ఈ భారతదేశం ఎట్లా ఉంటుంది అని ఆలోచన చేసి వారు గొప్ప రాజ్యాంగాన్ని రాసిన మహనీయుడు.

(ఈ సందర్భంలో ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

ఆయన రాజ్యాంగం రాయబట్టే మనం ఏదో పనిమీద, ఏదో బ్రతుకుదెరువు కోసం దేశం వదిలి ఇతర దేశాలకు వెళ్లి తిరిగి వచ్చినా కూడా నీ ఆస్తి నీకు, నీ హక్కు నీకు, భారతదేశంలో ఎక్కడైనా నీవు బ్రతకగలిగే హక్కు ఇటువంటి కార్యక్రమాలన్నీ చేసిన గొప్ప మహనీయుడు డా.బి.ఆర్. అంబేడ్కర్‌గారు. ఆయన రాసిన రాజ్యాంగాన్ని మనం స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్ తరాలకి తెలియజెప్పి, భవిష్యత్ తరాలు కూడా వాటిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని, అటువంటి మహనీయున్ని ఒక ప్రాంతం వాసులు, ఒక కులం వాసులు ఆరాధించడమే కాదు, యావత్ భారతదేశంలో ఉన్న ప్రతీ ఒక్కరూ కూడా ఆయన్ని ఆరాధించాలీ, ఆయన్ని పూజించాలి. ఆయనంత గొప్ప మహనీయుడు మన భారతదేశంలో పుట్టడం మన భారతదేశం అదృష్టంగా భావిస్తూ, అటువంటి మహనీయుడికి ఘనమైన నివాళిలు అర్పించే అవకాశం నాకు ఇచ్చినందుకు మీకు మనస్ఫూర్తిగా అభినందనలను తెలియజేసుకుంటూ సెలవు తీసుకొంటున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: గొల్లపల్లి సూర్యారావుగారు.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు (రాజోలు): అధ్యక్షా, అందరికీ నమస్కారం. భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్.అంబేడ్కర్ గారి 125వ జయంతి సందర్భంగా ఈ సభ అలాంటి మహోన్నతమైన నాయకుని యొక్క జీవితాన్ని ఒకసారి మననం చేసుకుని, వారికి ఘనమైన

నివాళులర్పించాలనేటువంటి ఒక గొప్ప ప్రజాస్వామ్య లక్ష్య సాధనకోసం ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంగా దీనిని భావిస్తున్నాను.

1.10 PM

అలాంటి సమావేశానికి అవకాశాలు కల్పించడానికి ముఖ్యంగా మన ప్రియతమ నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ప్రతిపక్షం వల్ల ఎన్ని ఇబ్బందులు వచ్చినా, ఎన్ని అడ్డంకులు వచ్చినా, సుమారు నిన్నటిరోజంతా బిజినెస్ జరగకుండా అడ్డుకుని, అదేరకంగా ఈరోజు సభను నడవనివ్వకూడదు, ఏ పరిస్థితిలోనూ డా.బి.ఆర్.అంబేడ్కర్ గారి జీవితాన్ని ఇక్కడ స్మరించడానికి వీల్లేదు, జ్ఞాపకం చేసుకోవడానికి వీల్లేదు, వారి గురించి మాట్లాడడానికి వీల్లేదు అనేటువంటి ఒక నియత్రృత్వ ధోరణితో ఒక నియంతలా ఈ రోజు కూడా ప్రయత్నం చేసినటువంటి జగన్మోహన్ రెడ్డి, వారికి సంబంధించినటువంటి సభ్యులందరి యొక్క నియంతృత్వ ధోరణిని వ్యతిరేకించి, ప్రజాస్వామ్యానికే ఎంతో స్పూర్తినిచ్చే దేశంగా భారతదేశాన్ని అభివర్ణించి, అలాంటి గొప్ప ప్రజాస్వామ్య దేశంగా ఈ దేశాన్ని నిర్మించినటువంటి నవ భారత రాజ్యాంగ నిర్మాత డా.అంబేడ్కర్ గారి గురించి చర్చించకుండగా, ఇక ఏ అంశాన్ని చర్చించం అన్నటువంటి ఒకే ఒక మాటతో నిలబడి, దాన్ని అమలు చేయిస్తున్నటువంటి ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకమైనటువంటి అభినందనలు, ధన్యవాదాలు. అదేవిధంగా స్పీకర్ గారికి, తమరు కూడా మాలాంటి వారికి మేము ఈరకంగా ఈ చట్టసభల్లో కూర్చోడానికి ఒక గొప్ప అవకాశాన్ని ఇచ్చినటువంటి స్పూర్తి దాత డా.బాబాసాహెబ్ అంబేడ్కర్ గారి గురించి మాట్లాడుకునే అవకాశం మాకు కల్పించినటువంటి మీకు ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఈవేళ ఈ సందర్భంగా డా.అంబేడ్కర్ గారి జీవితంలో జరిగినటువంటి సంఘటన నాకు గుర్తుకువస్తుంది. అది 1951వ సంవత్సరం. మేము అదే సంవత్సరంలో పుట్టినటువంటి వాళ్ళం. హిందూ కోడ్ బిల్ అనే బిల్లును భారత పార్లమెంట్‌లో అప్పుడు న్యాయశాఖ మంత్రిగా ఉన్న డా.బాబాసాహెబ్ అంబేడ్కర్ గారు ప్రవేశపెట్టారు. అలాంటి బిల్లు బహుశా భారత దేశానికి స్వాతంత్ర్యం రాకమునుపు ఇవేళ మనం మాట్లాడుకుంటున్నటువంటి భారత దేశానికి కేవలం ఈ 68 సంవత్సరాల్లో ఇలాంటి ఈ భారత దేశానికి రూపశిల్పి, రూపకర్త. ఇలాంటి ప్రజాహితమైన, ప్రజా సమస్యలతో కూడిన ఈ దేశంలో సమస్యలను పరిష్కరించుకొనేందుకు మూలాధారంగా ప్రజాస్వామ్యమనే విలువలతో కూడుకున్నటువంటి ఒక దేశాన్ని నిర్మించి ఇప్పటికి 68 సంవత్సరాలైంది.

అంతకు ముందు ఆఫ్ఘనిస్థాన్ నుంచి బర్మా దేశం వరకు, నేపాల్, భూటాన్, శ్రీలంక.., భరత ఖండంగా పిలువబడే ఒక పెద్ద దేశం. 591 సంస్థానాధీశులు ఈ భారత దేశాన్ని ముక్కలు ముక్కలుగా చేసుకుని పరిపాలించారు. సామ్రాజ్యవాదులు, పెట్టుబడిదారులు, ఆంగ్లేయులు, ఫ్రెంచ్ వారు, డచ్ వారు, మహమ్మదీయులు, చోళులు... ఒకళ్ళు కాదు, ఇద్దరు కాదు. ఐదువందల తొంభై ఒక్క సామ్రాజ్యాలుగా, దేశాలుగా భారతదేశాన్ని ఛిన్నాభిన్నం చేసి, దేశాన్ని ముక్కలు, ముక్కలుగా చేసి సుమారు 2 వేల సంవత్సరాలు భారతదేశం యొక్క ఉనికి గానీ, భారతదేశ ఔన్నత్యం గానీ లేకుండా చేసే ప్రయత్నం జరిగింది. భారత దేశం ఒక ప్రత్యేకత కలిగిన దేశం అధ్యక్షా. కానీ, పెద్ద పెద్ద నియంతలు, సామ్రాజ్యవాదులు, వలస పాలకులు ఎవరైతే కత్తిపట్టి, యుద్ధం చేసి ఏ రాజ్య భూభాగాన్నైతే వాళ్ళు సంపాదించుకోగలరో, ఆ సంపాదించుకున్న భూభాగానికి నేనే రాజుని అని పరిపాలింపబడినటువంటి దేశం మన భారతదేశం.

ఇలాంటి ఈ భారతదేశంలో మీరూ, నేనూ, మనమందరం సర్వసత్తాక, సార్వభౌమాధికారం కలిగిన పౌరులుగా ప్రపంచ దేశాల్లో ఎక్కడికైనా వెళ్ళి నువ్వు ఎవరు అంటే, నేను భారతీయుడిని, నేను భారత జాతీయుడిని అని చెప్పుకునే ఒక గొప్ప వ్యక్తిత్వం కలిగినటువంటి పౌరుడిగా జీవించే అర్హత ఈ 68 సంవత్సరాల నుండి వచ్చింది. అంతకు ముందు ఈ దేశంలో చాలా మంది దేశంలో ఉన్న అనేకానేక అసమానతలు పోవాలని, సమానత్వం కావాలని, మనకు కలిగినటువంటి, మనకు ఉన్నటువంటి ఆలోచనల్ని, మన కున్నటువంటి జ్ఞానాన్ని, మనకున్నటువంటి సమస్త ఆలోచనా విధానాన్ని ప్రజలందరికీ తెలియజేయాలని, సమానత్వం కావాలని, సౌభ్రాతృత్వం కావాలని, సమతా వాదం కావాలనే కోరిక ఉన్నటువంటి త్యాగమూర్తులు కూడా చాలామంది ఉన్నారు.

క్రీస్తు పుట్టకమునుపే ఈ భారత దేశంలో సమానత్వం కావాలని, సౌభ్రాతృత్వం కావాలని, తనకున్నటువంటి జ్ఞానాన్ని పదిమందికీ పంచిపెట్టే ఒక మంచి జ్ఞానవంతునిగా, సమతావాదిగా మనందరం జీవించాలని ఒక ఆలోచన కలిగినటువంటి, కలిగించడానికి ప్రయత్నం చేసినటువంటి మొట్టమొదటి వ్యక్తి గౌతమ బుద్ధుడు. వారి జీవితాన్ని ప్రేరణగా తీసుకుని ఆయన ఆలోచనలు, ఆయన పంచశీల అనేటువంటి ఐదు సూత్రాలను ఆధారంగా చేసుకుని డా..బాబాసాహెబ్ యొక్క జీవితం ముందుకు నడిచింది.

అలాంటి సందర్భంలో, ఆనాడు ఉన్నటువంటి ఈ భారత దేశంలో స్త్రీల యొక్క స్థితిగతులు చాలా అధ్వాన్నంగా ఉండేవి. 13, 14, 15, 16, 17 సంవత్సరాల వయస్సులోనే చిన్న చిన్న పిల్లలకు వివాహాలు చేసేవారు. ఎవరికైనా దురదృష్టవశాత్తు తన భర్త చనిపోతే, ఆ భర్త

చితిమీదే భార్యను కూడా బలవంతంగా పెట్టి, ఆమెను కూడా భర్తతో పాటు సమాధి లేదా ఖననం చేసినటువంటి చరిత్రలు ఈ భారతదేశంలో ఉన్నాయి. స్త్రీకి స్వేచ్ఛ లేదు. స్త్రీ చదవకూడదు. స్త్రీ ఇంటికి మాత్రమే పరిమితం. స్త్రీలను ఒకరకంగా చాలా చాలా చిన్న స్థాయిలో చూసినటువంటి ఈ దేశంలో వీరేశలింగం పంతులు గారిలాంటి ఎంతో మంది, ఈ దేశంలో స్త్రీ కూడా పురుషునితో సమానమైనటువంటి హక్కు కావాలి, ఆమెకు కూడా స్వేచ్ఛనివ్వాలి, ఆమెకు కూడా చదువుకోవడానికి కావలసిన అర్హతలన్నీ తీసుకోవాలి, రాజ్యాంగనేతలుగా వాళ్ళను కూడా తయారు చేయాలి, రాజ్యాన్ని పరిపాలించే అర్హతలు వాళ్ళకు కూడా ఉన్నాయి, చదువుకునే అవకాశాలివ్వాలి, స్వేచ్ఛనివ్వాలి అన్నటువంటి ప్రబోధాలు చాలా ఏళ్ళ క్రితమే పూర్వకాలం భారత దేశంలో జరిగాయి. కానీ వాటియొక్క ఫలితాలను మనమెక్కడా సాధించలేకపోయాం.

డా.బాబా సాహెబ్ అంబేడ్కర్ గారు ఇతర దేశాలు, ఇతర ప్రాంతాలు వెళ్ళి, చదువుకున్న తరువాత ఈ ప్రపంచంలో ఉన్నటువంటి అనేకానేక స్త్రీల యొక్క ఆధిపత్యాలు, స్త్రీల యొక్క గౌరవాలు, వాళ్ళ ప్రపంచంలో ఉన్నటువంటి అభివృద్ధిని గానీ, లేక పరిపాలనా ఆలోచనా విధానాలు గానీ, సంఘంలో అనేక మార్పులు తీసుకురావడంలో స్త్రీల యొక్క పాత్రను గమనించినటువంటి డా.బాబాసాహెబ్ అంబేడ్కర్ గారు, 1951వ సంవత్సరంలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు మొట్టమొదటిసారిగా పార్లమెంట్ చట్టసభల్లో హిందూ కోడ్ బిల్ అనే బిల్లును పెట్టి, స్త్రీకి సమాన హక్కులివ్వాలి, స్త్రీలు కూడా చదువుకోవడానికి అవకాశాలు కల్పించాలి, అదొక ప్రత్యేకమైన చట్టంగా చేయాలి, తండ్రి సంపాదించినటువంటి ఆస్తిలో ఆమెకు కూడా హక్కుంది, ఆమెను కేవలం ఇంటికే పరిమితం చేయకూడదు, నిర్బంధంగా స్త్రీ జీవితం ఉండడానికి వీలు లేదు, ఈ దేశంలో ఉన్నటువంటి స్వేచ్ఛావాయువులు మనం ఎలా పీల్చుకుంటున్నామో స్త్రీలకు కూడా అదేరకంగా హక్కులివ్వాలి. ఆనాడే ఈ దేశం యొక్క ఖ్యాతి, ఈ దేశం యొక్క గౌరవాలు పెరుగుతాయనేటువంటి గొప్ప ఆలోచనతో డా.అంబేడ్కర్ గారు పూర్వకాలంలో ఉన్నటువంటి ఆ త్యాగమూర్తులు చేసినటువంటి ఆలోచనా విధానాన్ని మొట్టమొదటగా ఈ భారతదేశంలో జ్యోతీరావు పూలే అనే మహానుభావుడి యొక్క భార్య సావిత్రమ్మ గుర్తించారు. ఆమె కూడా చదువుకోలేదు. కానీ, చదువుకు ఉన్న ప్రాధాన్యత తెలిసినటువంటి జ్యోతీరావు పూలే గారు తమ భార్య సావిత్రమ్మకు చదువు నేర్పి, తద్వారా ఒక చిన్న పాఠశాలను పెట్టి, ఈ భారతదేశంలో ఇందాక ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ 'మూక్ నాయక్' అనే పత్రిక గురించి చెప్పారు. మూక్ నాయక్ అంటే మూగ వాళ్ళు అని అర్థం. మూగవాళ్ళంటే మేమే అధ్యక్షా. ఈ భారతదేశంలో ఎవరూ చదువుకోవడానికి వీల్లేదు, ప్రపంచంలో లేదా ఈ సమాజంలో పగటిపూట తిరగడానికి వీల్లేదు. వీరు కేవలం పశువుల కన్నా హీనమైనటువంటి వారు. చెరువుల్లో నీళ్ళు తాగడానికి వీల్లేదు. మీకు సరైనటువంటి సమానమైన హక్కుల్లేవు. చదివారా మీ నాలిక కాలుస్తాం, కోస్తాం.

ఏవైనా మంచి మాటలు  అంటే  పురాణాలు గానీ, ఇతిహాసాలునేటువంటి ఈ మంచి కార్యక్రమాలు ఏవైనా వినటానికి ప్రయత్నిస్తే మీ చెవిలో సీసం పోస్తామనేటువంటి భయంకరమైన ఆంక్షలున్నటువంటి ఆరోజుల్లో, డా.బాబాసాహెబ్ గారికి స్ఫూర్తి జ్యోతీరావ్‌పూలే గారు అధ్యక్షా.

మూక్ నాయక్ అంటే, మూగవాళ్ళు.  అంటే మాటలు రాక మూగవాళ్ళు కాదు అధ్యక్షా, మాటలు వచ్చి ఉండీ, మనుషులుగా మీతోపాటు మేము కూడా సమానమైనటువంటి స్థాయిలో రెండు కళ్ళూ, రెండు కాళ్ళూ, రెండు చేతులూ, మాట్లాడే హక్కు, అన్ని రకాలైనటువంటి ఆలోచనా విధానం ఉన్నప్పటికీ కూడా, ఆలాంటి భయంకరమైనటువంటి కట్టుబాట్లూ, ఆచార వ్యవహారాలున్నటువంటి ఈ భారతదేశంలో వీళ్ళకు కూడా మాట్లాడేటువంటి హక్కు కావాలని ఒక గొప్ప పోరాటం జరిగినటువంటి ఈ భారతదేశంలో స్త్రీ గురించి మొట్టమొదటగా ఆలోచించాడు డా.బాబా సాహెబ్ అంబేడ్కర్. అందుచేతే 1951 సెప్టెంబర్ నెలలో జరిగిన పార్లమెంట్‌లో న్యాయమంత్రిగా వారు హిందూ కోడ్ బిల్ అనేటువంటి బిల్లును  స్త్రీలకు కూడా సమానత్వమివ్వాలి, స్త్రీలకు కూడా ప్రత్యేకమైన రాయితీ ఇవ్వాలి, స్త్రీలకు రిజర్వేషన్‌లివ్వాలి, స్త్రీలకుకూడా  ఎవరికైనా వారి యవ్వన దశలో వారి భర్త చనిపోతే, ఆ భర్త చనిపోయాడనేటువంటి బాధతో జీవితాంతం విధవరాలిగా ఉండడానికి వీల్లేదు, ఆమెకు ఇష్టమైనట్లైతే రెండవ వివాహం చేసుకోవచ్చు, చదువుకోవచ్చు అన్నటువంటి గొప్ప స్వేచ్ఛని స్త్రీకి ఇవ్వడం కోసమే డా.అంబేడ్కర్ గారు హిందూ కోడ్ బిల్లును ప్రవేశపెట్టారు. కానీ, ఆనాడు  ఆ బిల్లును ఓడించారు.  పార్లమెంట్‌లో ఆ బిల్లు ఓడిపోయింది. ఆరోజున ఆయన కంట తడిపెట్టారు.

మ. 1.20

ఇవాళ, ఈ ప్రతిపక్ష పార్టీ నాయకుల పరిస్థితిని చూస్తుంటే  ఆ రకంగానే కనిపిస్తోంది. వీళ్లు మనుషులాండి? వీళ్లకేమైనా బాధ్యత ఉందాండి? చట్టాల మీద వీళ్లకు గౌరవం ఉందాండి? డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు ప్రపంచ దేశాల్లోనే ఇవాళ్టికి కూడా గొప్ప  పేరొందిన వారు. ప్రపంచంలోని దేశాల్లో పది మంది ఉత్తమమైనటువంటి మేధావులను మీరు అబ్జర్వ్ చేయండని లండన్‌లోని కేంబ్రిడ్జి యూనివర్శిటీ వాళ్లు కొన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రపంచమంతా  చేస్తుంటే, అందులో భాగంగా  పది మందిని ఎంచుకున్నారు. ఆ  పది మందిలో ఉత్తమోత్తమైనటువంటి మేధావి ఎవరో మీరు మళ్లీ సర్వే చేసి, రీసెర్చ్  చేసి మాకు చెప్పండని అన్నప్పుడు, అప్పటి నుంచి ఇవాళ్టి వరకు కూడా భారత దేశంలో, ప్రపంచ దేశాల్లో ఏకైక మేధావిగా గుర్తింపు పొందినటువంటి, గొప్ప వ్యక్తి అని అనిపించుకున్నటువంటి నాయకుడే డా.బి.ఆర్. అంబేడ్కర్ గారు.  అట్లాంటి గొప్ప నాయకుడు, మేధావి గురించి మనం

ఇవాళ సభలో మాట్లాడుకుంటుంటే, ఈ ప్రతిపక్షపార్టీ నాయకులు ఆ అంశాన్ని అపహాస్యం చేసి, "కాల్‌మనీ" గురించో, వేరే ఇతర అంశాల గురించో, మరొకటనో ఎంత నియంతలా సభలో వ్యవహరించారో అందరికి కూడా తెలిసిందే.

అసలు డా.బి.ఆర్.అంబేడ్కర్ గారంటే వీళ్లకు తెలుసా? ఒక విషయం వాళ్లకు తెలుసో, లేదో? డా.బి.ఆర్.అంబేడ్కర్ గారే ఈ చట్ట సభను రచించారు. పరిపాలన భాగంలో చట్ట సభలు ఎలాగుండాలి? గ్రామ పంచాయతీలో Elected Representative Sarpanch. ఆయనకు parallel గా ఒక గుమాస్తా.

అధ్యక్షా, పంచాయతీ సమితులు. సమితి ప్రెసిడెంట్ - elected representative. అదే విధంగా ఆయనకొక సబార్డినేట్‌గా Block Development Officer. జిల్లా ప్రజా పరిషత్తులు జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలోకొచ్చేసరికి ఒక చీఫ్ సెక్రటరీ స్థాయి అధికారి. అదే విధంగా ఒక elected representative గా గౌరవ ముఖ్యమంత్రి గారు. అదే విధంగా న్యాయ వ్యవస్థను కాపాడటానికి గాను రాష్ట్ర స్థాయిలో హైకోర్టులు. దేశ స్థాయిలో సుప్రీమ్ కోర్టు. దేశానికి ప్రధాన మంత్రి గారు. ఈ విధంగా పరిపాలనా వ్యవస్థను నిర్మించినటువంటి వ్యక్తి, తయారు చేసినటువంటి వ్యక్తి డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు.

అధ్యక్షా, గౌరవ ప్రతిపక్షనాయకులకు చరిత్ర గురించి తెలియదు. డా.బి.ఆర్.అంబేడ్కర్ గారి గురించి మాట్లాడే అర్హత లేని వీళ్లు ఇవాళ డా.బి.ఆర్.అంబేడ్కర్ గారి విగ్రహాల దగ్గరకు వెళ్లి, వాటిని తాకి పాలాభిషేకాలు చేశారంటే, నిజంగా ఇవాళ వీళ్లకు మనస్సాక్షి అనేది లేదు. వీళ్లకు మనస్సాక్షే లేదు. ఒక గంట సమయం కూడా ఓపిక పట్టలేక పోయారు ఈ ప్రతిపక్షపార్టీ నాయకులు. ఒక గంట సమయం పాటు కూడా ఈ సభను నిర్వహించుకునే అవకాశం సక్రమంగా ప్రతిపక్షపార్టీ నాయకులు ఇవ్వలేకపోయారు. నిజంగానే డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు లేని మన భారత దేశాన్ని మనం చూడలేం. మీరు ఎలెక్ట్ అయినా, నేను ఎలెక్ట్ అయినా, మీరు అక్కడ కూర్చున్నా ఈ వ్యవస్థ నడుస్తుందంటే దీని ఊపిరి, ప్రాణం డా.బి.ఆర్.అంబేడ్కర్ గారండి. వారు లేకుంటే ఈ రాజ్యాంగమే లేదు.

అధ్యక్షా, ఇందాక ఎవరో ఒక తమ్ముడు మాట్లాడారు. ప్రపంచ దేశాల్లోని చాలా దేశాల్లో మన దేశంతో పాటే స్వాతంత్ర్యం వచ్చింది. మన దేశంతో పాటే ఆయా దేశాలకు స్వాతంత్ర్యం వచ్చింది. ప్రపంచ పటంలో ఆయా దేశాల యొక్క ఉనికి ఇవాళ పోయిందండి. ప్రపంచ దేశాల్లో ఆయా దేశాల యొక్క చిత్రపటాలు లేకుండా పోయాయి. భారత దేశానికి కూడా చాలా సంక్షోభాలు వచ్చాయి. ఇంటర్నల్‌గా వచ్చాయి. ఉగ్రవాదాన్ని పెంచి పోషించారు. ఉగ్రవాదాన్ని,

నక్సలిజాన్ని పెంచిపోషించారు.  పేదరికంలో పేదవాళ్లు నిరుపేదలుగానే ఉండాలి. పేదరికం పోవడానికి వీలు లేదనే ఉద్దేశంతో కొంత మంది పెట్టుబడిదారుల యొక్క ఆలోచన ఉండేది. తద్వారా ఉద్భవించినటువంటి ఉగ్రవాదం గురించి మీకు తెలియంది కాదు. ఇంటర్నల్‌గా మన దేశంలో అత్యంత ముఖ్యమైన వారిని మనం చంపుకున్నాం. మనం పెంచి పోషించినటువంటి ఈ ఉగ్రవాదంతో మనమే ఇంటర్నల్‌గా గొప్ప నాయకులను పోగొట్టుకున్నాం. దేశంలో అంతర్గతంగా వచ్చిన సమస్యలు అదే కోవలోకి చెందినవే.  అలాంటి ఆలోచనలన్నీ కూడా ఈ భారత దేశంలో  విచ్ఛిన్నం చేయాలి. ఈ దేశాన్ని కులం పేరుతో గానీ, మతం పేరుతో గానీ, భాషాప్రయుక్త రాష్ట్రాలనే  పేరుతో గానీ విచ్ఛిన్నం చేసి, దేశాన్ని చిన్నాభిన్నం చేయాలని చూశారు. మన దేశానికి పైన ఉన్నటువంటి పాకిస్తాన్ దేశం   మన దయా దాక్షిణ్యాల మీద ఆధారపడిన పాకిస్తాన్ ఈనాడు  మనమీదే పెత్తనం చెలాయించే పరిస్థితికి వచ్చింది.   చివరకు వాళ్లు కూడా మన దేశం మీద తుపాకులతో దాడి చేసిన నేపథ్యాన్ని మనం చూశాం. శ్రీలంక కూడా చిన్న దేశమే. కేవలం రెండున్నర కోట్ల జనాభా శ్రీలంక దేశంలో ఉంది. భారత దేశ ప్రధాన మంత్రినే హతమార్చాలని చూసినటువంటి దేశం శ్రీలంక దేశం. ఇంటర్నల్‌గా గానీ, బయట గానీ భారత దేశం ఎన్నో ఒడిదుడుకులను చూసింది. భారత దేశానికి బయట, లోపల ఎన్ని సమస్యలు, ఎన్ని ఇబ్బందులు, ఎన్ని కష్టాలు వచ్చినా సజీవంగా ప్రపంచ దేశాల్లోనే భారత దేశం జేజేలు పలికించుకుంటుందంటే అందుకు కారణం ఆ మహనీయుడు రచించినటువంటి, ఆ నాయకుడు ఈ భారత దేశానికి వేసినటువంటి  పునాది ఈ రాజ్యాంగం. అట్లాంటి నాయకుడి గురించి గాకుండా మన దేశంలో  మరే నాయకుడి గురించి మనం మాట్లాడుకోవాలి? ఎవరున్నారని మనం మాట్లాడుకుంటాం?  డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు రచించిన రాజ్యాంగం ద్వారా సభలో అడుగుపెట్టినవాళ్లే ఈ ప్రతిపక్షనాయకులు.  ఇవాళ నేను మీ ద్వారా ఈ రాష్ట్ర యావత్తు ఐదు కోట్ల మంది ప్రజల ముందు మాట్లాడుతున్నాను. ఇవాళ రాజ్యాంగ నిర్మాతగా, ఈ దేశ పరిపాలన వ్యవస్థకు సృష్టికర్తగా, న్యాయ వ్యవస్థకు సృష్టికర్తగా ప్రపంచ దేశాల్లో ఎప్పటికి కూడా చెరిగిపోనటువంటి గొప్ప ప్రజాస్వామ్య దేశంగా దేశం గురించి అందరూ కొనియాడుతున్నారంటే, అందుకు ప్రధాన కారణం డా.బి.ఆర్. అంబేడ్కర్ గారు వేసిన పునాదైన రాజ్యాంగమే. నేను అందుకే చెబుతున్నాను.  డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు లేని భారత దేశాన్ని మనం చూడలేం. ఒక గొప్ప మానవీయత కల్గినటువంటి మానవతావాది, రాజరికాన్ని విడిచిపెట్టి, తన సింహాసనాన్ని ప్రక్కనబెట్టి, ఏంటి మరణాలేమిటి, దుఖా:లేమిటి, ఈ వ్యత్యాసాలేమిటి,  ఈ కుల వ్యవస్థ ఏమిటి, ఈ   హెచ్చు తగ్గులేమిటి, ఈ వ్యత్యాసాలేమిటి, ఇలాంటివి  ఉండటానికి వీలులేదని చాటి చెప్పిన వ్యక్తి డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు.  ఆనాటి రాజ శాఖ వంశ రాజు అయినటువంటి గౌతమ బుద్ధుడు సిద్దార్థుడు.   ఈ దేశాన్ని పరిపాలించినటువంటి 591 సామ్రాజ్యవాదుల్లో, రాజ్యాధికారాన్ని చేపట్టినటువంటి రాజుల్లో శాఖ్య వంశం   అతి పవిత్రమైనటువంటిది. అలాంటి వంశం నుంచి రాజ్యాధికారాన్ని చేపట్టి

పట్టాభిశిక్తుడై చూడరాని ఒక దుఖ:మైన సంఘటనను చూసిన తరువాత నాకు ఈ రాజ్యాధికారం కాదు, సమానత్వం కావాలి, సౌభ్రాతృత్వం కావాలి, కల్గినటువంటి జ్ఞానం ఏదైనా ఉంటే ఆ జ్ఞానంతో పది మందికి పంచిపెట్టే దేశంగా భారత దేశం తయారుకావాలని తన రాజరికాన్నే విడిచిపెట్టి కఠోరమైనటువంటి దీక్ష ఆరు సంవత్సరాల పాటు చేసి, మనుషులకు ఈ దుఖా:లు, కష్టాలు ఎందుకు వస్తున్నాయని, ఈ సృష్టి మర్మమేమిటి, మానవునికి గల విధి విధానాలేమిటి, మానవ జీవితంలో అత్యంత మానవీయత కల్గినటువంటి మనిషిగా జీవించాలంటే ఎలా ఆ మనిషి ఉండాలనేటటువంటి ఒక గొప్ప నీతి శాస్త్రాన్ని మానవీయతతో కూడుకున్నటువంటి, మానవ ధర్మాన్ని నేర్పినటువంటి గౌతమ బుద్ధుడు జన్మించినటువంటి నేల ఇది. అంబేడ్కర్ జీవితంలో గౌతమ బుద్ధుడు మిళితమైనటువంటి దేశం మన భారత దేశం. భారత దేశంలో పుట్టినటువంటి ధర్మం బౌద్ధ ధర్మం. ప్రపంచ దేశాలనే ఈ బౌద్ద ధర్మం ఏలుతోంది. ప్రపంచంలోని సుమారు 76-80 దేశాలు ఈనాడు బౌద్ధ ధర్మాన్ని ఆధారంగా చేసుకుని పరిపాలిస్తున్నాయి. ఈ సందర్భంగా నేను గౌరవ ముఖ్యమంత్రి గారిని కూడా హృదయ పూర్వకంగా అభినందిస్తున్నాను. అంబేడ్కర్ వాదులు, బౌద్ధవాదులైన మేం నిజంగానే గౌరవ ముఖ్యమంత్రి గారిని అభినందిస్తున్నాం. ఎందుకంటే అమరావతిని వారు ముఖ్య పట్టణంగా ఎంచుకున్నారు. శాతవాహన కాలం నాటి నుంచి వేల సంవత్సరాల పాటు బౌద్ద ధర్మమే ఈ ప్రాంతానికి రక్షణగా ఉండేది. "బుద్ధం శరణం గచ్ఛామి, ధర్మం శరణం గచ్ఛామి, సంఘం శరణం గచ్ఛామి" అన్నటువంటి నినాదాలతో ప్రజ్వరిల్లినటువంటి, మార్మోగినటువంటి పుణ్య ప్రాంతం అమరావతి. ఇవాళ అమరావతి ఆంధ్రులకు, తెలుగువాళ్లకు రాజధాని నగరం. ఇవాళ మనం చూడలేమేమో గానీ భవిష్యత్తులో అమరావతి నగరం ప్రపంచమని కాదు మానవ సమాజంలో ఆ విలువలు, ఆ కుటుంబ భాంధవ్యాలు మానవ ధర్మాలు పాటించాలనుకునే కోట్లాది మంది ప్రజలకు అమరావతి నగరం భవిష్యత్తులో ఒక ఆరాధ్య దైవంగా నిలుస్తుంది. అందుచేత గౌరవ ముఖ్యమంత్రి గారు అమరావతి నగరాన్ని రాష్ట్ర రాజధానిగా ఎంచుకున్నందుకు మేమంతా గర్వపడుతున్నాం. అమరావతి నగర నిర్మాణాన్ని వారు ఇవాళ ఛాలెంజ్‌గా తీసుకున్నారు. మొదటి రోజు సమావేశం జరగలేదు. మేమంతా చాలా బాధపడ్డాం. ఎందుకంటే నిన్నటి రోజున అంబేడ్కర్ అంశాన్ని రెండవ అంశంగా చర్చకు అజెండాలో పెట్టుకున్నాం. మొదటి అంశం క్రింద క్వశ్చన్ అవర్ ఉంది కాబట్టి అదైన తరువాత ఈ అంశాన్ని చర్చకు పెట్టుకుందామంటే, అది కాదు ముందు కాల్‌మనీ అంశాన్ని చర్చకు చేపట్టాలని ప్రతిపక్షం పట్టుబట్టింది. కానీ, ఆ కాల్‌మనీ వ్యవహారంలో జగన్మోహన్ రెడ్డి తాలూకు మనుషులు 46-50 మంది దాకా ఉన్నారు. వాళ్లను రక్షించడానికా ఈ సభను తప్పుదోవ పట్టిస్తున్నాడు? వాళ్లను కాపాడటానికా? ప్రభుత్వం ఇప్పటికే కొంత మందిని కస్టడీలోకి తీసుకుని విచారిస్తోంది. ఎంతటి వారైనా, ఎంతటి పెద్దవారైనా, ఎంతటి political influence ఉన్నప్పటికి కూడా దోషులను వదిలే ప్రసక్తే లేదని, ఉపేక్షించేదే లేదని ఒకవైపు గౌరవ ముఖ్యమంత్రి గారు

చెబుతుంటే, వారి పైన చర్య తీసుకోవడం జరుగుతుందని కూడా వారు చెబుతుంటే, నిరాధారమైన ఆరోపణలు చేయడం ప్రతిపక్షనాయకులకు ఏ మాత్రం సమంజసంగా లేదు. స్త్రీకి ఎక్కడైనా అన్యాయం జరిగినా, స్త్రీ హక్కులకు, గౌరవానికి భంగం కల్గిందో అలాంటి వారికి భరోసా కల్గిస్తానని, భద్రతను కల్పిస్తామని గౌరవ ముఖ్యమంత్రి గారు చెబుతుంటే, ప్రతిపక్షం అడ్డుకునే ప్రయత్నం చేయడం దురదృష్టకరం. నియంత అని కాకపోతే ప్రతిపక్షనాయకుడిని ఏమనాలి. ఎక్కడ ధర్మం? ఒకప్పుడేమో దేవుడి పేరుతో రాజ్యాధికారాన్ని చేపట్టాలనుకున్నాడు, మళ్లీ ఈనాడు కులం పేరుతో, వారి తండ్రి చనిపోతే తండ్రి శవం మీద ఏర్పడినటువంటి పార్టీ వై.ఎస్.ఆర్.సి.పి. ప్రజాస్వామ్య విలువలు తెలియవు. మానవ ధర్మాలు తెలియవు. అమాయకమైనటువంటి అనేక మంది ఏదో మా దైవాన్నే, మా దేవుడినే ఇతను కూడా ఆచరిస్తున్నారనే ఒక మూఢ నమ్మకంతో తనను బలపర్చి, తనకు ఓటేసిన సమాజాన్నంతా దగా చేస్తున్నాడు. ఇవాళ మేమంతా బాధపడుతున్నాం. ఎందుకంటే మేమంతా అంబేడ్కర్ వాదులం. మా జీవితాల్లో ఒక రకమైనటువంటి వెలుగును నింపినటువంటి త్యాగమూర్తి డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు. ఆ వెలుగే, ఆ స్ఫూర్తే మా జీవితాల్లో లేకపోతే మేం ఈ చట్ట సభల్లోనే కాదు, ఈ సమాజంలో ఎక్కడ కూడా మాట్లాడగల్గే వాళ్లం కాదు. నేను కూడా రాజకీయాల్లోకి వచ్చి 35 సంవత్సరాల కాలం గడిచింది. ఎప్పుడు కూడా మా రాజకీయ జీవితం ప్రశాంతంగా ముందుకు సాగలేదు. రాజకీయాలంటే పూలపాన్పు, పూల మీద నడుస్తుంటారని చాలా మంది అనుకుంటుంటారు. కానీ, ఇవాళ మనమంతా ముళ్ల మీద నడుస్తున్నాం. ఎందుకంటే ప్రతిపక్ష నాయకుడు లాంటి నియంత మనుషులు, అప్రజాస్వామికవాదులు, మంచి, చెడు తెలియనటువంటి వ్యక్తులు, కుటుంబబాంధవ్యాలు మానవ సంబంధ విలువలు తెలియనటువంటి ఇలాంటి వ్యక్తులు చట్ట సభల్లో సభ్యులుగా ఉంటూ ఇవాళ అంబేడ్కర్ గురించి మాట్లాడుకుంటున్నటువంటి ఈ సందర్భంలో ప్రతిపక్షనాయకులు చేస్తున్న విన్యాసాలను చూస్తుంటే నిజంగానే బాధేస్తోంది. గొప్ప ప్రజాస్వామ్యవాది. భారత దేశాన్ని, పాకిస్తాన్ దేశాన్ని ముక్కలుగాచేసేటప్పుడు బ్రిటీష్ పాలకులు డా.బి.ఆర్.అంబేడ్కర్ గారిని అడిగారు. అంబేడ్కర్ గారు, మీ దేశంలో మీ నిమ్న కులాలు, అంటరానివాళ్లుగా, దళితులుగా ఉన్నటువంటి మీ సామాజిక వర్గాన్ని మరొక దేశం క్రింద, ఏదేని ఒక ప్రాంతం మీకు కావాలా అని అడిగితే, ఈ భారత దేశ సమైక్యతకు, సమగ్రతకు కట్టుబడి ఉండాలనే ఒక ఆకాంక్షతో వారు నిలిచారు. ఇప్పటికే మీరు భారత దేశాన్ని ఒక ముక్క చేశారు. భూభాగాన్ని కొంత వరకు మీరు విడదీశారు. ఆనాడు మహమ్మద్ అలీ జిన్నా నాయకత్వంలో భారత దేశ భూభాగంలో ఒక ప్రత్యేకమైన ప్రాంతాన్ని ముస్లిమ్ సోదరులకు గాను ప్రత్యేక దేశంగా ఇస్తున్న తరుణంలో బ్రిటీష్ పాలకులు అంబేడ్కర్ గారిని అడిగారు. భారతదేశం మరో ముక్క కావడానికి వీలు లేదని, నాకిష్టం లేదని స్పష్టం చేశారు. ఇప్పటికే భారత దేశాన్ని చిన్నాభిన్నం చేశారని, అఖండ భారత దేశం ఎప్పుడు కూడా సమైక్యతకు, సమగ్రతకు మారుపేరుగా ఉండాలని కాంక్షించిన గొప్ప నాయకుడు

అంబేడ్కర్ గారు. ఇప్పటికే మనం తప్పు చేశామనే ఒక గొప్ప మాట ఆయన చెప్పారు. అటువంటి గొప్ప త్యాగమూర్తిని గురించి మనం ఇవాళ మాట్లాడుకుంటున్నాం.

మ.1.30

చాలామంది అంటున్నారు నిజమే ఆయన దళితుడైనందువల్ల నాకు కొంచెం ఎక్కువ తెలుసు. ఆయన జీవితంలో ఆయన పడినటువంటి కష్టాలు, ఇబ్బందులు ఒకటి, రెండు కాదు వాటన్నింటినీ మేము చదువుకున్నాం. ఇంకా నేను ఆయన గురించి తెలుసుకోవాలి. మా ఎలిమెంటరీ స్కూల్ కానీ, ఎలిమెంటరీ అయిన తరువాత హైస్కూల్‌లోకి వెళ్లిన తరువాత మొట్టమొదటగా మాకు స్కాలర్‌షిప్ రూ.8 ఇచ్చేవారు. ఆ రూ.8లలో మొట్టమొదటగా ఎండ్లూరి వారు రచించినటువంటి అంబేడ్కర్ జీవితచరిత్ర పుస్తకాన్ని కొనుక్కొని చదువుకునేవాడిని. మా పాఠ్యపుస్తకాలలోని పాఠ్యాంశాలను చదివిన తరువాత మేము అంబేడ్కర్ జీవితచరిత్ర చదివేవాళ్లం. ఆ పుస్తకాలలో నీతి ఉండేది. 2000 సంవత్సరాలు భారతదేశం జీవనవిధానాన్ని మార్చి సమతావాదనను తీసుకువచ్చి ఎంతమంది కలిసి ఉంటున్నాం. మా ఇంటికి ఎప్పుడైనా ఎవరినైనా ఆహ్వానిస్తే పరుగున పరుగున వస్తున్నారు భోంచేయడానికి. అలాగే నన్ను ఎక్కడికైనా ఆహ్వానించినపుడు వెళితే నాతండ్రిని, నన్ను, మమ్మల్నందర్ని కూడా చాలా గౌరవంగా ఆహ్వానిస్తున్నారు. ఎక్కడ వచ్చింది ఈ మార్పు కనీసం పగటిపూట గ్రామంలో తిరగడానికి వీలు లేదు. చదువుకోడానికి వీలు లేదు. ఏదైనా గ్రామం మధ్యలో నాటికలు వేస్తే, పురాణగాథలు చెబుతున్నారంటే అక్కడికి వెళ్లడానికి వీలు లేదు. నీళ్లు తాగడానికి వీలు లేదు. దేవాలయంలోకి వెళ్లడానికి వీలు లేదు. మాకు తల పెరిగితే క్రాఫ్ వెయ్యడానికి వీలు లేదు. కనపడే గేదెకో, గొర్రెకో బొచ్చు గొరగడానికి సాహసించేవారు కానీ ఆనాడున్న పరిస్థితుల్లో డా.బి.ఆర్. అంబేడ్కర్ ఎన్నో అవమానాలు పొందారు. ఏ అవమానాన్ని కూడా అవమానంగా ఆయన భావించలేదు. ఆ అవమానాన్ని ఛాలెంజ్‌గా తీసుకున్నారు. ఈ అవమానాన్ని భవిష్యత్‌లో భారతదేశంలో ఎవ్వరూ కూడా పొందడానికి వీలు లేదు అని ఆయన భావించారు. ఆయన ఒక కత్తికానీ, తుపాకీ కానీ పట్టుకోలేదు. మానవ ధర్మాన్ని ప్రబోధించాడు. మానవ విలువలను ఎక్కడిక్కడే రేకెత్తించాడు. అయ్యా మనమందరం సమానమే, మనమందరం కూడా చదువుకుందామనే వారు. ప్రపంచ దేశాలలోనూ మరియు అమెరికా దేశంలోని న్యూయార్క్ పట్టణంలోగల కొలంబియా యూనివర్శిటీలో డా.బి.ఆర్. అంబేడ్కర్ కాంస్య విగ్రహాన్ని పెట్టారు. 1917 సంవత్సరంలో ఆయన అక్కడ చదువుకున్నాడు. అలాగే భారతదేశ రూపాయి మీద రీసర్చ్ చేసిన మొట్టమొదటి నాయకుడు ఆయన.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: కంక్లూడ్ చెయ్యండి సార్.

గొల్లపల్లి సూర్యారావుః డా.బి.ఆర్.అంబేడ్కర్ గారి గురించి 390 ఆర్టికల్స్ ,12 షెడ్యూల్స్ ఉన్నాయి. రాజ్యాంగం గురించి మనమందరం చదువుకునే విధంగా చేశారు. దానిని ఒక చట్టం చేశారు. భారత రాజ్యాంగాన్ని చట్టంగా చేయించి నిర్బంద విద్య 14 సంవత్సరాలు వచ్చే వరకు భారతదేశంలోని ఏ కులమైనా, ఏ మతమైనా, ఏ ప్రాంతమైనా, ఏ భాష మాట్లాడే వారు అయినా భారతదేశంలోని పిల్లలు 7 సంవత్సరాలు వచ్చినప్పటి నుంచి 14 సంవత్సరాలు వచ్చే వరకు నిర్బంద విద్య అని చెప్పారు. మాకు ఎంతో గర్వంగా ఉంటుంది. అంతకు ముందు మాకు చదువుకోవడానికి స్కూలుకు వెళ్లడానికి వీలు లేకుండా ఉండేది. అలాంటి ఈ భారతదేశంలో 68 సంవత్సరాలు ఈ భారతదేశాన్ని నిర్మించినటువంటి డా.బి.ఆర్. అంబేడ్కర్ మీకు మాకు మనందరరికి కూడా ఒక పరిపూర్ణమైనటువంటి విద్యను అభ్యసించే హక్కును కల్పించారు. మా దళిత వాడలు, గిరిజన వాడలలో, వెనుకబడిన ప్రాంతాలలో పాఠశాలలు ఉండేవి కాదు. అలాంటి ప్రాంతంలో డా.బి.ఆర్.అంబేడ్కర్ ప్రత్యేకమైన పాఠశాలలను పెట్టించారు. ఇవాళ చదువు నా జన్మహక్కు అన్నటువంటిది. నువ్వు చదువుకోకపోతే నువ్వు ఎవరివో తెలుసుకోలేవు. నువ్వు బానిసవా లేక స్వతంత్ర భావాలు కలిగినటువంటి వాడివా అని తెలుసుకోవాలంటే నువ్వు చదువుకోవాలి. చదువే నిన్ను అన్ని రకాలైనటువంటి మంచి మార్గదర్శకుడిగా మంచి మనుష్యుడిగా నీ జీవితంలో స్థిర పడడానికి విద్య ఉపయోగపడుతుంది. మనిషి యొక్క భవిష్యత్తు కోసం చాలా మంది దేవుళ్లు చాలా చాలా రకాలుగా చెప్పారు. అలాగే డా.బి.ఆర్. అంబేడ్కర్ ఈ భారతదేశంలోని నిమ్న కులాలు, వెనుకబడిన కులాలు, వెనుకబడిన జాతులు లేకపోతే ఇతర బీద వర్గాల జాతులన్ని మీరు విద్య లేకనే బానిసలుగా ఉంటున్నారు. స్వతంత్ర భావాలు లేనటువంటి మూగవాళ్లుగా మీరు ఉంటున్నారు. చదవండి, చదివించండి అని స్కాలర్‌షిప్‌లు పెట్టించారు, పుస్తకాలు ఉచితంగా ఇప్పించారు. మాకు బట్టలు లేకపోతే బట్టలు ఇప్పించారు, ఇలాంటి గొప్ప మహనీయుడు డా.బి.ఆర్. అంబేడ్కర్. లండన్‌లో ఆయన చదువుకున్న లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ కళాశాలకు చూసొద్దామని రెండు, మూడు నెలల క్రితం వెళ్లాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః సార్ ముగించండి.

శ్రీ గొల్లపల్లి సూర్యారావుః ఆయన నివసించిన గృహాన్ని చూశాను. మాకు పుణ్యక్షేత్రాలకు వెళ్లడం తెలియదు. ఒకప్పుడు మేము దేవాలయాలకు వెళ్లడానికి ఈ సమాజం అంగీకరించలేదు. ఇప్పుడు వెళుతున్నాము. అందువలన మాకు మానసిక ఆనందం, తృప్తి, ఆధ్యాత్మికమైన ఆలోచన మాలో ఇప్పుడు పెరుగుతున్నాయి. లండన్‌లో అంబేడ్కర్‌గారు ఎక్కడ చదువుకున్నారు? న్యూయార్క్ మహానగరంలో కొలంబియా యూనివర్శిటీలో అంబేడ్కర్‌గారి కాంస్య విగ్రహాన్ని ఎందుకు పెట్టారు? ఆయన విగ్రహాన్ని భూగర్భంలో 6వ అంతస్తు నుండి పైన

14వ అంతస్తుల ఎత్తు వరకూ పెట్టారు. ఆయనకి న్యూయార్క్ దేశంలో ఎంత గొప్ప గౌరవం, ఖ్యాతి ఇచ్చారు. చాలామంది ఇంటర్మీడియట్ చదివిన తరువాత బారిస్టర్ చేస్తారు. ఈయన ఎం.ఏ చదివిన తరువాత బారిస్టర్ చేశారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః శ్రీ కాలవ శ్రీనివాసులు..

(శ్రీ గొల్లపల్లి సూర్యారావు ఇంకనూ మాట్లాడడంతో కాలవ శ్రీనివాసులు గారికి మైకు కనెక్ట్ చేయబడలేదు)

శ్రీ గొలపల్లి సూర్యారావుః డా.బి.ఆర్. అంబేడ్కర్ వ్యక్తి స్వాతంత్ర్యం కోసం ఒక ఆర్టికల్ ఇచ్చారు. అస్పృస్యత నివారణ కోసం 17వ ఆర్టికల్ ఇచ్చారు. అదేవిధంగా విద్యను అభ్యసించే హక్కు 21 ఆర్టికల్‌లో పెట్టారు. వీటి గురించి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు కృషి చేశారు. ఆయన వృద్ధాప్యంలోకి వచ్చినప్పుడు, ఒక ప్రక్క కంటి చూపు పోయింది. కాళ్లు బలహీనపడిపోయి లేవలేనటువంటి పరిస్థితిలో ఉన్నారు. నా కంటే ముందు ముఖ్యమంత్రిగారు చెప్పిన విధంగా రాజ్యాంగ నిర్మాణంలో ఆయనతో పాటు చేసిన సభ్యులందరూ ఏదో పని ఉందని వెళ్లిపోయారు. ఆ వృద్ధాప్యంలో, ఆ వయసులో అంబేడ్కర్ గారు దానిని పూర్తి చేసే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంలో ఒక మాట జ్ఞాపకం చేస్తున్నాను. ఆరోజు మనకు స్వాతంత్ర్యం వచ్చిన రోజులలో, చాలా దేశాలకు స్వాతంత్ర్యం వచ్చిన సందర్భాల్లో ఐరిష్ దేశంలో రాజ్యాంగాలు వ్రాసే ఒక వ్యక్తి ఉండేవాడట. ఏ దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా అక్కడికి వెళతారట, వెళ్లి మాదేశం ఇది, మా దేశ జనాభా ఇది, మాదేశ జాతులు, సాంప్రదాయాలు, మా ఆచారవ్యవహారాలు ఇలా ఉంటాయని చెబితే ఆయన ఆ వివరాలన్నింటినీ సేకరించి రాజ్యాంగాలు వ్రాసేవారు. అలాగే భారతదేశం నుంచి కూడా కొంతమంది మేధావులు ఐరిష్ దేశానికి వెళ్లారు. ఆరోజులలో అయ్యా మాదేశానికి కూడా స్వాతంత్ర్యం వచ్చింది. మా దేశానికి కూడా రాజ్యాంగం రచించండి అని ఐరిష్ దేశానికి వెళ్లారు. వెళితే ఆ మహానుభావుడు అందరికీ టీ ఇచ్చి, మీరు భారతదేశం నుండి వచ్చారా, మీకు స్వాతంత్ర్యం వచ్చిందని నాకు తెలుసు. మీరనట్లుగా చాలా దేశాలకు నేను రాజ్యాంగం రాశాను. కానీ అవి రాసేటప్పుడు నాకు చాలా సమస్యలు ఎదురయ్యాయి. సలహాలు కావల్సి వచ్చేది. నేను ప్రత్యేకంగా నాదేశం నుండి మీ భారతదేశానికి వచ్చి అంబేడ్కర్‌గారి దగ్గరే సలహాలు తీసుకుని నేను రాజ్యాంగాన్ని రాసేవాడిని. మీ దేశంలోనే డా.అంబేడ్కర్ అనే ఒక గొప్ప మేధావి ఉన్నారు. ఆయన దగ్గర మీరు రాయించుకోండి అన్నప్పుడు మళ్లీ తిరిగి గత్యంతరం లేని పరిస్థితుల్లో డా.అంబేడ్కర్‌గారికి ఆ అవకాశం వచ్చింది. అది ఆయనకి చివరిదశ.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః సూర్యారావు గారూ పూర్తిగా అంబేడ్కర్ చరిత్ర నాకు తెలుసు.

శ్రీ గొల్లపల్లి సూర్యారావుః ఒక్క రెండు నిమిషాలలో నేను ముగిస్తాను. ఎందుకంటే అందరికంటే ఎక్కువ సమయం నాకే ఇచ్చారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః మన ముఖ్యమంత్రిగారు సమాధానం ఇవ్వాల్సి ఉంది.

1.40pm

మొన్న పార్లమెంట్ సమావేశాలు నవంబరు 26వ తారీఖున ప్రియతమ ప్రధాని నరేంద్రమోడీ గారు ప్రారంభించారు. నవంబరులో 26వ తారీఖు ఈ దేశ చరిత్రలో ఒక మరిచిపోలేని రోజు. 1947వ సంవత్సరంలో స్వాతంత్ర్యం డిక్లేర్ చేశారు. 1947 నుండి 49వ సంవత్సరం వరకు విధి విధానాల కోసం ఏ రకంగా చెయ్యాలని ఆలోచించారు. మధ్యలోనే కొంతమంది ఈ దేశానికి త్యాగమూర్తి అనిపించుకున్నటువంటి వారు కూడా మరణించిన సంగతి మనందరికీ తెలుసు. అయినప్పటికి కూడా డా.బి.ఆర్.అంబేడ్కర్‌కు వచ్చినటువంటి అరుదైన అవకాశాన్ని ఉపయోగించుకొని వారు రచించిన తరువాత ఆ రాజ్యాంగం పార్లమెంట్‌లో ఆమోదం పొందిన రోజు 1949 నవంబర్ 26వ తారీఖు. ఇది ఒక హిస్టారికల్ డే. ఈ రోజు యొక్క ప్రాధాన్యతను మన ప్రియతమ భారత ప్రధాని మోడీ గారు గుర్తించారు. భారతదేశానికి డా.బి.ఆర్.అంబేడ్కర్ వ్రాసిన రాజ్యాంగం మూలంగానే బలహీన వర్గాలకు చెందినటువంటి నేను ప్రధానమంత్రినయ్యానని సగర్వంగా చెప్పుకున్నటువంటి మాటను ఈ సందర్భంగా మనం గుర్తు చేసుకోవాలి. అలాంటి గొప్ప వ్యక్తి జన్మదినోత్సవాన్ని అత్యంత వైభవంగా భారతదేశంలోని ప్రతి గ్రామంలో కూడా జరిపించాలని అది కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత అని ప్రధానమంత్రి అన్నారు. ఆ మాటకు inspire అయిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు కూడా అంబేడ్కర్‌ది శాసనసభ సమావేశాలు మొదటి రోజునే కదా చాలా కొన్ని కొన్ని electronics media లో debates ద్వారా... (మైకు కట్ చేయబడింది)

శ్రీ కాలవ శ్రీనివాసులు (రాయదుర్గం) ః అధ్యక్షా, నాకు మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఈ సువిశాల భారతదేశానికి ఒక లిఖిత రాజ్యాంగాన్ని అందించడం కోసం ఆహోరాత్రులు శ్రమించిన డా.బి.ఆర్.అంబేడ్కర్‌గారిని స్మరించుకోవడం ద్వారా ఆయన స్ఫూర్తిని, ఆశయాలను, భావాలను అలాగే రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులను, బాధ్యతలను గుర్తు చేసుకోవడానికి ప్రజలలో ప్రచారం చేయడానికి ఒక మంచి అవకాశం కలిగింది. ఇలాంటి ఒక మంచి అంశాన్ని ఈ సభలో అధికార పక్షం, ప్రతిపక్షం కలిసి చర్చించి, ఉమ్మడిగా బాధ్యతగా ప్రజలలోకి ఒక మంచి సంకేతాన్ని పంపించి ఉంటే చాలా

బాగుండేది. దురదృష్టమేమంటే మా సహచర శాసనసభ్యులు ఇప్పటిదాక మాట్లాడని వాళ్లందరూ కూడా ఒక మాట అన్నారు. ప్రతిపక్షనాయకుడు దీనికి సహకరించడం లేదు, ఆయన వెళ్లిపోయాడని. బహుశ జగన్మోహన్ రెడ్డి గారికి డా.బి.ఆర్. అంబేడ్కర్‌గారంటే తెలియకపోవచ్చు. జగన్మోహన్ రెడ్డి గారి భావాలు గానీ, లక్షణాలు గానీ, విధానాలు గానీ డా.బి.ఆర్. అంబేడ్కర్‌గారు చెప్పిన ఆశయాలకు, పద్ధతులకు పూర్తి భిన్నమైనటువంటివి. కాబట్టి ఆయన డా.బి.ఆర్. అంబేడ్కర్‌గారి గురించి తెలుసుకోలేకపోయుండచ్చు. ఆ శక్తి ఉండలేకపోవచ్చు. ఏదో దావూద్ ఇబ్రహీం వంటి వారి గురించి చర్చించమంటే ఆయన బ్రహ్మాండంగా చర్చించే వాళ్లు. ఆయనకు డా.బి.ఆర్. అంబేడ్కర్‌గారి గురించి తెలియకపోవడం వలనే ఈ సభలో ఆ మహానుభావుడు గురించి జరిగే చర్చను అడ్డుకోవడానికి ప్రయత్నం చేసి ఉంటాడని మేము భావిస్తున్నాము. ఏది ఏమైనప్పటికీ, ఈ సభలో ఒక మంచి అంశాన్ని చర్చించి ఈ రాష్ట్ర ప్రజానీకానికి డా.బి.ఆర్.అంబేడ్కర్‌గారి ఆశయాలను మరియు అలాగే రాజ్యాంగ స్ఫూర్తిని పంపడానికి ఈ సభ ప్రయత్నం చేయడం, దానికి ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకొని ఈ చర్చను ప్రకటన చేయడం చాలా సంతోషించదగ్గ విషయము. భారతదేశం అనేక కులాలకు, మతాలకు సంబంధించిన ఒక సువిశాలమైన మానవ సమాజం. ఇన్ని సమూహాలు, ఇన్ని భాషలు, భిన్న మతాలు, సంస్కృతి సాంప్రదాయాలు బహుశ ప్రపంచంలో ఏ దేశంలోనూ, ఏ యూనియన్‌లోనూ మనకు కనిపించవు. అలాంటి భిన్న మనస్వత్తాలు, భిన్న మతాలు ఉన్నప్పటికీ కూడా రాజ్యాంగం ఇచ్చిన స్ఫూర్తితో ఈ భారతదేశం ఆరు దశాబ్దాల కాలంగా ఒక బ్రహ్మాండమైన సర్వసత్తాక సార్వభౌమాధికారం కలిగిన దేశంగా ప్రపంచంలో గుర్తింపు పొందుతూ ఉందంటే దానికి మూల కారకుడు డా.బి.ఆర్. అంబేడ్కర్‌గారు. ఆయన మనకు ఇచ్చిన రాజ్యాంగ స్ఫూర్తి అనే విషయాన్ని మనం ఈ సందర్భంగా స్మరించుకోవాలి. సమాజంలో మార్పులకు, అలాగే సమాజంలో సమానత్వానికి సామాజిక, ఆర్థిక, అసమానతలు తగ్గించడానికి అనేక మంది మహానుభావులు ఈ దేశంలో ప్రయత్నం చేశారు. అలాంటి మహానుభావులలో ఒక స్వర్ణ భారతాన్ని కలలు కన్నాడు డా.బి.ఆర్. అంబేడ్కర్ గారు. దాన్ని సాధించే క్రమంలో ఈ రోజు మన రాష్ట్ర విషయానికి వస్తే, ఒక సరికొత్త సామాజిక ఉద్యమానికి శ్రీకారం చుట్టింది మహానుభావుడు దివంగత నందమూరి తారకరామారావు గారని మనం చెప్పక తప్పదు. ఆయనే తెలుగుదేశం పార్టీని ఒక రాజకీయ వ్యవస్థగా ప్రాణం పోయక పోయి ఉండి ఉంటే మరి ఇక్కడ భూస్వాములు దుర్మార్గులు, దౌర్జన్యపరులు లేదా బలవంతులు, ధనవంతులు రాజకీయ ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ బలహీన వర్గాలను, బడుగు వర్గాలను ఇంకా తీవ్రమైన అణిచివేతకు గురి చేసే వాళ్లని, బలి చేసేవాళ్లని ఈ సందర్భంగా గుర్తించక తప్పదు. అలాంటి ఎన్‌టిఆర్ గారు ప్రారంభించిన సామాజిక ఉద్యమాన్ని ఈ రోజు తెలుగుదేశం ప్రభుత్వం మరింత విస్తృతంగా వేగంగా ముందుకు తీసుకుపోయే క్రమంలోనే పేదరికం లేని సమాజాన్ని ఈ రాష్ట్రంలో ఆవిష్కరించాలి. ప్రతి మనిషి ఆర్థిక అసమానతల నుంచి దూరం

కావాలి. అందరూ సమానమైన హక్కులతో, సమానమైన స్తోమతలతో, సమానమైన సామాజిక హోదాలతో అందరూ కూడా కలిసిమెలిసి ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఈ రోజు అనేక పాలనా సంస్కరణలు కానీ, ఆర్థిక సంస్కరణలు కానీ ఈ రాష్ట్రంలో అమలు చేస్తున్నటువంటి సందర్భాన్ని మనము చూస్తూ ఉన్నాము. గతంలో డా.బి.ఆర్. అంబేడ్కర్‌గారిని ఓడించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న ఈ రాష్ట్రంలో ఏమి జరిగింది. ఎస్.సి., ఎస్.టి.లకు రావలసిన రూ.18,000కోట్ల నిధులను పక్కదారి పట్టించి ఎట్లా భోంచేశారో మనం చూశాం. వారికి రావలసిన అవకాశాలను, అధికారాలను, ఆర్థిక వనరులను ఏ విధంగా దోపిడీ చేశారో మనం చూశాం. అలాగే వివిధ సామాజిక వర్గాలను మైనారిటీలను, దళితులు, బీసీలను ఓటు బ్యాంకు రాజకీయాలకు ఉపయోగించుకొని, వారు ఆర్థికంగా ఎదగకుండా, సామాజిక అసమానతలకు గురయ్యే విధంగా, ఒక వైపు తెలంగాణలో గానీ, రాయలసీమలో గానీ, ఉత్తరాంధ్రలో గానీ సామాజిక అసమానతలు కాంగ్రెస్ పార్టీ ఏలుబడిలో ఎంతకాలం ఈ రాష్ట్రంలో కొనసాగాయో మనం కళ్లరా చూశాం.

ఆయన రిజర్వేషన్ విధానాన్ని దేశంలో ప్రవేశపెడితే, అదే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రిజర్వేషన్ల విధానాన్ని true spirit తో అమలు చేయకపోవడం వల్ల అనేక సామాజిక వర్గాల ప్రయోజనాలు దెబ్బతున్నాయి.(బెల్) అలాంటి సామాజిక వర్గంలో వాల్మీకి బోయ సామాజిక వర్గానికి సంబంధించిన ప్రతినిధిగా నేను బాధ పడుతున్నాను. ఈ దేశంలో అనేక రాష్ట్రాల్లో ఎస్సీ జాబితాలో ఉన్న వాల్మీకి సామాజిక వర్గం ఉన్న ఫలంగా కాంగ్రెస్ ఏలుబడిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీసీ జాబితాలోకి వచ్చింది. ఈ జాతిని ముందుకు తీసుకువెళ్ళాలనీ ఎన్టీ రామారావు గారు ప్రయత్నం చేశారు. అత్యంత వెనుకబడిన వర్గాలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ముందుకు తీసుకుపోవాలనే ఎన్టీరామారావు గారు ప్రయత్నం చేశారు. చంద్రబాబుగారు దానిని విస్తృతంగా ముందుకు తీసుకువెళ్లగలుగుతున్నారు. తెలుగుదేశం పార్టీ ఈరోజు పూరి గుడిసె నుంచి శాసనసభకు అనేక మంది విద్యావంతుల్ని, మేథావులను ఈ రాష్ట్రంలో ముందుకు నడిపించింది. ఆ ఘనత ఒక్క తెలుగుదేశం పార్టీకే దక్కుతుంది. మా పెద్దలు పంచాయతీ సర్పంచులు కూడా కాదు, మమ్ములను చట్టసభలకు నడిపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ. గర్వంగా మేము శాసనసభ్యులుగా పార్లమెంట్ సభ్యులుగా మా హక్కులను మేము వినియోగించుకుంటున్నామంటే దానికి కారణం బాబాసాహెబ్ గారి స్ఫూర్తి ఆయన అందించిన అవకాశాలు, ఆ అవకాశాలను పూర్తిగా అమలు చేసే బాధ్యతను భుజస్కంధాలపై వేసుకున్న తెలుగుదేశం పార్టీ అనే విషయాన్ని ఈ సందర్భంగా మనం ఎవరూ మరచిపోకూడదు. కాబట్టి నేను ఈ సభ ద్వారా ప్రజానీకానికందరికీ ఒకటే విజ్ఞప్తి చేస్తున్నా. బాబాసాహెబ్ అంబేడ్కర్ ఆశయాలను మనం ఎంత విస్తృతంగా ప్రచారం చేసుకోగలిగితే అంత మంచిది. ఆర్థిక అసమానతలు లేని, సామాజిక అసమానతలు లేని, దోపిడీ పీడలు లేని ఒక

మంచి సమాజాన్ని నిర్మించుకోడానికి అందరం కూడా కలిసికట్టుగా కదలి రావాలి. దానికి పార్టీల రహితంగా అందరం కూడా కృషి చేయాలి. ఈ ప్రభుత్వం తీసుకుంటున్న బలహీన వర్గాల సంక్షేమాన్ని గానీ, అభివృద్ధిని గానీ అందరూ ఇతోధికంగా ప్రోత్సహించాల్సిన అవసరముందని ఈ సందర్భంగా మీకు మనవి చేసుకుంటూ, అంబేడ్కర్ గారిని స్మరించుకొనే అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**మ. 1.50**

శ్రీ పితాని సత్యనారాయణ (ఆచంట): అధ్యక్షా, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి 125వ జయంతి ఉత్సవాలలో భాగంగా పార్లమెంటులో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గారి సేవలను స్మరించుకున్న విధంగానే ఈనాడు మన శాసనసభలో కూడా వారు రచించిన రాజ్యాంగ సూత్రాలు మన రాష్ట్రంలో అమలు జరిగిన/జరుగుతున్న తీరుతెన్నుల గురించి జరుగు తున్న ఈ చర్చ సందర్భంగా వారిని స్మరించుకోవటం మనందరి కర్తవ్యంగా నేను భావిస్తున్నా ను. ఇంతవరకు మాట్లాడిన మన సభ్యుల ప్రసంగాలను విన్నప్పుడు మరియు బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి జీవిత చరిత్ర గమనించినప్పుడు తెలిసేదేమంటే ఆయన ఒక నిమ్నజాతిలో పుట్టినా రాజ్యాంగ నిర్మాణ కర్తగా, రాజ్యాంగ పరిషత్తు చైర్మన్‌గా వ్యవహరించడా నికి ఆయన తనకు వచ్చిన అవకాశాన్ని తన అమెరికా, లండన్ చదువుల ద్వారా సముపా ర్జించిన విజ్ఞానాన్ని జోడించి తన విద్వత్తుతో చక్కగా వినియోగించుకొని సామాజిక అసమానత లను, ఆర్థిక అసమానతలను కుల/మత తత్వాలను తొలగించడానికి వివిధ కుల/వర్గ వైష మ్యాలను తొలగించి వివిధ జాతులు,కులాలు, మతాల మధ్య అంతరాలను తొలగించి మన దేశంలో భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించేందుకు ఆయనకున్న అపారమైన విజ్ఞానంతో రాజ్యాంగ స్ఫూర్తితో మనకు రాజ్యాంగాన్ని ప్రసాదించినందుకు వారికి ప్రత్యేకమైన నివాళి అర్పి

ఈనాడు మనం ఒక విషయాన్ని గమనించినట్లయితే ప్రపంచదేశాల్లో ఎక్కడా కూడా లేని విధంగా మన దేశంలో కులతత్వం మతత్వం, ప్రాంతీయతత్వం వేళ్లూనుకుపోయింది. అటు వంటి మన దేశంలో భిన్నత్వంలో ఏకత్వం తీసుకురావాలన్న ఆలోచనతో చేసిన ఒక ప్రయోగమే మన భారత రాజ్యాంగమని చెప్పవచ్చును. మన భారత రాజ్యాంగంలో పౌరులందరికీ ఓటు హక్కు, ఆస్తి హక్కు, సమానత్వ హక్కు మొదలైన ప్రాథమిక హక్కులను రాజ్యాంగబద్ధంగా కల్పించి ప్రపంచలోనే జనాభాపరంగా రెండవ పెద్ద దేశంగానూ డెమోక్రసీలో ప్రథమ స్థాయిలో ఉన్న మన భారతదేశం యొక్క భవిషత్ తరాల ఆలోచనలనూ, అవసరాలను ఎంతో ముందు గానే ఊహించి ఆయన రూపొందించిన మన రాజ్యాంగాన్ని రాజ్యాంగ సూత్రాలను మరొకసారి మనం మననం చేసుకోవాలన్న ఆలోచనతో మన ప్రభుత్వం ఈ చర్చను చేపట్టడమన్నది

ఎంతైనా ప్రశంసనీయమని చెప్పవచ్చు. అందుకు మన ముఖ్యమంత్రి గారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. ఈ అంశం కంటే వాళ్లకు కాల్ మనీ అంశం ముఖ్యమైనదంటూ పట్టుపట్టి ఇటువంటి కార్యక్రమాలలో ప్రతిపక్ష సభ్యులు కాని ప్రతిపక్ష నాయకులు కాని పాల్గొనకుండా వెళ్లిపోవడం జరిగింది. వాళ్లు చేసిన తప్పిదానికి పరిహారంగానే ఈ రోజు ఉదయం శాసనసభ ప్రాంగణంలో అంబేడ్కర్ గారి విగ్రహానికి పాలాభిషేకం చేసినట్లుగా నేను భావిస్తున్నాను. అయినప్పటికి స్ఫూర్తిదాయకమైన ఇలాంటి ప్రధానమైన కార్యక్రమాన్ని వాళ్లు విస్మరించి ఇక్కడ పాల్గొన లేకపోవడం బాధాకరం. ప్రధాన ప్రతిపక్షంగా బాధ్యతాయుతంగా వ్యవహరించవలసిన వాళ్లు ప్రజాస్వామ్యంలో తమ వంతు బాధ్యతను సక్రమంగా నిర్వర్తించినపుడే ప్రజాస్వామ్యానికి ఒక గౌరవం, ఒక విలువ ఉంటాయని, అలాంటి ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రధాన ప్రతిపక్ష పార్టీ మరియు ఆనాయకుడు నీరు కార్చినట్లయిందని, తద్వారా చట్టసభలను అగౌరవపరచినట్లయిందన్నది నా అభిప్రాయం. రాజకీయాల్లోకి వచ్చి రాజ్యాంగాన్ని కూడా గౌరవించలేని ప్రతిపక్ష నాయకునికి ఏ విధమైన రాజ్యాంగ విలువలున్నాయి, ఏ విధమైన ప్రజాస్వామ్య విలువలున్నాయని నేను అడుగుతున్నాను. ఆయన ఇప్పటికైనా తన మనసు మార్చుకొని రాజ్యాంగ స్ఫూర్తిని గౌరవిస్తూ అధికార పార్టీతో కలిసి చట్టసభల్లో సక్రమంగా చర్చలు జరిపి ప్రజా సమస్యల పరిష్కారానికి ఒక ప్రధాన ప్రతిపక్షంగా తను వంతు బాధ్యతను సక్రమంగా నెరవేర్చేందుకు కృషి చెయ్యాలని, రాజ్యాంగ స్ఫూర్తి అలవరుచుకోవాలని మరొకసారి కోరుతూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కాగిత వెంకట రావు (పెడన): నమస్కారం సార్. అంబేడ్కర్ గారి 125వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా ఈ రోజున మన ముఖ్యమంత్రి గారు చర్చకు పెట్టిన ప్రకటనను నేను సమర్థించడమే కాకుండా మనందరం కూడా భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ బి.ఆర్.అంబేడ్కర్ గారి ఆశయాలు, ఆలోచనలకనుగుణంగా ఈనాడు తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించినప్పట్నుంచి రామారావుగారి నాయకత్వంలో ఆనాడు తీసుకున్న నిర్ణయాలు కాని, ఈనాడు చంద్రబాబు నాయుడుగారి నాయకత్వంలోని ఈ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు కూడా చూసినట్లయితే అంబేడ్కర్ గారి ఆశయ స్ఫూర్తికనుగుణంగానే సాంఘిక సమానత్వం సంక్షేమ ఫలాలు సమాజంలోని అన్నివర్గాల ప్రజలకు అందడం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను మనం ఈరోజున చూస్తున్నాము. ఆనాడు బ్రిటీష్ పాలకుల నుంచి భారతదేశం విడిపోయిన తరువాత మహాత్మాగాంధీ గారి నాయకత్వంలో మనం తీసుకున్న నిర్ణయాల్ని ఆనాడు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఆ ఫలాలు అందరికీ అందాలన్న ఉద్దేశంతో స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాతగా ఆరోజున అంబేడ్కర్ గారిని నియమించుకున్న సందర్భంలో ఆయన తీసుకున్న నిర్ణయాల ఫలాలను ఈ రోజున మనందరమూ అనుభవిస్తున్నాము. సాంఘికంగా సామాజికంగా న్యాయంగా మనం ఈనాడు

ముందుకెళ్తున్నాము. భిన్న కులాలు, మతాలున్న మన భారత సంస్కృతిలో భిన్నత్వంలో ఏక త్వంగా ఉండాలని మన రాష్ట్రం, దేశం మొత్తం కూడా అనుసరిస్తున్న విధానాల పట్ల ప్రపంచంలోని ఇతర దేశాలన్నీ భారతదేశం వైపు చూస్తున్న పరిస్థితిని ఈనాడు మనం చూస్తున్నా ము. ఇలాంటి పరిస్థితుల్లో కూడా వైసీపీనాయకులు, ఎవరైతే **సైకో** గారున్నారో జగన్మోహన్ రెడ్డి గారు మరొకసారి ఆయనకు అంబేడ్కర్ గారి పట్ల వున్న అసహనాన్ని మానసిక రుగ్మతను ఈ రోజున మరొకసారి బయట పడేలా ప్రవర్తించిన తీరు మనందరం చూశాము. ముఖ్యమంత్రి గారు చర్చకు పెట్టిన ప్రకటనకు సంబంధించిన చర్చలో పాల్గొనకుండా బహిష్కరించడం ద్వారా ఆయనకు భారత రాజ్యాంగం పట్ల కాని, అంబేడ్కర్ గారి పట్ల గాని ఏమాత్రం నీతినిజాయితీలు కాని కన్‌సర్న్ కాని ఉందో తెలుసుకోవడానికి నిదర్శనాలుగా మనం గ్రహించాల్సిన అవసర ముంది. ఈ రాష్ట్రంలో ఆయన ఒక *** ఉన్నాడు. తాను *** ఉండి తన *** పార్టీ ద్వారా తన వాళ్లను కూడా *** మార్చేస్తూ నియంతృత్వ ధోరణిలో పోతున్నాడు. ఇక్కడ ఇండియాకు పాకిస్తా న్‌కు మధ్య ఉన్న బోర్డర్‌లో ఉన్నట్లు మేమున్నాం. అది క్షయా లేక టీబీ లాంటి వ్యాధేమో తెలి యదు కాని అది మా వైపు వ్యాపించకుండా చూస్తారేమోనని డాక్టరైన మీకు విన్నవించుకుంటు న్నాము. *** మార్గమేమిటో మీరే ఆలోచించాలి. ఇవ్వాళ రాజకీయ *** ఉండడం క్షమించరాని నేరం. రాష్ట్రంలో కాని, దేశంలో కాని ఇలాంటి *** పరిపాలనకు వస్తే ఈ రాష్ట్రం ఏమైపోతుంద న్నది మనందరం ఆలోచించాల్సిన అవసరముందని మీ ద్వారా ప్రజలకందరకీ విజ్ఞప్తి చేస్తున్నా ను. కాబట్టి ఈనాడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్.అంబేడ్కర్ గారు మన రాజ్యాంగంలో భారత ప్రజలందరికీ కల్పించిన రాజ్యాంగ సూత్రాలను అందరికీ సమా నంగా అందించాలన్న ధ్యేయంతో ప్రధానమంత్రి గారు పార్లమెంటులో కూడా రెండు రోజుల పాటు చర్చను పెడితే దానిని స్ఫూర్తిగా తీసుకొని మన ముఖ్యమంత్రిగారు కూడా ఆ చర్చను మన సభలో ఏర్పాటు చేసినందున ఆ అవకాశాన్ని మన సభ్యులందరూ వినియోగించుకునే సద వకాశం కలిగిందంటే ఇంతకంటే గొప్ప అవకాశం మనకేముంటుందని నేను తెలియజేస్తున్నాను. బయటికెళ్లి వంద మాట్లాడవచ్చు. కాని రాజ్యాంగ కర్త డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ గారు మనంద రికీ రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులు కాని, సామాజిక న్యాయం కాని వాటిపై మనందరం చర్చించగలిగిన పవిత్ర కార్యక్రమం కంటే వేరే కార్యక్రమమేముంటుందని నేను ప్రతిపక్ష పార్టీ వాళ్లను ప్రశ్నిస్తున్నాను.

**మ.2.00 & 2.10**

అంబేడ్కర్ గారి గురించి మాట్లాడకుండా బయటకు వెళ్లిపోయిన ప్రతిపక్ష పార్టీకి ఇంత కంటే దురదృష్ట దినం లేదు. ప్రజలందరూ గ్రహించాలి. ఇటువంటి వాళ్లను చరిత్రలో,

*** Expunged as ordered by the Chair

కనుచూపు మేరలో రాజకీయాల్లో లేకుండా చేసే పరిస్థితి ప్రజలకు ఉండాలని మీద్వారా మనవి చేస్తున్నాను. తెలుగుదేశం పార్టీ రామారావు గారి నాయకత్వంలో, చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో అంబేడ్కర్ గారి ఆశయాల కోసం పనిచేసింది, పని చేస్తోంది, భవిష్యత్తులో కూడా సమ సమాజ న్యాయం అందించేలా వాళ్లు తీసుకున్న నిర్ణయాలే నిదర్శనాలుగా కనిపిస్తున్నాయి. ప్రభుత్వంలోకి వచ్చి సంవత్సరం, మూడు మాసాలు అవుతోంది. అందరికీ రుణభారం తగ్గించడం, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం, పేదవారికి పట్టెడన్నం  పెట్టడం కోసం ఆనాడు రామారావు గారు తీసుకున్న అంబేడ్కర్ గారి ఆశయాలను, ఆలోచనలను ఈనాడు ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళుతున్న సందర్భంలో మీరు మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ, అధ్యక్షులుగా, డాక్టర్‌గా మీరు ఈ ***మార్చాలని మరొక్కసారి విన్నవిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ రాజగోపాల్ శ్రీరామ్ (జగ్గయ్యపేట): గొప్ప మహనీయులు డా.బి.ఆర్.అంబేడ్కర్ గారి గురించి మాట్లాడటానికి అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. అంబేడ్కర్ గారి 125వ జయంతి ఉత్సవాలు జరుపుకోవడానికి నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి హృదయపూర్వక ధన్యవాదాలు. డా.బి.ఆర్.అంబేడ్కర్ రాజ్యాంగ సృష్టికర్త. నిజంగా భారతదేశమే కాదు, ప్రపంచ దేశాలన్నీ భారత రాజ్యాంగాన్ని కొనియాడుతున్న రోజుల్లో మనం వారిని స్మరించుకోవడమే కాదు, వారిని ఆదర్శంగా తీసుకోవలసిన అవసరం ఉంది. "సమీకరించు, చైతన్యపరచు, పోరాడు" అని వారు చెప్పిన మాట గుర్తు తెచ్చుకోవాలి. ఇందాక ముఖ్యమంత్రి గారు అమరావతిలో అంబేడ్కర్ గారి మ్యూజియమ్ పెడతామని చెప్పారు.  అదే విధంగా మనం అంబేడ్కర్ గారి జయంతిని మొక్కుబడిగా కాకుండా జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో కూడా అంబేడ్కర్ గారి భవంతులను ఏర్పాటు చేయడం, అవసరమైతే నియోజక వర్గ హెడ్ క్వార్టర్స్‌లో కూడా అంబేడ్కర్ గారి భవంతిని ఏర్పాటు చేస్తే 125వ జయంతి ప్రతీ ఒక్కరికీ గుర్తుండే విధంగా ఉంటుంది.

దేశంలో అంబేడ్కర్ జయంతి కొంత మంది, బాబు జగజ్జీవన్‌రామ్ జయంతి కొంత మంది, మహాత్మా గాంధీ జయంతి కొంత మంది, జ్యోతిరావు పూలే జయంతి కొంత మంది ఆ విధంగా విడిగా చేయడం చాలా దారుణం. సమాజంలో ఉన్న ఆర్థిక, సామాజిక అసమానతలను తొలగించడానికి  కృషి చేసిన అంబేడ్కర్ గారు తీసుకున్న నిర్ణయాలు తప్ప ఆయన కేవలం దళితులకే చేసింది కాదు. మా నియోజక వర్గంలో ఎవరైతే జయంతి ఉత్సవాలను జరుపుకుంటున్నారో ఒక్క జాతి, ఒక్క కులమే కాదు అన్ని జాతులు, అన్ని కులాలు కలిసి వేడుకలను చేయాలని నిర్ణయం తీసుకుని  ఆ విధంగా చేయాలని చెబుతున్నాం. మనం కూడా

*** Expunged as ordered by the Chair

అసెంబ్లీ ద్వారా ప్రజలకు తెలియచేయాల్సింది ఏదో కొంత మంది సామాజిక వర్గాలు ఆయన జయంతిని జరుపుకోవడం కాకుండా అందరూ కలిసి ఐక్యంగా జరుపుకుంటే ఒక మంచి మెసేజ్ వెళుతుంది. ఆ విధంగా చేయాలని ప్రజలను కోరుతున్నాను.

పేదరికం, కులమనేది మనిషికి గుర్తింపుగా ఉండదు. బి.ఆర్.అంబేద్కర్ గారు చాలా పేద కుటుంబంలో జన్మించినా సరే ఆరోజు అంటరానితనం వల్ల చదువుకునేందుకు స్కూలుకి వెళ్లడానికి అవకాశం లేకపోతే కిటికీలో నుంచి విని, చదువుకున్న గొప్ప వ్యక్తి. ఈరోజు గొప్ప వ్యక్తి కావాలంటే కులమో, డబ్బో కాదు, ఎవరైతే కష్టపడి పట్టుదల, కృషితో ఉంటారో వారు తప్పకుండా సమాజంలో గుర్తించబడతారు. అటువంటి వారిని గౌరవించుకోవడం మనందరి బాధ్యత. ఆ విధంగా మనమందరం అటువంటి మహనీయుడిని గుర్తుంచుకుంటూ, భావితరాల వాళ్లు కూడా స్మరించుకునేలా చేయాలని భావిస్తున్నాను. ప్రతిపక్ష నాయకుడికి ఒక్క మాట చెప్పదలచాను. ఏ గూటి పక్షి ఆ గూటికే చేరుతుందంటారు. తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ కలిగిన పార్టీ కాబట్టి బి.ఆర్.అంబేద్కర్ గారి గురించి మాట్లాడమని మేమంటే, వారికి అవినీతి, అరాచకం ఇష్టం కాబట్టి ఈ అంశం గురించి మాట్లాడటానికి ఇష్టపడటం లేదు. ఇప్పటికైనా ఇటువంటి మంచి విషయాలను వాళ్లు మాట్లాడాలని కోరుకుంటూ, అంబేద్కర్ గారి 125వ జయంతిని చాలా గొప్పగా జరపాలని, అందుకొరకు కొంత బడ్జెట్ కూడా కేటాయించాలని ముఖ్యమంత్రి గారిని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి తంగిరాల సౌమ్య (నందిగామ)ః అధ్యక్షా, మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ప్రపంచంలోనే ఒక గొప్ప వ్యక్తి, గొప్ప మేధావి, బడుగు, బలహీన వర్గాలకు ఆశాజ్యోతి, మా ఆరాధ్య దైవం, ప్రపంచంలోని రాజ్యాంగాలన్నింటిలో గొప్ప రాజ్యాంగమైన భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ గారి గురించి రెండు మాటలు ఈ గౌరవ శాసనసభలో మాట్లాడే అవకాశం కల్పించినందుకు అందరికీ ధన్యవాదాలు. ఈరోజు దళితులు ఉన్నత స్థానంలో ఉన్నా, విదేశాల్లో మంచి  మంచి ఉద్యోగాల్లో స్థిరపడి ఉన్నా ఇలాంటి పదవులను అధిరోహించి మీ ముందు నిలుచున్నా అందుకు ముఖ్య కారణం రిజర్వేషన్ ప్రక్రియ. ఆ రిజర్వేషన్ ప్రక్రియ ప్రవేశ పెట్టింది బాబాసాహెబ్ అంబేద్కర్ గారు. ప్రతి  మతానికి ఒక గ్రంథం ఉంటుంది. ఏ ఆచార వ్యవహారాలు పాటించాలో, ఏయే నియమాలు పాటించాలో ఆ గ్రంథం చక్కగా చెబుతుంది. అలాగే ప్రజాస్వామ్య రాజ్యం ఎలా పరిపాలింపబడాలో మనందరికీ చక్కగా వివరించేది రాజ్యాంగం. మనందరికీ పవిత్రమైన గ్రంథం లాంటిది రాజ్యాంగం. అలాంటి పవిత్ర గ్రంథం నిర్మాత 125వ జయంతి ఘనంగా జరుపుకోవాలని పార్లమెంటులో మన ప్రధాని నరేంద్రమోడీ గారు అలాగే ఇక్కడ గౌరవ శాసనసభలో సభా నాయకులు, చంద్రబాబు నాయుడు గారు ప్రతిపాదిస్తుండగా గత రెండు రోజులుగా ప్రతిపక్ష వైఖరి ఎంత ఇబ్బందికరంగా

ఉంటున్నదో మనమందరం గమనిస్తున్నాం. ఇది కేవలం దళితులనే కాదు, యావత్ భారతదేశాన్ని అవమానపరచినట్లే. దళితులందరూ దీనిని తీవ్రంగా ఖండిస్తున్నారు. మొదటి నుంచి బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం గానీ వారి అభ్యున్నతి కోసం పోరాడింది కేవలం తెలుగుదేశం ప్రభుత్వమే.

ఆరోజు ప్రతి పేదవాడు వరి అన్నం తినాలనే ఆశయంతో కిలో బియ్యం కేవలం రెండు రూపాయలకే ఇవ్వడం గానీ, ప్రతీ పేదవాడు పక్కా గృహాల్లో ఉండాలనే సంకల్పంతో ఆరోజు అధినేత ఎన్‌టి రామారావు గారు పార్టీని స్థాపించడం, వారికి అంబేడ్కర్ గారి ఆశయాలే ఆదర్శమని చెప్పడం, ఈరోజు తెలుగుదేశం ప్రభుత్వం 33 సంవత్సరాలుగా దిగ్విజయంగా మనందరి హృదయాల్లో చిరస్థానం ఏర్పరచుకుని, చక్కగా దేశంలోనే గొప్ప పార్టీగా పేరొందిందంటే వారు అనుసరిస్తున్న నియమాలు. ఈ క్రమంలో మా అధినేత చంద్రబాబు నాయుడు గారు 125వ జయంతి వేడుకలను చక్కగా జరుపుకోవాలని చెబుతూ అమరావతిలో అంబేడ్కర్ మ్యూజియం ఏర్పాటు చేస్తామని చెప్పడం, నిజంగా మా దళితులందరికీ చాలా సంతోషకరమైన విషయం. అందుకు మేమందరం కృతజ్ఞతలు తెలియచేస్తూ నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కూన రవి కుమార్ (ఆముదాలవలస)ః అధ్యక్షా, ఈరోజు ఈ శాసనసభలో మూడొంతుల మంది కొత్తగా ఎన్నికైనవారున్నారు. అంబేడ్కర్ గారి125వ జయంతి సందర్భంగా ఆయన ఉత్సవాలను జరుపుకుంటూ రాజ్యాంగ స్ఫూర్తిని ఇప్పుడున్న తరాలకు, భవిష్యత్తు తరాలకు ఇనుమడించే విధంగా శాసనసభ ద్వారా ఈ రాష్ట్ర ప్రజానీకానికి సందేశం పంపించాలనే ఆలోచనతో సభా నాయకులు, ముఖ్యమంత్రి గారు తీసుకున్న ఈ నిర్ణయాన్ని బలపరుస్తూ ముందుగా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి గారికి అభినందనలు తెలియచేస్తున్నాను. పార్లమెంటులోనే మూడు రోజుల పాటు దీనిపైన చర్చించి ప్రధాన మంత్రి మోడీ గారు భారతదేశ సంస్కృతి అంటేనే అంబేడ్కర్ గారు రాసిన రాజ్యాంగం, దానిద్వారానే అన్నీ జరుగుతున్నాయని ఒక స్ఫూర్తిని నింపే విధంగా ఈరోజు కేంద్ర ప్రభుత్వం ఏదైతే చర్యలు తీసుకుంటున్నదో ఆ స్ఫూర్తిని మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, మన ముఖ్యమంత్రి గారు ముందుకు తీసుకుని వెళ్లడం, అంబేడ్కర్ గారి గురించి మాట్లాడే అవకాశం రావడం కూడా మనందరి అదృష్టం. అంబేడ్కర్ గారంటే ఒక కులానికో, మతానికో సంబంధించిన వ్యక్తి కాదు. ఆయన రాసిన రాజ్యాంగం, ఒక హిందువుకు భగవద్గీత ఎంత ముఖ్యమో, ఒక ముస్లిమ్ ఖురాన్‌ని ఎట్లా పఠిస్తారో, ఒక క్రిష్టియన్ బైబిల్‌ని ఎంత ప్రాముఖ్యంగా చూస్తారో భారతదేశంలో పుట్టినటువంటి ప్రతీ ఒక్క పౌరుడికి ఆనాడు అంబేడ్కర్ గారిచ్చిన రాజ్యాంగం అన్నింటికన్నా మించిందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

ఈ సందర్భంలో ప్రతిపక్ష నాయకుడు ఆయన ఏ రాజ్యాంగంతో అయితే ఈ శాసన సభలో అడుగుపెట్టి శాసన సభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడి హోదాలో ఉన్నారో ఆ రాజ్యాంగాన్నే విస్మరించే విధంగా, ఆ రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించే విధంగా, అసలు అంబేడ్కర్ గారి గురించి మాట్లాడటమంటేనే ఒక నేరంగా ఈరోజు శాసనసభలో వారు, వారి శాసన సభ్యులు మాట్లాడి ఈరోజు భారత రాజ్యాంగ నిర్మాతైన అంబేడ్కర్ గారిని కించపరచటం నిజంగా రాజ్యాంగం పట్ల విశ్వాసం ఉన్న ఏ వ్యక్తీ కూడా క్షమించరని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. నిన్నటి నుంచి మనం శాసన సభను ప్రారంభించుకున్నాం. బిఏసిలో మాకు 5 రోజులు చాలవు, ఇంకా ఎక్కువ కావాలని అడుగుతారు. కానీ సభలో సమస్యలు ప్రస్తావన చేయడం గానీ, ఈ సభ ద్వారా ఈ సమాజానికి, ఈ రాష్ట్రానికి కొన్ని కార్యక్రమాలను దిశా, దశా నిర్దేశం చేసే అంశాలను ప్రస్తావన చేసేటప్పుడు సభలో ఉండటం వారికి ఎటువంటి ఇష్టం ఉండదు. ఈరోజు ఈ రాష్ట్ర ప్రజానీకం, తెలుగుదేశం పార్టీ, చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని పార్టీకి ప్రభుత్వాన్ని ఏర్పరిచే అధికారాన్ని అప్పజెప్పారు. ఈ శాసనసభలో ఈ రాష్ట్ర ప్రజానీకానికి దశ, దిశ, నిర్దేశం కల్పించడానికి గానీ, సంక్షేమానికి గానీ, అభివృద్ధికి గానీ ఏ రకంగా ముందుకు వెళ్లాలనేది ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను ప్రజలకు తెలియచేయడానికి ఈ సభ ద్వారా తెలియచెప్పే అవకాశాన్ని, ప్రజలు ఇచ్చిన దానిని, ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే విధంగా తన ***మనస్తత్వాన్ని ఎప్పటికప్పుడు ప్రదర్శిస్తూనే ఉన్నారు. సభను అడ్డుకోవడం ద్వారా సమస్యలు ప్రస్తావనకు రాకపోవడం, సభలో ఉన్న సభ్యుల తాలూకు హక్కులను కాలరాయడం, సభలో బిజినెస్‌ను రాకుండా చేయడం ఆయనకి ప్రతీ రోజూ అలవాటైన అంశం.

ఈరోజు మనం పత్రికల్లో చూశాం. ఇందాక టీ.వి.ల్లో ప్రతిపక్ష నాయకులు అంబేడ్కర్ గారికి పాలాభిషేకం చేసారని చూశాం. ఎందుకోసం చేశారు, ఎవరి కోసం చేశారు? రాజ్యాంగం ద్వారా ఏర్పడిన ఈ చట్ట సభలోనే అంబేడ్కర్ గారి కోసం మాట్లాడవలసిన అవసరమే లేదంటూ సెక్స్ రాకెట్ కోసం మాట్లాడతాం లేదా అసభ్యమైన కార్యక్రమాల కోసం మాట్లాడతామని పట్టుబట్టి ఈరోజు సభ నుంచి వెళ్లిపోయే పరిస్థితులను చూసి అంబేడ్కర్ గారి ఆత్మ ఘోషిస్తుంది. ఇటువంటి నాయకులు వస్తారని ఆయన ఆరోజున ఊహించి ఉండరు. ఆరోజు ఇటువంటి వ్యక్తులుంటారు, ఇటువంటి ప్రతిపక్ష నాయకుడు వస్తారని బహుశా అంబేడ్కర్ గారు ఆరోజున ఊహించి ఉంటే రాజ్యాంగాన్ని రాసేటప్పుడు చట్ట సభల్లో ఎటువంటి వ్యక్తులు రావాలి, చట్ట సభల్లో ఏ రకమైన నైతిక ప్రవర్తన వర్తింపచేయాలనేది కూడా పొందుపరచి ఉండేవారేమోనని నేను భావిస్తున్నాను. బహుశా ఇది ఒక అదృష్టం కూడా. 12 కేసుల్లో 420 గా

*** Expunged as ordered by the Chair

ఉన్న వ్యక్తి, ఈరోజు ఖైదీ నెం.6093 గా ఉన్న వ్యక్తి అసలు అంబేడ్కర్ గారి కోసం మాట్లాడకుండా ఉండటం కూడా ఒక రకంగా మంచే చేసినట్లుగా భావిస్తున్నాను. ఎందుకంటే భావితరాలకు మనం ఒక సందేశం ఇవ్వాలి. వారు రచించిన రాజ్యాంగం ఈదేశానికి ఏమి ఇచ్చింది, దేశంలో ఉన్న పౌరులకు కల్పించే భద్రత ఏమిటి, పౌరులకు కల్పించిన హక్కులేమిటి, సర్వ మానవ సౌభ్రాతృత్వం, సమ సమాజ న్యాయం కోసం ఏమి చేయాలి, ఏ రకంగా వెళ్లాలనేటువంటిది ఆయన ఉద్దేశించిన ఆదేశిక సూత్రాలు గానీ ఇవన్నీ ఈ సభ ద్వారా భవిష్యత్తు తరాలకు అందించాల్సిన అవసరం ఉంది. ఆనాడు అందుకనే స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు ఒకటే చెప్పారు. ఆనాడు అంబేడ్కర్ గారు సమాజ న్యాయమే, సహజ న్యాయమే రాజ్యాంగం రాయడానికి ప్రేరణ అని ఆయన భావించారో ఆ ప్రేరణతోనే పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ. నందమూరి తారక రామారావు గారు సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లని అనేక మార్లు ప్రస్తావన చేశారు.

ఏదైతే రాజ్యాంగ స్ఫూర్తి ఉందో, ఆ స్ఫూర్తిని తీసుకుని పుట్టినటువంటి పార్టీ తెలుగుదేశం పార్టీ. ఆనాడు అన్న ఎన్‌టి రామారావు గారు ఈ రాష్ట్రంలో, దేశంలోనే అనేక సంక్షేమ కార్యక్రమాలు దళితుల కోసం గానీ తాడిత, పీడిత, హరిజన, గిరిజన, బడుగు, బలహీన వర్గాల వారి సంక్షేమం కోసం గానీ, అభివృద్ధి కోసం గానీ, ఒక రాష్ట్రంలో ఒక ప్రాంతీయ పార్టీగా ఉన్న భారతదేశానికే నాయకత్వం ఇవ్వగలిగినటువంటి పార్టీగా దీనిని రూపొందించదలిచారంటే అది డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు రాజ్యాంగంలో రూపొందించినటు వంటి మౌలికమైన సూత్రాలను ప్రేరణగా తీసుకుని తెలుగుదేశం పార్టీని, తెలుగుదేశం ప్రభుత్వాన్ని నడిపించినటు వంటి చరిత్ర గల ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం. ఈరోజు అదే స్ఫూర్తిని మన ముఖ్యమంత్రి గారు ఎంతలా తీసుకువెళుతున్నారంటే కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం, దేశం మొత్తం మీద అందరూ దీనిని అడాప్ట్ చేయాలని ప్రధాన మంత్రి మోడీ గారు పిలుపునిస్తే, ఆ పిలుపునందుకుని మన రాష్ట్ర ప్రభుత్వం, మన ముఖ్యమంత్రి గారు కూడా ఆ ప్రేరణతోనే ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకు వెళదాం, అంబేడ్కర్ గారి ఆశయాలను కొనసాగిద్దాం, అంబేడ్కర్ గారు అందించిన స్ఫూర్తిని ప్రతీ ఒక్కరూ తీసుకోవాలి, రేపు భవిష్యత్తు తరాలకు అంబేడ్కర్ గారు రాజ్యాంగం ద్వారా మనందరికీ అందించిన ప్రతిఫలాలను ప్రతీ ఒక్కరం ప్రజల్లోకి తీసుకుని వెళ్లాల్సిన అవసరం ఈ సభ ద్వారా ఉందని గ్రహించి ముఖ్యమంత్రి గారు ఈ కార్యక్రమం పైన మాట్లాడదాం, తరువాత ఇంకా అనేక అంశాలను ప్రస్తావన చేద్దాం అన్నారు. అధ్యక్షులుగా ఉన్న మీరు ప్రతిపక్ష సభ్యులకి విజ్ఞప్తి చేశారు. సహచర శాసన సభ్యులు విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి గారు విజ్ఞప్తి చేశారు. ఎవరు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ఆయన

***మనస్తత్వం ద్వారా, ఆయన *** విధానాల ద్వారా ఈ సభనే అడ్డుకుని సభలో ఎలాంటి కార్యక్రమాలు రూపొందించకుండా ఉండాలి, నేను చెప్పిందే నడవాలనే అహంకార ధోరణి, ఆధిపత్య ధోరణితో అంబేడ్కర్ గారి గురించి మాట్లాడటానికి ఇష్టం లేక ఆయన అగ్ర కులస్తుడనే అహంకార ధోరణి ఏదైతే ప్రతిపక్ష నాయకునికి ఉందో ఆ ధోరణి ప్రదర్శిస్తూ ఈరోజు మాట్లాడటానికి ఇష్టం లేకే, ప్రజలను మభ్యం పెట్టడం కోసం సస్పెండ్ అయ్యే విధంగా సభా కార్యక్రమాలను అడ్డుకోవడం, సభా నియమాలను అతిక్రమించడం, సభా సంప్రదాయాలను మంటగొల్పడం ద్వారా వారి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేసారని మనమందరం గ్రహించాలి.

ముఖ్యమంత్రి గారు అనేక నిర్ణయాలు తీసుకున్నారు. రాబోయే రోజుల్లో అమరావతి అనే ఒక మహా నగరాన్ని, ఒక అద్భుత నగరాన్ని, ఒక అద్భుతమైన రాజధానిని నిర్మాణం చేసుకునే దశలో అంబేడ్కర్ గారి మ్యూజియంను, అంబేడ్కర్ గారి తాలూకు జీవిత విశేషాలను, అంబేడ్కర్ గారు పుట్టినప్పటి నుంచి వారు నిష్క్రమించే వరకూ వారు చేసిన అన్ని కార్యక్రమాలను ఒక ఎగ్జిబిషన్ రూపంలో, ఒక పార్కు రూపంలో ఆయన నిలువెత్తు విగ్రహాన్ని పెడుతూ ఆయన తాలూకు జ్ఞాపకాలకు అనుగుణంగా ఒక మంచి స్మృతిని రూపొందించే విధంగా అమరావతిలో మంచి నిర్మాణాన్ని చేపడదామని ఈరోజు ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయానికి నేను మనసా, వాచా ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

ప్రతీ జిల్లా కేంద్రంలో కూడా అంబేడ్కర్ గారి భవంతులు నిర్మించాలని వారు తీసుకున్న నిర్ణయం చాలా మంచి నిర్ణయం. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అంబేడ్కర్ గారి పేరు చెబుతూ దళితుల ఓట్ల కొరకు ఓటు బ్యాంకు రాజకీయాలు చేశారు తప్ప దళితులకు ఏనాడూ అంబేడ్కర్ గారి స్ఫూర్తిని కొనసాగించే కార్యక్రమాలను ఎన్నడూ చేసిన పరిస్థితులు లేవు. గత పది సంవత్సరాల కాలంలో ఏదైతే దళితుల కోసం సబ్‌ప్లాను మేము పెట్టాం, సబ్‌ప్లానులో ఉన్నటు వంటి అన్ని నిధులను వారికే ఖర్చు పెడతామని చెప్పి కొన్ని వేల కోట్ల రూపాయలు సుమారు రూ.22,000 కోట్లు దారి మళ్లించి ఇతర కార్యక్రమాలకు వినియోగించుకున్నారు. వారి అవినీతి కార్యక్రమాలకు, అక్రమ కార్యక్రమాలకు, దోపిడీలకు వినియోగించుకున్న చరిత్ర కాంగ్రెస్ పార్టీకుంది. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు పూర్తైంది. ఈ శాసన సభలో రాజ్యాంగం అందించిన స్ఫూర్తితో శాసన సభలో సబ్‌ప్లాను చట్టాన్ని తూచా తప్పకుండా అమలు చేస్తూ ఈ బడ్జెట్‌లో కొన్ని వేల కోట్ల రూపాయలను, బిసి సబ్‌ప్లాను గానీ, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాను గానీ అలాగే మైనారిటీ వెల్ఫేర్ కోసం గానీ, క్రిస్టియన్ మైనారిటీల కోసం గానీ, ముస్లిం మైనారిటీల

*** Expunged as ordered by the Chair

కోసం గానీ, కాపుల కోసం గానీ, బ్రాహ్మణుల కోసం గానీ, కుల, మతాల బేధం లేకుండా అన్ని వర్గాల వారికి సమాన న్యాయం కావాలి, సామాజిక న్యాయం జరగాలి, ప్రతీ ఒక్కరూ ఆనందంగా ఉండాలి, ప్రతీ ఒక్కరూ పేదరికం లేని సమాజం చూడాలని మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు తీసుకున్న నిర్ణయాలు, చేస్తున్న కార్యక్రమాలు ఈరోజు సభ ద్వారా ప్రజానీకానికి తెలియచేసే అవకాశం, ప్రజానీకానికి ఈ ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను వినియోగించుకోవలసిన అవసరం ఉందని ఈ సభ ద్వారా తెలియచేస్తున్నాను.

2.20 PM

ఈ రోజు సబ్‌ప్లాన్‌లో మనం చూసుకుంటే ఈరోజు దళితులకు కేటాయించిన నిధులను ప్రతి పైసా కూడా దళితులకు ఖర్చు పెడుతూ, అలాగే గిరిజనుల కోసం కేటాయించిన నిధులను గిరిజనుల కోసం ఖర్చు పెడుతూ, అలాగే బీసీల కోసం కేటాయించిన నిధులను బీసీల కోసం ఖర్చు పెడుతూ, అలాగే మైనారిటీలకు కేటాయించిన నిధులను మైనారిటీలకు ఖర్చు పెడుతూ, వారి ఆర్థిక పురోభివృద్ధికి, వారి ఆర్థిక ప్రగతికి, వారి సంక్షేమానికి కట్టుబడి ఏదైతే అంబేద్కర్ గారు రాజ్యాంగంలో ఏదైతే వారు విశదీకరించారో, ఏదైతే వారు నొక్కి చెప్పారో వారి అభ్యున్నతి కోసం ఈరోజు మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు చేసే కార్యక్రమాలను మనందరం కూడా ఈ సభ ద్వారా చర్చ జరిపి వాంకి అవి సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వ పరంగా ఆలోచన చేస్తున్నారు. ప్రతిపక్ష సభ్యులు ఈ చర్చలో పాల్గొని ఈ రాష్ట్రంలో ఇంకా ఏమైనా మంచి కార్యక్రమాలను చేపట్టడం కోసం, అంబేడ్కర్ గారిచ్చిన ఆ స్ఫూర్తిని ఇనుమడింపజేయడం కోసం, ఏవైనా నిర్మాణాత్మకమైన సలహాలను ఇస్తారేమోనని అందరం ఆశించాం. కనీసం వాళ్లు అంబేడ్కర్ గారిని కూడా విడిచి పెట్టకుండా రాజకీయ లబ్ధి కోసం తన ఆర్థిక ప్రయోజనాల కోసం, రాజకీయ లబ్ధి కోసం రాజ్యాంగ నిర్మాత అయిన అంబేడ్కర్‌గారిని కూడా విడిచి పెట్టకుండా ఈరోజు వాడుకున్నటువంటి ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్‌రెడ్డి గారు. ఈరోజు ఆయనకు అంబేడ్కర్ గారంటే గౌరవం లేదు. రాజ్యాంగం మీద విశ్వాసం లేదు. రాజ్యాంగం ద్వారా ఏర్పడిన ఈ చట్టసభల్లో చేసే కార్యక్రమాల మీద ఆయనకు నమ్మకంలేదు. ఇవేమి లేకుండానే ఒక **సైకో** మనస్తత్వం గల జగన్మోహన్‌రెడ్డి గారు, ఇక్కడ ప్రతిపక్ష నాయకుడిగా ఉండడం మన దురదృష్టం. కొత్తగా ఎన్నికైన శాసనసభ్యులు ఎన్నో ఆశలతో ఈరోజు సభల్లో అడుగుపెడుతున్నారు. ఈ రాష్ట్రంలో అనేక సమస్యలున్నాయి. ఈ రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ సభలో చర్చల ద్వారా, ఒక ఫలవంతమైన చర్చల ద్వారా ఈ సభలో అన్ని పక్షాల సభ్యులు చర్చించి వాటి పరిష్కారం కోసం ఒక సమగ్రమైన విధానాన్ని రూపొందించి ప్రజా సంక్షేమం కోసం వారి అభివృద్ధి కోసం ముందుకు నడవాలని మన ముఖ్యమంత్రి గారు యోచన చేస్తున్నటువంటి ఈ దశలో

గౌరవ ప్రతిపక్షం అగౌరవంగా ఇక్కడ ప్రవర్తిస్తూ స్పీకర్ ఛైర్ తాలుకు విలువనుగానీ, స్పీకర్ గారికి ఉన్న గౌరవాన్ని, ప్రతిష్టను కూడా మంటగలిపే విధంగా ఈ సభలో ప్రవర్తించడం అత్యంత హేయకరమైన చర్య. దీనిని సభ్యసమాజం కూడా తప్పనిసరిగా గమనిస్తుంది. ఆయన మనస్తత్వం మనందరికీ తెలుసు. ఆయనకు ఉన్నది క్రిమినల్ రికార్డు. ఈరోజు మన ముఖ్యమంత్రి గారికి చికాగోలో ఉన్న యూనివర్సిటీ ఆయన తాలుకు పరిపాలనా సామర్థ్యం మీద ఆయనకు ఉన్న అపారమైన అనుభవంతో ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం కోసం ఆయన చేస్తున్న కృషి మీద ఈరోజు చికాగో యూనివర్సిటీ డాక్టరేటు ఇస్తామని చెప్పి వారంతట వారుగా ఎన్నో సర్వేలు చేసుకొని వారు ఇన్ఫర్మేషన్ తెప్పించుకొని, ఎక్కడో ఈ ఖండానికి అవతల దూరంలో ఉన్న అవతల ఖండంలో ఉన్న వారు గుర్తించి, మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి డాక్టరేటును ప్రధానం చేస్తుందంటే, మరి ప్రతిపక్ష నాయకుడికి ఉన్న హోదాలు ఏమిటీ? ఆయన తండ్రి ఆరోజు చదువుకోరా నాయనా అని అమెరికా పంపిస్తే చదువు లేకుండా చదువుకోకుండా నాలుగు నెలల్లోనే మళ్లీ ఇండియాకు తిరిగొచ్చి ఇక్కడ అనేక కార్యక్రమాలను చేశాడు. మనందరికీ తెలుసు. మరి ఆ రోజు ఆయన తండ్రి చనిపోయినప్పుడు ఈయన ఎక్కడ ఉన్నాడు? ఏమి చేస్తున్నాడు? ఇటువంటివన్నీ కూడా ఆయన క్రిమినల్ పరిస్థితిని తెలియజేస్తున్నది. ఆయన తాలుకు వ్యవహార శైలి, విలువలు లేని తనం, ఇవన్నీ కూడా ఈరోజు ఈ సభలో ఆయన ప్రదర్శిస్తున్నాడు. ఈ సభ ద్వారా నేను వారికి ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నాను. గౌరవ ప్రతిపక్ష నాయకుడుగారు ఈ సభ తాలుకు సంప్రదాయాలను ఇనుమడింపజేసే విధంగా ఈ సభా గౌరవాన్ని పెంపొందించే విధంగా డా.బి.ఆర్. అంబేడ్కర్‌గారు ఏ స్ఫూర్తితోనైతే ఈ రాజ్యాంగాన్ని అహర్నిశలు కష్టపడి, ఈరోజు ప్రపంచంలోనే ఒక అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఈరోజు పరిఢవిల్లుతుందంటే అది డా.బాబా సాహేబ్ అంబేడ్కర్ గారు మనకు ఇచ్చిన ఆ రాజ్యాంగ స్ఫూర్తి ఆ రాజ్యాంగమే తప్ప ఇది ఏ ఒక్కరి తాలుకు వ్యక్తిత్వమో కాదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

మనం నిన్న కూడా పేపర్లో చూశాం. మనకు ఏనాడో ఇక్కడ హక్కులు కల్పించబడ్డాయి. ఇక్కడున్న మహిళలకు ఓటేసే హక్కు ఉంది. 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికీ ఆ హక్కు ఉంది. కానీ మన ప్రక్కనే ఉన్న దుబాయ్ దేశంలో నిన్న మొన్నటి వరకు మహిళలకు కనీసం ఓటేసే హక్కు కూడా లేదు. ఈ మధ్యనే వారికి ఆ హక్కును కల్పించారు. అంటే ఆనాడే అప్పుడే అంబేడ్కర్ గారు ముందు చూపుతో అన్ని వర్గాల వారికి సమానమైన అవకాశాలు ఉండాలి. అందరికీ అన్ని హక్కులు కల్పించబడాలని ఒక స్ఫూర్తినిచ్చి మనందరినీ నడిపించిన గౌరవ అంబేడ్కర్ గారికి నేను నివాళులర్పిస్తూ, వారు అందించిన రాజ్యాంగ స్ఫూర్తి ఏదైతే ఉందో రాజ్యాంగంలో పొందుపరచిన అంశాలు ఏవైతే ఉన్నాయో, ఈ చట్టసభల్లో ఉన్న ప్రతి ఒక్క సభ్యుడు తూచా తప్పకుండా అమలు చేసి, వాటిని ఆచరిస్తూ అనుసరిస్తూ సభ్య సమాజానికి

మార్గనిర్దేశకులుగా నిలవాలని ప్రతి ఒక్కరినీ ఈ సభ ద్వారా కోరుకుంటూ సెలవు తీసు కుంటున్నాను.

శ్రీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ (తెనాలి): అధ్యక్షా, ఈరోజు అనేక మంది పెద్దలు అంబేడ్కర్ గారి 125వ జయంతి సందర్భంగా రాజ్యాంగ దినోత్సవంగా మన ముఖ్యమంత్రి గారు ఒక పొలిటికల్ కన్‌సర్న్‌తో నిజమైన రాజకీయ పార్టీగా పార్లమెంటులో చర్చించిన తర్వాత రాష్ట్రం కూడా దీంట్లో భాగంగా చర్చించాలనే ఒక ఆలోచన రావడమనేది, అలాంటి రాజకీయ పార్టీలో నాకు స్థానం లభించడమనేది నిజంగా ఒక భారతీయుడిగా గర్వించదగ్గ అంశంగా నేను భావిస్తున్నాను. ఎందుకంటే మన భారతదేశం రాజ్యాంగాన్ని పొందుపరుచుకొని 65 సంవత్సరాలు అయింది. 65 సంవత్సరాల తర్వాత కూడా ఈ సమాజంలో అనేక రకాలైన అస్పృస్యత, అసమానతా అగాధాలు, కులాలు, మతాలు, వర్గాలతో రాజ్యాంగానికి విఘాతం కలిగే సందర్భంలో 125 సంవత్సరాలుగా ప్రజల యొక్క భారతీయ సంతతి మొత్తంలో కూడా ఆయన గుర్తుండే వ్యక్తిగా భారత రాజ్యాంగాన్ని పొందుపరచుకుంటుంటే, ఆ భారత రాజ్యాంగానికి దురదృష్టవశాత్తు అనేక సందర్భాల్లో చాలా రకాలుగా విఘాతం కలుగుతున్న అంశాలను మనం చూస్తున్నాం. ఇప్పటి వరకు మనల్ని పరిపాలించిన పాలకులు కొన్ని సందర్భాల్లో భారత రాజ్యాంగాన్ని వాళ్ల స్వార్థం కోసం ఉపయోగించుకున్న సందర్భాలు ఉన్నాయి. బ్లాక్ డేగా ప్రకటించుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. ఈరోజున అంబేడ్కర్ గారి 125 సంవత్సరాల జయంతి సందర్భంగా ఈ రాజ్యాంగాన్ని ఒక రకంగా ఇంతటి చర్చ అనేది ఒక పునః సమీక్షగా భావించే భావం కలిగేలాగా మాట్లాడిన వ్యక్తులందరికీ తమరి ద్వారా ధన్యవాదాలను తెలుపుకుంటున్నాను.

ఎందుకంటే మనకున్న భారత రాజ్యాంగం అతి పెద్ద రాజ్యాంగం. It is a Longest written Document. This is not anywhere in the World. అలాంటి భారత రాజ్యాంగం. ఈరోజు అనేక అమెండ్‌మెంట్స్‌తో మనం కొన్ని కొన్ని ఎక్సెప్షన్స్‌ని లూప్‌హోల్స్‌ని ఎక్స్‌ప్లాయిట్ చేసుకునే విధంగా జరుగుతున్న సందర్భంలో మనం ఈరోజున ఒక పవిత్రను తీసుకురావాల్సిన అవసరం ఉంది.

**మ. 2.30**

మనకున్న మత సంబంధమైన గ్రంథాలన్నింటి కంటే కూడా అతి పవిత్రంగా భావించే ఈ రాజ్యాంగ సంపుటి అందరికి ఉపయోగపడేలాగా ఏ ఉద్దేశంతోనైతే ఆనాడు ఈ రాజ్యాంగాన్ని పొందుపర్చుకున్నామో, ఎవరికోసమైతే పొందుపర్చుకున్నామో, దేనికోసమైతే పొందుపర్చు కున్నామో అలాంటి ప్రయోజనం అందరికి చేకూరేలాగా, అన్ని వర్గాలకు ఉపయోగం కల్గేలాగా

చేసిన రాజ్యాంగ రచన ఈరోజున కొంత తప్పుదారి పట్టే అంశాలను మనం సరిదిద్దినట్లైతే, ఆ సరిదిద్దడానికి ఒక అవకాశాన్ని ఈరోజున మనం పొందుపర్చుకున్నట్టుగా కనిపిస్తోంది. మాటలకు పరిమితం కాకుండా సమాజంలో ఉన్న అస్పృశ్యతను ఈరోజుకు కూడా మనం రూపుమాపలేకపోయాం. గతంలో కూడా ఈ సభ ద్వారానే మనం ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు జస్టిస్ శ్రీ పున్నయ్య కమీషన్ ద్వారా ఆయన ఏవైతే ప్రతిపాదించారో వాటినన్నింటిని కూడా ఏకగ్రీవంగా ఆమోదించిన సభ ఇదే. అందుకే మళ్లీ మనం అలాంటి ఆలోచన చేసి ఆయన గారి జన్మదినమైన ఏప్రిల్ 14వ తారీఖు లోపల చేయవల్సిన కార్యక్రమాలను ఒక నిర్ధిష్ట ప్రణాళిక ద్వారా, ఒక ఆలోచన చేయడానికి ప్రయత్నం చేస్తున్న గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలుపుకుంటూ, ఇదే సందర్భంలో మనం ఈరోజున ఒక social change ని expect చేస్తున్నాం. ఇంకా ఆచరణ జరగలేదు. దాన్ని కూడా మనం గమనంలోకి తీసుకోవాల్సిన అవసరముంది. మనమెవరమైతే ప్రభుత్వంలో ఉన్నామో, ఆ పాలకులు ఎక్కడైనా తప్పు చేసినప్పుడు కూడా judicial review ని కూడా ఏర్పర్చిన ఘనత డా.బి.ఆర్.అంబేడ్కర్ గారిదే. ఎందుకంటే ఆర్టికల్ 226 ద్వారా గానీ, ఆర్టికల్ 32 ద్వారా గానీ ఒక రివ్యూని, ఒక సమీక్షను చేసుకునే అవకాశాన్ని కల్పించాయి. ఎక్కడైనా పాలకులు తప్పు చేస్తే దానివల్ల ఈ భారత రాజ్యాంగానికి ముప్పువాటిల్లి అసమానతలు పెరగడానికి ఆస్కారం లేకుండా ఉండటానికి గానూ ఆ judicial review ను కూడా ఏర్పాటు చేసుకున్న డా.బి.ఆర్. అంబేడ్కర్ గారిని మనం ఎప్పుడు కూడా గౌరవించుకోవాల్సిన అవసరముంది. ఆ గౌరవాన్ని ఈనాటి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ద్వారా మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు తీసుకున్న నిర్ణయాన్ని నేను సమర్ధిస్తూ, ఈ అవకాశం కల్పించిన మీకు నా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి (కోవూరు): థ్యాంక్యూ సార్, నవ భారత నిర్మాత, సమ సమాజాన్ని ముందుకు తీసుకువెళ్లడం కోసం, నవ జాతి నిర్మాణం కోసం అహర్నిశలు తనకు కష్టమైనటువంటి జీవితాన్ని అనుభవించినటువంటి మహానుభావులు డా.బి.ఆర్. అంబేడ్కర్ గారు. వారి యొక్క 125 వ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఈరోజున మన భారత పార్లమెంట్‌లో రెండు రోజుల పాటు వారి జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని చర్చించడమనేది భారత దేశ చరిత్రలో ఒక మైలు రాయిగా నిలబడిపోతుందని సవినయంగా ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, దరిదాపు ఒకటిన్నర రోజు పాటు ఈ సభలో ప్రతిపక్ష పార్టీ సభ్యుల యొక్క తీరు అత్యంత హృదయ విదారకంగా ఉంది. ఒక ప్రతిపక్ష నాయకుడు ఒక నేరగాడైతే, నేరాల్లో ఉన్నటువంటి వ్యక్తి ఈ సమాజం పట్ల, ఈ సమాజంలో ఉండే రాజ్యాంగం పట్ల, ఈ సమాజంలో

ఉండే ప్రజల పట్ల ఏ మాత్రం కూడా బాధ్యత లేకుండా ఈ చట్ట సభలో ప్రవేశించేటప్పుడు భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసి ఈ సభకు వచ్చిన తరువాత కూడా, ఈ రోజున గౌరవ ముఖ్యమంత్రి గారు, రాష్ట్ర ప్రభుత్వం డా.బి.ఆర్.అంబేడ్కర్ గారి జయంతి ఉత్సవాన్ని ఎంతో అద్భుతంగా నిర్వర్తించాలనే ఉద్దేశంతో వారు ప్రతిపాదనలను సభ ముందు ఉంచిన క్రమంలో, ప్రతిపక్షపార్టీ సభ్యులు డా.బి.ఆర్.అంబేడ్కర్ గారి అంశాన్ని సభలో చర్చకు అంగీకరించకుండా ఈ సమాజాన్ని అగౌరపరిచారనే విషయాన్ని సవినయంగా ఈ సభకు మనవి చేస్తున్నాను. డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు చూపించినటువంటి మార్గంలో సమ సమాజ నిర్మాణం జరగాలి, పేదరిక నిర్మూలన జరిగి సమాజంలో ఉన్నటువంటి అసమానతలు తొలిగిపోవాలనే ఉద్దేశంతో ఏదైతే మన ప్రియతమ ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సిద్ధాంతం ఉందో, అది డా.బి.ఆర్.అంబేడ్కర్ గారి స్ఫూర్తితో ఈ సమాజంలో ఉన్నటువంటి అసమానతలు తొలిగిపోవాలనే లక్ష్యంతో ముందుకు పోవడం జరుగుతోంది. అటువంటి పరిస్థితుల్లో గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్నటువంటి నిర్ణయాన్ని మనస్ఫూర్తిగా సమర్థిస్తూ, ప్రతిపక్షపార్టీ సభ్యుల యొక్క తీరు ఈ సభ్య సమాజం తలదించుకునే పరిస్థితుల్లో ఉందని కూడా ఈ సందర్భంగా నేను సవినయంగా మనవి చేస్తున్నాను.

(ఆ సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రి సభలో అడుగుపెట్టారు. అదే సందర్భంలో అధికార పార్టీ సభ్యులు వారి స్థానాల్లో నిల్చొని గౌరవ ముఖ్యమంత్రి గారికి నమస్కరించారు)

అధ్యక్షా, కేవలం ఐదు రోజులు మాత్రమే జరుగుతున్న అసెంబ్లీ శీతాకాలపు సమావేశాల్లో అనేక గంటల పాటు సభను జరగనీయకుండా స్థంభింపజేస్తూ సభను అడ్డుకునే ప్రయత్నం చేసి, ఈ సభ నిర్వహణకు ఆటంకం కల్గించినటువంటి వాళ్లను తప్పనిసరిగా ప్రజలు గమనించి తగు రీతిలో బుద్ధిచెప్పాల్సిన అవసరం కూడా ఉందనే విషయాన్ని నేను మనవి చేస్తున్నాను. సమాజంలో అనేక రకాలుగా వెనుకబడినటువంటి జాతులున్నాయి. ఈ జాతులకు సంబంధించిన అనేక బలహీన వర్గాలున్నాయి. అదే విధంగా ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన సభ్యులు సభలో ఉన్నారు. ప్రతిపక్షపార్టీలో ఉన్నటువంటి సభ్యులు విజ్ఞతను మర్చిపోయి ఎవరైతే వాళ్లకు ఈరోజున స్ఫూర్తి ప్రదాతగా రాజ్యాంగం ద్వారా ఈ చట్ట సభలో అడుగుపెట్టడానికి అవకాశం కల్పించారో, అటువంటి మహనీయుడిని కూడా ప్రక్కనబెట్టి కనీస ఆలోచన కూడా లేకుండా ఈ కార్యక్రమానికి అడ్డుతగలడమనేది అత్యంత బాధాకరమైన విషయమని సవినయంగా ఈ సందర్భంలో మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తూ, గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ, నాకు మాట్లాడే అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: గౌరవ ముఖ్యమంత్రి గారు...........

శ్రీ నారా చంద్రబాబునాయుడు (కుప్పం): అధ్యక్షా, ఈరోజు అసెంబ్లీలో అంబేడ్కర్ గారి యొక్క 125 వ జయంతి సందర్భంగా చాలా మంది సభ్యులు స్ఫూర్తిదాయకమైన సందేశాలిచ్చారు. అదే విధంగా కొంత మంది కొన్ని ఇబ్బందులు క్రియేట్ చేసినా మనకుండే పవిత్రను చాటుకోవడానికి గాను అంబేడ్కర్ గారి పైన మనకుండే గౌరవాన్ని చాటుకోవడానికి ఈరోజున మనం ముందుకుపోయాం. ఈ సందర్భంగా ఈ చర్చలో పాల్గొన్న వారందరికి కూడా మరొకసారి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అదే మాదిరిగా ఈరోజున మనమంతా ఆలోచించాల్సింది ఒకటే. ఈ రాష్ట్రంలో, ఈ దేశంలో రాజ్యాంగం పైన, ప్రజాస్వామ్యం పైన గౌరవం ఉండేవాళ్లందరు కూడా దీన్ని క్షుణ్ణంగా చదువుకోవడమే గాకుండా చైతన్యవంతులు కావాల్సిన అవసరముంది. ఈరోజున ఇక్కడ ఉన్న వాళ్లు గానీ, దేశంలో ఉండే వాళ్లు గానీ ఒక చైతన్యం రావడం కోసం ప్రయత్నించాలి. అంతేగాకుండా స్వాతంత్ర్యం వచ్చిన తరువాత బడుగు, బలహీన వర్గాలకు పెద్దయెత్తున న్యాయం జరిగిందంటే అందుకు కారణం ఆరోజున ఆ మహానుభావుడు దూరదృష్టితో ఆలోచన చేసి, రిజర్వేషన్లు కల్పించడం జరిగింది. అంతేగాకుండా ఆర్థిక అసమానతలు తగ్గించే విధంగా రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకుపోవాలని కూడా ఆయన చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. అయితే, అనేక ప్రభుత్వాలు వచ్చినా ఇంకా మనం చేయవల్సిన పనులు కూడా చాలా మిగిలిపోయాయి. అవే విషయాలను మనం ఒకసారి మాట్లాడుకున్నాం. ఈరోజున తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చాలా స్పష్టంగా రాబోయే రోజుల్లో ఏవైతే ఆర్థిక అసమానతలు తగ్గించాలనుకుంటున్నామో అందుకు పూర్తిగా కట్టుబడి ఉంటామని తెలియజేస్తున్నాను. ఈ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలకు పూర్తిగా అండగా ఉండి అన్ని విధాలుగా ఆదుకుంటామనే విషయాన్ని మరొకసారి ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేస్తున్నాను.

(సభలో అధికారపక్షం వైపు నుంచి చప్పట్లు వినిపించాయి)

అదే సందర్భంలో కొంత మంది సభ్యులు మాట్లాడారు. కొన్ని విషయాలను చెప్పారు. కొంత మంది అగ్రవర్ణాల్లో కూడా పేదవారున్నారు. వారిని కూడా ఆదుకోవాలన్నారు. ఇప్పటికే అగ్రవర్ణాల్లో ఉండే పేద వర్గాలకు చెందిన విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు గానీ, రేషన్ బియ్యం గానీ, పెన్షన్లు గానీ ప్రభుత్వం ఇస్తోంది. ఒక ప్రక్కన బడుగు, బలహీన వర్గాలను ఆదుకోవడంతో పాటు, అగ్రవర్ణాల్లో ఉండే పేదరిక నిర్మూలనకు ఈ ప్రభుత్వం పనిచేస్తోందని కూడా చాలా స్పష్టంగా హామీ ఇస్తున్నాను. అవసరమైతే దాన్ని ఇంకా ఏ విధంగా ఇంప్రూవ్ చేయాలో ఆ విధంగానే ఇంప్రూవ్ చేస్తామని కూడా హామీ ఇస్తున్నాను.

2.40 pm

అవసరమైతే ఏవిధంగా మెరుగు పరచాల్సి ఉందో ఆవిధంగా మెరుగు పరుస్తామని హామీ ఇస్తున్నాను. ఇలాంటి స్ఫూర్తి దాయకమైన నాయకుల జీవిత చరిత్ర, వారు చేసిన త్యాగం విద్యార్థులకు పాఠ్యాంశాలుగా పుస్తకాల్లో చేర్చినట్లైతే బాగుంటుందని చాలామంది గౌరవ సభ్యులు కోరుకుంటున్నారు. ఒక్కొక్కసారి దేశ నాయకుల యొక్క పాత్రలు చూసినప్పుడు మన పిల్లలో స్ఫూర్తి వస్తుంది, ఇంతకు మునుపు social values కింద, moral values కింద పుస్తకాలు ఉండగా అవన్నీ నేడు కనుమరుగయ్యే పరిస్థితి కనిపిస్తోంది. అవన్నీ మళ్లీ revive చేయాల్సిన అవసరం ఉంది. ఇప్పుడే మంత్రిగారిని నేను కోరుతున్నాను, డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ గారి జీవిత చరిత్రను, ఆయన చేసిన మేలును పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని కోరుకుంటున్నాను, అమలు చేస్తామని హామీ ఇస్తున్నాను.

(ఈ సందర్భంలో అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు. )

అంతే కాకుండా అటువంటి స్ఫూర్తి దాయకమైన నాయకులు ఇంకా ఎవరైతే ఉన్నారో అటువంటి నాయకుల చరిత్ర, వారు చేసిన సేవల్ని కూడా పాఠ్యపుస్తకాల్లో చేర్చినట్లైతే, పిల్లల్లో నూతన చైతన్యం వస్తుంది, అది కూడా చేయాల్సిన అవసరం ఉంది దానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలియజేసుకుంటున్నాను. నూతన రాజధాని అమరావతిలో 10ఎకరాల భూమిలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ గారి స్ఫూర్తి భవనాన్ని ఏర్పాటు చేస్తాం. అందులో అంబేడ్కర్ గారి స్ఫూర్తి, ఆయన చేసిన సేవలు, చరిత్ర కనిపించే విధంగా ఒక మ్యూజియంను ఏర్పాటు చేస్తాం. ఎవరైనా సరే అక్కడకు వచ్చి చూసిన వారికి ఒక స్ఫూర్తిని రేకెత్తించే విధంగా ఒక మ్యూజియంను ఏర్పాటు చేస్తామని తెలియజేసుకుంటున్నాను. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అంబేడ్కర్ భవనాలు ఉండే విధంగా చర్యలు తీసుకుంటాం. ప్రస్తుతం ఏయే జిల్లాల్లో లేవో, అక్కడ అంబేడ్కర్ భవనాలు నిర్మిస్తాం. ఇదే కాకుండా ప్రతి ఒక్కరిలో అంబేడ్కర్ స్ఫూర్తిని, రాజ్యాంగ స్ఫూర్తిని, ఆయన చూపిన దూరదృష్టిని, చేసిన త్యాగాన్ని ప్రస్ఫుటంగా ప్రతిబింబించే విధంగా, ఏ విధంగా ప్రజల్లో చైతన్యం తీసుకు రావాల్సి ఉందో ఆ కార్యక్రమాలు చేస్తాం. ఇప్పటినుండి 2016 ఏప్రిల్ 14వ తేదీ వరకు ఈ కార్యక్రమాలు చేసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ గారి 126వ పుట్టిన రోజు పండుగను చేసుకొని, ఆయనకు ఘనమైన నివాళి అర్పిస్తామని తెలియజేసుకుంటున్నాను.

ఇది ఒక శుభ సందర్భం. ఈ శుభ సందర్భంగా మంచి పనులు చేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వానికి ఇబ్బందులు ఉన్నాయి అందరికి తెలుసు, ఉన్నాకూడా కొన్నికొన్ని సమస్యల్ని పరిష్కారం చేసుకుంటూ పేద వారి సంక్షేమం కోసం అధిక ప్రాధాన్యతను ఇచ్చాం. వారి అభివృద్ధికి ప్రాధాన్యతను ఇచ్చాం. ఉద్యోగస్తులకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా చేస్తున్నాం.

ఆ సందర్భంగా ఈరోజు అంగన్ వాడీ వర్కర్స్ గురించి ఒక స్టేట్‌మెంట్ ఇవ్వాలని అనుకుంటున్నాను. ఎందుకంటే అంబేడ్కర్ గారికి ఘనమైన నివాళులర్పించాలంటే బడుగు, బలహీన వర్గాల వారికి, దిగువున పనిచేసే వారికి అండగా ఉండాల్సిన అవసరం ఉంది, నాలెక్క ప్రకారం అయితే అంగన్ వాడీ వర్కర్స్ పనిచెసేది పేద, చిన్న పిల్లలకోసం పనిచేస్తున్నారు. వీరికి మేలు చేయడం కోసం జీఓ నెంబరు 1469 కింద ఒక క్యాబినెట్ సబ్ కమిటి వేశాం. క్యాబినెట్ సబ్ కమిటి కొన్ని రికమండేషన్స్ ఇచ్చింది. అవి అధ్యయనం చేశాం. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కొన్ని పాలసీలు కూడా మార్చారు. మార్చిన పాలసీ ప్రకారం 60:40 నిష్పత్తిని తీసుకువచ్చారు. ఒకప్పుడు 90:10గా పెట్టి ఒక fixed పెట్టి దానికంటే ఎక్కువ మీరు ఇవ్వాలన్నారు, మొత్తం వ్యయం రాష్ట్ర ప్రభుత్వమే భరించాలన్నారు. ఇటీవలి కాలంలో కేంద్రప్రభుత్వం ఆలోచించి 60:40 నిష్పత్తి చేశారు. ఇంకా పెంచితే మనమే భరించాల్సి వస్తుంది అయినా ఫరవాలేదు. పేద బడుగు బలహీన వర్గాల వారికోసం పనిచేస్తున్న అంగన్ వాడీ వర్కర్ల కోసం నెలకు రూ.4,200/- నుండి రూ.7,000/-లకు పెంచుతున్నాం.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు. )

అంటే దగ్గర దగ్గర రూ.2,700/-ల పైన పెంచుతున్నాం. మినీ అంగన్ వాడీ వర్కర్లుకు రూ.2,950/- ఇప్పటి వరకు వస్తుండగా, ఆ మొత్తం రూ.4,500/-లకు పెంచుతున్నాం. అంగన్‌వాడి హెల్పర్లకు రూ. 2,200/-ల నుండి రూ. 4,500/-లకు పెంచుతున్నాం. ఈరోజు కొన్ని ఇబ్బందులు ఉన్నప్పటికి అధిగమించాల్సిన అవసరం ఉంది. ఈ Enhance చేసిన Honorarium 01-04-2016 Next Budget నుండి fulfill చేస్తామని వారందరికి హామీ ఇస్తున్నాను. అమలు చేస్తామని తమకు తెలియజేసుకుంటున్నాను. అదేవిధంగా దీనివల్ల 48,770 అంగన్‌వాడీ వర్కర్స్‌కు 6,837 మిని అంగన్‌వాడీ వర్కర్స్‌కు, లబ్ధి చేకూరే అవకాశం ఉంటుంది, లక్ష రూపాయల పైన లబ్ధి చేకూరే అవకాశం ఉంది. ఈరోజు Financial commitment చూస్తే, existing Honorarium వల్ల రూ.398.76 కోట్లు వస్తుంది. Honorarium పెంచిన దానివల్ల రూ.709.94 కోట్లు అవుతుంది. ఇందులో Government of India Share రూ.169.09కోట్లు, Government of Andhra Pradesh Share Rs.540.85 Crore. పెంచినందున రాష్ట్ర ప్రభుత్వంపై రూ.311.18కోట్లు అదనపు భారం పడుతుంది. అయినా ఫరవా లేదు. ఇంకో విధంగా ఆ భారాన్ని అధిగమించే కార్యక్రమాలు చేసి, పూర్తిగా అంగన్‌వాడీ వర్కర్స్‌ను, స్టాఫ్‌ను ఆదుకునే విధంగా ముందుకు పోతామని మీకు తెలియజేసుకుంటున్నాను. ఈరోజు డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ గారి జయంతి సందర్భంగా రాజ్యాంగ స్ఫూర్తితో మనం చర్చను ప్రారంభించాం. ఆయనను గుర్తుంచుకునేందుకు ఈ కార్యక్రమం చేస్తూ, మరోప్రక్క పేదపిల్లలను జాగ్రత్తగా చూసుకోమని చెబుతూనే వారికోసం

పనిచేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలను కూడా గౌరవించే విధంగా ఈ కార్యక్రమాలను చేపడుతున్నామని తెలియజేసుకుంటున్నాను. ఈ శుభసందర్భంలో సభలో సభ్యులకు విజ్ఞప్తి చేసుకునేదేమనగా ఇది ఒక రోజు కార్యక్రమం కాదు, నిరంతరం కొనసాగవలసిన కార్యక్రమం. స్ఫూర్తి దాయకంగా తీసుకునే కార్యక్రమం ఎవరైతే నాయకులు త్యాగాలు చేశారో అందరూ అంబేడ్కర్ లాంటి నాయకులు దేశంకోసం బడుగు, బలహీన వర్గాల వారికోసం బ్రహ్మాండమైన రాజ్యాంగాన్ని మనకు అప్పజెప్పారు. దానిని చిత్తశుద్ధితో అమలుచేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని తెలియజేసుకుంటున్నాను. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన తమకు, సభలో పాల్గొన్న ప్రతిఒక్కరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. 15నిమిషాలపాటు అనుమతి ఇస్తే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ గారికి నివాళులర్పించి మళ్లీ వస్తాం అధ్యక్షా.

**MR.SPEAKER ; The House is Adjourned for 15 Minutes.**

**(Then the House is adjourned for 15 minutes at 2.48 pm.)**

**3.10pm**

**(స్వల్ప విరామానంతరం సభ మధ్యాహ్నం గం.3.12 నిమిషాలకు మరల ప్రారంభమయింది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

MR. SPEAKER: Now, the Hon'ble Chief Minister will make a statement on "Call Money".

(ఈ సందర్భంలో ప్రతిపక్ష నేత శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి తనకు పాయింట్ ఆఫ్ ఆర్డర్‌కు అను మతించాల్సిందిగా గౌరవ సభాపతిని కోరారు)

(అదే సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు వెల్‌ను మరియు స్పీకర్ పోడియంను చుట్టిముట్టి తమ అధినేత పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తడానికి మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరగా, సభ్యులు శ్రీ కాకాని గోవర్ధనరెడ్డి మరియు శ్రీ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పాయింట్ ఆఫ్ ఆర్డర్ గురించి చెబుదామని మైకు అడుగుతుంటే మైకు ఇవ్వటం లేదు, ఇంతకన్నా అన్యాయం ఉందా సర్ అని, గొంతులు చించుకొని అడుగుతున్నామని అన్నారు. )

శ్రీ నారా చంద్రబాబునాయుడుః అధ్యక్షా, తేది.10.12.2015న విజయవాడకు చెందిన ఒక మహిళ విజయవాడ పోలీసు కమీషనర్‌కు ఫిర్యాదు చేస్తూ, శ్రీ ఎలమంచిలి శ్రీరామమూర్తి, అలియాస్ రాము అనే వ్యక్తి తనకు రూ.10 లక్షలు అప్పుగా ఇస్తానని వాగ్దానం చేసి మిగిలిన వారితో కలిసి తనపై లైంగిక వేధింపులకు గురి చేశారని, ప్రామిసరీ నోట్లు, చెక్కులు, స్టాంపు పేపర్లు రాయించుకున్నాడని ఫిర్యాదు చేసింది.

( స్పీకర్ పోడియం వద్దవున్న ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్ః స్టేట్‌మెంట్ కూడా వినరా?.. దయచేసి కూర్చోండి.. స్టేట్‌మెంట్ కూడా వినకుండా ఏమిటిది?....

( స్పీకర్ పోడియం వద్దవున్న ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింపు)

శ్రీ నారా చంద్రబాబునాయుడుః అంతేగాక అతను తనపై అత్యాచారం చేశాడని మరియు తన సహచరుల లైంగిక వాంఛలు కూడా తీర్చాలని ఒత్తిడి చేశాడని ఆవిడ తన ఫిర్యాదులో పేర్కొంది.

( స్పీకర్ పోడియం వద్దవున్న ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్ః స్టేట్‌మెంట్ పూర్తయ్యేంతవరకూ నో పాయింట్ ఆఫ్ ఆర్డర్.. సిఎం గారిని కంప్లీట్ చేయనీయండి.

( స్పీకర్ పోడియం వద్దవున్న ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింపు)

శ్రీ నారా చంద్రబాబునాయుడుః ఆ మహిళ ఇచ్చిన ఫిర్యాదును మాచవరం పోలీసు స్టేషన్ వారు తేది. 11.12.2015న క్రైం నెం.691/2015 కింద రిజిష్టరు చేసి, ఐపిసి సెక్షన్ 420, 376, 350 (4ఎ) (1)(2), 384, 509, 506, 34 రెడ్‌విత్ 120 (బి) ఐపిసి కింద కేసు నమోదు చేశారు. ఈ ఫిర్యాదుని దర్యాప్తు చేసిన పోలీసుల శాఖ ఈక్రింది వారిని నిందితులుగా పేర్కొంది. శ్రీ ఎలమంచిలి శ్రీరామమూర్తి అలియాస్ రాము – ఎ.1, తేది.13.12.2015న అరెస్ట్ చేయబడ్డారు. ఇతను ఈ కేసులో ప్రధాన నిందితుడు మరియు నిర్వాహకుడు. గతంలో మరొక నేరంలో కూడా ఈయన ముద్దాయి. పావులూరి రైతు భవానీ శంకర్ – ఎ.2,

తేది.17.12.2015న అరెస్ట్ చేయబడ్డారు. శ్రీ చెన్నుపాటి శీను –ఎ.3, మాజీ శాసనసభ్యులు శ్రీ వంగవీటి రాధాకృష్ణ మేనమామ. సత్యానందం, డి.ఇ., A.P. Transco, –ఎ.4, శ్రీ వెనిగండ్ల శ్రీకాంతం ఎ.1 కు వ్యాపార భాగస్వామి –ఎ.5, శ్రీ పెండ్యాల శ్రీకాంత్–ఎ.6, శ్రీ దూడల రాజేష్–ఎ.7, తేది.13.12.2015న అరెస్ట్ చేశారు. ఇతను ఉద్రిక్త స్వభావి మరియు గతంలో పలు క్రిమినల్ కేసుల్లో ఈయన ముద్దాయి. విజయవాడ కార్పోరేషన్ ఎన్నికల్లో 9వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేశారు.

( స్పీకర్ పోడియం వద్దవున్న ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింపు)

తేది.11.12.2015న Andhra Pradesh Director General of Police మరియు విజయవాడ నగర పోలీస్ కమీషనర్‌కు ఈ కేసుపై కఠిన చర్యలు తీసుకోమని ఆదేశాలిచ్చాను. వడ్డీ వ్యాపారుల వేధింపులకు గురైన వ్యక్తులు, సంస్థలు స్వేచ్ఛగా పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చని విజయవాడ నగర పోలీస్ కమీషనర్ మీడియా ద్వారా బహిరంగ ప్రకటన చేశారు.

(పోడియం వద్దవున్న పోడియం వద్దవున్న ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్: స్టేట్‌మెంట్ అయిపోయిన తర్వాత డిస్కషన్లో మీరు కూడా పార్టిసిపేట్ చేయవచ్చు. దయచేసి కూర్చోండి. స్టేట్‌మెంట్ అయిపోయినాక మాట్లాడవచ్చు. దయచేసి కూర్చోండి.

(పోడియం వద్దవున్న పోడియం వద్దవున్న ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింపు)

శ్రీ నారా చంద్రబాబునాయుడు: Andhra Pradesh Director General of Police, రాష్ట్రంలోని ప్రైవేటు వడ్డీ వ్యాపారులపై దృష్టి సారించమని పోలీసు శాఖకు ఆదేశాలిస్తూ, వేధింపులకు గురైనవారు నిర్భయంగా ఫిర్యాదు చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై పోలీసు శాఖ ప్రత్యేక డ్రైవ్‌ను కొనసాగిస్తుంది.

( స్పీకర్ పోడియం వద్దవున్న ప్రతిపక్ష సభ్యులలో శ్రీమతి ఆర్.కె.రోజాతోపాటు మరి కొంతమంది సభ్యులు హఠాత్తుగా అధికార పక్షం వైపునున్న పోడియం వద్దకు వెళ్లి "అధికార

పక్షం వైఖరి నశించాలని, సిఎం డౌన్ డౌన్ అని, ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేస్తున్న ముఖ్యమంత్రి డౌన్ డౌన్ అని" నినాదాలు చేయసాగారు.)

రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో పోలీసు బృందాలు దాడులు నిర్వహించాయి. అధిక వడ్డీలు వసూలు చేస్తున్న వడ్డీ వ్యాపారస్తులపై రాష్ట్రం మొత్తంలో 227 మంది బాధితులు ఇచ్చిన ఫిర్యాదులు మరియు సొంత సమాచారంతో పోలీసులు కేసులు నమోదు చేయడం జరిగింది. ఇందులో 5 కేసులు అధిక వడ్డీతోపాటు లైంగిక వేధింపుల ఫిర్యాదులు కూడా ఉన్నాయి. అరెస్ట్ అయిన 188 మంది నిందితులలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు 65 మంది ఉన్నారు.

(ప్రతిపక్ష సభ్యుల నినాదాలచే సభకు అంతరాయం కొనసాగింపు)

అందుకే భయపడిపోయి మీరు అసెంబ్లీకి వచ్చి పోడియంను అడ్డుకుంటున్నారు. మీ భాగోతం బయటపడుతుందని భయపడుతున్నారు. భయపడిపోయి అసలు అసెంబ్లీలో చర్చే జరగకుండా అడ్డుపడుతున్నారు. ఇది సభా సంప్రదాయం, హుందాతనం కాదు. ఇది ఇడుపులపాయ కూడా కాదు. తెలుగుదేశం పార్టీకి సంబంధించిన సభ్యులు 20 మంది, కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన సభ్యులు 12 మంది, సిపిఐ పార్టీకి సబంధించిన సభ్యులు 6 మంది, సిపిఎం పార్టీకి సబంధించిన సభ్యులు ఒకరు, బిజెపికి సంబంధించిన వాళ్లు నలుగురు, లోక్‌సత్తా పార్టీకి సబంధించిన వ్యక్తులు ఇద్దరు, మిగిలినవారందరూ కూడా సానుభూతిపరులుగా, 78మంది ఇండిపెండెంట్‌గా ఏ పార్టీకి సంబంధం లేనివారున్నారు.

(ప్రతిపక్ష సభ్యుల నినాదాలతో సభకు అంతరాయం కొనసాగింపు)

ఈ విషయంపై ఇప్పటికే జుడీషియల్ విచారణకు ఆదేశించామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇందులో ఎవరు తప్పు చేసినా తప్పించుకోలేరు. (అధికార పార్టీ సభ్యులు చప్పట్లు) అందుకే జుడీషియల్ ఎంక్వయిరీ కూడా వేశామని తెలియజేస్తున్నాను. బాధితులు / ఫిర్యాదుదారులు ఎవరైనా జుడీషియల్ కమీషన్ ముందు గానీ, పోలీసు శాఖకు గానీ స్వేచ్ఛగా ఫిర్యాదు చేయవచ్చు. ఎవర్నీ ఉపేక్షించే ప్రసక్తే లేదు. రాష్ట్ర ప్రజలకు ఇది నేను చిత్తశుద్ధితో ఇచ్చే వాగ్దానం.

2010వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం ఈ అంశంపై ఒక బిల్లును ప్రవేశపెట్టిందని గౌరవ సభ్యుల దృష్టికి తీసుకొస్తున్నాను. కానీ ఆ బిల్లును చట్టంగా మార్చడంలో అప్పటి ప్రభుత్వం సరైన శ్రద్ధ చూపలేదు. కేంద్రప్రభుత్వంలో చిత్తశుద్ధితో ప్రయత్నం చేయకపోవడం వల్ల ఆ చట్టం రాష్ట్రపతి తిరస్కరణకు గురయింది. మళ్లీ 2013వ సంవత్సరంలో వడ్డీ

వ్యాపారస్తులు అధిక వడ్డీలతో ప్రజలను వేధింపులకు గురిచేయడంతో మీడియా ద్వారా వెలుగులోకి వచ్చింది. అయినప్పటికీ అప్పటి ప్రభుత్వం ఏమాత్రం స్పందించలేదు, చిత్తశుద్ధి చూపలేదు, బాధ్యతగా వ్యవహరించ లేదు. ప్రస్తుతం మా ప్రభుత్వం ఈ రకమైన వడ్డీ వ్యాపారస్తుల ఆగడాల్ని అణిచివేయాలని స్థిర నిశ్చయంతో ఉంది. అందుకోసం కఠినమైన చట్టాన్ని తెచ్చి, అధిక వడ్డీ వ్యాపారాన్ని నియంత్రించాలని నిర్ణయించాం.

( ప్రతిపక్ష సభ్యుల నినాదాలచే సభకు అంతరాయం కొనసాగింపు)

ఏ కేసులోనైనా అధిక వడ్డీతోపాటు మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడితే నిందితులపైన సవరించిన ఐపిసి సెక్షన్ ప్రకారం (నిర్భయ చట్టంగా పేరు ఉంది.) కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకొంటాం.

( ప్రతిపక్ష సభ్యుల నినాదాలచే సభకు అంతరాయం కొనసాగింపు)

ఆంధ్రప్రదేశ్‌లో అధిక వడ్డీ వ్యాపారాన్ని నియంత్రించడానికి ఈ అసెంబ్లీ సమావేశంలో కఠిన చర్యలు ప్రతిపాదిస్తూ, చట్టాన్ని తీసుకొచ్చి దీనిని అణిచివేస్తాం.

3.20pm

(అధికార పక్షంవైపునున్న వెల్ వద్దవున్న వైఎస్సార్‌సీపీ సభ్యుల నినాదాలచే సభకు అంతరాయం కలుగసాగింది)

రుణగ్రస్తుల ప్రయోజనాన్ని కాపాడడానికి, నిందితులను కఠినంగా శిక్షించడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటాం. నిర్భయ చట్టం క్రింద కేసులను త్వరితగతిన పరిష్కరించడానికి విజయవాడలో ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేసి, ఒక ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ని నియమించి బాధితులకు సత్వర న్యాయం అందేలా ఏర్పాటు చేస్తాం.

(అధికార పక్షంవైపునున్న వెల్ వద్ద వైఎస్సార్‌సీపీ సభ్యులు శ్రీమతి ఆర్.కే.రోజా మరియు ఇతర వైఎస్సార్‌సీపీ సభ్యులు సీఎం డౌన్ డౌన్, సీఎం డౌన్ డౌన్ అంటూ పెద్దపెట్టున నినాదాలు చేయడంతో సభకు తీవ్ర అంతరాయం కలుగసాగింది)

ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి ప్రస్తుత ప్రభుత్వం రుణగ్రహీతల ప్రయోజనాలు కాపాడడానికి నిందితులను కఠినంగా శిక్షించడానికి అన్ని చర్యలు తీసుకుంటుందని గౌరవ సభ సాక్షిగా మీ అందరికీ హామీ ఇస్తున్నాను.

( అధికార పక్షంవైపునున్న వెల్ వద్ద శ్రీమతి ఆర్.కె.రోజా తదితర వైఎస్సార్ సీపీ సభ్యులు 'సీఎం–డౌన్ డౌన్' అని నినాదాలు చేస్తూ, ముఖ్యమంత్రి స్థానం వద్దకు దూసుకువచ్చారు. ముఖ్యమంత్రి స్థానం వద్ద 'ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న సీఎం–డౌన్ డౌన్'; 'చంద్రబాబుగారి నిరంకుశ వైఖరి నశించాలి' అంటూ పెద్దపెట్టున నినాదాలు చేయసాగారు. నినాదాలు కొనసాగించడంతో పాటు వెల్‌నందున్న వైఎస్సార్‌సీ సభ్యుడు శ్రీ పి. అనిల్ కుమార్ గౌరవ సభాపతిని ఉద్దేశిస్తూ 'సా.....ర్...' అంటూ పలు మార్లు బిగ్గరగా కేకలు వేయడంతో సభలో తీవ్ర గందరగోళ పరిస్థితి నెలకొంది)

అధ్యక్షా, ఈ పది మంది డౌన్ డౌన్ అంటే నేను డౌన్ అయిపోను. మీరే (అధికార పక్షంవైపునున్న ప్రధాన ప్రతిపక్ష పార్టీ సభ్యులనుద్దేశించి) అపహాస్యం అవుతారు. రేపు ప్రజల్లోకి పోయి తిరిగే పరిస్థితి మీకుండదు. అది గుర్తుపెట్టుకోవాల్సిందిగా ఈ శాసనసభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

( ముఖ్యమంత్రి స్థానం వద్దనున్న శ్రీమతి ఆర్.కే.రోజా 'కాల్‌మనీ చంద్రబాబు, కామ చంద్రబాబు' 'సెక్స్ రాకెట్ సీఎం' అని నినాదాలు చేయడం వినిపించింది. )

( అదే సందర్భంగా అధికార పక్షంవైపునున్న వెల్ వద్ద కొంతమంది వైఎస్సార్‌సీపీ సభ్యులు సీఎం డౌన్ డౌన్, సీఎం డౌన్ డౌన్ అంటూ పెద్దపెట్టున నినాదాలు కొనసాగిస్తుండగా సిఎమ్ స్థానం వద్దనున్న శ్రీమతి ఆర్.కే.రోజా తదితర ప్రధాన ప్రతిపక్ష సభ్యులు 'కామ చంద్రబాబు డౌన్, డౌన్' 'సీఎం నిరంకుశ వైఖరి నశించాలి, సీఎం నిరంకుశ వైఖరి నశించాలి' అంటూ నినాదాలు చేయసాగారు)

(ఈ దశలో ముఖ్యమంత్రి స్థానం వద్ద నున్న శ్రీమతి ఆర్.కే.రోజా గౌరవ ముఖ్యమంత్రి గారి ప్రసంగాన్ని అడ్డుకునే రీతిలో ముఖ్యమంత్రిగారి మైకుకు పేపర్లు అడ్డుపెట్టడానికి ప్రయత్నించసాగారు)

(శ్రీమతి ఆర్.కే.రోజా గారిచే కామ సీఎం, సెక్స్‌రాకెట్ సీఎం అని నినాదాలు)

(ఆ సందర్భంలో అధికార పక్షం వైపు వెల్ వద్దనున్న మరికొందరు వైఎస్సార్‌సీపీ సభ్యులు బిగ్గరగా 'ఓ....' అంటూ అరుస్తూ సభకు తీవ్ర అంతరాయం కలించసాగారు)

అధ్యక్షా, వీళ్ళందరూ (అధికార పక్షంవైపువెల్ వద్ద నిలబడి ఉన్న ప్రధాన ప్రతిపక్ష పార్టీ సభ్యులనుద్దేశించి) మొదటిసారి ఎమ్మెల్యేలు అయిన వాళ్ళు. వీళ్ళకి ప్రజాస్వామ్యం అంటే తెలియదు. శాసనసభ అంటే తెలియదు. ప్రజా సమస్యలంటే పట్టదు. వీళ్ళకు తెలిసినది తప్పుడు లెక్కలు రాయడం, జైలుకు పోవడం, బెయిలుపై ఇక్కడకు రావడం తప్ప వేరే కార్యక్రమం తెలియదు. అలాంటి లీడర్‌ను పెట్టుకుని మీరు (ప్రతిపక్షాన్నుద్దేశించి) సిగ్గుపడాలి, మేము కాదు.

(అధికార, ప్రతిపక్ష సభ్యుల వాగ్వాదాలచే సభకు తీవ్ర అంతరాయం కొనసాగింది)

(అప్పటికే ముఖ్యమంత్రి స్థానం వద్దనున్న శ్రీమతి ఆర్.కే.రోజా గారిచే 'కాల్ చంద్రబాబు, మనీ చంద్రబాబు, కామ చంద్రబాబు' అని నినాదాలు)

ఈరోజు ఆ విషయం గురించి మీరు గుర్తుపెట్టుకోవాలి. ఈరోజు మీరు మమ్మల్ని గురించి మాట్లాడుతున్నారు. నేను కూడా విజ్ఞప్తి చేస్తున్నాను, అసెంబ్లీని ఎవ్వరూ అడ్డుకోలేరు. నేను కూడా ఏడవసారి ఎమ్మెల్యే ఇక్కడ. వీళ్ళ ప్రవర్తన ...

(పాయింట్ ఆఫ్ ఆర్డర్ అన్నా కూడా మాకు అవకాశమివ్వరా సార్ అంటూ స్పీకర్ పోడియం వద్దనున్న కొంతమంది వైఎస్సార్ సీపీ సభ్యులు గౌరవ సభాపతితో బిగ్గరగా మాట్లాడసాగారు.)

మిస్టర్ స్పీకర్ : దయచేసి కూర్చోండి. మీరు మీస్థానాల్లో కూర్చుంటే బాగుంటుంది.

(అప్పటికే అధికార పక్షంవైపు వెల్ వద్దనున్న కొంతమంది వైఎస్సార్‌సీపీ సభ్యులు 'సర్, పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్' అంటూ గౌరవ సభాపతితో వాగ్వాదానికి దిగారు.)

సభను స్టాల్ చేస్తున్నారు మీరు. దయచేసి...

(సభకు తీవ్ర అంతరాయం కొనసాగింది)

Go back to your seats. You cannot dictate. దయచేసి మీ స్థానాల్లో మీరు కూర్చోండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః (ప్రధాన ప్రతిపక్ష సభ్యులనుద్దేశిస్తూ) సంస్కారం లేదు. సభ్యత లేదు.

(అధికార, ప్రతిపక్ష సభ్యుల పరస్పర వాదోపవాదాలచే సభకు అంతరాయం కొనసాగింపు)

మీరు కూర్చోండి (అధికార పక్ష సభ్యులనుద్దేశిస్తూ). ఎవ్వరేమి చేస్తారో, ఏవిధంగా చేస్తారో మనం కూడా చూద్దాం.

(అప్పటికే అధికార పక్షంవైపు వెల్ వద్దనున్న వైఎస్సార్‌సీపీ సభ్యులు చేస్తున్న పలు నినాదాలచే సభకు తీవ్ర అంతరాయం కలుగసాగింది.)

మిస్టర్ స్పీకర్ ః దయచేసి కూర్చోండి. మీ స్థానాల్లో మీరు దయచేసి కూర్చోండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ః ఒక సభ్యత, ఒక ప్రవర్తన, ఒక హుందాతనం, ఒక ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యంలో వ్యవస్థల్ని గౌరవించడం తెలియని వ్యక్తులు వీళ్ళు.

(అధికార పక్షంవెల్ వద్దనున్న కొంతమంది వైఎస్సార్‌సీపీ సభ్యులు చేస్తున్న పలు నినాదాలచే సభకు తీవ్ర అంతరాయం కొనసాగింది.)

మిస్టర్ స్పీకర్ ః (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) దయచేసి కూర్చోండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ః వాళ్ళకేమీ బాధ లేదు. వాళ్ళు ఇదేమాదిరిగా వ్యవహరిస్తే, ఏవిధంగా వ్యవహరించాలో మనం కూడా చూద్దాం. ప్రజాస్వామ్యంలో ఎవరూ ప్రజలకు అతీతులు కారు.

(అధికారపక్షంవైపువెల్‌వద్దనున్న కొంతమంది వైఎస్సార్‌సీపీ సభ్యులు 'బాబు రాజ్యంలో మహిళలు బలి' అంటూ పెద్దపెట్టున నినాదాలు చేయనారంభించడంతో సభలో నెలకొన్న తీవ్ర గందరగోళ పరిస్థితి తారాస్థాయికి చేరుకుంది)

(పాయింట్ ఆఫ్ ఆర్డర్ తెలియజేస్తానంటూ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు
తమ స్థానంలో నిలబడి గౌరవ సభాపతిని (మైకు లేకుండా) కోరసాగారు)

మిస్టర్ స్పీకర్ : (అధికార పక్షంవైపు వెల్ వద్దనున్న వైఎస్సార్‌సీపీ సభ్యులనుద్దేశించి) దయచేసి కూర్చోండి. ఇది పద్ధతి కాదు మీకు.

(గౌ.సభాపతి సూచన మేరకు ప్రధాన ప్రతిపక్ష సభ్యులు
వారి వారి స్థానాలకు వెళ్లిపోవడం కనిపించింది.)

(అధికారపక్ష సభ్యులు శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తమకు
మాట్లాడేందుకు అవకాశమివ్వాల్సిందిగా కోరసాగారు.)

( స్పీకర్ పోడియం వద్ద నుండి వారి స్థానంలోకి వెళ్తూ ప్రధాన ప్రతిపక్ష సభ్యులు
శ్రీమతి ఆర్.కే.రోజా మీరు మమ్మల్ని పనివాళ్ళుగా చీదరించుకుంటున్నారు అంటూ
గౌరవ సభాపతితో మాట్లాడుతూ వెళ్ళిపోవడం కనిపించింది.)

(పాయింట్ ఆఫ్ ఆర్డర్ తెలియజేసేందుకు మైకు ఇవ్వాలంటూ
ప్రధాన ప్రతిపక్ష నాయకుడు తమ స్థానంలో నిలబడి గౌరవ సభాపతిని కోరసాగారు)

మిస్టర్ స్పీకర్ : నరేంద్ర గారూ...

శ్రీ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ (పొన్నూరు): స్పీకర్ సర్, వైకాపాకు కాల్ మనీ మీద చర్చ కావాలని ఉందా, లేదా?

(గౌరవ సభాపతి సూచన మేరకు వారి వారి స్థానాల్లోకి వెళ్తున్న ప్రధాన ప్రతిపక్ష సభ్యులు,తమ నాయకుడికి కాకుండా అధికారపక్ష సభ్యుడు శ్రీ ధుళిపాళ్ళ నరేంద్రకుమార్‌కు మైకు ఇవ్వడంపై నిరసనగా మరలా వెల్‌లోనికి వస్తూ, 'సార్, ఇదేమి న్యాయం సార్'–శ్రీ జ్యోతుల నెహ్రూ, 'సార్, ఈ సభలో వాళ్ళు ఏమి చెప్తే అది జరగాలా'–శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి,'ఇదేమి దారుణం సార్'–శ్రీ కాకాని గోవర్ధన రెడ్డి తదితరులు గౌరవ సభాపతితో మాట్లాడసాగారు.)

మిస్టర్ స్పీకర్ : ముందు మీరు మీ స్థానాల్లో కూర్చోండి.

(ప్రధాన ప్రతిపక్ష నాయకుడు తమ స్థానంలో లేచి నిలబడి 'తనకు మైకు ఇస్తామని చెప్పి, ఎందుకివ్వలేదని' గౌరవ సభాపతిని అడగసాగారు)

శ్రీ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ః అధ్యక్షా, వాళ్ళూ నిన్నటి నుంచీ కూడా కాల్‌మనీ మీద చర్చ కావాలని కోరి...

(ప్రధాన ప్రతిపక్ష నాయకుడు తమ స్థానంలో లేచి నిలబడి
'తమకు మాట్లాడేందుకు మైకు ఇవ్వాలంటూ' గౌరవ సభాపతిని కోరసాగారు)

మిస్టర్ స్పీకర్ ః ముందు మీరు మీ సభ్యుల్ని వెనక్కి పిలవండి. మీ స్థానాల్లో మీరు కూర్చోండి.

శ్రీ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ః ...ఇవాళ ముఖ్యమంత్రి గారు, ప్రభుత్వం స్పష్టంగా చెప్పింది. ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇస్తుంది, దానిమీద చర్చించండి అని చెప్పింది...

(వైఎస్సార్‌సీపీ సభ్యులచే సభకు అంతరాయం కలుగసాగింది)

(ప్రధాన ప్రతిపక్ష నాయకుడు పాయింట్ ఆఫ్ ఆర్డర్ పై మాట్లాడేందుకు
అవకాశమివ్వాలని గౌరవ సభాపతిని కోరసాగారు)

మిస్టర్ స్పీకర్ ః No. ముందు మీ సభ్యులను వెనక్కి పిలవండి. ముందు మీ స్థానాల్లో మీరు కూర్చోండి.

శ్రీ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ః ...చెప్పించే సత్తా, దమ్మూ లేక వాళ్ళ సభ్యుల్ని ఇక్కడకు తీసుకువచ్చి చర్చను అడ్డుకునే ప్రయత్నం ఎంతవరకు సమంజసం అని నేను ఇవాళ ప్రశ్నిస్తున్నాను.

(వైఎస్సార్‌సీపీ సభ్యులచే సభకు అంతరాయం కలుగసాగింది)

MR. SPEAKER : No, you cannot dictate the Chair. No, please.

శ్రీ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ః అధ్యక్షా, నేను మీద్వారా విజ్ఞప్తి చేస్తా ఉన్నా....

(వైఎస్సార్‌సీపీ సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింది)

మిస్టర్ స్పీకర్ : మీరు(వైఎస్సార్‌సీపీ సభ్యులనుద్దేశిస్తూ) ఈ శాసన సభను శాసిస్తారా? దయచేసి కూర్చోండి.

శ్రీ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ : అధ్యక్షా, నేను ఈ సభలో 5 సార్లుగా వస్తా ఉన్నా....

(వైఎస్సార్‌సీపీ సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింది)

మిస్టర్ స్పీకర్ : మీరు(వైఎస్సార్‌సీపీ సభ్యులనుద్దేశిస్తూ) దయచేసి కూర్చోండి.

శ్రీ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ : ప్రతిపక్ష నాయకుడు ఏ స్థాయికి దిగజారాడంటే, ఇక్కడున్న అపోజిషన్ ఎమ్మెల్యేలను ముఖ్యమంత్రి వైపుకు వెళ్ళమని ప్రోత్సహించి గొడవ చేయించే పరిస్థితికి దిగజారిన ప్రతిపక్ష నాయకుడు అధ్యక్షా.

(వైఎస్సార్‌సీపీ సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింది)

మిస్టర్ స్పీకర్ : మీరు (వైఎస్సార్‌సీపీ సభ్యులనుద్దేశిస్తూ) దయచేసి కూర్చోండి.

శ్రీ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ : మీరు ప్రతిపక్ష సభ్యులుగా ఇక్కడ నిలబడండి. అక్కడకు వెళ్ళాల్సిన అవసరమేంటి? స్వయానా జగన్మోహన్ రెడ్డి సభ్యుల్ని రెచ్చగొట్టి, ముఖ్యమంత్రిగారి దగ్గరికెళ్ళి గొడవ చేయమనే సంస్కృతి ఉంటే, ఇంతకంటే సిగ్గుచేటు ఏంటని చెప్పి అడుగుతా ఉన్నా.

(వైఎస్సార్‌సీపీ సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింది)

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్..., మీరు (వైఎస్సార్‌సీపీ సభ్యులనుద్దేశిస్తూ) దయచేసి కూర్చోండి.

శ్రీ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ : అధ్యక్షా, నేను అడుగుతోంది ఒక్కటే, వాళ్ళు... ప్రతిపక్ష సభ్యులు ఆ వైపు వెళ్ళాల్సిన అవసరమేంటి? ప్రతిపక్ష సభ్యులు నిలబడితే ఇక్కడ (ప్రతిపక్షం వైపున్న వెల్‌ను చూపిస్తూ) నిలబడాలి. అధికార పక్షం వైపు వెళ్ళాల్సిన అవసరమేంటి?

ముఖ్యమంత్రి వైపు వెళ్ళాల్సిన అవసరమేంటి? ఇవాళ ప్రతిపక్ష నాయకుడు...,అధ్యక్షా, మీదృష్టికి కూడా తెస్తూ ఉన్నా... (మైకు నిలుపుదల చేయబడింది)

మిస్టర్ స్పీకర్ : జగన్మోహన్ రెడ్డి గారూ.... జగన్మోహన్ రెడ్డి గారూ...

(ఆ సమయంలో తమ స్థానంలో లేచి నిలబడి ఉన్న ప్రధాన ప్రతిపక్ష నాయకుడు మైకు స్విచ్‌ను నొక్కుతూ, మైకు కనెక్ట్ కావడం లేదేమని ప్రశ్నార్థకంగా పదే పదే మైకు వైపు, గౌరవ సభాపతి వైపు చూడసాగారు)

జగన్మోహన్ రెడ్డి గారూ.... ప్లీజ్ లిజన్.... జగన్మోహన్ రెడ్డి గారూ,

(మైకు ఇవ్వకుండా ఎలా మాట్లాడమంటారంటూ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు గౌరవ సభాపతితో అన్నారు)

(వెల్ నందున్న వైఎస్సార్ సీపీ సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం కలుగసాగింది)

జగన్మోహన్ రెడ్డి గారూ, దయచేసి వినండి. ఈ హౌస్‌లో మీకూ ప్రాధాన్యత ఉంటుంది. కానీ, మీకన్నా సభా నాయకుడికి ఎక్కువ ప్రాధాన్యత ఉంటుంది. మీరు అది గ్రహించాలి. వారు మాట్లాడుతున్నప్పుడు మీరు అడ్డం పడి, మాకు ప్రాధాన్యత కావాలని అంటే ఎలా వస్తుందండీ. As a Leader of the Opposition, you have priority. But, more than you, సభానాయకుడికి ప్రాధాన్యత ఉంటుంది.

(వెల్ నందున్న వైఎస్సార్ సీపీ సభ్యులు గౌరవ సభాపతితో ఒక్కసారిగా మాట్లాడుతుండడంతో సభకు తీవ్ర అంతరాయం కలుగసాగింది)

వారు మాట్లాడేప్పుడు మాట్లాడనివ్వకుండా, మీరు మాట్లాడేప్పుడు అందరూ వినాలనుకోవడం ఎంత వరకు సమంజసమండీ? అసలు సభ మొదలుకాక ముందే Point of Order ఏంటి? What is that Point of Order?

(వెల్ నందున్న వైఎస్సార్ సీపీ సభ్యులు ఒక్కసారిగా గౌరవ సభాపతితో మాట్లాడుతుండడంతో సభకు తీవ్ర అంతరాయం కలుగసాగింది)

మొదలు పెట్టక ముందే Point of Order ఏంటి? ఏంటి మాట్లాడుతారు మీరు? ఏంటండీ మీరు చెప్పేది? What is that?

(వెల్ నందున్న వైఎస్సార్ సీపీ సభ్యులందరూ ఒకేసారి గౌరవ సభాపతితో మాట్లాడుతుండడంతో సభకు తీవ్ర అంతరాయం కలుగసాగింది)

ఏంటి మీరు మాట్లాడే Point of Order? When the Leader of the House is on his legs, వారిని మాట్లాడనివ్వకుండా మీరు మాట్లాడేది? What is that?

(వెల్ మరియు పోడియం వద్దనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు గౌరవ సభాపతితో ఒక్కసారిగా మాట్లాడుతుండడంతో సభకు తీవ్ర అంతరాయం కలుగసాగింది)

దయచేసి సహకరించండి. హౌస్‌లో మీరు సహకరించాలి. When the Leader of the House is on his legs, ఆయననుమాట్లాడనివ్వాలనేది కూడా లేకపోతే ఎలాగండీ మీకు? మీరు మాట్లాడేదే వినాలా? సభ మొదలు కాకుండానే Point of Order ఏంటండి?

(వెల్ మరియు పోడియం వద్దనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు గౌరవ సభాపతితో ఒకేసారి మాట్లాడడంతో సభకు తీవ్ర అంతరాయం కలుగసాగింది)

ఇప్పుడు మాట్లాడమనండి. దయచేసి కూర్చోండి, ప్లీజ్... దయచేసి కూర్చోండి.

(సభకు తీవ్ర అంతరాయం కొనసాగింపు)

మీకు కొన్ని పద్ధతులు తెలియాలండీ. దయచేసి రూల్స్ చదువుకొని రండి. సభ మొదలు కాకముందే పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏంటండి?

(సభకు తీవ్ర అంతరాయం కొనసాగింపు)

మీకు అర్థం కావాలి. సభా నాయకుడు మాట్లాడేప్పుడు అడ్డం రాకూడదని మీకు తెలియాలి.

(సభకు తీవ్ర అంతరాయం కొనసాగింపు)

దయచేసి కూర్చోండి మీరు. జగన్మోహన్‌రెడ్డి గారు మాట్లాడతారు. మీరు దయచేసి కూర్చోండి.

(సభకు తీవ్ర అంతరాయం కొనసాగింపు)

మీకు తెలియకపోతే ఎట్లా. సభాసాంప్రదాయాలు మీకు తెలియక పోతే ఎట్లామ్మా. ప్లీజ్...

(శాసనసభ వ్యవహారాల శాఖామాత్యులు మైకు కావాలని కోరసాగారు)

Yes. Minister for Legislative Affairs.

(వెల్ మరియు పోడియం వద్దనుండి వారి వారి సీట్లలోకి వెళ్తున్న వైఎస్సార్ సీపీ సభ్యులు, వెంటనే వెనక్కి వస్తూ, గౌరవ సభాపతితో మళ్ళీ ఇదేంటి సార్ అంటూ ఒక్కసారిగా అడగడంతో సభకు తీవ్ర అంతరాయం కలుగసాగింది.)

శ్రీ యనమల రామకృష్ణుడు ః అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు తన స్టేట్‌మెంట్ ఇంకా కంప్లీట్ చేయలేదు. కంప్లీట్ చేసిన తరువాత వాళ్ళ పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమిటో చెప్పమనండి. దానికి మేము రిప్లై చెప్తాం. ముఖ్యమంత్రిగారు ఇంకా కంప్లీట్ చేయకుండానే, మధ్యలో పాయింట్ ఆఫ్ ఆర్డర్ రెయిజ్ చేయడం ఎక్కడా లేదు. మీ పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఈజ్ వెల్ టేకెన్. ముఖ్యమంత్రిగారి స్టేట్‌మెంట్ కంప్లీట్ అయిన తరువాత మీ పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమిటో చెప్పండి, దానికి మేము రిప్లై ఇస్తాం. దయచేసి ముఖ్యమంత్రి గారిని స్టేట్‌మెంట్ కంప్లీట్ చేయించవలసిందిగా కోరుతున్నాను.

(వెల్ మరియు పోడియం వద్దనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు గౌరవ సభాపతితో
మళ్ళీ ఇదేంటి సార్, ఇదేమి న్యాయం సార్ అంటూ ఒకేసారి మాట్లాడడంతో
సభకు తీవ్ర అంతరాయం కొనసాగసాగింది)

మిస్టర్ స్పీకర్ ః మీ స్టేట్‌మెంట్ అయిపోయిందా? Leader of the House, please complete.

(అధికార ప్రతిపక్ష సభ్యుల మధ్య వాదోపవాదాలతో సభకు అంతరాయం కలుగసాగింది)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా, రాష్ట్రం మొత్తం చూశారు మిమ్మల్ని. మీరు హౌస్ కండక్ట్ చేస్తున్నారు. మా సభ్యుడిని అడిగారు. వాళ్ళకు ఏదైనా objection ఉంటే, వాళ్ళ

స్టేజ్‌లో, వాళ్ళ పోడియం దగ్గర నిలబడి మాట్లాడాల్సింది, నా దగ్గరకు వచ్చి అబ్జెక్షన్ చేశారంటే, ఎందుకు? కావాలని వచ్చారు. అంటే వారు దౌర్జన్యం చేస్తారా? ముఖ్యమంత్రి గారికే రక్షణ లేకపోతే, ఎవరికుంటుంది? మీరు గుర్తుపెట్టుకోవాలి? మీ భయాలకు, మీ రౌడీ..., మీ యొక్క ప్రతిపక్ష నేత మిమ్మల్ని అలా తయారు చేశారు. (వారి స్థానాల్లోనుండి ముందుకు రాబోయిన అధికార పక్ష సభ్యులనుద్దేశిస్తూ 'మీరు పోవద్దండి, మీరు పోవద్దండి') మీరీ మాదిరిగా తయారు చేసి, రెచ్చగొట్టాలని ప్రయత్నం చేస్తున్నారు. రెచ్చగొట్టలేరు మీరు.

3.30pm

(ఈ దశలో కొందరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు గౌరవ సభాపతి పోడియాన్ని చుట్టు ముట్టగా, మరి కొందరు వెల్‌లో నిలబడి చంద్రబాబు నియంతృత్వ ధోరణి నశించాలి అంటూ నినాదాలను చేయసాగారు)

ఇది ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్య విధానంలో మీరు చేసే పని మీరు చేయండి, మీరు చెప్పేది మీరు చెప్పండి మేం వింటాము. మీరు చెప్పినట్లే సభలో డిక్టేట్ చేయాలంటే మాత్రం అది మీ వల్ల కాదు. ఇంత వరకు ఎప్పుడూ కూడా ఏ శాసనసభలో ఇది జరగలేదు. ఇదేంటి అధ్యక్ష. ఏడుసార్లు శాసనసభ్యుడిగా ఉన్నాను. రెండుసార్లు ముఖ్యమంత్రిగా ఉన్నాను. రెండు సార్లు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నాను. సమైక్యాంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు రెండు సార్లు ముఖ్యమంత్రిగా పని చేశాను. రెండు సార్లు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నాను. వీళ్లు ఈ సభకు ఎప్పుడు వచ్చారు? ఒక్కసారి ఒకేసారి ఎమ్మెల్యేలయ్యారు. అన్‌రూలీగా తయారైపోయారు. ఎంత దారుణంగా ఉన్నారంటే ఇక్కడకొచ్చి గొడవ చేస్తారు. ఎవర్ని రెచ్చగొడతారు మీరు? ఇది మంచి పద్ధతి కాదు. నేను అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. సభ హుందాగా ఉండాలి. ఒక మహిళ ఏమిటి అధ్యక్షా?... ఆమె మాట్లాడే మాటలేమిటి? ఇది సభ్యతా? పోయిన సభలో కూడా ఏ విధంగా ప్రవర్తించారో మీరే చూశారు. ఒక పద్ధతి లేకుండా సభాసంప్రదాయాలు లేకుండా ఇష్టానుసారంగా చేయడం కరెక్ట్ కాదు. అంటే ఈ హౌసులో మీరు ఏదనుకుంటే అది జరగాలంటే, ఎవరండీ మీరు? ఈ హౌసు మీ ఇష్ట ప్రకారం జరగదు. మీరు చెప్పండి వింటాం. మేము సమాధానం చెబుతాం. మీరు గొడవ చేసుకోవాలంటే బయటకెళ్లి చేసుకోండి. హౌసులో మీ ఇష్టప్రకారం చేయలేరు. నోరుందని మాట్లాడుతున్నారు. నోరు పడేసుకుంటే మంచిది కాదు. నాకు కూడా కొంత ఓపిక ఉంది.

(INTERRUPTIONS)

MR.SPEAKER: Please be seated.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : ఎప్పుడూ ఏ సభలో కూడా ఇంత దారుణమైన రాజకీయాలు జరగలేదు. వీళ్లేం ఏమ్మెల్యేలు అధ్యక్షా?.... వీళ్లు ఏమ్మెల్యేలా?.... వీళ్లు బజార్ రౌడీలకంటే హీనంగా ప్రవర్తిస్తున్నారు. ఏమనుకుంటున్నారు మీరు?

(INTERRUPTIONS)

MR.SPEAKER: Please go back to your seats.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : తమాషాపడుతున్నారు. మీకు సభంటే గౌరవం లేదు.

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్.. దయచేసి కూర్చోండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అంటే ఒక ఎమ్మెల్యేనో.. అధ్యక్షా.. సభాపతిగా మీరే చెప్పండి. వీళ్లు వచ్చి ముఖ్యమంత్రిని దౌర్జన్యం చేసే పరిస్థితికి వస్తే రాష్ట్రంలో మీరు ఎలాంటి సంకేతాలను ఇస్తున్నారు? ఏమనుకుంటున్నారు మీరు?

MR.SPEAKER: Please go back to your seats.

(ఈ దశలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు 'సిఎం డౌన్ డౌన్.. సిఎం డౌన్ డౌన్ ' అంటూ నినాదాలను చేయసాగారు)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : డౌన్ డౌన్ అంటే అయిపోతుంది. మీరు డౌన్ అంటే నేను డౌన్ అయిపోతాను. ఏం మాట్లాడుతున్నారు అధ్యక్ష వీళ్లు? మీకు మైక్ ఇవ్వాలి మేము వినాలి. ఏమనుకుంటున్నారు మీరు? ఇది ఒక హౌస్.

మిస్టర్ స్పీకర్ : దయచేసి మీరు మీ స్థానాల్లో కూర్చోండి. ప్లీజ్..

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : దయచేసి కూర్చోమనండి. హుందాగా ఉండమనండి. మీ దగ్గర సబ్జెక్టు ఉంటే మాట్లాడండి. అంతేగానీ ..

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : నేను మీకు అప్పీల్ చేస్తున్నాను, మీరు ఒక ఇంపార్టెంట్ సబ్జెక్టు మీద మాట్లాడుతున్నారు. మీకు మాట్లాడే అవకాశం వస్తుంది. దయచేసి కూర్చోండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : మొత్తం కాల్‌మనీలో ఇన్వాల్వ్ అయ్యింది వీళ్లు. ఆ ఏడు మంది రాజకీయంగా ఎన్నికల్లో పని చేసింది వీళ్ల పార్టీకి. ఇది ఎప్పుడైతే నా నోటీసుకు వచ్చిందో నేనే యాక్షన్ తీసుకున్నాను. భయపడిపోయి వాళ్లను కాపాడటం కోసం మీరిప్పుడు మాట్లాడుతున్నారు. మీరు ఆ విషయం గుర్తు పెట్టుకోవాలి. దయచేసి నేను ఒక్కటే కోరుతున్నాను. హుందాగా రమ్మనండి. మేము స్టేట్‌మెంటు ఇస్తాం వినమనండి. మొత్తం వాస్తవాలను చెబుతాను. తర్వాత వాళ్ల దగ్గర సబ్జెక్టు ఉంటే చెప్పమనండి. ఎవరైనా సరే ఈ ప్రభుత్వం ఒదిలిపెట్టం. అది మా పార్టీ కావచ్చు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కావచ్చు, కాంగ్రెస్ పార్టీ కావచ్చు మరే ఇతర పార్టీ అయినా సరే ఒదిలిపెట్టే సమస్య లేదని మరొక్కసారి మీకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : దయచేసి కూర్చోండి.

(ఈ దశలో వెల్‌లో కొందరు గౌరవ సభాపతి పోడియం దగ్గర మరికొందరు వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ సభ్యులు నిలబడి 'సీఎం డౌన్ డౌన్ – సీఎం డౌన్ డౌన్' అంటూ నినాదాలను చేయసాగారు)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : ఇప్పటికైనా కూర్చోమని కోరుతున్నాం.

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్.. దయచేసి కూర్చోండి.

(కొందరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు ' పాయింట్ ఆఫ్ ఆర్డర్ పైన ప్రధాన ప్రతిపక్ష నేతకు అవకాశం ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరసాగారు)

MR.SPEAKER: No arguments please, go back to your seats. నేను ప్రతిపక్ష సభ్యులకు చెబుతున్నాను.

(శ్రీ జ్యోతుల నెహ్రూతోబాటు మరి కొందరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు ' పాయింట్ ఆఫ్ ఆర్డర్ పైన ప్రధాన ప్రతిపక్ష నేతకు అవకాశం ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరసాగారు.)

మిస్టర్ స్పీకర్ : నెహ్రూగారూ.. ఎవరు చెప్పాలండి మీకు? మీరు సీనియర్ సభ్యులు. ముఖ్యమంత్రి స్థానం వైపు వెళతారా మీరందరూ? ఇదేమి సాంప్రదాయమండి? ఏం మర్యాదండి ఇది? ఏమి క్రమశిక్షణండి ఇది? హౌసులో Point of Order is there, but When the Leader of the House is speaking, ఎట్లా అడ్డు పడతారండీ మీరు? లీడర్ ఆఫ్ the హౌసుని మాట్లాడనివ్వరు. లీడర్ ఆఫ్ అపోజిషన్ మాట్లాడాలి. ఎట్లాగండి ఇది?

(అంతరాయం)

మేము క్లియర్‌గా చెప్పాం. I told very clearly. మీకు చాలా స్పష్టంగా చెప్పాం. మీకు సమయం ఇస్తాం, మీ పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమిటో చెప్పొచ్చు. మీ సబ్జెక్టు చెప్పొచ్చని చెప్పాము. మాట్లాడనివ్వకుండా ముఖ్యమంత్రి గారి సీటు మీదకు దాడికి పోతారా? ఏమి పద్ధతండి ఇది? 20 మంది దాడికి పోతారా? ఏమండీ.. మీరు ఆపలేరాండీ? మీకు తెలియకుండానే పోయారా వాళ్లు?

(కొందరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు ' పాయింట్ ఆఫ్ ఆర్డర్ పైన ప్రధాన ప్రతిపక్ష నేతకు అవకాశం ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరసాగారు)

అసలు ఏమి మొదలు కాకుండానే పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఎట్లాగండీ? What is your Point of Order? స్టేట్‌మెంటు ఇస్తామన్నారు. స్టేట్‌మెంటు అయినాక మీరు మాట్లాడమని చెప్పాము. Whatever you want to speak, you speak.

(అంతరాయం)

సమస్యకు సంబంధించిన వాస్తవాలున్నాయి మాట్లాడనివ్వండి. ప్లీజ్ కూర్చోండి. ఎప్పటికైనా సమస్య పైన చర్చ కావాలంటే మీరు కూర్చోండి. సమస్య పైన చర్చ వద్దంటే ఇలాగే చేయండి, వాయిదా వేసుకొని వెళ్లిపోదాం. ఇట్లాగే అల్లరి చేస్తూ ఉండండి. దయచేసి కూర్చోండి. సమస్య కావాలి చర్చ జరగాలి, వాస్తవాలు బయటకు రావాలంటే, దయచేసి కూర్చోండి మీరు. మాట్లాడే అవకాశం వస్తుంది. అంతేగానీ హౌసుని నడవనీయం దాడి చేస్తామని చెప్పకండి. ప్లీజ్ దయచేసి కూర్చోండి. Please go back to your seats.

(కొందరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు ' పాయింట్ ఆఫ్ ఆర్డర్ పైన ప్రధాన ప్రతిపక్ష నేతకు అవకాశం ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరసాగారు)

పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఎప్పుడు వస్తుంది? ఏదైనా మాట్లాడిన తర్వాత వస్తుంది. మాట్లాడకముందే, హౌసు మొదలు కాకముందే ఎక్కడా పాయింట్ ఆఫ్ ఆర్డర్ రావడం నేను చూడలేదు. Please go back to your seats. మీకు తెలియదు చెప్పేవాళ్లు లేరు. చెప్పినా మీరు వినరు. Please go back to your seats. దయచేసి కూర్చోండి. విష్ణు కుమార్ రాజు గారూ..

శ్రీ పి.విష్ణు కుమార్ రాజు : అధ్యక్షా, తమరి ద్వారా మరొకసారి ప్రతిపక్ష నేతను, వారి సభ్యులను కోరుతున్నాను. వారి సభ్యులొచ్చి కూర్చున్న తర్వాత సిఎం గారు మాట్లాడతారు. ఆ తర్వాత గౌరవ ప్రతిపక్ష నేత గారు మాట్లాడతారు.

(ఈ దశలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు 'బాబు రాజ్యంలో.. మహిళలు బలి' మరియు ' సెక్స్ రాకెట్ పై చర్చ జరగాలి ' అంటూ నినాదాలను చేయసాగారు)

దయచేసి వారిని మాట్లాడనివ్వండి.

మిస్టర్ స్పీకర్ : నేను కూడా పదే పదే అదే రిక్వెస్ట్ చేస్తున్నాను.

(ఈ దశలో సభ్యులు శ్రీ పి.విష్ణు కుమార్ రాజు వైపు కొందరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు చెయ్యి చూపిస్తూ వారి ప్రసంగాన్ని ఆపి వేయాల్సిందిగా కోరారు.)

శ్రీ నారా చంద్రబాబునాయుడు: మీరు వేలు పెట్టి ఇలా.. ఇలా.. చూపిస్తే దడుచుకోవడానికి ఇక్కడ ఎవ్వరూ లేరు గుర్తుంచుకోండి. మీరు వేలు పెట్టి చూపించి ఇట్లా ఇట్లా మాట్లాడితే.. నేను తల్చుకుంటే రెండు నిమిషాలు కూడా పట్టదు. ఇంతకు ముందు చెప్పాను మరలా చెబుతున్నాను. మీరేంటి వేలు చూపిస్తారు. ఏమిటి అధ్యక్షా ఇది? ముందు సంప్రదాయం నేర్చుకోండి. దయచేసి కూర్చోండి. గౌరవ సభాపతి గారు రిక్వెస్ట్ చేస్తున్నారు. అంతేగానీ మీరు పాయింట్ అవుట్ చేసి ఇట్లా మాట్లాడతారేమిటి?

(అంతరాయం కొనసాగింది)

మిస్టర్ స్పీకర్ : మీరు సభా నాయకుడి స్థానం మీదకు దాడికి పోతున్నారు ఎట్లాగండి ఇది? మీకు ఎవరు నేర్పారు ఈ పద్ధతులు? What is that? సభానాయకుడి స్థానం దగ్గరకు

వెళ్లతారా మీరు? Please go back to your seats. ఎవరైనా ఒక సలహా చెప్పాలంటే వారి మీదకు దాడికి పోతున్నారు. దయచేసి మీరు కూర్చోండి. మీ నాయకుడు మాట్లాడే అవకాశం ఇస్తాను కూర్చోండి. Please go back to your seats.

(అంతరాయం కొనసాగింది)

అంటే మీరు ఇట్లాగే గొడవ చేస్తుంటే ఈ సబ్జెక్టు మీద చర్చ మీకు ఇష్టం లేదనుకోవాలి. కాల్‌మనీ విషయం మీద మాట్లాడటం మీకు ఇష్టం లేదనుకోవాలి. దయచేసి కూర్చోండి. Please go back to your seats.

(అంతరాయం కొనసాగింది)

ఏమ్మా అక్కడకు వెళతారు మీరు. ఎవరు నేర్పారు అక్కడకు పొమ్మని? నేను ఎప్పుడూ చూడలేదు ఇట్లా. ముఖ్యమంత్రి గారి స్థానం మీదకు వెళ్లడం. ఎట్లాగండి మీరు. ఇదేనా మీరు హౌసులో నడుచుకోవాల్సిన పద్ధతి? No, please go back. ఎస్ విష్ణు కుమార్ రాజు గారూ..

శ్రీ పి.విష్ణు కుమార్ రాజు: అధ్యక్షా, మరొక్కసారి జగన్మోహన్‌రెడ్డిగారికి విన్నవించు కుంటున్నాను. వారి సభ్యులు ఒక్కసారి వెనక్కు వచ్చి కూర్చున్న తర్వాత కొంత కామ్ అయిన తర్వాత ఎవరు మాట్లాడింది వినబడుతుంది. దయచేసి జగన్మోహన్‌రెడ్డి గారిని తమరి ద్వారా నేను కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : నేను కూడా జగన్మోహన్‌రెడ్డి గారిని కోరుతున్నాను. జగన్మోహన్‌రెడ్డి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పి.విష్ణుకుమార్‌రాజు : ఒక్క విన్నపం అధ్యక్షా, జగన్మోహన్‌రెడ్డి గారు వారి సభ్యులను కూర్చోబెట్టిన తర్వాత మీరు వారికి ఒక అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ : నేను కూడా అదే చెబుతున్నాను.

శ్రీ పి.విష్ణుకుమార్‌రాజు : స్పీకర్ గారు వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు కూర్చున్న తర్వాత జగన్మోహన్‌రెడ్డి గారికి అవకాశం ఇస్తామన్నారు దయచేసి ఒక్కసారి కూర్చోండి.

(అంతరాయం)

శ్రీమతి ఆర్.కె.రోజ (నగరి) (మైక్ లేకుండా): షేమ్ షేమ్ సార్. ఈ అసెంబ్లీలోకి ఒక ఎమ్మెల్యేగా వచ్చినందుకు అవమానంగా ఉంది. వ్యభిచార కూపంలోకి దించుతున్నారు. వారి బంధువులను దించితే తెలుస్తుంది.

MR.SPEAKER: No arguments, please go back to your seats.

(అంతరాయం)

(ఈ దశలో శ్రీ కె.అచ్చెన్నాయుడు తమకు అవకాశం ఇవ్వాల్సిందిగా కోరసాగారు)

**మ.3.40**

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్: జగన్మోహన్‌రెడ్డిగారూ మీరు మాట్లాడండి. But, Please discipline your people. They cannot go for a ride on the Treasury Benches. Please go back to your seats.

(అంతరాయం)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా నాకు నిజంగా అర్థం కావడం లేదు...

(అంతరాయం)

చంద్రబాబునాయుడు గారు రావడం, ఆయన స్టేట్‌మెంట్‌లు చదివేయడం, పాయింట్ ఆఫ్ ఆర్డర్ మేము అడుగుతున్నా లెక్క కూడా చెయ్యకుండా చంద్రబాబునాయుడిగారిని పూర్తిగా కంప్లీట్ చేయించే కార్యక్రమంలో భాగంగా మీరు నిమగ్నం కావడం. నిజంగా, నాకు అర్థం కావడం లేదు...

(అధికార మరియు ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

MR.SPEAKER: Please object.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః ఇటువంటి శాసనసభ నా జీవితంలో ఎక్కడా చూడలేదు. పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తినపుడు(బుక్ తీసి చూపించారు), పాయింట్ ఆఫ్ ఆర్డర్ తెచ్చినపుడు, పాయింట్ ఆఫ్ ఆర్డర్ అనేది సభ్యుల రైట్. కనీసం వినడానికి కూడా...

(అంతరాయం కొనసాగింపు)

MR.SPEAKER: Don't mislead the House.

(ప్రతిపక్షసభ్యులచే పోడియం వద్ద తీవ్ర అంతరాయం)

నేను చెబుతా ఉండండి. దయచేసి కూర్చోండి. చంద్రబాబునాయుడు గారు Leader of the House. వారు మాట్లాడలేదు. నేనే అనౌన్స్ చేశాను. Chief Minister will make a statement అని నేనే అనౌన్స్ చేశాను.

(ప్రతిపక్షసభ్యులచే పోడియం వద్ద తీవ్ర అంతరాయం)

Jagan Mohan Reddy garu, you are misleading the House.

(ప్రతిపక్షనాయకునికి మైకు కనెక్ట్ చెయ్యవలసిందిగా ప్రతిపక్షసభ్యులచే తీవ్ర అంతరాయం)

No, Please go back. Minister for Legislative Affairs. దయచేసి కూర్చోండి మీరు. కూర్చోండమ్మా మీరు.

(మాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి సార్ అని ప్రతిపక్షసభ్యులు కోరసాగారు.)

వాళ్లందరినీ కూర్చోబెట్టాను కదా. మీరు కూడా కూర్చోండి.(ప్రతిపక్షసభ్యులనుద్దేశించి)

శ్రీ యనమల రామకృష్ణుడుః పాయింట్ ఆఫ్ ఆర్డర్ raise చెయ్యడానికి ప్రతీ మెంబర్‌కి హక్కు ఉంది. దాంట్లో ఎవరికీ dispute లేదు.

(పోడియం వద్ద ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్: కూర్చోండి మీరు.

శ్రీ యనమల రామకృష్ణుడు: కానీ ముఖ్యమంత్రిగారిని స్టేట్‌మెంట్ ఇమ్మని మీరు అన్నారు. అదేవిధంగా స్టేట్‌మెంట్ ఇస్తామని నోటీసు ఇచ్చాం. మీరు ముఖ్యమంత్రిగారికి పర్మిషన్ ఇచ్చారు. స్టేట్‌మెంట్‌కి పర్మిషన్ ఇచ్చిన తరువాత, ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ చదువుతున్నప్పుడు మధ్యలో పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఎవ్వరూ కూడా raise చెయ్యరు. స్టేట్‌మెంట్ కంప్లీట్ అయిన తరువాత పాయింట్ ఆఫ్ ఆర్డర్ తీసుకుంటారు. I am would like to quote, Rule 342 provision.

**“Provided that the Speaker may permit a Member to raise a point of order during the interval between the termination of one item of business and the commencement of another if it relates to maintenance of order in or arrangement of business before the House.**

(స్పీకర్ సార్ అని పోడియం వద్ద ప్రతిపక్షసభ్యులు అరవసాగారు)

అంచేత ఒక ఇష్యూ రెండో ఇష్యూకి మధ్యన పాయింట్ ఆఫ్ ఆర్డర్ raise చెయ్యడానికి అవకాశం ఉంటుంది కానీ ఒక స్టేట్‌మెంట్ జరుగుతున్నప్పుడు మధ్యలో నాకు పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఉందనీ బుక్ పట్టుకుని లేస్తే ఇక్కడ పర్మిట్ చెయ్యడానికి అవకాశం లేదు. అంచేత మీరు రూల్స్, ప్రొసీజర్ తెలుసుకోండి. అదేవిధంగా మీ వాళ్లందరినీ వెల్‌లోకి పంపించి ఎందుకు గొడవచేయిస్తున్నారో ఎవరికీ అర్థం కావడం లేదు.

శ్రీమతి ఆర్.కె.రోజా (మైకు లేకుండా): నువ్వు***, నీకు రూల్స్ తెలియదు, నువ్వు, నీ తమ్ముడు ఎం.ఎల్.ఏగా గెలవలేకపోయారు. మీ నియోజకవర్గంలోకి వెళ్లి చూడండి ప్రజలు మిమ్మల్ని ***కొడతారు.

శ్రీ యనమల రామకృష్ణుడు: అదేవిధంగా ‘కాల్‌మనీ‘ పై డిస్కస్ చేస్తామని ప్రతిపక్షంవాళ్లు నిన్నటినుంచి అడుగుతున్నారు. ఇప్పుడు స్టేట్‌మెంట్ ఇస్తే, డిస్కషన్‌కు రాకుండా మళ్లీ వీళ్లు అడ్డుపడే ప్రయత్నం చేస్తున్నారు. మీకు ధైర్యం ఉంటే, చిత్తశుద్ధి ఉంటే, మీ వాళ్లు ఎవరూ లేరు అని అనుకుంటే, మీరు ఎందుకు డిస్కస్ చెయ్యడం లేదు అని ఈ సందర్భంగా అడుగుతున్నాం. మీరు డిస్కస్ చెయ్యడానికి ఎందుకు పారిపోతున్నారు. పారిపోవల్సిన పని ఏముంది? డిస్కస్ చెయ్యండి. స్టేట్‌మెంట్ టేబుల్ మీద ఉంది. ముఖ్యమంత్రిగారు కంప్లీట్

*** Expunged as ordered by the Chair

చెయ్యవలసిన అవసరం ఉంది. అదేవిధంగా కంప్లీట్ చెయ్యకుండా ఇష్యూకి, ఇష్యూకి మధ్యన పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఉంటుంది తప్ప ఇష్యూ జరుగుతున్న సందర్భంలో ఏవిధంగానూ ఉండదు. ఏదైతే అపోజిషన్ లీడర్ raise చేస్తున్నారో, that is a point against the Rule 344 అధ్యక్షా.

(రెండు నిమిషాలు మాట్లాడడానికి ప్రతిపక్షనాయకునికి అవకాశం ఇవ్వండి అని జ్యోతుల నెహ్రూ మరియు కొంతమంది ప్రతిపక్షసభ్యులు పోడియం వద్ద అరవసాగారు.)

మిస్టర్ స్పీకర్ః రెండు నిమిషాలు కాదు అరగంట మాట్లాడమనండి నాకు అభ్యంతరం లేదు. మీరు కూర్చోండి. చెప్పేది వినండి. నెహ్రూగారూ, మీకు ఎందుకండీ ఆవేశం. ఎందుకంత ఆవేశం? కూర్చోండి. చెప్పేది వినండి. గొడవపడడానికి వచ్చినట్లు ఉంది కానీ, మాట్లాడడానికి వచ్చినట్లు లేదు మీరు. దయచేసి కూర్చోండి.

(సార్ మైకు కనెక్ట్ చెయ్యండి. అర్థం చేసుకోండి సార్. జగన్‌గారు రెండు విషయాలు మాట్లాడితే మైకు కట్ చేస్తారు. ఆర్థిక శాఖా మంత్రిగారికి అరగంటసేపైనా మైకు వస్తుంది. అని శ్రీ కె.శ్రీధర్‌రెడ్డి (మైకు లేకుండా) అన్నారు.)

(సభ్యులు కె.శ్రీధర్‌రెడ్డిని ఉద్దేశించి) ఎందుకంత ఆవేశం. మీరు మొదటిసారి హౌస్‌లోకి వచ్చారు. ప్లీజ్ నాతో చర్చ వద్దండి. No discussion here. ఇప్పుడు ప్రభుత్వం ఒక నోటీసు ఇచ్చింది. అజెండాలో ఒక ఐటెమ్ పెట్టాం. ఆ ఐటెమ్‌కి సంబంధించి స్టేట్‌మెంట్ ఇవ్వడానికి పర్మిషన్ నేను ఇచ్చాను.

(ప్రతిపక్షనాయకుడు చెప్పే పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను పట్టించుకోరు అని సభ్యులు శ్రీ కె. శ్రీధర్‌రెడ్డి మరియు కొంతమంది ప్రతిపక్షసభ్యులు పోడియం వద్ద నిల్చొని అన్నారు.)

మీరు కూర్చోండి. No, please go back I say. మీరు చెప్పేది తప్పితే వినరు. మొదటిసారి హౌస్‌కి వచ్చారు, మీకేం తెలుసు శ్రీధర్‌రెడ్డిగారూ. మీకు ఏమి తెలుసండీ?

(మేము తెలుసుకున్నాం సార్ అని సభ్యులు శ్రీ కె. శ్రీధర్‌రెడ్డి మరియు ప్రతిపక్షసభ్యులు పోడియం వద్ద నిల్చొని అన్నారు.)

తెలుసుకుని వస్తే బాధలేదు. తెలుసుకోకపోతేనే వచ్చే సమస్యలన్నీ కూడా.

(అంతరాయం)

కూర్చోండి. ప్లీజ్..

(ఎప్పుడు వచ్చామని కాదు. కరెక్టుగా దిగిందా లేదా అని శ్రీ కె.శ్రీధర్‌రెడ్డి పోడియం వద్ద అనగా మిగతా ప్రతిపక్షసభ్యులు 'ఆ' అని అరిచారు)

మీరు నేర్చుకున్నది ఇదా! ఈ రకంగా మీరు ఒక లీడర్ ఆఫ్ ద హౌస్‌కి అవకాశం ఇచ్చినపుడు అది మాట్లాడనీయకుండా, స్టేట్‌మెంట్ కంప్లీట్ కానీయకుండా మధ్యలో మీరు దాడి చెయ్యడం కరెక్టు కాదండీ. ప్లీజ్ మీరు అర్థం చేసుకోండి. వారి స్టేట్‌మెంట్ కంప్లీట్ అయిన తరువాత మీరు మాట్లాడడానికి అవకాశం ఇస్తాం. మాట్లాడుదురు గానీ.

(అంతరాయం)

అసలు స్టేట్‌మెంట్ మొదలు కాకుండా పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఎట్లా మొదలు పెడతారండీ? When Speaker has given permission to make a statement. పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమి ఉందండీ? What is that point of order? ఏముందండీ?

(ఎందుకుండదు సార్ అని జి.శ్రీకాంత్‌రెడ్డి మరియు మిగతా ప్రతిపక్షసభ్యులు పోడియం వద్ద నుంచి అడిగారు)

ఎట్లా ఉంటుందో చెప్పండీ?

(చెబుతాం మైకు ఇవ్వండి సార్ అని ప్రతిపక్షసభ్యులు అన్నారు)

మీరు చెబుదురు గానీ, స్టేట్‌మెంట్ అయిపోయిన తరువాత పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఉంటే చెబుదురుగానీ..

(అంతరాయం)

స్టేట్‌మెంట్ అయిపోయాకా పాయింట్ ఆఫ్ ఆర్డర్ మాట్లాడమని The Minister for Legislative Affairs has quoted a rule. మీరు అది కూడా మాట్లాడరు. శాసనసభ వ్యవహారాల మంత్రి ఒక రూల్ కోట్ చేశారు. స్టేట్‌మెంట్ అయిపోయాక మీరు మాట్లాడండి. అప్పుడు మీరు మాట్లాడవచ్చు కదా !

(రూల్ పొజిషన్ ఉంది సార్ అని జి.శ్రీకాంత్‌రెడ్డి మరియు మిగతా ప్రతిపక్షసభ్యులు పోడియం వద్ద నుంచి అడిగారు)

You can have enough time. దయచేసి కూర్చోండి మీరు. Go back to your seats.

(మైకు ఇవ్వండి సార్. అని ప్రతిపక్షసభ్యులు కోరసాగారు)

శ్రీధర్‌రెడ్డిగారూ మీరు వితండవాదం చెయ్యకండీ. కూర్చోండి.

(మేం మాట్లాడిన దాంట్లో తప్పుంటే చెప్పండి అని ప్రతిపక్షసభ్యులు కోరసాగారు)

Please don’t argue with me.

(రూల్ పొజిషన్ అంటే ఏమిటి సార్ అని ప్రతిపక్షసభ్యులు పోడియం వద్ద నుండి అనసాగారు)

రూల్ పొజిషన్ అంటే నిబంధనలు ఫాలో కమ్మని. అంతకన్నా ఏమీ లేదు. వారైనా, ఎవరైనా నిబంధనలు చూసుకోమని.

(జనం ఓటేశారు సార్ అని శ్రీధర్‌రెడ్డి అన్నారు.)

కరెక్టే అది.

(అంతరాయం)

హౌస్‌లో కొన్ని పద్ధతులు, నిబంధనలు ఉంటాయని తెలుసుకోమని చేబుతున్నాను అంతే. మీరు ఎలక్ట్ అయ్యారు, అది కాదనడం లేదు.

(సభా సంప్రదాయాన్ని పాటిస్తున్నాం సార్ అని శ్రీధర్ రెడ్డి అన్నారు)

మీరు పాటిస్తే ఇంత బాధ ఉండదు. మీరు సంప్రదాయాలు పాటిస్తేనే హౌస్ నడుస్తుంది.

(మీరంటే గౌరవం సార్, కానీ ఈ శాసనసభలో.... అని పోడియం వద్ద నిల్చుని శ్రీ కె.శ్రీధర్ రెడ్డి అన్నారు)

అందుకని దయచేసి కూర్చోండి. Jagan Mohan Reddy garu, please discipline your Members. మీ సభ్యులను కూర్చోమనండీ. విష్ణుకుమార్‌రాజుగారూ.

(అంతరాయం)

శ్రీ పి.విష్ణుకుమార్ రాజుః అధ్యక్షా, మీ ద్వారా జగన్మోహన్‌రెడ్డిగారిని కోరేది ఏమిటంటే...

(ప్రతిపక్షసభ్యులచే తీవ్ర అంతరాయం)

తమరికి ఉన్న ఓపిక ఎవరికీ ఉండదు అధ్యక్షా. మీ ఓపికకు మాత్రం అందరూ జోహార్లు అర్పించాలి. ఇంత ఓపిగ్గా చెబుతున్నా సరే argument చెయ్యడం సభా సంప్రదాయం కాదు. దయచేసి జగన్మోహన్‌రెడ్డిగారికి టైమ్ ఇస్తామన్నారు. జగన్మోహన్‌రెడ్డిగారు దయచేసి మీ సభ్యులను కూర్చోమంటే అప్పుడు మీరు ప్రశాంతంగా మాట్లాడవచ్చు. అనవసరంగా స్పీకర్ గారితో argument చెయ్యడం అనేది అంత సభ్యతగా లేదు అధ్యక్షా.

(పోడియం వద్ద ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః దయచేసి కూర్చోండి.

(అంతరాయం)

శ్రీ పి.విష్ణుకుమార్ రాజుః జగన్మోహన్ రెడ్డిగారూ దయచేసి మీ సభ్యులను వారి స్థానాల్లో కూర్చోమనవలసిందిగా కోరుతున్నాం అధ్యక్షా. జగన్మోహన్ రెడ్డిగారికి మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి అధ్యక్షా.

(అధ్యక్షా, ప్రతిపక్షనాయకునికి మైకు ఇవ్వండి అని పదే పదే ప్రతిపక్షసభ్యులు కోరసాగారు.)

MR.SPEAKER: Please don't dictate the Chair I say.. You have got your own limits.

(అంతరాయం)

Yes, Minister for Legislative Affairs.

(అంతరాయం)

Please don't dictate the Chair. You are forgetting what you are talking.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా స్టేట్‌మెంట్ ఇస్తామంటే స్టేట్‌మెంట్ కూడా కంప్లీట్ చెయ్యనివ్వరు. స్టేట్‌మెంట్ అయిన తరువాత కావాలంటే వాళ్ల పాయింట్ ఆఫ్ ఆర్డర్ చెప్పుకోవచ్చు. అది కూడా చెప్పుకోరు. అదేవిధంగా మెంబర్స్‌కి రిక్వస్ట్ చేస్తున్నాం. వాళ్లు వెళ్లి వాళ్ల స్థానాల్లో కూర్చోండి అంటే అదీ కూర్చోరు. అసలు హౌస్ నడవాలా, వద్దా? అసలు మీరు హౌస్ నడవడానికి సహకరిస్తారా, సహకరించరా? లేకపోతే మీరు ఏమైనా suspension కోరుకుంటున్నారా? ఏమీ అర్థం కావడం లేదు.

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

ఓ.కే. మీకు (ప్రతిపక్షసభ్యులనుద్దేశించి) హౌస్ నడవడం ఇష్టం లేకపోతే స్టేట్‌మెంట్ ఇన్‌కంప్లీట్‌గా మిగిలి ఉంది కాబట్టి మేము మిగిలిన స్టేట్‌మెంట్ కంప్లీట్ చేస్తాం. మీకు డిస్కషన్ అక్కర్లేదంటే హౌస్ adjourn చెయ్యండి.

( ప్రతిపక్ష సభ్యులచే తీవ్ర అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్ దయచేసి వినండి. జగన్మోహన్‌రెడ్డిగారూ కూర్చోమని చెప్పండి

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ః పాయింట్ ఆఫ్ ఆర్డర్ అన్నా కూడా మైకు ఇవ్వని పరిస్థితి మాది. మైకు తెచ్చుకోవడానికి పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఎత్తి చూపించినా కూడా మైకు దొరకని పరిస్థితి.

మిస్టర్ స్పీకర్ః (శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డిని ఉద్దేశించి) మీకు అవకాశం వచ్చినపుడు మాట్లాడుదురు గానీ..

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ః ఇంత దారుణమైన ***జరుగుతూ ఉంటే ఏరకంగా ప్రజల సమస్యలు ముందుకు వస్తాయి సార్?

MR.SPEAKER: Please don't make wide allegations unnecessarily.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిః ఏ రకంగా ప్రజల సమస్యలు ముందుకు వస్తాయి?

మిస్టర్ స్పీకర్ః మీరు మాట్లాడితే తప్పకుండా వస్తాయి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ః ఈ రకంగా పరిపాలన జరుగుతోంది. ఇక్కడ చూడండి ఈ పోస్టర్లు (ఈ సందర్భంలో కొన్ని పోస్టర్లను సభకు చూపించారు.) పొద్దున్నే అంగన్‌వాడీ కార్మికులను ఎలా కొట్టారో ఒకసారి ఫొటోలు చూడండి. బాగా గమనించండి. ఇదిగోండి. మహిళలపై దాడులు. దారుణంగా అంగన్‌వాడీ కార్మికులను, మహిళలను కొట్టారు. ఈ ప్రభుత్వానికి సిగ్గు ఉండాలి.

(షేమ్, షేమ్ అని ప్రతిపక్షసభ్యులు అరవసాగారు.)

(అధికార పక్షసభ్యులచే అంతరాయం)

**3.50pm**

సెక్స్ రాకెట్ చేసి..., ముఖ్యమంత్రే నిందితులు. చూడండి ఫొటోలు. (ఈ సందర్భంలో కొన్ని పోస్టర్లను సభకు చూపించారు.)

(అధికారపక్ష సభ్యుల అభ్యంతరాలచే సభకు అంతరాయం కలుగసాగింది)

డిజీ ఇంటెలిజెన్స్‌తో నిందితుడు. ముఖ్యమంత్రిగారు ప్రశ్నిస్తూనే...., ఎమ్మెల్యే ఇక్కడే ఉన్నాడు. అరెస్టు కాలేదు. మీ దగ్గరే ఉన్నాడు. ఎమ్మెల్సీ ఇక్కడే మీ దగ్గరే ఉన్నాడు. అరెస్టు

*** Expunged as ordered by the Chair

కాలేదు. వీరంతా దోషులు...వీరంతా నిందితులు. మీరు స్టేట్‌మెంట్ ఇస్తారట..., మీరు స్టేట్‌మెంట్ ఇస్తారు కాబట్టి మేమంతా ఉండాలట. అధ్యక్షా ఒకసారి రూల్ పొజిషన్ చదువుతున్నాను. చూడండి. అధ్యక్షా, మేము స్టేట్‌మెంట్‌కు ఎందుకు ఒప్పుకోవడం లేదో మొదట్నుంచీ  చెప్తున్నాను. కారణం ఏమిటంటే ఒక్కసారి స్టేట్‌మెంట్ చదవడం జరిగిందంటే ..., రూల్ పొజిషన్ ఏమి చెప్తుందంటే...

**"As a rule, no questions are permitted after a Statement is made by a Minister because there is no formal motion before the House on which debate may take place.  For some time, a practice developed that the Speaker, in exceptional cases, allowed a few clarifications in respect of the Statement, if it related to an important matter".**

ఇటువంటి దారుణమైన పరిస్థితిలో ఉంది కాబట్టే, స్టేట్‌మెంట్ చదివితే, స్టేట్‌మెంట్‌కు సంబంధించిన విషయాల మీద మాత్రమే క్లారిఫికేషన్స్ అడిగే పరిస్థితి మాకు ఉంటుంది కాబట్టే, సాక్షాత్తూ, ముఖ్యమంత్రే ముద్దాయిగా ఉన్నాడు కాబట్టే...

(అధికారపక్ష సభ్యులు  అభ్యంతరాలు వ్యక్తం చేయసాగారు)

చర్చ జరగాలి అని చెప్తూ ఉన్నాను నేను. చర్చ జరగాలి అని చెప్తా ఉన్నాం. అటువంటిది ముద్దాయిగా ఉన్న వ్యక్తి స్టేట్‌మెంట్ ఇష్యూ చేస్తాడటా? ముద్దాయిగా ఉన్న వ్యక్తి స్టేట్‌మెంట్ ఇస్తాడటా... (మైకు కట్ చేయబడింది)

(వెల్ మరియు పోడియంలోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులుచర్చ జరగాలని  నినాదాలు చేయసాగారు)

మిస్టర్ స్పీకర్ : విష్ణుకుమార్ రాజు గారూ.

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారి మీద నిందలు వేయడం చాలా అప్రజాస్వామ్యం. నేను ఇందాక ప్రొద్దున మాటల్లో పొరపాటున నోరు దొర్లిందేమో అనుకున్నాను అధ్యక్షా. ముఖ్యమంత్రి గారి పేరు ప్రస్తావించారు. అలాగే ముఖ్యమంత్రిగారి కుమారుడు పేరు కూడా ప్రస్తావించారు. ఇది ఏమాత్రం మంచిది కాదు. కాబట్టి  రికార్డులోంచి తొలగించాలని కోరుతున్నాం అధ్యక్షా.

(ప్రధాన ప్రతిపక్ష నాయకుడి నుండి అభ్యంతరం వ్యక్తం చేయబడింది)

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్ ః జగన్మోహన్‌రెడ్డి గారూ మీరు పాయింట్ ఆఫ్ ఆర్డర్ క్రింద .... కొద్దిగా ఓర్పు వహించండి. ప్లీజ్.. ఒక్క నిమిషం వినండి. Kindly listen. నేను చెబుతాను వినండి. మీరు పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవతీశారు. I must answer your point of order. ఒక్క నిమిషం.

(వెల్ మరియు పోడియంలోనున్న వైఎస్సార్ సీపీ సభ్యుల నుంచి చర్చ జరగాలనే నినాదాలు కొనసాగాయి.)

మీ పాయింట్ ఆఫ్ ఆర్డర్‌కు  సమాధానం చెబుతాను. చర్చ జరగాలి. చర్చ జరుగుతుంది. కూర్చోండి.. ఒక్క నిమిషం ఒక Categorical గా Legislative Minister as well as Leader of the House, స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత, చర్చకు ఒప్పుకున్నారు.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

ఒక్క నిమిషం  వినండి... రెండవది ప్లీజ్ ఒక్క నిమిషం వినండీ. వాళ్లు ఇప్పుడు మీ దగ్గర లేరని చెబితే కాదు. As a Speaker I am telling, and as one of the Leader of the Opposition Party Raju garu is telling.  It is recorded.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

నేనేమన్నానంటే , స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత, 344 నిబంధన క్రింద మీరిచ్చిన నోటీసునూ, స్టేట్‌మెంట్‌ను క్లబ్ చేసుకొని చర్చకు అనుమతిస్తామని అన్నాం.

(ప్రధాన ప్రతిపక్ష నాయకుడి నుండి అభ్యంతరం వ్యక్తం చేయబడింది)

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

ఒక్క నిమిషం వినండీ. జగన్మోహన్‌రెడ్డిగారూ... మీరు ఒక్క నిమిషం వినండీ.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

మీరు ఒక పేరా చదివారు. There is one more line above నోట్ చేసుకొండి.

**"A Minister has right to make a policy Statement at any time. The Leader of the House has right to make a statement at any time. Leader of the House has more right to any time to make a statement, when a Statement is an important matter. When a statement is on an important matter, discussion may be allowed on the same day on which the statement is made".**

నేను ఏమంటున్నాను అంటే... Business Advisory Committee లో 344 నిబంధన క్రింద మీరిచ్చిన నోటీసును, స్టేట్‌మెంట్‌ను క్లబ్ చేసుకోవచ్చని అన్నారు. మీరు ఒప్పుకున్నారు. స్టేట్‌మెంట్ ఇచ్చేముందు పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమిటండీ, స్టేట్‌మెంట్ పూర్తి చేయనివ్వండీ, మీరు మాట్లాడడానికి అవకాశం ఇస్తామని చెప్పాం. You can discuss at large. అభ్యంతరమే లేదు. ఒకటేమంటే, ఇంత క్రమశిక్షణా రాహిత్యం ఉండకూడదు. రెండవది సీఎమ్ సీటు వైపున్న పోడియం దగ్గరకు వెళ్లి గలాటా చేయడం, అడ్డుపడడం, దాడికి ప్రయత్నించడం కరెక్టు కాదు. మీరు అర్థం చేసుకోవాలి. మీ సభ్యులకు చెప్పాలి.

(ఆ సమయంలో శాసనసభ వ్యవహారాల శాఖామాత్యులు తమకు మాట్లాడేందుకు అవకాశమివ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరారు)

మినిస్టర్ ఫర్ లేజీస్లేటివ్ అఫ్హైర్స్..

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం )

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, నాకు ఉన్న 34 సంవత్సరాల అనుభవంలో ఇటువంటి candidate ఎక్కడా దొరకలేదు. ఇటువంటి నాయకుడు కూడా ఎక్కడా దొరకలేదు. Government came forward to give a statement and to facilitate discussion on the Floor of the House. మేము చర్చిస్తాం. మేము స్టేట్‌మెంట్ ఇస్తామంటే, స్టేట్‌మెంట్ ఇవ్వడానికి వీలు లేదు. డిస్కషన్ చేయడానికి వీలు లేదంటే... ఇటువంటి లీడర్‌ని ఎక్కడా చూడలేదు. డిస్కషన్ కావాలని అడగాలి. మేమే వాలంటరీగా ఆఫర్ చేశాం. మేమే వాలంటరీగా ఆఫర్ చేసి, డిస్కషన్ చేయండి అంటే డిస్కషన్ చేయరు. బుక్కు పట్టుకొని చూస్తారు. ఆ బుక్కులో పైనొక పేరాగ్రాఫ్ ఉంటుంది, క్రిందొక పేరాగ్రాఫ్ ఉంటుంది, మధ్యలో ఒక పేరాగ్రాఫ్ ఉంటుంది. అవి ఏమీ చదవడు. నే చెప్పేదేమంటే, మన ప్రాక్టీస్ ప్రకారంగా స్టేట్‌మెంట్ ఇచ్చేటువంటి అధికారం ప్రభుత్వానికి ఉంది. మీరు అన్నట్టుగా స్టేట్‌మెంట్ మీద క్వశ్చన్స్ వేసుకోడానికి అవకాశముంది. కానీ, Government came forward saying that a

discussion should take place on this issue. మీరు డిస్కషన్ చేయండీ అని మేమంటూ ఉంటే, డిస్కషన్ అక్కర లేదు. మేము ప్రశ్నలు అడగం అని మీరంటున్నారు. అసలు ఈ శాసనసభలో ప్రొసీడింగ్స్ proper way లో నడుస్తున్నాయా అన్న అనుమానం వస్తోంది. ఇటువంటి నాయకుల్ని భవిష్యత్తులో కూడా చూడమేమో! ఇటువంటి నాయకులను ఎన్నుకొన్నందుకు పాపం ఆ నియోజక వర్గం వాళ్లు ఎంత బాధ పడుతుంటారో! అదే విధంగా వాళ్ళ మొఖాలు చూడండి (ప్రతిపక్ష సభ్యుల వైపు చూపిస్తూ)..., అక్కడ ఉండేటువంటి మిగతా ఎమ్మెల్యేల మొఖాలు చూడండి. ఎవ్వరి ముఖమూ కూడా కళగా లేదు. ఎంచేతంటే, నేను చేస్తుంది తప్పు అని వాళ్లందరికీ తెలుసు.

(ప్రతిపక్ష పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

కాకపోతే పార్టీకి కట్టుబడి ఉండి, ఏదో కార్యక్రమం చేస్తున్నారు. కానీ, ఇది మంచి పద్ధతి కాదు. ఈ రూల్స్ గానీ, రెగ్యులేషన్స్ గానీ అన్నీ అందరికీ తెలిసినవే. డిస్కషన్ అలౌవ్ చేయండి. మీరు మాట్లాడండి. దాని మీద మేము కూడా మాట్లాడతాం. ఈ లోపల ముఖ్యమంత్రి గారి స్టేట్‌మెంట్ కంప్లీట్ చేయించండి.

(ఆ సందర్భంలో వైఎస్సార్ సీపీ సభ్యురాలు శ్రీమతి ఆర్.కె.రోజా రూల్స్ పుస్తకాన్ని స్పీకర్‌గారికి చూపించడానికి వెళ్లారు)

మిస్టర్ స్పీకర్ ః నా దగ్గరా బుక్ ఉందమ్మా. చూశాను. నా దగ్గర రూల్ పుస్తకం ఉంది. నేను చూశాను. It is in front of me. మీరు దయచేసి కూర్చోండి.

( ఆ సందర్భంలో శ్రీమతి వంగలపూడి అనిత మైకు ఇవ్వమని స్పీకర్ గారిని కోరారు)

Anitha what do you want?

శ్రీమతి వంగలపూడి అనిత (పాయకరావు పేట)ః అధ్యక్షా, కాల్ మనీ, కాల్ మనీ అని ఇంతవరకూ సభను స్థంభింపచేశారు. అంబేడ్కర్ గారిపై చర్చ కూడా పక్కన పెట్టి ఈరోజు ప్రతిపక్ష నాయకుల వ్యవహారం చూస్తునే ఉన్నాం. ఈరోజుకి కూడా అదే కాల్‌మనీ వ్యవహారం మీద చర్చకు రండీ అంటే, అది నీరు గార్చే ప్రయత్నం చేస్తున్నారు. వాళ్లందరినీ కొమ్ము కాసే ప్రయత్నం చేస్తున్నారు. ప్రతిపక్ష నాయకుని విజ్ఞతకే వదిలివేస్తున్నాం. ఇవన్నీ ఒక ఎత్తు అయితే, ఒక మహిళా శాసనసభ్యురాలు సీఎం గారి పోడియం దగ్గరకు వచ్చి సీఎం గారిని ఒక మాట

అంటుంటే... అది సీఎం గారొక్కరినే మాట అన్నట్టు కాదు అధ్యక్షా, ఐదు కోట్ల రాష్ట్ర ప్రజలను ఈరోజు అవమానిస్తున్నారు. దానికి పర్యవసానంగా ముఖ్యమంత్రిగారి పైన చేసిన దారుణమైన వ్యాఖ్యలకు "కాల్ చంద్రబాబు, మనీ చంద్రబాబు", ఇంకొక పదం మాట్లాడటానికే చాలా అసహ్యంగా ఉంది అధ్యక్షా, అటువంటి పదం మేము మాట్లాడలేం. ఆ రోజాని కనీసం సంవత్సరం పాటు సస్పెండ్ చేయాలి.

(ప్రతిపక్ష సభ్యుల నుంచి శ్రీమతి వంగలపూడి అనిత మాటలు వినే పరిస్థితిలో లేమనే వ్యాఖ్యలు వినిపించాయి)

శాసనసభ వెలుపల ఏదో అన్నందుకే శ్రీ కరణం బలరామకృష్ణమూర్తిగారిని ఆరు నెలల పాటు సస్పెండ్ చేశారు. సాక్షాత్తూ, సీఎం గారు సభలో ఉన్నప్పుడు, ఒక మహిళా శాసనసభ్యురాలిని అడ్డుపెట్టుకొని వ్యవహారం చేస్తున్న ప్రతిపక్ష నాయకుడి వైఖరిని చూస్తుంటే ఈరోజు ఏవిధంగా మహిళా శాసనసభ్యురాల్ని ఆయన పార్టీలో ఉపయోగించుకుంటున్నారో ఈరకంగా అర్థమవుతోంది.

(వెల్ మరియు పోడియం వద్దకు వచ్చి ప్రతిపక్ష పార్టీ సభ్యులు సిఎమ్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేయసాగారు)

అధ్యక్షా, మహిళా శాసనసభ్యురాలు మీద గానీ, మహిళల మీద గానీ చిత్తశుద్ధి లేని, గౌరవం లేని ఇలాంటి ప్రతిపక్ష నాయకుడికి కూడా మీరు శిక్ష ఏదైనా విధించగలిగితే, సభ్య సమాజం తలదించుకునే పరిస్థితి రాదు. మహిళలుగా మేము ఎంతో బాధ పడుతున్నాం. ఇటువంటి మహిళా శాసనసభ్యురాలు సీఎం గారి మీద చేసిన వాఖ్యలకు కంపల్సరీగా కనీసం ఒక సంవత్సరం పాటు సస్పెండ్ చేయాలని నేను కోరుకుంటున్నాను.

(వెల్ మరియు పోడియంవద్ద నున్న ప్రతిపక్ష పార్టీ సభ్యులు మా నాయకునికి మైకు ఇవ్వాలని స్పీకర్ గారిని కోరసాగారు)

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్.. గో బ్యాక్ టు యువర్ సీట్స్. దయచేసి కూర్చోండి. కూర్చోండి మీరు.

**సా. 4.00**

( ఆ దశలో  శ్రీమతి ఆర్.కె.రోజా, శ్రీ చెవిరెడ్డి భాస్కర రెడ్డి, శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి  తదితర వైఎస్సార్సీపీ సభ్యులు   పోడియం వద్దకెళ్లి  ప్రధాన ప్రతిపక్ష నాయకునికి  మాట్లాడడానికి అవకాశమివ్వాలంటూ వాదనకు దిగారు.)

మిస్టర్ స్పీకర్ః   ప్లీజ్ గోబ్యాక్ టు యువర్ సీట్స్..... దయచేసి కూర్చోండి....   వెన్‌ది లీడర్ ఆఫ్ దిహౌస్ ఈజ్ మేకింగ్ ఎ స్టేట్‌మెంట్  మీరు అడ్డుపడ్డారు. లీడర్ ఆఫ్ ది హౌస్ స్టేట్ మెంట్ ఇవ్వబోతుంటే  మీరు అడ్డుపడుతూ మాట్లాడిన దానిని  వాళ్లు కోట్ చేశారు.

**ఆ సందర్భంగా శ్రీమతి ఆర్.కె.రోజా  మైకు లేకుండా  గౌ. సభాపతితో ఈ విధంగా వాఖ్యానించారు.**

ముఖ్యమంత్రి ఉండగా మహిళ గురించి మాట్లాడుతున్నారు సార్.....

(అంతరాయం )

నేను అనిత లాగా ***కొట్టి  పోలీస్ స్టేషన్‌కు వెళ్లలేదు. ఎవరితో పడితే వాళ్లతో *** లేదు. ఇవాళ నా ఎనిమీస్ సార్ వాళ్లు. నా గురించి వాళ్లు మాట్లాడడమేమిటి  సార్?

శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి (మైకు లేకుండా) ః మైకు ఇచ్చినప్పుడు చెప్పమ్మా .

శ్రీమతి ఆర్.కె.రోజా(మైకు లేకుండా ) ః ఇవ్వరన్నా, ఎందుకిస్తారు వాళ్లు?

శ్రీమతి   ఆర్.కె.రోజా   (గౌ.సభాపతి స్థానంవైపు చూపిస్తూ -మైకు లేకుండా ) ః చంద్రబాబు నాయుడు ఒక ముఖ్యమంత్రి.  పిలిచి చర్చించాడంటే ఆయన స్థాయి ఎంతకు దిగజారుతుందో ఆలోచించండి

(పోడియం వద్దనున్న వైఎస్సార్సీపీ సభ్యులచే సభకు  అంతరాయం )

ప్లీజ్, ఒక విషయం.  What I would like to appeal to all the Members is when the Leader of the House is making his Statement,  please do not interrupt.  Let him complete his Statement.  Then, the Leader of the Opposition can get a chance to speak.

*** Expunged as ordered by the Chair

లీడర్ ఆఫ్ ది అపోజిషన్‌కు మాట్లాడే అవకాశమొస్తుంది. అప్పుడు మాట్లాడవచ్చు. దయచేసి కూర్చోండి. హౌస్ నడవనీయండి. (పోడియం వద్దనున్న వైఎస్సార్సీపీ సభ్యులచే అంతరాయం )

MR.SPEAKER: The House is Adjourned for Ten Minutes.

**(అనంతరం సభ సాయంత్రం 4.02 గంటలకు పది నిమిషాల కొరకు వాయిదా పడింది.)**

4.30 & 4.40pm

**(విరామానంతరం సభ సా.4.38 గం.లకు మరల ప్రారంభమైంది.**
**గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

MR.SPEAKER: I request the Leader of the House to complete his Statement.

(ఈ సందర్భంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు పోడియం వద్దకు వచ్చారు)

(అంతరాయం)

(శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడటానికి అవకాశం ఇవ్వమని కోరారు)

బుచ్చయ్య చౌదరి గారూ మాట్లాడండి.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరిః అధ్యక్షా, ఈరోజు ప్రొసీడింగ్స్ అన్నీ చూసిన తరువాత ఈ సభను ఎలా నడపాలో మీకూ కష్టసాధ్యమవుతోంది.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః సిఎమ్ గారి స్టేట్‌మెంటు పూర్తైన తరువాత ప్రతిపక్ష నాయకులు మాట్లాడతారు. అందుకు మీకు ఏమి అభ్యంతరం ఉంది? సిఎమ్ గారి స్టేట్‌మెంటు పూర్తి కానివ్వండి.

శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి (పోడియం నుంచి)ః ముఖ్యమంత్రి గారు ఆల్‌రెడీ మాట్లాడారు.

మిస్టర్ స్పీకర్‌: మాట్లాడేశారని మీరా చెప్పేది? స్టేట్‌మెంటు పూర్తైందని మీరు చెబుతారా, వారు చెబుతారా? చెప్పండి. దయచేసి కూర్చోండి. తరువాత మీరు మాట్లాడవచ్చు కదా? మీరు 5 నిమిషాలు ఓపిక పట్టలేరా? Let him complete. వారిది పూర్తైన తరువాత మీరు మాట్లాడుదురు. కూర్చోండి. Let him complete his Statement.

శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి(పోడియం నుంచి): మీరు బుచ్చయ్య చౌదరి గారికి మైకు ఇచ్చారు కదా?

మిస్టర్ స్పీకర్‌: మీరు వెళ్లి కూర్చుంటే బుచ్చయ్య చౌదరి గారు మాట్లాడరు. సిఎమ్ గారిని కానివ్వండి. మీరు డిస్టర్బ్ చేస్తుంటే ఎవరో ఒకరు మాట్లాడుతున్నారు. They are making an appeal to you. సిఎమ్ గారిది కానివ్వండి. కూర్చోండి.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి: అధ్యక్షా,

MR.SPEAKER: Buchaiah Chowdary garu, what do you want to say?

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి: సార్, ఈరోజు ఉదయం నుంచి కూడా ఏదీ ముందుకు పోకుండా అడ్డుకోవడమే ప్రతిపక్ష వైఎస్ఆర్ పార్టీ కార్యక్రమంగా ఉంది. ముఖ్యంగా గత 5వ సమావేశంలో కూడా మనం చూశాం. అనేక సార్లు మీ మీద పరోక్ష వ్యాఖ్యలు చేయడం, అదే విధంగా మమ్మల్నీ పచ్చి బూతులు..... ఇక్కడ గౌరవ శాసన సభలో ఉన్న సభ్యురాలు గానీ, కొంత మంది సభ్యులు గానీ మమ్మల్ని పచ్చి బూతులు నాతో సహా.... ఐదోసారి నేను శాసన సభకు ఎన్నికయ్యాను. అనుభవం ఉంది. వయస్సులో కూడా పెద్దవాడిని. నన్ను " ***" అని తిట్టడం, మినిస్టర్ గారిని ***, ***, *** అన్నా కూడా సహించాము. ఏమిటిది? సహనానికి కూడా హద్దు ఉంటుంది. జగన్మోహన్ రెడ్డి గారు కాల్‌మనీ గురించి మాట్లాడేటప్పుడు ఏమి మాట్లాడారు? ***ఎక్కిందా అని అడుగుతున్నాను. ఒక *** నాయకుడిగా నువ్వు ఉన్నావు గానీ ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నావా అని నేను అడుగుతున్నాను.

(పోడియం వద్ద వైసీపీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

*** Expunged as ordered by the Chair
*** Expunged as ordered by the Chair

ఖైదీ నెం.6093, 420 కేసు కింద జైల్లో ఉన్నవాడివి, ముఖ్యమంత్రి గారి గురించి ఏమి మాట్లాడుతున్నావని అడుగుతున్నాను. కొల్లం గంగిరెడ్డి ఎక్కడి వ్యక్తి? ముఖ్యమంత్రి గారి మీద హత్యకేసులో ప్రధాన ముద్దాయిగా ఉన్న కొల్లం గంగిరెడ్డి గారు ఏ విధంగా నీకు సన్నిహితుడని నేను అడుగుతున్నాను. అంటే ముఖ్యమంత్రి గారి మీద హత్యా ప్రయత్నం చేయించింది నువ్వు కాదా అని నేను అడుగుతున్నాను. పరిటాల రవి హత్య దగ్గరి నుంచి నేను మరలా మరలా అడుగుతున్నాను. ముఖ్యమంత్రి గారిని కూడా అడుగుతున్నాను. ఈ రాష్ట్రంలో జరిగిన మొత్తం రాజకీయ హత్యలకి, మొత్తం కాంగ్రెస్ హయాంలో జరిగిన రాజకీయ హత్యలకు ప్రధాన కారకుడైన....... (మైకు కట్ చేయబడింది)

(వైసీపీ సభ్యులచే సభకు అంతరాయం)

MR.SPEAKER: No.... allegations, counter allegations కంటే the subject 'Call Money and Sexual Harassment' is important. ఆ సబ్జెక్టు మీద let the Leader of the House complete his Statement and then, the Leader of the Opposition will speak. అందుకు మీరు ఒప్పుకుంటారా, లేదా చెప్పండి. దయచేసి కూర్చోండి.

(అంతరాయం)

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరిః అధ్యక్షా, ఈ విధంగా ఇష్టారాజ్యంగా ముఖ్యమంత్రి గారి మీద దాడి చేయడానికి ప్రతిపక్ష నాయకులు రెచ్చగొట్టి పంపిస్తారా? గతంలో ఎప్పుడైనా, ఎక్కడైనా జరిగిందా? ముఖ్యమంత్రి గారు సహనంతో ఉన్నారు కాబట్టి సరిపోయింది. మాబోటి ఆవేశపరులమైతే ఏమి జరుగుతుందో తెలుసు. ఇవేళ జరిగింది ఏమిటి?

(పోడియం వద్ద వైసీపీ సభ్యులచే అంతరాయం)

నెహ్రూ గారూ కూర్చోండి. మీ నాయకుడికి నేర్పు లేదా? మెంటల్ హాస్పిటల్‌కు పంపించండి. మీ నాయకుడిని మెంటల్ హాస్పిటల్‌కైనా పంపించు, *** ను తగ్గించుకోమని చెప్పు. *** తో వ్యవహరించే విధానం సరైంది కాదని హెచ్చరిస్తున్నాను. ఇదే జరిగితే మాకు కూడా చేతవును. మాకూ దమ్ముంది, శక్తి ఉంది, అధికారం ఉంది. ఏమి చేయాలో ఎలా నలిపేయాలో కూడా మాకు చేతవును. మీరు అర్థం చేసుకోండి. సహనానికి కూడా హద్దు ఉంటుంది. నేను ఒక్కటే చెబుతున్నాను. సభను సక్రమంగా నడిపించండి. మీరు ఏదైనా చెప్పదలిస్తే ఖచ్చిత విధానంలో రండి. ముఖ్యమంత్రి గారిని ఉద్దేశించి ఆయన హత్యా రాజకీయాలు చేశారు, ఆయన ప్రధాన

ముద్దాయి అంటారా? 10 కేసుల్లో ఉండి 16 నెలలు జైల్లో ఉండి వచ్చిన నాయకుడివి. నువ్వు ఇష్టమొచ్చినట్లు మాట్లాడతావా? దొంగే తప్పు చేసి పారిపోవడం కోసం అదుగో దొంగ అన్నట్లుగా ఉంది జగన్మోహన్ రెడ్డి గారి ప్రవర్తన.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః దయచేసి కూర్చోండి.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరిః మీ పార్టీ నాయకులు ఇవేళ కేసుల నిండా ఉన్నారు. వారిని తప్పించడం కోసం చర్చ జరగనీయకుండా చేస్తున్నారు. ముఖ్యమంత్రి గారు డిబేట్ చేయడానికి సిద్ధపడి ఆయన స్టేట్‌మెంటు చేస్తుంటే, స్టేట్‌మెంటు విన్నారా? స్టేట్‌మెంటు పూర్తి చేయనిచ్చారా? ఇది సరైందేనా అని నేనడుగుతున్నాను. మేము కూడా మీ ముందుకు వచ్చి ఆపగలం. మేము కూడా మీ ముందు నిలుచోగలం. మాకు శక్తి లేక కాదు. అధ్యక్షా, మిమ్మల్ని ఒకటే రిక్వెస్ట్ చేస్తున్నాను. ఇక ముందు ఈ విధానం సాగకుండా తగిన చర్యలు తీసుకోండి. వారిని సంవత్సరాల పాటు సస్పెండ్ చేసైనా సరే సభ జరిగేలాగా చేయండి. మా హక్కులను కాపాడమని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కాలవ శ్రీనివాసులుః స్పీకర్ సార్, సభలో ముఖ్యమంత్రి గారు ప్రకటన చేసే సమయంలో జరిగిన సంఘటనలు మనం చూశాం. వాళ్లు ముఖ్యమంత్రి గారి వద్దకే వెళ్లి వారి చేతిలో పేపర్లు లాక్కునే ప్రయత్నం చేశారు.

(వైసీపీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు)

కానీ ఈరోజు ముఖ్యమంత్రి గారు సభలో మాట్లాడటానికి అవకాశం కలగని రీతిలో వారు వ్యవహారం చేశారు. మేము కూడా పార్లమెంటు చూశాం, శాసన సభను కూడా చూస్తున్నాం. ఎప్పుడూ కూడా ఇంత దయనీయమైన, ఇంత అసాంఘికమైన, అసభ్యకరమైన ప్రవర్తన సభ్యులలో ఎప్పుడూ చూడలేదు. దయచేసి మాకు ఓపిక ఉన్నా బయట ఉన్న ప్రజలకు ఓపిక లేదు. సభకు కొన్ని సాంప్రదాయాలున్నాయి. కొన్ని నియమాలున్నాయి. కొన్ని నిబంధనలున్నాయి. వాటిని కాపాడవలసిన బాధ్యత మనందరి మీద ఉంది. దయచేసి సభ హుందాతనాన్ని, పవిత్రమైన శాసన సభ హుందాతనాన్ని కాపాడటానికైనా తప్పు చేసిన సభ్యుల మీద చర్య తీసుకోకపోతే ఇది ఒక దుష్ట సాంప్రదాయానికి మనమే ప్రోత్సహించినట్లవుతుంది. దయచేసి మా సభ్యురాలు అనిత గారు చెప్పినట్లుగా గౌరవ సభ్యురాలు రోజా గారి మీద చర్యలు

తీసుకోకపోతే చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. సభ కొనసాగే పరిస్థితే కల్పించలేకపోతే ఎన్ని రోజులు మమ్మల్ని ఇట్లా భరించమంటారు? దయచేసి సభా హుందాతనాన్ని కాపాడండి. సాంప్రదాయాలను పరిరక్షించండి. సభా గౌరవాన్ని కాపాడమని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.

(ఈ సందర్భంలో శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారికి మైకు ఇవ్వాలని వైసీపీ సభ్యులు కోరారు)

మిస్టర్ స్పీకర్: మైకు ఇచ్చాను. మీరు కూర్చోవడం లేదు. దయచేసి కూర్చోండి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా,

(ఈ సందర్భంలో కొంత మంది అధికార పక్ష సభ్యులు జగన్మోహన్ రెడ్డి గారికి మైకు ఇవ్వడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

MR.SPEAKER: Please... Just a minute please.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా, నేను ఇంతకు ముందే చెప్పాను. పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తుతూ స్టేట్‌మెంటు మేము ఎందుకు వ్యతిరేకిస్తున్నామో చెప్పాము. అధ్యక్షా, తరువాత మీరు చదువుతూ రెండు లైన్లు చదివారు. దాని కంటే ముందు రెండు లైన్లు కన్వీనియంట్‌గా వదిలేశారు. నేను మొత్తం నాలుగు లైన్లు చదువుతాను.

"Instead of asking questions then and there, it is open to Members to raise discussion on a Minister's statement by tabling the suitable notice".

అంటే సూటబుల్ నోటీసు మరలా మేము మీకు ఇవ్వాలి. ఇచ్చిన తరువాత......

"when the Statement is on an important matter, discussion may be allowed on the same day on which the Statement is made"

అంటే అధ్యక్షా దాని అర్థం క్లియర్‌గా చెప్పాలంటే ఒక స్టేట్‌మెంటు ఇస్తే క్లారిఫికేషన్లకు మాత్రమే పరిమితం కావాలి. Beyond clarifications పోనే పోకూడదు. అది కూడా కొన్ని క్లారిఫికేషన్లకు మాత్రమే అని చెబుతున్నారు. నేను మిమ్మల్ని సూటిగా ఒక్కటే అడుగుతున్నాను.

(అధికార పక్ష సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

స్టేట్‌మెంటులో ఇన్ని అడ్డంకులున్నాయి. ఇక్కడేమో చంద్రబాబు నాయుడు గారు ఇంతకు ముందు నేను చెప్పినట్లుగానే నిందితులను కలిసిన వ్యక్తి..... (మైకు కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్: జగన్మోహన్ రెడ్డి గారూ, ప్లీజ్, ఒక్క నిమిషం వినండి. దయచేసి కూర్చోండి. మీరు ఒక రూల్ కోట్ చేశారు. చెబుతాను వినండి.

(మైకు కట్ చేయడం పట్ల శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

మీరు ఎండ్‌లెస్‌గా మాట్లాడుతూనే ఉంటారా? మీరడిగిన దానికి నేను ఎక్స్‌ప్లెయిన్ చేస్తున్నాను వినండి.

(శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి చేతులు పక్కకు చూపిస్తూ మైకు కట్ చేయడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేయసాగారు)

Please don't make an allegation against the Chair unnecessarily.

(శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిచే సభకు అంతరాయం)

మీకు కొంచెం ఓర్పు ఉండాలి. మీరు రూల్ కోట్ చేశారు. రూల్ మొత్తం నేను చదివాను. దయచేసి వినండి. మీకు రూల్ పొజిషన్ చెబుతున్నాను. మీరు ఇష్టమొచ్చినట్లుగా మాట్లాడతారు. లీడర్ ఆఫ్ అపోజిషన్‌గా మీరు సరిగా మాట్లాడితే బాగుంటుంది. అది మీకు, సభకు ఉపయోగం. ప్లీజ్.... మీరు క్లారిఫికేషన్ అడగాలంటే మరలా నోటీసు ఇవ్వాలన్నారు. మేము డెసిషన్ తీసుకుని మీకు చెప్పిందేమిటంటే Minister has a right to make a Policy Statement at any time. రెండవ విషయం ఏమిటంటే స్టేట్‌మెంటు మీద క్లారిఫికేషన్ మాత్రమే కాకుండా డీటెయిల్డ్ డిస్కషన్ కూడా ఎలా చేయవచ్చని చెప్పాం. మీరు స్టేట్‌మెంటు ఇచ్చిన తరువాత డిస్కషన్ చేయవచ్చు. మిమ్మల్ని ఎవరొద్దన్నారు? అది మాట్లాడకుండా మీరు ఏదో కోట్ చేస్తారు. మీరు మాట్లాడవచ్చు. డిస్కషన్ చేయవచ్చు. Not only clarifications, discussion కూడా చేయవచ్చని చెప్పాం. మీరు అది కూడా వినకపోతే ఎట్లా అండి? When I am assuring that you can go for discussion on the Statement, మీకు ఇంకేమి కావాలో చెప్పండి. నేను ఇప్పుడు చెబుతున్న మాట కాదు.

4.50pm

(ఈ దశలో గౌరవ ప్రతిపక్షనేత శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వారి స్థానంలో నిలబడి మాట్లాడేందుకు ప్రయత్నిస్తున్నారు)

నేను ఇప్పుడు చెబుతున్న మాట కాదండీ, మొదటి నుంచి ఇదే చెబుతున్నాను. మీరు వినడం లేదు. మీరు హౌసును నడవనివ్వడం లేదు. నేను ఇంతకు ముందు మీకు ఏమి చెప్పానండి. రూల్ పొజిషన్ చదివాను. నేను మీకు హామీనిచ్చాను. మీరు మాట్లాడకపోతే ఏమి చేయాలండి? హౌసు నడవనియ్యకపోతిరి. మీ సభ్యులు సిఎం గారి స్థానం వైపు వెళ్లతారు. What is this? What is the sanctity of the House? ప్రజలు ఏమనుకుంటారు? నేను ఇప్పుడు చెప్పే మాట కాదు, మొదటి నుంచి ఇదే చెబుతున్నాను మీకు.

శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి (మైక్ లేకుండా) ః అధ్యక్షా....

శ్రీ యనమల రామకృష్ణుడు ః అధ్యక్షా, బుచ్చయ్య చౌదరి గారు చెప్పినట్లుగా ఆయన ***పరిస్థితి ఎట్లా ఉందో తెలియదు గానీ మాకైతే మెంటలొస్తుంది.

(అంతరాయం)

నెహ్రూగారూ.. పాయింట్ ఆఫ్ ఆర్డర్ అనేది ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇచ్చిన తర్వాత ప్రతిపక్షాలు గనుక ఒకవేళ దాని మీద డిస్కస్ చేయాలనుకుంటే, సహజంగా ఆ రూల్‌ని మేము కోట్ చేస్తాం. గవర్నమెంట్ కోట్ చేస్తుంది. దీని మీద క్లారిఫికేషన్ తప్ప డిస్కషన్‌కు అవకాశం లేదని స్టేట్‌మెంట్ ఇచ్చిన తర్వాత మేము కోట్ చేస్తాం మాకు డిస్కషన్ ఇష్టం లేకపోతే. అంతేగానీ ప్రతిపక్ష నాయకుడు ఈ రూల్‌ని కోట్ చేయడమనేది చాలా అసందర్భమైన విషయం. ఎందుచేతంటే మేము స్టేట్‌మెంట్ ఇచ్చి డిస్కస్ చేయండని మేమే ఆఫర్ చేస్తున్నాం. డిస్కస్ చేయండని మేము ఆఫర్ చేస్తుంటే అసలు ఈ రూల్ క్వశ్చన్ ఎక్కడ వస్తుందో నాకు అర్థం కావడం లేదు. కౌల్ అండ్ షక్దర్, మన బిజినెస్ రూల్స్ బాగా విపులంగా చదువుకోండి. అందుచేత స్టేట్‌మెంట్ ఇచ్చిన తర్వాత ఆ రూల్‌ని గవర్నమెంటు కోట్ చేస్తుంది. మీరు కాదు కోట్ చేయాల్సింది. మీరు డిమాండు చేయాలి. డిస్కషన్ కావాలని అడగాలి. మేము డిస్కషన్‌కి ఎలౌ చేస్తున్నాం. డిస్కషన్ చేయకుండా మీరు ఎందుకు స్టేట్‌మెంట్ ఇచ్చారు, స్టేట్‌మెంటు మీద క్లారిఫికేషన్ కదా అంటే ఈ బిజినెస్‌ని చూసి మీకు కాదు మాకు మెంటల్ వస్తుంది అధ్యక్ష. అది చాలా తప్పు. అందుచేత Once again, I request the Opposition Leader to follow the Rules and follow the system. ఈరోజు డిస్కషన్ అన్నాం. ముఖ్యమంత్రి గారు ఇంకా కంప్లీట్ చేయాలి. కంప్లీట్ చేసిన తర్వాత మీరు డిబేట్‌లోకి రండి. మీరు డిస్కస్ చేయండి. మీరు

*** Expunged as ordered by the Chair

ఏమి చెప్పదల్చుకున్నారో చెప్పండి. దానికి మేము రిప్లై ఇస్తాం. అంతేగాని మేము కోట్ చేసే రూల్ని మీరు కోట్ చేసి, మీరు కన్ఫ్యూజ్ చేయొద్దు మీరు కన్ఫ్యూజ్ కావద్దు. ఈ శాసనసభ చాలా స్పష్టంగా ఉంది. ఈ ఇష్యూ సీరియస్ ఇష్యూ అందుకనే స్టేట్‌మెంటు ఇవ్వడానికి గవర్నమెంటే ముందుకు వచ్చింది డిస్కషన్ జరపడానికి మీకు ఏమైనా సత్తా ఉంటే, మీరు తప్పించుకోకూడదని అనుకుంటే డిస్కషన్‌కి రండి డిస్కషన్ చేద్దాం. ఎంత సమయమైనా చర్చించొచ్చు, మీకుండే టైమ్‌లో మీరు డిస్కస్ చేయండి, దీని మీద సరైన సమాధానం చెబుతారు. దానికి ముందు ముఖ్యమంత్రి గారు కంప్లీట్ చేయడానికి అవకాశం ఇవ్వాలి.

శ్రీ పి.విష్ణుకుమార్‌రాజు ః అధ్యక్షా..

శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి (మైక్‌లేకుండా)ః అధ్యక్షా, నా మీద ఆయన ఆరోపణలు చేశారు. మైకు విష్ణుకుమార్‌రాజుగారికి ఇస్తారు. ఎట్లా అధ్యక్షా ఇది?

మిస్టర్ స్పీకర్ ః జగన్మోహన్‌రెడ్డి గారూ, మీరు మాట్లాడేటప్పుడు ఎవరైనా ఇంటరప్ట్ చేస్తే మీరు ఈ విధంగా గొడవ పెడుతున్నారే, లీడర్ ఆఫ్ ది హౌస్ మాట్లాడేటప్పుడు ఇంటరప్ట్ చేస్తే ఏమనాలండీ? ఎందుకు ఇంటరప్ట్ చేస్తారండీ? ఎస్. విష్ణుకుమార్ రాజు గారూ..

(అంతరాయం)

శ్రీ పి.విష్ణు కుమార్ రాజు ః అధ్యక్షా, ఈ కన్ఫ్యూజన్‌కంతటికీ కారణమేమంటే జగన్మోహన్‌రెడ్డి గారు బీఏసీ మీటింగుకు గనుక వచ్చి ఉంటే చాలా వరకు క్లారిటీ వచ్చేది. ఆరోజు బీఏసీ మీటింగుకు జగన్మోహన్‌రెడ్డి గారు రాలేకపోయారు. అక్కడ నుంచి కన్ఫ్యూజన్ మొదలయ్యింది. తర్వాత తమరు చెప్పిన ప్రకారం ముఖ్యమంత్రి గారు స్టేట్‌మెంటు ఇచ్చిన తర్వాత, దాని మీద క్లారిఫికేషన్స్‌కి చర్చ జరుగుతుందని చెప్పడం జరిగింది. గౌరవ ప్రతిపక్ష నేత ఉద్దేశం ప్రకారం నాతో కూడా డిస్కస్ చేస్తే ఏదైతే సిఎం గారు ఇచ్చిన స్టేట్‌మెంటుకి అనుగుణంగా గానీ దానిని డీవియేట్ చేసి మాట్లాడే హక్కు ఉండదు అనే ఒక భావనలో ఉన్నారు. కానీ మనం చెప్పడమేమంటే ఇది ఒక్క కాల్‌మనీతోటే రిస్ట్రిక్ట్ కాలేదు. కాల్‌మనీ అండ్ సెక్సువల్ హెరాస్‌మెంటు. రెండు కలిపి మనం చూడాల్సిన బాధ్యత ఉంది. ప్రస్తుతం జరుగుతున్న దాని ప్రకారం ఈ రెండింటినీ కలిపి డిస్కస్ చేయడానికి అవకాశం గనుక ఉంటే ప్రతిపక్షానికి ఏమి ఇబ్బంది ఉండదని..

మిస్టర్ స్పీకర్ ః కాదని ఎవరన్నారండీ?

(ఈ దశలో గౌరవ ప్రతిపక్షనేత శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మరియు గౌరవ మంత్రివర్యులు శ్రీ కె.అచ్చెన్నాయుడు తమకు అవకాశం ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరసాగారు)

మిస్టర్ స్పీకర్ : ఎస్.. అచ్చెన్నాయుడు గారూ..

శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి (మైక్ లేకుండా) : అధ్యక్షా నాకు మైక్ ఇస్తారా ఇవ్వరా?

(అంతరాయం)

MR.SPEAKER: Please be seated. Let the Minister Complete.

(అంతరాయం)

శ్రీ కె.అచ్చెన్నాయుడు (టెక్కలి) : అధ్యక్షా, ఈ కాల్‌మనీ వ్యవహారంలో ఎవరికైతే నష్టం జరిగిందో ఇబ్బంది పడ్డారో వారి మీద ఏ మాత్రమైనా సరే ప్రతిపక్ష నాయకుడికి, వారి పార్టీకి చిత్తశుద్ధి ఉంటే, ఇంకొక మాట అనకూడదు. గానీ, బుద్ధీ, జ్ఞానం ఎవరికైనా ఉంటే..

(అంతరాయం)

ఎవరికైనా సరే ఉంటే ఒక ముఖ్యమంత్రి మీద కాల్‌మనీ వ్యవహారంలో ముఖ్యమంత్రి భాగస్వామ్యం ఉందని చెప్పి బుద్ధీజ్ఞానం లేకుండా మాట్లాడిన ప్రతిపక్ష నాయకుడ్ని చూస్తే ఈ వ్యవహారం మీద వారికి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుంది. ఒక ఫోటో పట్టుకొని ఎంత బాధనిపిస్తోందంటే, మూడు రోజుల నుంచి చూస్తున్నాం. ఒక ఫోటో పట్టుకొని ముఖ్యమంత్రి గారు ఈ ఫోటోలో ఉన్నారు, ఎవరైతే నేరస్తులు ఉన్నారో వారితో సంబంధం ఉందని మాట్లాడడం ***వ్యవహారం. ఒక శాసనసభలో ఇలా మాట్లాడితే బాధనిపిస్తోంది. ఈరోజు మనం ప్రజాస్వామ్యంలో ఉన్నాం. ఈ రోజు మనం ఎమ్మెల్యేలుగా ఉన్నాము. ఎవరు మన దగ్గరకు వచ్చినా మనం ఫోటో తీయించుకుంటాం. అది మన నైజం. నేను ఒకటి అడుగుతున్నాను. ఈరోజు ముఖ్యమంత్రి గారికి, ప్రభుత్వానికి చట్టాన్ని మార్చయినా సరే ఒక పటిష్ట చట్టం తీసుకురావాలి. ప్రజలను మోసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలన్న ఆలోచన ఉంది. ఈరోజు కాల్‌మనీ వ్యవహారం మీద ఎవరైతే ప్రజలను మోసగించారో డబ్బు దోచుకున్నారో వాళ్లను కూడా

*** Expunged as ordered by the Chair

కఠినంగా శిక్షించే చర్యలు తీసుకోవాలన్న స్పష్టమైన ఆలోచనతో ఈ ప్రభుత్వముంది. రాష్ట్ర ముఖ్యమంత్రి పదవిని అడ్డు పెట్టుకొని ఈ రాష్ట్రంలో ప్రభుత్వ డబ్బు లక్ష కోట్లను దోపిడీ చేసిన జగన్మోహన్‌రెడ్డి కూడా అంతకంటే ఎక్కువ నేరగాడు. ఈరోజు మన దేశంలో చెల్లింది. నేను ఒకటి అడుగుతున్నాను. ఈ రాష్ట్రంలో ఏ ఒక్క నేరంతోనైనా సరే ప్రతిపక్ష నాయకుడికి వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేకుండా ఒక్క నేరమైనా ఉందంటే ధైర్యంగా గుండె మీద చెయ్యేసుకొని చెప్పండి. రాష్ట్రంలో ఏ నేరం జరిగినా, అందులో జగన్మోహన్‌రెడ్డికి పాత్ర ఉంది. ఈరోజు ఏటిఎం దొంగతనం చేస్తే అందులో వారి నాయకులే ఉన్నారు, ఎర్ర చందనం దొంగతనం చేస్తే అందులో వారి నాయకులే ఉన్నారు, చివరికి మహిళల పుస్తెలతాడు దోపిడీ చేసిన దొంగల్లో కూడా ఈయన భాగస్వామ్యం ఉంటే మా ముఖ్యమంత్రికి ఈ కాల్‌మనీ నేరాన్ని అంటగడుతుంటే ఎంత బాధనిపిస్తోంది. ఓ.కె జరిగింది. జరిగింది వాస్తవం. మేము ధైర్యంగా ఈ ప్రజాస్వామ్యంలో ఈ దేశంలో ఏ ఒక్క రాజకీయ పార్టీ అయినా, మా పార్టీ సభ్యులు కూడా ఈ నేరంలో ఉన్నారని ధైర్యంగా చెప్పిన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు. పార్టీలతో సంబంధం లేదు. న్యాయం చేయాలని ప్రజలకు మేలు చేయాలని ముందుకెళుతుంటే, అడ్డగోలుగా ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు. అధ్యక్షా, మీరు మా రెస్క్యూకి రావాలి, ఇదే సభ ఇంకొక గంట జరిగితే ఆయన ***, నా దగ్గరకొచ్చి కరిచినా సరే ఆశ్చర్యపోనక్కరలేదు.

(అంతరాయం)

నన్ను కరవకుండా ఆ *** కేసుని ఆసుపత్రిలో జాయిన్ చేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడమని మనివిచేస్తున్నాను.

(ఈ దశలో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు గౌరవ సభాపతి పోడియం దగ్గరకు కొందరు, వెల్‌లోకి మరికొందరు దూసుకొని వచ్చి ' అచ్చెన్నాయుడు ***' అంటూ మాట్లాడసాగారు)

మిస్టర్ స్పీకర్ : ఈ చర్చ సందర్భంగా ప్రతిపక్ష పార్టీ సభ్యులుగానీ రూలింగ్ పార్టీ సభ్యులుగానీ ఎవరైనా అన్‌పార్లమెంటరీ పదాలను గానీ అలాంటి వ్యాఖ్యలను గానీ చేసినట్లయితే వాటిని రికార్డుల నుండి తొలగించడం జరుగుతుంది. ప్లీజ్.. దయచేసి కూర్చోండి.

(అంతరాయం)

*** Expunged as ordered by the Chair

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా తమరి ద్వారా మా సభ్యులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే ఈ హౌస్‌లో ప్రధానప్రతిపక్షానికి వాస్తవాలను మాట్లాడి సమస్య పరిష్కారం చేసి ఎవరైతే దోషులు ఉన్నారో వారి పైన కఠిన చర్యలు తీసుకొని బాధితులను రక్షించాలనే ఆలోచన లేదు. వాళ్లు కావాలని ఆరోపణలు చేసినప్పుడు చట్టప్రకారం మనం యాక్షన్ తీసుకున్నాం. కానీ హుందాతనం మర్చిపోవద్దని మీకందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను.

సా.5.00

అధ్యక్షా, మీ ద్వారా మా సభ్యులందరికి కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే ఈ హౌస్‌లో ప్రధాన ప్రతిపక్షానికి వాస్తవాలు మాట్లాడి సమస్య పరిష్కారం చేసి ఎవరైతే దోషులున్నారో వారి పైన కఠిన చర్యలు తీసుకుని బాధితులను రక్షించాలనే ఆలోచన లేదు. వాళ్లు కావాలని ఆరోపణలు చేసినప్పుడు చట్టపరంగా మనం యాక్షన్ తీసుకున్నాం గానీ హుందాతనం మాత్రం మరచిపోవద్దని మీ అందరికి కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. మీ అందరికి ఎంత బాధ ఉందో, మీ అందరి కంటే నాకు కూడా అంతే బాధ ఉంది.

(పోడియం దగ్గర నిల్చొని "సి.ఎం.డౌన్, డౌన్" అంటూ నినాదాలు చేస్తూ ప్రతిపక్షపార్టీ సభ్యులు సభకు అంతరాయం కల్గించసాగారు)

(అంతరాయం కొనసాగింపు)

మీరంతా కూడా ఒకసారి ఆలోచిస్తే సమైక్యాంధ్రప్రదేశ్‌లో అతి ఎక్కువ సమయం ముఖ్యమంత్రిగా నేనే ఉన్నాను. సమైక్యాంధ్రప్రదేశ్‌లో రెండు పర్యాయాలు అంటే పది సంవత్సరాలు ప్రతిపక్ష పార్టీ నాయకుడిగా అతి ఎక్కువ సమయం నేనే ఉన్నాను. 35 సంవత్సరాలు ఈ రాష్ట్ర రాజకీయాల్లో ప్రముఖ పాత్ర వహించాను. అయితే, ఈరోజున జరిగే పరిణామాలు చూస్తుంటే చాలా బాధేస్తోంది. నా ముందు ఇలాంటి పరిణామాలు చోటు చేసుకోవడం దురదృష్టకరం. నేను ఎన్నో సార్లు ఈ రాష్ట్ర శాసనసభలో సభ్యుడిగా ఉన్నాను. కానీ, ఈ శాసనసభలో ఉన్నప్పుడు నేను ఎప్పుడు కూడా ముఖ్యమంత్రి గారి స్థానం దగ్గరకు పోయిన సందర్భాలు లేవు. ప్రతిపక్షానికి ఎప్పుడైనా కోపం వస్తే వారి స్థానం దగ్గరే నిలబడతారు. ఇంకా కోపం వస్తే స్థానాన్ని వదిలి ముందుకు వచ్చి ప్రభుత్వాన్ని నిలదీస్తారు. అభ్యంతరాలు, ఆక్షేపణలు వ్యక్తపరుస్తారు. అవసరమైతే వాకౌట్ చేసి బయటకు వచ్చి చెప్పుకోవడం జరుగుతుంది. గానీ, ఇక్కడ సభలో జరుగుతున్న పరిణామాలు చూస్తే చాలా బాధేస్తోంది. ఇక్కడ జరిగే పరిణామాలు చాలా భయంకరంగా జరుగుతున్నాయి. రెచ్చగొట్టే ప్రయత్నాలు

జరుగుతున్నాయి. ఇదే హౌస్‌లో మీరు చూశారు. హుందాతనం కూడా లేదు. ప్రతిపక్షపార్టీ సభ్యులు అధికారపక్షం దగ్గరకు వచ్చి ప్రధాన గౌరవ అధికారపార్టీ సభ్యులెవరైతే ఉన్నారో వాళ్లను ఇష్టమొచ్చినట్టుగా తిట్టారు. మామూలుగా కాదు బండ బూతులు తిట్టారు. Filthy language ఉపయోగించారు. వాళ్లయొక్క body language చూస్తే, భయంకరమైన body language చూపించే పరిస్థితికి వచ్చారు. అంటే దేనికి సంకేతం ఇది? ఎక్కడికి పోతున్నారు మీరు? మనం ఆధునిక ప్రపంచంలో ఉన్నాం. Information Technology లో మనం ఉన్నాం. ఇప్పటికి కూడా అందుకే అందరికి కూడా నేను అప్పీల్ చేస్తున్నాను. ముఖ్యంగా మా వాళ్లకు కూడా నేను అప్పీల్ చేశాను. అందుకే మా వాళ్లలో ఏ ఒక్కరు కూడా తమ తమ స్థానాన్ని వదిలి ఇక్కడకు రావడం లేదు. నేను మళ్లీ కూడా అప్పీల్ చేస్తున్నాను. సంయమనం పాటించండి. నన్ను ప్రతిపక్షపార్టీ సభ్యులు తిట్టినప్పుడు మీకంటే కూడా నాకూ ఎక్కువ బాధ ఉంది. ఏంటి, మనమందరం ఈ హౌస్‌కు ఎందుకు వచ్చాం? ఎవరి దగ్గరకుపోతున్నాం? ఏంచెయ్యాలనుకుంటున్నాం?

అధ్యక్షా, రాజశేఖరరెడ్డి గారితో సమ ఉజ్జీగా ఉన్న నేను ఇలాంటి పరిణామాలను ఎన్నో చూశాను. అతనే ఒకానొక సందర్భంలో భయపడ్డాడు. నన్ను తిట్టి repent అయి మరలా భయపడి తగ్గి మళ్లీ ముందుకు వచ్చిన సందర్భాలున్నాయి.

అలాంటిది గతంలో ముఖ్యమంత్రులుగా పనిచేసిన శ్రీ కోట్ల విజయ భాస్కర రెడ్డి గారు, శ్రీ మర్రి చెన్నారెడ్డి గారు, శ్రీ నేదురుమల్లి జనార్ధన రెడ్డి గారు గానీ రాజకీయాల్లో ఇంకా హేమా హేమీలున్నారు. మేం ప్రతిపక్షంలో ఉన్నాం. అధికార పక్షంలో ఉన్నాం. ఎప్పుడు కూడా పోడియం దగ్గరకు పోలేదు. ఎప్పుడైనా ఒకసారి ఎమోషనల్‌గా ఉన్నప్పుడు ఏ ఒకసారైనా మాట జారినా హుందాగా దాన్ని కరెక్ట్ చేసుకుని సభ హుందాతనాన్ని కాపాడాం. మనం ఎక్కడికి పోతున్నాం? ఈరోజున ప్రతిపక్షపార్టీ సభ్యులు సభా నాయకుడి స్థానం దగ్గరకు వచ్చారు. ఉదయం నుంచి ప్రతిసారి అదే విధంగా ప్రతిపక్షపార్టీ సభ్యులు ప్రవర్తించారు. డా.బి.ఆర్.అంబేడ్కర్ గారికి సంబంధించిన అంశం గురించి మేం నిన్న కూడా బి.ఏ.సి.లో చెప్పాం. ఆ తరువాత సభ మొదలైంది. అంబేడ్కర్ గారి అంశానికి సంబంధించిన చర్చను సభలో ఇవాళ పూర్తిచేసుకుని మళ్లీ ఇప్పుడు సమావేశమయ్యాం. నేను ఏ మాటైతే మీకు చెప్పానో, ఆ మాట ప్రకారం ఈరోజే కాల్‌మనీకి సంబంధించిన అంశాన్ని సభలో చర్చను ముగిద్దామనే ఉద్దేశంతో ఉన్నాం. మేం చెప్పేది ముందు ప్రతిపక్షం వినాలి. అంటే ప్రభుత్వం ఏ పని చేస్తుందో మేం చెప్పిన విషయాన్ని మీరు విన్న తరువాత, అందులో వాస్తవాలు లేకపోతే మీరు చెప్పొచ్చు. మీరు ప్రస్తావించే వాటికి మేం సమాధానం చెబుతాం. ఈ రెండింటిని కూడా ప్రజలు విశ్లేషిస్తారు. అదే విధంగా ఎవరు చెప్పింది ఒప్పో, ఎవరు చెప్పింది తప్పో అనేది ప్రజలు

ఆలోచించుకుంటారు. మీకు various options ఉన్నాయి. మీరు ఇక్కడ  చెప్పండి, ప్రభుత్వాన్ని అడగండి. కాకపోతే,  మీరు పట్టుదలతో మళ్లీ అడగండి. కానప్పుడు మీరు వాకౌట్ చేయండి. Various forms ఉన్నాయి. కానీ, మేం చెప్పిందే జరగాలి, లేకపోతే హౌస్ జరగనివ్వం, జగన్మోహన్ రెడ్డి మాట్లాడితే మాత్రం మేం నిశబ్ధంగా కూర్చుంటాం, చివరకు మరెవరు మాట్లాడినా పోడియం దగ్గర ఉంటాం అనే ధోరణిలో ప్రతిపక్షపార్టీ సభ్యులుంటే ఎట్లా? గౌరవ సభాపతి స్థానం అంటే ఏమిటి? ఏమిటి సభా సాంప్రదాయం అని నేను ప్రతిపక్షపార్టీ సభ్యులను అడుగుతున్నాను. మామూలుగా హిందూ సాంప్రదాయాన్ని ఒకసారి చూడండి.  ఒక ఇటుక తీసుకుని దాన్ని బాగా నీటితో కడిగిన తరువాత ఆ ఇటుకను దేవుడిగా భావించి పూజలు చేసి దండం పెట్టుకుంటాం. అలాంటి సాంప్రదాయం ఉండే మన సమాజంలో ఈ విధమైన పరిణామలు జరగడం దురదృష్టకరం. అసలు ఒక  సభాపతి అంటే ఎవరు?  మీ వెనకాల ఉన్న సభాపతి ఎవరు?

(ప్రతిపక్షపార్టీ సభ్యులచేత పోడియం వద్ద నుంచి నినాదాలు కొనసాగింపు)

ఈ సభకు అధిపతి. మీకు విస్తృతమైన అధికారాలున్నాయి. సభను conduct చేసే అధికారాలున్నాయి. ఇన్ని అధికారాలు పెట్టుకుని, ఆ మెంబర్లు వచ్చి మీ మైక్  దగ్గరనే ఇష్టానుసారంగా రన్నింగ్ కామెంట్రీ చేస్తున్నారంటే మనం ఎక్కడకు పోతున్నాం? ఇదే హౌస్‌లో గతంలో ఒక పరిణామం జరిగింది.  అందరికి కూడా ఆ పరిణామం తెలిసిందే. మీరు ఒకసారి ఆ పరిణామాన్ని చూస్తే, ఎక్కడో  బలరామకృష్ణమూర్తి అనే ఎమ్మెల్యే ఒంగోలు నందు సభాపతి గారిని ఉద్దేశించి విమర్శ చేశారని ఆయన్ను డిస్క్వాలిఫై చేశారు. సస్పెండ్ చేశారు. అలాంటి సందర్భాలు కూడా ఉన్నాయి.  క్రమ శిక్షణ ఎవరు ఉల్లంఘించినా అది మంచి సంప్రదాయం కాదు. నేను మరొకసారి అప్పీల్ చేస్తున్నాను. మా మెంబర్లకు అప్పీల్ చేస్తున్నాను. ప్రజలందరు కూడా అన్ని పరిణామాలను  వాచ్ చేస్తున్నారు.  మనమేమి సంకోచించాల్సిన, తొందరపడాల్సిన పనిలేదు. అవసరమైతే ఒక్కొక్కసారి ఒక పార్టీ నాయకుడు గానీ, ఆ పార్టీలో ఉండే శాసనసభ్యుల వల్ల ఇబ్బందులు వస్తాయి. ఇబ్బందులు పడదాం గానీ తొందరపడి మీరు కూడా పోతే వాళ్లతో సమానంగా మనలను కూడా లెక్కేసే  పరిస్థితి వస్తుంది. ఎన్ని ఇబ్బందులున్నా, ఎన్ని రకాలుగా వాళ్లు ఇబ్బందులు పెట్టినా వెనకడుగు వేయకూడదు.  ఈ సందర్భంగా ఒక మాట చెప్పాలి. రామకృష్ణుడు గారు ఎప్పుడు tempt అయ్యే వారు కాదు. అధికారంలో ఉన్నప్పుడు నేను చూశాను. రూలింగ్‌లో ఉన్నప్పుడు కూడా చూశాను. ఆయనకిప్పుడు జుట్టుపట్టుకొనే పరిస్థితి కల్పించారు. ఆయనకు ఇప్పుడు  వెంట్రుకలు కూడా  రాలిపోయాయి. ఇప్పుడు ఉండే  జుట్టు పట్టుకుని వేడి అయిపోయి ఏం చేయాలో అర్థం కాని పరిస్థితికి వచ్చారు. అంటే ఇవన్ని ఎక్కడికి పోతున్నాయి? దేనికి ఇవి సంకేతాలు?  కాబట్టి నేను మీద్వారా ప్రజలకు  విజ్ఞప్తి చేస్తున్నాను.

ముఖ్యంగా ఇక్కడుండే ప్రతిపక్షానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈరోజు వాళ్లు మాట్లాడిన రికార్డ్స్ అన్నీ మీ దగ్గర ఉన్నాయి. ముఖ్యమంత్రి గారిని గురించి వాళ్లు ఏమి మాట్లాడారన్నది రికార్డుల్లో ఉంటాయి.

అధ్యక్షా, ఒక ఫోటో తీసుకున్నాం. ఫోటో ఏమిటి? ఫోటో చాలా మంది తీసుకుంటారు. ఇప్పుడు బయటకు పోతే ఫోటోలు తీసుకుంటారు. ఊర్లకు పోతే ఫోటోలు తీసుకుంటారు. అంటే నేను అడగాలా? నీవెప్పుడూ నేరం చేయనని చెప్పు, అప్పుడే నా ఫోటో ఇస్తానని చెప్పాలా నేను? నా నోటీస్‌కు రాగానే చర్యలు ప్రభుత్వం తరఫున తీసుకోవడం జరిగింది. ఆ డి.ఇ.ని అరెస్ట్ చేశాం. అదే మాదిరిగా ఆయన మీద వచ్చిన ఆరోపణలు ప్రూవ్ అయితే అవసరమైతే ఉద్యోగంలో నుంచి డిస్‌మిస్ చేయడానికి కూడా ఈ ప్రభుత్వం వెనుకాడదు. ఇలాంటి సందర్భాలుంటే స్పేర్ చేసే క్వశ్చనే లేదు. వాళ్లేమి మాట్లాడుతున్నారు? నేను మిమ్మల్ని ఒకటే కోరుతున్నాను. ఉదయం నుంచి జరుగుతున్న పరిణామాలను ఒకసారి చూస్తే ఒక విషయం స్పష్టంగా కనబడుతోంది. నాకు ఎంతో ఓపిక ఉంటుంది. అలాంటి ఓపిక ఉన్న నాలాంటి వ్యక్తిని గురించి వీళ్లు ఈ విధంగా మాట్లాడటం సమంజసం కాదు. మేం చాలా ప్రయత్నాలు చేస్తున్నాం. ఇంతకు ముందు కూడా ముఖ్యమంత్రిగా నేను ఉన్నప్పుడు ప్రతిపక్షం ఇదే మాదిరిగా మాట్లాడితే ప్రతి రోజు కూడా చెప్పేవాడిని. వీలైనంతవరకు అప్పీల్ చేసేవాడిని. కానీ, అప్పటికి కూడా నా మాట వారు వినకపోతే మిమ్మల్ని రాబోయే రోజుల్లో ప్రజలే చూసుకుంటారంటే, తీరా ఎలక్షన్స్ వచ్చినప్పుడు 1999వ సంవత్సరంలో ప్రతిపక్షనాయకుడే ఎన్నికల్లో ఓడిపోయారు. అది వాస్తవం. నేను మిమ్మల్ని ఒకటే కోరుతున్నాను. మేం ప్రభుత్వం తరఫున సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాం. మీరు అడిగేవన్నీ అడగండి. అడిగే వాటికి మేం సమాధానం చెబుతాం. దాని తరువాత మీకు ఇష్టం లేకపోతే, మీరు ఏం చేయాలో మీరు చేసుకోవచ్చు. కానీ, హౌస్‌ను స్టాల్ చేయాలనుకుంటే మాత్రం అది జరగదు. ముఖ్యమంత్రి అనేది ఒక అథారిటీ. ముఖ్యమంత్రి అనేది ఒక పదవి. Constitutional Head ఇతను. స్పీకర్ అనేది ఒక అథారిటీ. ఒక అధ్యక్ష పదవి. ఈ రెండు కూడా లెక్కలేకుండా ఇష్టప్రకారం మాట్లాడితే ఇంకేమి చెబుతాం? ఈరోజున మా సభ్యులున్నారు. మీరు మాట్లాడే మాటలకు ఒక్కోసారి మా వాళ్లు కూడా emotions కు లోనౌతున్నారు. ఆవేశాలకు పోతున్నారు. నేను అందుకే అప్పీల్ చేస్తున్నాను. సంయమనం పాటించండి. మీకు బాధలున్నాయి. మనిషి అన్నాక రోషం ఉంటుంది. రోషం ఉన్నా తప్పదు. ఇలాంటి ప్రతిపక్షం ఉన్నప్పుడు ఎక్కువ సంయమనం మనకుండాలి. ఓపిక ఉండాలి. మనం చెప్పేది వీళ్లకు కాదు. ఐదు కోట్ల జనాభాకు మనం సమాధానం చెబుతున్నాం కాబట్టి ఆ విషయాన్ని మీరు గుర్తుపెట్టుకుని హుందాతనాన్ని కాపాడమని మా సభ్యులను కోరుతున్నాను.

(ప్రతిపక్షపార్టీ సభ్యులచేత పోడియం వద్ద నుంచి నినాదాలు కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్: Please...... మీరు ఏమి చేస్తున్నారో మీకు తెలియడం లేదు. మీరు ఎంత undemocratic గా behavior చేస్తున్నారో మీకు తెలియడం లేదు. It is very unfortunate. మీరు చేస్తున్న గలాటా, అదేదో మీకు ఉపయోగపడుతుందని అనుకుంటున్నారు. ఎంత నష్టం చేసుకుంటున్నారో, ప్రజాస్వామ్యానికి అసెంబ్లీలో మీ behavior చాలా బాధేస్తోంది. దయచేసి కూర్చోండి. Please...... మీరు వెళ్లి మీ స్థానాల్లో కూర్చోండి.

(ప్రతిపక్షపార్టీ సభ్యులచేత పోడియం వద్ద నుంచి నినాదాలు కొనసాగింపు)

గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడుతుంటే వినే ఓపిక మీకు లేదు. మీ నాయకుడికి మాత్రం మైక్ ఇవ్వాలి. అందరు వినాలనేదే మీకు ఉన్నది. ఇంకెవరు చెప్పినా మీరు వినరు.

Please, don't argue with the Chair. You should follow rules. కొన్ని పద్ధతులున్నాయి. దయచేసి కూర్చోండి. మీ నాయకుడికి మైక్ ఇస్తాను. ఒక సబ్జెక్ట్ డిస్కస్ చేయడానికి ఒక ప్రొసీజర్ ఉంది. No discussion, please go back to your seats.

జగన్మోహన్ రెడ్డి గారు, You want discussion or not? మాట్లాడండి. మైక్ ఇచ్చాను. మీరు మాట్లాడండి.

(ప్రతిపక్షపార్టీ సభ్యులు సర్వశ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి, భూమా నాగిరెడ్డి, కె.శ్రీధర్ రెడ్డి తదితరులు పోడియం దగ్గర నిల్చొని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి (రాయచోటి): మైక్ ఇవ్వండి సార్.

MR SPEAKER: Don't argue with the Chair. Please go back. Don't argue with the Chair.

శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి (చంద్రగిరి): వాళ్లు మాట్లాడే భాష ఎట్లుంది సార్?

మిస్టర్ స్పీకర్: భాషను మీరు మార్చేసుకోవాలి. మీరు వెళ్లి మీ స్థానాల్లో కూర్చోండి. మీరు మాట్లాడే భాషను మార్చుకోవాలి. ఏ భాష మాట్లాడుతున్నారు? ఎందుకు మాట్లాడుతున్నారు. ఒకసారి మీరు ఆలోచించుకోవాలి.

మాట్లాడండి జగన్మోహన్ రెడ్డి గారు.......

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల): అధ్యక్షా, రూల్ పొజిషన్ చెప్పాం.

(ప్రతిపక్షపార్టీ సభ్యులు పోడియం వదిలి వారి వారి స్థానాలకు వెళ్లి కూర్చున్నారు)

మిస్టర్ స్పీకర్: మీరు రూల్ పొజిషన్ చెప్పారు. మేం కూడా చెప్పామండి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: మీకు వినే ఓపిక కూడా లేకుంటే ఎట్లా అధ్యక్షా?

మిస్టర్ స్పీకర్: వినే ఓపిక కాదు. మీరు ఏమి మాట్లాడుతున్నారో చెబుతున్నాను. మీ రూల్ పొజిషన్ క్లారిఫై చేశాం.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల): వినే ఓపిక ఉండదు. అవతలి వాళ్లు చెప్పే విషయాలను వినే ఓపిక కూడా లేకపోతే ఎట్లా? హౌస్‌లో చెప్పే మాటలు కూడా వినే కనీస ఓపిక లేకుంటే ఎట్లా? దయచేసి కాసేపు ఓపికతో రెండు నిమిషాలు మేం చెప్పేది వినండి. చంద్రబాబు నాయుడు గారికి ఎంత సేపైనా మైక్ ఇస్తారు. కనీసం రెండు నిమిషాలు మేం చెప్పేది వినండి.

మిస్టర్ స్పీకర్: చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి గారు. ఆ స్థానంలో ఏ ముఖ్యమంత్రి ఉన్నప్పటికి కూడా మైక్ ఇవ్వాల్సి ఉంటుంది. He gets the priority. మాట్లాడండి జగన్మోహన్ రెడ్డి గారు.........

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల): అధ్యక్షా, చాలా క్లియర్‌గా రూల్ పొజిషన్ చెప్పాం. రూల్ పొజిషన్ ప్రకారం స్టేట్‌మెంట్ ఇవ్వడమనేది ఎక్కడైనా జరిగితే ఆ తరువాత వట్టి క్లారిఫికేషన్స్‌కు మాత్రమే అనుమతి ఉంటుందనే విధంగా అసెంబ్లీ రూల్స్ ఉన్నాయి. కానీ, ఇవాళ జరుగుతున్నదేమిటంటే, అసెంబ్లీలో ఇక్కడ కూర్చున్న వాళ్లందరికి రూల్స్ తెలియవు. 344 నిబంధన అంటే ఏమిటో తెలియదు. స్టేట్‌మెంట్ అంటే ఏమిటో తెలియదు. చర్చంటే ఏమిటో తెలియదు. నిజంగానే ఎక్కడైనా ఎవరికైనా చెబితే నవ్వుతారు. ఎవరైనా స్టేట్‌మెంట్ సభలో ఇచ్చిన తరువాత ఎవరైనా ఒక అంశంపైన చర్చ జరుపుతారా? ఒకసారి ఫస్ట్ తెలుసుకోండి ముఖ్యమంత్రి గారు మీరు. ఎప్పుడైనా ఎక్కడైనా స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత ఎవరు కూడా చర్చ జరపరు. చర్చ జరిపిన తరువాత, చర్చలోనే ఇరుపక్షాలకు సంబంధించిన వాదనలు విన్న తరువాత స్టేట్‌మెంట్‌ను ప్రభుత్వం తరఫున మంత్రి గారు గానీ, ఎవరైనా గానీ సభలో ఇస్తారు.

That is the procedure. కానీ, ఇక్కడ మా కర్మ ఏమిటంటే, ఇక్కడ ఉన్న వాళ్లలో ఎవరికి కూడా ప్రొసీజర్ తెలియదు.

5.10pm

స్టేట్‌మెంట్ ఎందుకు ఇస్తున్నారో, మీకు అర్థం కాదు, అర్థం తెలియదు. Yes మేము అడిగేదల్లా ఒక్కటే, ఇక్కడ చంద్రబాబు నాయుడు గారు అనే వ్యక్తి Dictator గా ఉన్నాడు కాబట్టే అన్నీ జరిపించుకుంటారు. మేము అడిగేదల్లా ఒకటే, పోనియ్యిలే. ఎవరు, ఏ నిందితుడుతో అయితే తాను ఫొటో తీసుకున్నారో, అదే నిందితుడు Additional, Intelligence DG., తో కూడా కలిసి ఈమాదిరిగా మంతనాలు చేసినా కూడా చంద్రబాబు నాయుడు గారు ముద్దాయి కాకుండా పోతాడు అని మీరు అంటుంటే మేము చెయ్యగలిగింది ఏమి లేదు కాబట్టి మేము సరే అంటాం అధ్యక్షా. నేను అడిగేది ఒకటే, పద్ధతి ప్రకారం చర్చకు అనుమతి ఇవ్వండి. చంద్రబాబు నాయుడు గారు స్టేట్‌మెంట్ అంటున్నారు. అది స్టేట్‌మెంట్ కాదు. చూపించండి.. ఎవరెవరి సభ్యులుకు స్టేట్‌మెంట్ కాపీలు ఇచ్చారు చేతులు పైకి ఎత్తి చూపించండి..

(ఈ దశలో అధికారపక్ష సభ్యులు, భారతీయ జనతా పార్టీ సభ్యులు తమ చేతుల్లో కాపీలు ఎత్తి చూపించారు. )

ఒక్కరు దగ్గరా స్టేట్‌మెంట్ కాపీలు లేవు. ఇప్పుడు ఆయన మాట్లాడిన మాటలు స్టేట్‌మెంట్‌లో ఉండేవేనా, ఆయన మాట్లాడిన మాటలు ఉన్నాయా చెప్పండి. ఒక్కమాట లేదు. స్టేట్‌మెంట్‌లు వేరే స్పీచ్‌లు వేరే.

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : ఓకే.. జగన్మోహన్ రెడ్డి గారు.. దయచేసి వినండి.

శ్రీ వైఎస్.జగన్మోహన్ రెడ్డి : స్టేట్‌మెంట్‌లో ఉన్నవాటిలో ఒక్కమాట ఆయన మాటల్లో లేవు. ఆయన మాట్లాడటం మొదలు పెట్టిన తరువాత కాస్తో కూస్తో కొద్దిమందికి distribute చేస్తారు. ఆయన మాట్లాడుతున్న సంభాషణ వేరు. స్టేట్‌మెంట్‌లో ఉన్న మాటలు వేరు అధ్యక్షా నేను చెప్పేది ఒకటే, ఇక్కడ డిక్టేటర్ పరిపాలన జరుగుతోందని అందరికీ తెలుసు. అంగన్‌వాడి వర్కర్లను ఏరకంగా కొట్టారో అందరకూ తెలుసు. ఇక్కడ డిక్టేటర్ పరిపాలన జరుగుతోందని కూడా అందరికి తెలుసు. అయినా నేను కోరేది ఒకటే....

(ఈ దశలో శాసనసభా వ్యవహారాల శాఖామంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు, ప్రభుత్వ విప్ శ్రీ కాలవ శ్రీనివాసులు, ప్రభుత్వ విప్ శ్రీ కూన రవి కుమార్ , శ్రీ బోండా ఉమామహేశ్వరరావు, తమ స్థానాల నుండి లేచి నిలుచున్నారు. )

పోనియ్యిలే Yes we will yield. మీ కళ్ల ఎదుటనే ఆప్రక్క నుండి ఆయన ఒక మాట అన్నారు. అయినా వాళ్ల మీద ఎటువంటి యాక్షన్ ఉండదు. పోనియ్యిలే అధ్యక్షా.

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది )

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్.. జగన్మోహన్ రెడ్డి గారు ఒక మాట వినండి మీరు రూల్ కోట్ చేశారు. ఆ Rule explain చేశాను. మీరు డిస్కస్ చేయవచ్చని చెప్పాము. రెండవది స్టేట్‌మెంట్ ఇచ్చారు. స్టేట్‌మెంట్ కాపీలు వీళ్ల దగ్గర ఉన్నవి, మీ దగ్గర లేవు ఎందుకు లేవో తెలియదు. స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత దానిపై explanation ఇవ్వడం కూడా స్టేట్‌మెంట్ చదివిన వారిదే బాధ్యత. తరువాత మాట్లాడవచ్చు. డిస్కస్ చేయవచ్చు అని చెప్పాము. తరువాత వాళ్లు Un parliamentary మాట్లాడారు అని చెప్పారు. మీ వాళ్లు కూడా Unparliamentary మాట్లాడారు. నేను announce చేశాను ఎవరు Unparliamentary మాట్లాడినా, రికార్డుల్లోకి వెళ్లవని కూడా చెప్పాను. ఇంకేమి కావాలి? మీరు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని కోరుకుంటారు. మీరు మాట్లాడుతున్నప్పుడు అందరు కూర్చోవాలి అని ఎలా అనుకుంటారో లీడర్ ఆఫ్‌ది హౌస్ మాట్లాడేటప్పుడు మీరు ఎందుకు కూర్చోరు? అప్పుడు మీరు మాట్లాడనీయడం లేదు. మీరు మాట్లాడే సమయంలో సభలో సభ్యులందరూ ఎలా కూర్చున్నారో చూడండి. సభ అనేది అందరూ కలిపి నడిపితే నడుస్తుంది కాని, నా ఇష్టం వచ్చినట్లు జరగాలని మీరు అనడం కరెక్ట్ కాదు.

శ్రీ వైఎస్. జగన్మోహన్ రెడ్డి : రూల్ పొజిషన్ కాకుండా స్టేట్‌మెంట్ ఏదైతే ఆయన ఇస్తారో ఆ స్టేట్‌మెంట్‌కే మేము clarificationకు confine కావాలి అని రూల్ పొజిషన్ చెబుతుంది కాబట్టి ఆ రూల్స్ కాకుండా ఆ స్టేట్‌మెంట్ అన్న దానికి వాల్యూ లేకుండా పోతుంది. ఎందుకంటే రూల్స్‌లో స్టేట్‌మెంట్ ఒక మాదిరిగా జరుగుతోంది. ఇక్కడేమో చర్చ వేరే రకంగా జరుగుతుంది. మాకు చర్చకు అవకాశమిస్తామంటున్నారు.

మిస్టర్ స్పీకర్ : నో..

శ్రీ వైఎస్. జగన్మోహన్ రెడ్డి : కాబట్టి మేము ఒకటే అడుగుతున్నాం మేము ఆ తరువాత మాట్లాడేటప్పుడు మాత్రం దయయుంచి మీరు ఈ స్టేట్‌మెంట్‌కే confine కావాలి, ఇక్కడ నుంచి, అక్కడనుంచి దాటకూడదు. అంటూ దయచేసి మాత్రం స్టేట్‌మెంట్‌కు లింకు చేస్తూ దయచేసి ఆంక్షలు పెట్టకూడదు. ఈ ఒక్కటే మేము అడుగుతున్నాం.

మిస్టర్ స్పీకర్ : మీరు ఉదయం వాళ్లు చెప్పేటప్పుడు కూడా కాల్‌మనికి సంబంధించి, sexual harassment కు సంబంధించి కూడా రెండూ కలిపి మాట్లాడతామని వాళ్లు చెప్పారు. మీరూ అలాగే దానికి confine చేసి మాట్లాడండి. దానికి ముందు Leader of the Houseను మీరు మాట్లాడనివ్వలేదు. Let him speak and complete. Then you can have your chance.

శ్రీ యనమల రామకృష్ణుడు : ఉదయం నుండి ఇప్పటి వరకు టైమ్ అంతా వేస్ట్ చేసి జగన్మోహన్ రెడ్డి గారు ఇప్పుడు నేను yield అవుతాను, నేను yield అవుతాను అంటున్నారు. మేము చాలా categorically గా అనేక సందర్భాల్లో చెప్పాం. మీరు డిస్కస్ చేయండి, డిస్కస్ చేసిన తరువాత సమాధానం చెబుతాము అంటే, ఈ స్టేట్‌మెంట్‌లో ఏ ఉంది, బి ఉంది, సీ ఉంది అని మేము అనలేదు. అక్కడ జరిగినటువంటి సంఘటన స్టేట్‌మెంట్ రూపంలో ఈ శాసనసభలో పెట్టాం మీ అందరకీ అందించాం. దానిమీద ఏం జరిగిందనేది ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. చెప్పిన దానికి అడ్డుపడి, ఇంత సమయం వృథా చేసి ఇప్పుడు నేను yield అవుతానంటే Yes, you have to yield ..... నాకు అనుమానం వస్తోంది అధ్యక్షా, జగన్మోహన్ రెడ్డి గారికి tutoring ఇచ్చిన వారెవరూ, జగన్మోహన్ రెడ్డి గారిని ఈవిధంగా పెంచిన వాళ్లెవరో వాళ్లను అనాలి జగన్మోహన్ రెడ్డి గారిని కాదు. వాళ్లను అనాలి. కొడుకును పెంచుకున్నా, విద్యార్థిగా శిక్షణ ఇచ్చేటప్పుడు అయినా కూడా సరిగ్గా ఇవ్వాలి కానీ ఈ విధంగా శిక్షణ ఇచ్చే అవసరం కనుక ఉంటే ఇది సంప్రదాయానికి వ్యతిరేకంగా నడుస్తోంది. మీరు వినండి ముఖ్య మంత్రిగారు ఏం చెబుతారో వినండి విన్న తరువాత మీ అభిప్రాయాలు చెప్పండి, మేము క్లారిఫికేషన్ ఇస్తాం అప్పటికీ మీరు సంతృప్తి చెందకపోతే, ప్రజాస్వామ్యయుతంగా మీరు ఏం చేసుకోవాలో చేసుకోవచ్చు.

(ఈ దశలో ఇరు పక్ష సభ్యులచే సభకు అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : ఓకే.. ప్లీజ్.. దయచేసి కూర్చోండి..

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ : లీడర్ ఆఫ్‌ది హౌస్ మా నాయకుడు, చంద్రబాబు నాయుడు గారు, దానిని గురించి సందేహం ఏం లేదు. అధ్యక్షా, నేను మిమ్మల్ని అడిగేది ఒక్కటే మీ దృష్టికి తీసుకు వచ్చేది ఒక్కటే ఎందుకంటే ఉదయం నుండి ఈ సభలో మేము చూస్తున్నాం. ముఖ్యంగా కాల్‌మనిపై చర్చకావాలని కోరారు. కాల్‌మని స్టేట్‌మెంట్ కావచ్చు దానిలో గౌరవ ముఖ్యమంత్రి స్పష్టంగా చెప్పారు. అందులో ఒకామె sexual harassment గురించి complaint ఇచ్చింది దానిలో ఆరుగురు నిందితులున్నారు ఆ నిందితులపై మేము చర్యలు తీసుకుంటున్నామని గౌరవ ముఖ్యమంత్రిగారు చేసిన ప్రకటనలోనే sexual harassment గురించి కూడా ఉంది. మాకు అర్థం కాని విషయమేమంటే జగన్మోహన్ రెడ్డి గారు చర్చకు సిద్ధంగా ఉన్నారో లేరో మాకు అర్థం కాలేదు. చర్చకు ఎందుకు భయపడుతున్నారు? నిజంగానే బాధితులపట్ల వాళ్లకు చిత్తశుద్ధి ఉంటే, technicalities పేరుమీద ఈ సభా సమయాన్ని ఎందుకు ఇన్ని గంటలు వృథా చేశారు అని అడుగుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు, సభాపతిగా మీరు కూడా మాట్లాడండి అని చెప్పారు.

(ఈ దశలో ప్రతిపక్ష పార్టీ సభ్యులు శ్రీ జి. శ్రీకాంత్ రెడ్డి తమ స్థానం నుండి లేచారు )

మీరు అడిగిన ప్రతిదానికి మేము స్పష్టమైన సమాధానం చెబుతామని చెప్పాం. స్టేట్‌మెంట్ ఇచ్చే సందర్భంలో చెప్పాం. మేము పది సంవత్సరాలు ప్రతిపక్షంలో పనిచేశాం. ఆ కాలంలో రాజశేఖరరెడ్డి గారు, రోశయ్య గారు, కిరణ్‌కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రులుగా పనిచేశారు. ఎప్పుడైనా, ఏరోజైనా సమస్య ఉంటే మేము ఆ సమస్యను సభాపతిగారి దృష్టికి తీసుకురావడమో, లేదా ప్రభుత్వంపై వత్తిడి తీసుకువచ్చాం కానీ, ఏరోజు ముఖ్యమంత్రిగారి దగ్గరకు వెళ్లడం కానీ, అక్కడ ఉండి నినాదాలు చేయడం కానీ... వారిని....

**5.20pm**

మిస్టర్ స్పీకర్: నరేంద్రగారూ issue is now clear. When the Leader of the House wanted to make a Statement, the Leader of the Opposition reacted and then the discussion started. దాంట్లో ఇంకా మధ్యలోకి రానవసరం లేదు. Please be brief.

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ కూన రవికుమార్ (మైకు లేకుండా) సభ్యురాలు శ్రీమతి ఆర్.కె.రోజా గారిమీద యాక్షన్ తీసుకోండి సర్ అని అన్నారు.)

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్‌: ఒక్క విషయాన్ని ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఎందుకంటే సభలో ఉన్న సభ్యులు..

(ఈ సందర్భంలో ప్రతిపక్ష నేత శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి సబ్జెక్ట్ మీద మాట్లాడాలని అన్నారు)

MR. SPEAKER: He is concluding.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్‌: అధ్యక్షా, ఈ సందర్భంగా నేను కొన్ని రూల్స్‌ను కోట్ చేయాలని అనుకొంటున్నాను. రూల్ నెం. 319 ప్రకారం మనం ఏవిధంగా.. (మైకు కట్ చేయబడింది)

MR. SPEAKER: Narendra garu, Rule position is clear and it is explained more than once. కాబట్టి దానిమీద ఫర్‌దర్‌గా చర్చ వద్దు. Please conclude in a word.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్‌: అధ్యక్షా నేను కోరేదేమంటే, ఈ రూల్స్‌ను ఎందుకు చెబుతున్నానంటే...

మిస్టర్ స్పీకర్‌: అవసరం లేదు, that subject is over. దయచేసి కూర్చోండి.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్‌: అధ్యక్షా, ఈ రూల్ పొజిషన్ ఎందుకు చెబుతున్నానంటే, సభ్యుడు గానీ, సభ్యురాలు గానీ సభలో ఏవిధంగా ఉండాలనే దాని గురించి ఈ రూల్ పొజిషన్ చెబుతున్నాను. సభ్యురాలు శ్రీమతి ఆర్.కె.రోజాగారు సభలో ఉండి, సభా నాయకుడి మీద, సభ్యుల మీద అసభ్యకరమైన పదజాలం ఉపయోగించి, ఒక సభ్యత, సంస్కారం కలిగిన వ్యక్తి ఉపయోగించకూడని పదజాలం ఉపయోగించారు. కాబట్టి సభ్యురాలి మీద చర్యలు తీసుకోవాలని, వారిని ఈ సభనుండి సస్పెండ్ చేయాలని నేను డిమాండ్ చేస్తున్నాను.

(ప్రతిపక్ష సభ్యురాలు శ్రీమతి ఆర్.కె.రోజ (మైకు లేకుండా) మాట్లాడుతూ ఇది అన్యాయం అని, మహిళా సమస్యల గురించి మాట్లాడతున్నామని, దగ్గరుండి చేయిస్తున్నారని, అధికారపక్షం వాళ్లు మాట్లాడతానంటే వెంటనే మైకు ఇస్తారని అన్నారు.)

మిస్టర్ స్పీకర్‌: ఓకె. Please be seated. Yes, Minister for Legislative Affairs.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలామంది ఈ ఇస్యూను రెయిజ్ చేయడమే కాకుండా, ఇది most unparliamentary యే కాకుండా, గౌరవ ముఖ్యమంత్రిగారిని ఉద్దేశించి, ఇష్టమొచ్చినట్టు మాట్లాడటం అనేది, ఇవన్నీ మైకులోకి కూడా వచ్చాయి, రికార్డులో కూడా ఉంది. పబ్లిక్‌లో కూడా ఆల్‌రెడీ దీని గురించి చాలా చెడుగా చెప్పుకొంటున్నారు. ఈ సభ ఉన్నది మంచి లాంగ్వేజ్ మాట్లాడుకోవడానికి. వల్గర్ లాంగ్వేజ్ మాట్లాడుకొనే పరిస్థితి వచ్చింది. సభ్యురాలు శ్రీమతి ఆర్.కె.రోజ ఉపయోగించిన పదాలు చూస్తే, ముఖ్యమంత్రిపై చేసిన దారుణ వ్యాఖ్యలకు "కాల్ చంద్రబాబు, మనీ చంద్రబాబు, ***చంద్రబాబు". అతను ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి. సభ్యురాలు అంత బాధ్యతారహితంగా మాట్లాడటం అనేది ఈ సభకే సిగ్గుచేటు లాగ కనిపిస్తుంది. ఇటువంటి మెంబర్ ఉండడమే చాలా సిగ్గుచేటు. (ఈ సందర్భంలో అధికార పార్టీ సభ్యులు షేమ్ షేమ్ అని అన్నారు) అందుకే సభ్యురాలు శ్రీమతి ఆర్.కె.రోజాను కనీసం ఒక సంవత్సరం పాటు సస్పెండ్ చేయాలని శాసనసభ కోరుతుంది. (అధికార పార్టీ చప్పట్లు)

మిస్టర్ స్పీకర్ః పవిత్రతకు, క్రమశిక్షణకు మారు పేరుగా ఉండాల్సినటువంటి శాసనసభలో ఇలాంటి పదజాలాలు, ఇలాంటి ప్రవర్తన చాలా దురదృష్టం. ఇది శాసనసభ యొక్క హుందాతనాన్ని వికటిస్తుంది. Yes, Minister for Legislative Affairs.

SRI YANAMALA RAMAKRISHNUDU(Minister for Legislative Affairs): Sir, with your permission, I beg to move:

"That under sub rule (2) of Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following Member named by the Hon'ble Speaker, be suspended from the Service of the House for One year.

Smt.R.K.Roja

MR.SPEAKER: Motion moved. Now, the Question is:

"That under sub rule (2) of Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following Member named by the Hon'ble Speaker, be suspended from the Service of the House for One year.

Smt.R.K.Roja

(PAUSE)

*** Expunged as ordered by the Chair

The motion was adopted and the Member was suspended from the Service of the House for One year.

MR. SPEAKER : Now, I request the suspended Member to leave the House. The suspended Member may please leave the House.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులందరూ తమ సీట్లలోంచి లేచి సభకు అంతరాయం కొనసాగించారు.)

ఎస్.. జగన్మోహన్‌రెడ్డిగారూ.

శ్రీ వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డిః అధ్యక్షా , రోజమ్మ ఏమన్నారు అధ్యక్షా?

MR. SPEAKER: Before anybody speaks, ఉండండి.. Now the decision of the House and the order of the Speaker is to suspend the Member from the service of the House for one year. I request the suspended Member to leave the House. Let her leave. Then you can speak. The suspended Member may leave the House. Before you speak, Jaganmohan Reddy Garu, ask her to leave the House. Then you can speak. Let her leave the House.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష ఉపనేత శ్రీ జ్యోతుల నెహ్రూ మరియు సభ్యులు శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు, శ్రీ చెవిరెడ్డి భాస్కరరెడ్డి మరియు కొంతమంది సభ్యులు పోడియంలోకి మరియు వెల్‌లోకి వచ్చి అచ్చెన్నాయుడుగారు అన్న పదజాలం మరియు సభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరిగారు అన్న పదజాలం ఒకసారి చూడండి సార్ అని, వాళ్లని కూడా సస్పెండ్ చేయండి అని, మహిళల మీదా మీ ప్రతాపం అని, ప్రతిపక్ష సభ్యులను బజారు రౌడీలు అన్నారని, నిరంకుశత్వం ఉంటే ఎలా సార్ అని, కక్షపూరిత చర్య అని, అన్యాయమని, స్పీకర్‌గా మీకు అవమానమని అన్నారు.)

Let the Member leave the House. Then you can speak. దయచేసి మీరు కూర్చోండి. Please go back to your seats. No argument here, let the Member leave the House. No argument. Go back to your seats.. Suspended Member may please leave the House.

(INTERRUPTIONS)

దయచేసి సస్పెండ్ అయిన మెంబర్ హౌస్‌లోంచి వెళ్లిపోవాలి.. No discussion and no talking here. Please go back to your seats.. దయచేసి కూర్చోండి.. Please go back to your seats.. మీలో మీరు మాట్లాడుకుంటేనే నేను రికార్డుల్లోంచి తీసేస్తాను. ముఖ్యమంత్రిగారు మీ గురించి ఒక్క మాట కూడా మాట్లాడకపోగా ఆయనమీద మీరు మాట్లాడే మాటలు where does it lead? సభ ఎక్కడిదాకా వెళ్తుంది? అసెంబ్లీ ప్రతిష్ఠ ఎక్కడికి వెళ్తుంది? మీరు గమనించుకోండి. మీరు నాతో ఆర్గ్యుమెంట్ చేస్తున్నారు. నాతో ఆర్గ్యూ చేయబోకండి. దయచేసి కూర్చోండి. దయచేసి ఆర్గ్యూ చేయకండి. No, this is not the way. Leader of the House ను మీరు ఏదిబడితే అది మాట్లాడి, ఎవరెవర్నో మీరు కంపేర్ చేసుకొంటున్నారు.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

రోజాగారూ దయచేసి మీరు బయటికి వెళ్లండి..

5.30pm

మిస్టర్ స్పీకర్ : నాకు ఏమి చేయాలో తెలుసు. మీరు చెప్పనవసరం లేదు.

(అప్పటికే పోడియం వద్దనున్న కొందరు వైఎస్సార్‌సీపీ సభ్యులు గౌరవ సభాపతితోవాదనకు దిగారు.)

ప్లీజ్. ఇక్కడ అవసరం లేదు. మీరు ఇక్కడ మాట్లాడొద్దు. అక్కడ నుంచి మాట్లాడండి. No. No, discussion with me.

(తెలుగుదేశం పార్టీ నామినేట్ చేస్తే మేము ఇక్కడకు ఎమ్మెల్యేలుగా రాలేదు సార్ అంటూ పోడియం వద్దనున్న వైఎస్సార్‌సీపీ సభ్యులు గౌరవ సభాపతితో మాట్లాడసాగారు.)

Please, go and sit in your seats.

(INTURRUPTIONS CONTINUED)

Raghunatha Reddy garu, what do you want to say?

(చంద్రబాబు గారు నామినేట్ చేసిన ఎమ్మెల్యేలం కాదు సార్. ప్రజలచేత ఎన్నుకోబడి వచ్చాం సార్ అంటూ పోడియం వద్దనున్న వైఎస్సార్‌సీపీ సభ్యులు గౌరవ సభాపతితో మాట్లాడసాగారు)

ప్రజలకు అవమానం కలగకూడదనే నేను యాక్షన్ తీసుకుంటున్నాను. మీ ప్రవర్తన సరిగా లేదు. మీ ప్రవర్తన సరిగా ఉండాలి.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి (పుట్టపర్తి)ః అధ్యక్షా, ఈ పవిత్రమైన శాసనసభలో వైఎస్.జగన్మోహన రెడ్డి గారు గానీ, ప్రతిపక్ష సభ్యులు గానీ ప్రవర్తిస్తున్న తీరు అత్యంత జుగుప్సాకరంగా ఉంది. ఈ రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది ప్రజలు అసహ్యించుకునే రీతిలో ఉంది. వీళ్ళ ప్రవర్తన ఏవిధంగా ఉందంటే, తాము పట్టిన కుందేలుకు మూడే కాళ్ళు, మేమేమి చెప్పినా జరగాలి అనే ఒక ఫ్యాక్షనిస్ట్ ధోరణిలో వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు వ్యవహరిస్తున్నారు. అంతేగాకుండా, గౌరవ ముఖ్యమంత్రి మీద వీరు చేస్తున్న వ్యాఖ్యలు మాత్రం చాలా ఘోరంగా ఉన్నాయి...

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం కలుగసాగింది)

మిస్టర్ స్పీకర్ః (ప్రతిపక్ష సభ్యులనుద్దేశిస్తూ) దయచేసి కూర్చోండి. మీ నాయకుడు మాట్లాడేటప్పుడే మీరు కూర్చుంటారు. ఇంకెవరు మాట్లాడినా కూర్చోరు. మీకేదో అన్యాయం జరుగుతున్నట్లు మీరు మాట్లాడతారు.

శ్రీ పల్లె రఘునాథరెడ్డిః ...చంద్రబాబునాయుడు గారు పది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేశారు. పది సంవత్సరాలు ప్రతిపక్ష నాయకుడిగా పనిచేశారు...

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింది)

మిస్టర్ స్పీకర్ః మీరు(ప్రతిపక్ష సభ్యులనుద్దేశిస్తూ) ఇతర పార్టీల సభ్యులు మాట్లాడేటప్పుడు ఎప్పుడైనా కూర్చున్నారా? ఎప్పుడైనా కూర్చున్నారాండీ?

శ్రీ పల్లె రఘునాథరెడ్డి ః ...ఎంతో పారదర్శకంగా పరిపాలించారు. అధ్యక్షా, ఆకాశంలో ఉండే చంద్రుడికైనా మచ్చుందేమో గానీ, మా నాయకుడు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి మచ్చలేదు. ఎన్నో కేసులు పెట్టారు వాళ్ళ నాయన గానీ, వారు గానీ. ఏ ఒక్క కేసులో కూడా ఎన్ని విచారణలు జరిపినా కూడా ఏ మాత్రం మచ్చ లేకుండా బయటపడ్డారు. ఈ రాష్ట్రంలోని

ప్రజలందరికీ తెలుసు. ఆయన ఎంతో నీతివంతంగా, ఎంతో పారదర్శకంగా పరిపాలిస్తున్న విషయం ప్రతి ఒక్కరికి తెలుసు.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింది)

అంతేకాదు అధ్యక్షా, దాదాపు లక్షల కోట్ల రూపాయలు సంపాదించి, ఈ రాష్ట్రంలోని పేద ప్రజల రక్తాన్ని జలగ మాదిరి పీల్చి పిప్పిచేసి, ఈ రాష్ట్రంలో ఎవ్వరూ చేయలేని నేరాలు చేసి, ఇంత అవినీతి, అరాచక చక్రవర్తి అయిన జగన్మోహన్ రెడ్డి గారికి ఈరోజు కాల్‌మనీ విషయం మీద మాట్లాడే నైతిక విలువ గానీ, అర్హత గానీ, హక్కు గానీ ఏమాత్రం లేవు. మామూలుగా ఎవరికైనా తెలియకపోతే చెబితే అర్థమవుతుంది. తెలిసిన వాళ్ళకు చెప్తే ఇంకా సులభంగా అర్థమవుతుంది. తెలిసీ, తెలియని ఈ జగన్మోహన్ రెడ్డిగారు ఎంతో మొండిగా ఎంతో మూర్ఖంగా వ్యవహరిస్తున్నారు.

(వెల్‌నందున్న వైఎస్సార్‌సీపీ సభ్యులు we want justice, we want justice అంటూ నినాదాలు చేయసాగారు)

మీరు చేస్తున్నవన్నీ, ఈయనకు ఉండే నేరాలు గిన్నీస్ బుక్‌లోకి ఎక్కుతాయి. ఇక్కడ అధ్యక్షా, 6093, ఇది ఖైదీ నెంబరు. అవినీతి స్ప్రామాట్. దీనిలో చేసిన నేరాలు, ఘోరాలు, ఈ రాష్ట్రానికి చేసిన ద్రోహం ఏ నాయకుడూ చేయలేదు. అంతేకాకుండా, ఈ రాష్ట్రంలో ఏ కుంభకోణం అయినా గనుల కుంభకోణం జరిగినా, భూ కుంభకోణం జరిగినా, జనార్థన రెడ్డి గానీ...,

(వెల్ మరియు పోడియం నందున్న వైఎస్సార్‌సీపీ సభ్యులచే we want justice, we want justice అన్న నినాదాలతో సభ మార్మోగసాగింది)

అదేవిధంగా ఏ కుంభకోణం జరిగినా అన్నిట్లో ఉన్నాడు. ఇప్పటికైనా వీళ్ళు ప్రజా సంబంధంగా వ్యవహరించకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెప్తారు.

మిస్టర్ స్పీకర్ : కాలవ శ్రీనివాసులు గారూ.

(ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి, ప్రజా స్వామ్యాన్ని కాపాడాలి అంటూ వెల్ మరియు పోడియం వద్దనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు పెద్దపెట్టున నినాదాలు చేయసాగారు)

(ఆ సందర్భంలో సభానాయకుడు శ్రీ నారా చంద్రబాబునాయుడు తమకు మాట్లాడేందుకు అవకాశమివ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరగా, మైకు కనెక్ట్ చేయబడింది.)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా, నేను...

(ఆ సమయంలో వెల్ మరియు పోడియం వద్దనున్న వైఎస్సార్‌సీపీ సభ్యుల్లో కొందరు సభ్యులు ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి అంటూ, మరికొందరు సభ్యులు వియ్ వాంట్ జస్టిస్ అంటూ గట్టిగా నినాదాలు చేయసాగారు.)

ప్రధాన ప్రతిపక్షానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఒక మహిళ ఇచ్చినటువంటి ఫిర్యాదు విషయం మీకు చెప్పాను. ఇందులో మీరు చూస్తే, I.P.C. Section 420 అంటే Cheating, Section 376 - Rape, Section 354 - Outraging the modest of women with criminal force and assault, Section 384 - Extortion, Section 509 - Insulting modesty of women by criminal gesture or act or word, Section 506 - Criminal intention, Section 120 B - Criminal conspiracy. అంటే అధ్యక్షా, ఆ మహిళ ఇచ్చిన దానిపైన ఏడు మంది ముద్దాయిలుంటే, ఆ ఏడు మంది పైన కూడా యాక్షన్ తీసుకున్నాం. అరెస్టు చేశాం. చట్టంలో ఉండే అన్ని ప్రొవిజన్స్ కూడా పెట్టి, నిర్భయ యాక్ట్ క్రింద కూడా యాక్షన్ తీసుకుంటున్నాం.

అదేమాదిరిగా నేను ఈరోజు ఈ సభలో మళ్ళీ, మళ్ళీ విజ్ఞప్తి చేస్తున్నాను. మీ ప్రవర్తన బాగాలేదు. మీరు కావాలని చేస్తున్నారు. ఈ హౌస్‌ను కూడా క్రమశిక్షణలో పెట్టాల్సిన అవసరముంది. మీ ఇష్ట ప్రకారం మీరు మాట్లాడి హౌస్‌ను ఏ మాత్రం ముందుకు సాగనీయకుండా చేయడం కరెక్టు కాదు. 24 గంటలూ రెచ్చగొట్టడం కూడా కరెక్టు కాదు. మొత్తం మెంబర్లకు కూడా చెప్పాను, ఎవరైతే ఇందులో involve అయ్యారో. 65 మంది మీవాళ్ళే ఉన్నారు. ఇందులో కూడా మీ పార్టీకి పనిచేసిన వాళ్ళే ఉన్నారు. అదేమాదిరిగా తెలుగుదేశం వాళ్ళు కూడా 20 మంది ఉన్నారు. మీ వాళ్ళు 65 మంది ఉంటే, తెలుగుదేశం పార్టీ వాళ్ళు 20 మంది ఉన్నారు. 12 మంది కాంగ్రెస్ పార్టీ వాళ్ళున్నారు. వేరే పార్టీలు కూడా ఉన్నారు.

నేను అందుకనే విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు నిన్నటి నుంచి, కాల్‌మనీ గురించి అదేమాదిరి sexual assault గురించి మాట్లాడారు. ఇప్పటికైనా మీకు చిత్తశుద్ధి ఉంటే, సస్పెండైన మెంబర్‌ని పంపించండి. మీరు చర్చ చేయండి. సూచనలివ్వండి. తప్పకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుని దోషులు ఎంతటి వాళ్ళైనా సరే, వాళ్ళను శిక్షిస్తాం. ఒక ప్రత్యేకమైన కోర్టు పెడతామని నేను హామీ ఇచ్చాను. స్పెషల్ కోర్టు పెట్టి, నిర్భయ చట్టం దానికి అమలు చేసి, వాళ్ళను శిక్షిద్దాం. అంతేకాదు, మనీలాండరింగ్ గురించి ఏదైతే ఉందో, ఒక

ప్రత్యేకమైన చట్టాన్ని తీసుకువద్దాం. ఏమేమి చేయాలో మీరు సూచనలివ్వండి. ఒకటి వీళ్ళని శిక్షించడం.

అధ్యక్షా, ఏదైతే కాల్‌మనీ ఉందో, అది ఎప్పటినుంచో ఉంది. వారసత్వంగా చాలా సమస్యలొచ్చాయి. మీరు ఒకసారి ఆలోచిస్తే, మైక్రో ఫైనాన్స్ కూడా, 25 నుంచి 50 శాతం వడ్డీ కలెక్ట్ చేస్తే, ఆరోజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాం. ప్రభుత్వం ముందుకు రాలేదు. ఒక ప్రతిపక్ష నాయకుడిగా నేనొక పిలుపిచ్చాను. మీరెవ్వరూ డబ్బులు కట్టొద్దండీ, ఏదైనా ప్రభుత్వం మీకు అన్యాయం చేస్తే మీకు అండగా ఉంటామని, అండగా నిలబడి ఆరోజు చర్య తీసుకొని ఎక్కడా డబ్బులు కట్టనీయలేదు. మీకు ధైర్యం ఉంటే చేయండి. నేను కాదనలేదు. దోషులను శిక్షించండి. మీరు ఏ చర్య చేయ్యాలో..., నేనే పిలుపిచ్చాను. కాల్‌మనీలో ఎవరైనా సరే, డబ్బులు బలవంతంగా వసూలు చేస్తే, లేకపోతే ఎక్కడన్నా, Forged cheques గానీ, Documents గానీ తీసుకుంటే మీరు భయపడొద్దండి, మా పోలీసులకు ఫిర్యాదు ఇవ్వండని చెప్పాను.

నాకు వారసత్వంగా కొన్ని సమస్యలు వచ్చాయి. ఆ సమస్యలు చూస్తే వాటిలో కాల్‌మనీ ఒకటి. రెండవది అధ్యక్షా, ఫైనాన్స్ కంపెనీలు పెట్టారు. అగ్రీగోల్డ్ అని, ఇంకా చాలా కంపెనీలు పెట్టారు. రాష్ట్రమంతా దోపిడీ చేశారు. మామూలు వ్యక్తుల్ని మోసం చేశారు. ఆ కేసు గురించి కూడా మీరు ఏమీ మాట్లాడలేదు. నేనే యాక్షన్ తీసుకుంటున్నాను. ఈరోజు ఒక్కటే అధ్యక్షా, బోగస్ ఫైనాన్స్ కంపెనీలు గానీ, కాల్‌మనీ గానీ, వడ్డీ వ్యాపారం గానీ, కాల్ మనీ పేరుతో అమాయకులైన ఆడపిల్లల పట్ల ఎవరైనా గానీ ఇష్టానుసారంగా చేస్తే ఎవ్వరినీ కూడా వదిలిపెట్టం. నేనీ సందర్భంగా కోరేది, ఏదైనా ఒక పద్ధతి ప్రకారం జరగాలి. హౌస్ అనేది హుందాతనంగా ఉండాలి. అట్లా కాకుండా ఇష్టానుసారంగా చేస్తామంటే మంచిది కాదు. మీ మెంబర్లూ ఉన్నారు. అందుకే మీరు భయపడుతున్నారా? ఎందుకు మీకు భయం? నేను పేర్లిచ్చాను. మీరు కాదని చెప్పండి. మా వాళ్ళ పేర్లిచ్చాను. మీరు కాదని చెప్పండి. 227 పేర్లిస్తున్నాం. ఆ పేర్లపైన మీరు చెప్పండి.

అధ్యక్షా, అమరావతి. ఒక రాజధాని. నూతన రాజధాని. సవాలక్ష సమస్యలున్నాయి. మీరు చేసే ఈ విమర్శలవల్ల రాజధానికి చెడ్డపేరు రావాలని, అంటే బయటి ప్రపంచంలో ఇక్కడేదో జరిగిపోతోందని లేనిపోనివి సృష్టించి భయభ్రాంతులు చేయాలనుకుంటున్నారు. కాల్‌మనీ ఏంటి అధ్యక్షా? ఎప్పటినుంచో జరుగుతోంది. నేను ఈ ఒక్కటే కాదు, అన్నీ కూడా ప్రక్షాళన చేస్తాను. నేను ఎవ్వరికీ భయపడను. అన్యాయం చేసే వారి పట్ల, అంతేకాకుండా చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడేవారి పట్ల చండశాసనుడిగా ఉంటా. వదిలిపెట్టే సమస్య లేదు. ఇందులో తన మన భేదాలసలే లేవు. మీరు హౌస్‌లోకి వచ్చి ఎక్కువ అరిస్తే, నేను భయపడను. కానీ బాధ

ఉంటుంది మీరు చేసే ప్రవర్తన వల్ల. నేను కూడా ఒక మనిషినే. మనిషన్నప్పుడు నాకు కూడా మనోభావాలుంటాయి. మీరు తిట్టే తిట్లు, మీరు ప్రవర్తించే తీరు, మీ అసభ్య ప్రవర్తన, మీ బాడీ లాంగ్వేజ్ గానీ చాలా బాధేస్తుంది. అయినా కూడా ఒక ఆక్యుపేషనలిజం ఇది.

5.40pm

ముఖ్యమంత్రిగా నా బాధ్యత నేను నెరవేర్చాలి. చట్టవ్యతిరేక కార్యక్రమాలు చేసే శక్తుల పట్ల గట్టిగా ఉండాల్సిన అవసరం ఉంది. మీ (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) దగ్గర ఏదైనా సమాచారం ఉంటే నాకు ఇవ్వండి.

(వియ్ వాంట్ జస్టిస్, వియ్ వాంట్ జస్టిస్ అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు సభలో పదే పదే నినాదాలు చేస్తూనే ఉన్నారు)

నేను చెప్పిన దానిపై మీకు అనుమానాలు ఉంటే చెప్పండి, అవి కూడా వింటాను. విన్న తరువాత న్యాయ ప్రకారం, చట్ట ప్రకారం ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకొని ఒక demonstrative effect ఉండే విధంగా, భవిష్యత్తులో ఇలాంటి వ్యక్తులు బయటకు రాకుండా కఠినంగా చర్చలు తీసుకోవడానికి నేను ముందుకొస్తాను. మా ఎమ్మెల్సీపై ఆరోపణలు చేస్తే వారి బ్రదర్‌ను కూడా అరెస్ట్ చేసిన ఘనత ఈ తెలుగుదేశం ప్రభుత్వానిది. ఏమనుకుంటున్నారు మీరు. మీ మనుషులను, మా మనుషులను ఎవ్వర్నీ ఉపేక్షించను. చట్టప్రకారం చర్య తీసుకుంటాను. ప్రక్షాళన చేస్తాను. మళ్లీ ఇలాంటి నేరం పునరావృతం కాకుండా అన్ని చర్యలు తీసుకొనే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుంది.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

మీ దగ్గర సమాచారం ఉంటే నాకు ఇవ్వండి, సమాచారం లేకుంటే నేను చేయగలిగింది ఏమీ లేదు. నేను సమాచారం అంతా మీముందు పెట్టాను. రెండు రోజుల నుంచి ఏదైతే మాట్లాడారో వీరి (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) డొల్లతనం బయట పడింది.

గౌరవ సభాపతి గారికి అన్ని హక్కులు ఉన్నాయి. ఈ శాసనసభను నడపడం కోసం ఏ నిర్ణయం తీసుకున్నా సభ ఆమోదిస్తుంది. మీరు (సభాపతిని ఉద్దేశించి) నిన్న సభలో చెప్పారు, ముఖ్యమంత్రి గారు స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత మీరు (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) ఏమి కావాలో అడగండి సభను నేను నడిపిస్తానని చెప్పారు. అడిగే అధికారం వారికి ఇచ్చారు. ప్రతిపక్షం ఇలా చేయడం మంచిది కాదు. హుందాగా ఉండండి. మీ సభ్యులను పంపండి నేను

అన్నీ రాసుకుంటాను. మా అధికార యంత్రాంగం ఉంది. దోషులు ఎవరైనా సరే తప్పకుండా వదలి పెట్టే సమస్య లేదు. వారిపై చర్య తీసుకుంటానని హామీ ఇస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్ : కాలవ శ్రీనివాసులు గారు.

శ్రీ కాలవ శ్రీనివాసులు : అధ్యక్షా, రెండు రోజులుగా వీరు (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) అధిక వడ్డీలు, లైంగిక వేధింపులు , మహిళలు పడుతున్న ఇబ్బందులపై శాసనసభలో చర్చ కావాలని అడిగి, ప్రభుత్వం చర్చిందాం రండీ..రండీ..రండీ.. అని పిలుస్తోంటే తోకముడిచి ఈరోజు చర్చ కాకుండా రచ్చ చేస్తున్న వైఎస్సార్ పార్టీని మేము ఏమనాలి? చర్చ చేయండి అని అడుగుతుంటే, చర్చ చేయకుండా రచ్చచేస్తున్నారు.

(ఈ సందర్భంలో శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరసాగారు)

మిస్టర్ స్పీకర్ : రోజా గారూ, సస్పెండ్ అయ్యారు మీరు బయటకు వెళ్లండి. Then, your Leader can speak.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

No, let her go out. జగన్మోహన్ రెడ్డి గారు సస్పెండ్ అయిన మీ మెంబర్‌ను బయటకు వెళ్లమని చెప్పండి. తరువాత మీరు మాట్లాడవచ్చు.

(ఈ సందర్భంలో పోడియంలో, వెల్‌లోనున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు తమ తమ సీట్లలో వెళ్లి కూర్చున్నారు)

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ పోడియం నుంచి తన సీట్లలోకి వెళుతూ మా హక్కులను కాలరాస్తారా! అన్నారు)

No, otherwise you cannot speak. మీరు శాసనసభ సభాపతి అధికారాలను ధిక్కరించడమవుతుంది. ముందు సస్పెండైన మెంబర్‌ను బయటికి వెళ్లమనండి.

(ఈ సమయంలో ప్రతిపక్ష నాయకుడు వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు మైక్ లేకుండా మాట్లాడుతూ తాను మాట్లాడేటప్పుడు మైక్ ఎందుకు కట్ చేస్తున్నారు అని అన్నారు)

You cannot speak. Let the Suspended Member go out.

(అంతరాయం కొనసాగింపు)

మెంబర్ బయటికి వెళ్లిన తరువాత మీకు మాట్లాడడానికి అవకాశం వస్తుంది.

(అంతరాయం కొనసాగింపు)

Let your Member go out.

(ఈ సందర్భంలో శ్రీమతి రోజా తన సీట్లో నుంచి మైక్ లేకుండా మాట్లాడుతూ "తప్పు చేసిన వారు ఈ సభలోనే కూర్చున్నారు, వారిని సస్పెండ్ చేయడం లేదు, ఏమీ చేయని నన్ను సస్పెండ్ చేశారు" అని కంటతడిపెడుతూ అన్నారు)

(ఈ సందర్భంలో ప్రతిపక్ష నాయకుడు మైక్ లేకుండా మాట్లాడుతూ మార్షల్స్‌ను రమ్మనండి అన్నారు)

ఆ మాత్రం డిసిప్లిన్ మీకు ఉండాలి కదా? మార్షల్స్ రారు, పంపించరు. మీరు పంపించండి.

(ఈ సందర్భంలో శ్రీమతి రోజా తన సీట్లో నుంచి మైక్ లేకుండా మరలా మాట్లాడుతూ క్లారిఫికేషన్ అడిగితే నన్ను సస్పెండ్ చేస్తారా అని కంటతడిపెడుతూ అన్నారు)

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

Please obey the order of the Chair, then the discussion can continue. You can discuss any amount of time.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

(సభలో నెలకొన్న తీవ్ర గందరగోళ పరిస్థితుల మధ్య వారి స్థానంలో నిలబడి ఉన్న ప్రధాన ప్రతిపక్ష నాయకుడు మైక్ లేకుండా గౌరవ సభాపతితో మాట్లాడే ప్రయత్నం చేయసాగారు)

Nothing goes on records.

(మహిళ అని చూడకుండా సస్పెండ్ చేశారు అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు అన్నారు)

మహిళా మెంబర్ అయితే, ఆమెకు సభలో ఎలా బిహేవ్ చేయాలో, ఎలా మాట్లాడాలో చెప్పండి.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

నిండు శాసనసభలో ముఖ్యమంత్రి గారితో ఎలా మాట్లాడాలో తెలియకపోతే ఎలా?

(అంతరాయం కొనసాగింపు)

సస్పెండ్ అయిన మెంబర్ బయటికి వెళ్లిన తరువాత మీరు ఎంతసేపైనా మాట్లాడండి. Let her leave the House, then you can speak.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీమతి రోజా తన సీట్లో నుంచి మైక్ లేకుండా మరలా మాట్లాడుతూ అచ్చెన్నాయుడు గారు ఏమిచేసినా అతనిని సస్పెండ్ చేయరు అని అన్నారు)

You please leave the House. The decision is over. Please leave the House, then, your Leader will speak.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీమతి రోజా గారిచే సభకు అంతరాయం)

దయచేసి మీరు బయటకు వెళ్లండి, మీ లీడర్ మాట్లాడతారు.

(ఈ సందర్భంలో బీజేపీ పార్టీ సభ్యులు శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతి గారిని కోరసాగారు)

Yes, Vishnukumar Raju garu..

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు : అధ్యక్షా, రూల్స్‌కు అనుగుణంగా నేను మాట్లాడేది ఉందో లేదో నాకు తెలియదు కాని అందరూ కోరేదేమంటే ఉరిశిక్ష పడినప్పటికి కూడా

పడినవారు ఒక explanation ఇచ్చుకోవడానికి అవకాశం ఉంటుందని, ఆ అవకాశం ప్రతిపక్షం వారు అడుగుతున్నారు. అది నాకు తెలియదు అధ్యక్షా.

(ఈ సందర్భంలో శ్రీమతి రోజా తన సీట్లో నుంచి మైక్ లేకుండా మాట్లాడుతూ సెక్స్ రాకెట్ నడుపుతున్న వారు సభలోనే ఉన్నారు, వారిని ఏమీ చేయలేదు, క్లారిఫికేషన్ అడిగితే నన్ను సస్పెండ్ చేస్తారు అని అన్నారు)

మిస్టర్ స్పీకర్: ఇది క్రమశిక్షణ రాహిత్యం.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

దీనికి సంబంధించి తీర్పు అయిపోయింది. She has to leave the House. The Party Leader, people like you or somebody can represent the House. అంతేకాని హౌస్ నిర్ణయం implement కాకుంటే ఇది సభా ధిక్కారం అవుతుంది.

(INTERRUPTIONS CONTINUED)

If the Member does not leave the House, it amounts to going against the rule of the decision of the House. సభా ధిక్కారం అవుతుంది.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ శాసనసభలో సభ్యులంతా ఒక్కటే అని అన్నారు)

(ఈ సమయంలో బీజేపీ సభ్యులు శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు ప్రతిపక్షనేత శ్రీ జగన్మోహన్ రెడ్డి గారి సీట్ దగ్గరకు వెళ్లి వారితోనూ , వైఎస్సార్‌సీపీ సభ్యులతోనూ మాట్లాడసాగారు)

MR.SPEAKER: Yes, Minister for Legislative Affairs.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, రూల్స్ మగ వారికైనా, ఆడ వారికైనా ఒక్కటే. రూల్స్ రూల్సే. సంప్రదాయాలు సంప్రదాయాలే. శాసనసభకు సంబంధించి ఆడ, మగ బేధం లేదు. ఎవరు తప్పు చేసినా, ఎవరు తప్పుగా మాట్లాడినా, ఎవరు un-parliamentary words ఉపయోగించినా, ఎవరు vulgar గా behave చేసినా వారు శిక్షార్హులు. దానిపై శాసనసభలో తీర్మానం మూవ్ అయి, పాస్ అయ్యింది. మీ (సభాపతి గారిని ఉద్దేశించి) సమక్షంలో మీరు

డైరెక్షన్ ఇచ్చారు. ఎటువంటి మెంబర్ అయినప్పటికీ కూడా, మీరు చెప్పిన తరువాత సస్పెండ్ అయిన మెంబర్ బయటకు వెళ్ళాల్సిన అవసరం ఉంది. సభ్యులు రాజు గారు లేవనెత్తిన విషయం గురించి, ఉరిశిక్ష అనేది వేరు, చనిపోయే ముందు ఉరితీసే దగ్గర సహజంగా అడుగుతారు ఎందుకంటే మళ్లీ బ్రతకడు గనుక. ఇక్కడ అలా కాదు, సస్పెన్షన్ అనేది ఒక punishment, ఇటువంటి తప్పులు భవిష్యత్తులో ఎవరూ చేయకుండా ఉండడానికి సస్పెండ్ చేశారు. ఎవరైతే సస్పెండ్ అయ్యారో వారికి ఇది ఒక lesson. అందుచేత ఒక సంవత్సరం సస్పెండ్ చేశాం.

(ఈ సందర్భంలో శ్రీమతి రోజా తన సీట్లో నుంచి మైక్ లేకుండా మాట్లాడుతూ "నేను తప్పు చేయలేదు, క్లారిఫికేషన్ ఇవ్వాలని అడిగాను" అని అన్నారు)

ప్రస్తుతానికి ఆమె బయటకు వెళ్ళాల్సి ఉంటుంది. ఆమె బయటకు వెళ్లిన తరువాత ఆ పార్టీకి మాట్లాడే హక్కు ఉంటుంది. ఆవిధంగా చేయాల్సిందిగా కోరుతున్నాను.

MR.SPEAKER: The Member may leave the House. Yes, Kalava Srinivasulu garu.

**సా.5.50**

కాలవ శ్రీనివాసులుః గౌరవ ప్రతిపక్షనాయకులు జగన్మోహన్‌రెడ్డిగారు...

(నాకు క్లారిఫికేషన్ ఇవ్వండి సార్ అని శ్రీమతి ఆర్.కె.రోజా అన్నారు.)

MR.SPEAKER: Madam, please leave the House.

శ్రీ కాలవ శ్రీనివాసులుః అధ్యక్షా, వైఎస్సార్‌సీపీ ఎందుకు ఈ కాల్‌మనీ వ్యవహారంపై కానీ లేదా మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు లేదా ఆ నేపథ్యంలో వచ్చిన ఆరోపణలు దీనిమీద చర్చకు వెనుకంజ వేస్తోంది అంటే జగన్మోహరెడ్డిగారి చుట్టూ ఉండే వాళ్లు, వైఎస్సార్ సీపీ నాయకులు 65 మంది దీంట్లో భాగస్వాములుగా ఉన్నారు. దానికోసమే ఈరోజు జగన్మోహన్‌రెడ్డిగారు కానీ, ఆయన సహచర వైఎస్సార్ సీపీ సభ్యులు కానీ ఈ అంశం మీద చర్చించడానికి ఇష్టం లేకుండా రకరకాలుగా ఈ సభలో రచ్చ చేస్తూ ఉన్నారు. మీద్వారా జగన్మోహన్‌రెడ్డిగారికి మేం ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాం. మీ వాళ్ల పేర్లన్నీ మా దగ్గర ఉన్నాయి. చదువుతాం. వీళ్లు మీ వాళ్లు అవునా కాదా చెప్పండి మీరు. ఇంకా మీదగ్గర ఏమైనా inputs

ఉంటే ప్రభుత్వానికి ఇవ్వండి. ఖచ్చితంగా అందరి మీద చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. వైఎస్సార్‌సీపీకి సంబంధించిన నాయకులు ఈ కాల్‌మనీ వ్యవహారంలో సంబంధం ఉందని ఆరోపణలు ఎదుర్కొంటున్న నాయకులు....

(సెక్స్‌రాకెట్ నడుపుతున్న నాయకుడు మీ పార్టీకి చెందిన వాడు అని ప్రతిపక్షసభ్యులు అన్నారు)

కాల్‌మనీ వ్యవహారంలో సంబంధం ఉందనీ ఆరోపణలు ఎదుర్కుంటున్న నాయకులు చెన్నుపాటి శ్రీను, ఈయన మీద మాచవరం పోలీసు స్టేషన్లో కేసు రిజిష్టర్ అయ్యింది. అట్లాగే విజయభాస్కర్‌రెడ్డి, మాచవరం పోలీసు స్టేషన్లో ఈయన మీద కేసు రిజిష్టర్ అయ్యింది. మాదంశెట్టి శివకుమార్, కృష్ణాయలంక పోలీసు స్టేషన్లో ఈయన మీద కేసు రికార్డ్ అయ్యింది. అట్లాగే తాటవర్తి సత్యనారాయణ, తుమ్మల రాజారెడ్డి, ఎస్.శ్రీనివాసరావు, వేలుమూరి సతీష్‌కుమార్, సి.బుచ్చిరెడ్డి, డి.శ్రీనివాస్ అలియాస్ శ్రీకాంత్, కె.బంగారు నాయుడు, చిల్లా అప్పల నాయుడు, అట్లాగే కర్రి గోపాలరెడ్డి, జె.బాలాజీ వెంకటరావు, జోగా హరికృష్ణ, చుక్కా లక్ష్మణరావు, సి.హెచ్.వెంకట పైడిరాజు, మరిడి బామిరెడ్డి, వెచ్చ సాయిబాబు, కెటాల సత్యారెడ్డి, చెర్ల విశ్వనాథరెడ్డి.  వీళ్లు అందరూ మీ వాళ్లు అవునో కాదో చెప్పండి దయచేసి.సత్తి పాపిరెడ్డి, పడాల సత్యనారాయణరెడ్డి, చెర్లా సాంబశివారెడ్డి, కెటాల సంతోష్‌కుమార్, అట్లాగే మాదంశెట్టి రాంబాబు, బండి శ్రీను, ముప్పర్తి రాజారావు, నల్లా సత్యనారాయణ, పి. సూర్యారావు, ఊడుల గంగదుర్గేశ్వరరావు, కొవ్వూరి వెంకటరెడ్డి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, నల్లమిల్లి వీర వెంకట సాయి రామారెడ్డి, గంధం వెంకటేశ్వరరావు, సట్టి ఆంజనేయరెడ్డి, సి.జగదీష్, బందిరెడ్డి వెంకట శేషగిరిరావు, ఎరుకుల కేసన్న ఈయన రిటైర్డ్ ఎం.డి.ఓ, బండ్ల ఈశ్వరయ్య, గడ్డా రాజశేఖర్, శివశంకర్‌రెడ్డి, దూదేకుల దస్తగిరి అలియాస్ దత్తు, సత్తుపాటి రాజేష్, సత్తుపాటి నిత్యపూజయ్య, కావేటి పాండు, సాకె రాజు, తాడిమర్రి ఆదినారాయణరెడ్డి, అట్లాగే ఎ.మధుసూదన్‌రెడ్డి, వి.వెంకటేశ్వర రెడ్డి, చిలికల శ్రీనివాసరెడ్డి, వేలూరి తిరుపతి రెడ్డి, ఎం.గోపాలరావు అలియాస్ ఎద్దు గోపాలరావు, ఎస్.కె.కాసిం పీరా, చల్లా పిచ్చి రెడ్డి, మంజుల చెన్నయ్య,  పూలంశెట్టి రవికుమార్, ఎస్.కె.కుర్బాణీ, బాపతి నరేంద్ర, సి.హెచ్.రవి...

(ఆ సందర్భంలో ప్రధాన ప్రతిపక్ష సభ్యులు తమ నాయకుడికి మైక్ ఇవ్వాలని  కోరుతుండడంతో సభకు అంతరాయం కలుగసాగింది)

MR.SPEAKER: No, she (Smt. R.K. Roja) has to leave the House.

(మీరు మార్షల్స్‌ని పంపించండి అని ప్రతిపక్షసభ్యులు అన్నారు)

కామిరెడ్డి నాగిరెడ్డి, పూనపాటి పాపిరెడ్డి, అప్పాపురం మస్తాన్‌వలి, డి.వెంకయ్య, మారెంరెడ్డి రామకృష్ణారెడ్డి అలియాస్ కిట్టూ, కర్రి సీతారామరెడ్డి 65 మంది వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఈ ఘోరాల వెనుక, నేరాల వెనుక కీలక సూత్రధారులుగా, పాత్రధారులుగా ఉంటే, ఇంక ఎక్కడ చర్చిస్తారు సార్ వీళ్లు? దాని అలా చర్చించే నైతిక దమ్ము, ధైర్యం వీళ్లకి ఉందా అని మేము అడుగుతున్నాం. కాబట్టి ఈరోజున చర్చను పక్కదారి పట్టించడానికి....

(ఈ సందర్భంలో ప్రతిపక్షనాయకుడు తనకు మైకు ఇవ్వాలని కోరారు)

MR.SPEAKER: The suspended member should leave the House. Then only you can speak. She has to leave the House.

శ్రీ కాలవ శ్రీనివాసులుః సార్, ఏ రకంగా వీళ్లు ప్రయత్నం చేస్తున్నారు? ముఖ్యమంత్రి గారి మీద బురద జల్లడం, లేదంటే ప్రభుత్వం మీద బురద జల్లడమో, ఇదే పనిగా అసత్యాలను ప్రచారం చెయ్యడమే పనిగా పెట్టుకుని అవినీతి, అక్రమాలలో కూరుకుపోయి, అవినీతి సామ్రాజ్యాన్నీ, దుర్మార్గాలనీ, దౌర్జన్యాలనీ పనిగా పెట్టుకుని రాజకీయ కార్యకలాపాలు సాగిస్తున్న వైఎస్సార్‌సీ పార్టీకి ఈరోజు నీతి, నిజాయితీల గురించి లేదా అతివల అత్యాచారాల గురించి మాట్లాడే నైతిక అర్హత లేదు. ఇంకా వీళ్లకి ఏదైనా ప్రభుత్వానికి సమాచారం అందివ్వాలంటే, ప్రభుత్వానికి సహకరించాలంటే ఈ విషయంలో ఇంకా ఏమైనా వీళ్ల దగ్గర సమాచారం ఉంటే చెప్పమనండి లేదా ఈ 65 మంది వీళ్ల వాళ్లు కాదు అని చెప్పే దమ్ము ధైర్యం జగన్మోహన్‌రెడ్డిగారికి కానీ, వాళ్ల పార్టీ నాయకులకు కానీ ఉందేమో చెప్పమనండి అని మీ ద్వారా వాళ్లని డిమాండ్ చేస్తున్నాం. మీ భాగోతాలు అన్నీ మా దగ్గర ఉన్నాయి. ప్రభుత్వం ఎవరినీ ఉపేక్షించే సమస్యే లేదు. మీరు ఉన్నా, మా వాళ్లు ఉన్నా, ఎవరు ఉన్నా కఠినంగా దండించడానికి, శిక్షించడానికి, నీతికి, నిజాయితీకి పాలనా దక్షతకు ప్రతిరూపంగా ఉన్న మా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు సిద్ధంగా ఉన్నారు. మీలాగా దుర్మార్గానికి దౌర్జన్యానికి, అవినీతికి, అక్రమాలకు, అహంకారానికి పోతపోస్తే, బట్టలేస్తే జగన్మోహన్‌రెడ్డిగారు. మరి ఇలాంటి జగనోహ్మన్‌రెడ్డి నాయకత్వం కింద ఉన్న మీరందరూ...

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులు తమ నాయకునికి మైకు ఇవ్వవలసిందిగా కోరుతూ తీవ్ర అంతరాయం కలిగించసాగారు)

మిస్టర్ స్పీకర్ ః సస్పెండ్ చేసిన మెంబర్ బయటికి వెళ్లిన తరువాతే ఏదైనా.. No.

శ్రీ కాలవ శ్రీనివాసులు ః ఈరోజు నీతి గురించి, నిజాయితీ గురించి, అక్రమాల గురించి మాట్లాడే అర్హత లేనే లేదని ఈ సందర్భంగా..

(అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్ః సస్పెండ్ అయిన మెంబర్ బయటికి వెళ్లిన తరువాతే ఎవరికైనా...

శ్రీ కాలవ శ్రీనివాసులుః మీ ద్వారా వాళ్లను హెచ్చరిస్తున్నాం. దయచేసి మీ దగ్గర సమాచారం ఉంటే ప్రభుత్వానికి ఇవ్వండి. సభలో చర్చించండి. రండి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. మీరు చర్చించండి. ఆ అంశాలన్నింటినీ కూడా చర్చించి వాటిలో వాస్తవాలు ఉంటే, వాటి ఆధారంగా కూడా చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటుంది. ముందుకు పోతుందని ఈ సందర్భంగా మనవి చేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

(రూల్ పొజిషన్ ఉంది సార్ అని ప్రతిపక్షసభ్యులు గౌరవ సభాపతితో చెప్తూ ఉండంతో సభకు అంతరాయం కలుగసాగింది)

MR.SPEAKER: No, the Member should go out first.

('అలా సస్పెండ్ చెయ్యడానికి లేదు సార్ . ఆయన ఒకరోజు అంటే మీరు రెండు రోజులు అన్నారు సార్' అని ప్రతిపక్ష సభ్యుడు శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి గౌరవ సభాపతితో మాట్లాడుతుండగా ఇతర ప్రధాన ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం కలుగసాగింది.)

(ఈ సందర్భంలో శాసనసభ వ్యవహారాల మంత్రి మాట్లాడడానికి అవకాశం ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరారు)

Yes…

(అంతరాయం)

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, ఒక మెంబర్‌పై చర్య తీసుకున్నప్పుడు, ఆ మెంబర్ యొక్క obligation బయటికి వెళ్లిపోవడమనేది. అదేవిధంగా స్పీకర్ గారికి కూడా enforce చెయ్యవలసిన బాధ్యత ఉంటుంది.

(సా...ర్..., సా...ర్... అని ప్రతిపక్షసభ్యులు బిగ్గరగా పిలవడంతో సభకు అంతరాయం కలుగసాగింది)

ఈ నిర్ణయం కూడా సభ నిర్ణయమే కాబట్టి, అది enforce చెయ్యాలి. Enforce చేసిన తరువాత కూడా వెళ్లకపోయినట్లైతే, అది 'Contempt of the House' కింద వస్తుంది. 'Contempt of the House' కింద వస్తే, మళ్లీ ఇంకొక శిక్ష కూడా పడుతుంది. ఇది కూడా చూసుకోవలసిందిగా మీకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

(సార్, సార్ అంటూ ప్రతిపక్షసభ్యులు అంతరాయం కలిగించసాగారు)

అదేవిధంగా కాల్‌మనీ ఇష్యూ ముఖ్యమైనది. ఈరోజు పూర్తి చెయ్యాలని మొదటి నుంచి చెబుతున్నాం. ఈరోజు పూర్తవ్వాలి. ఎందుకంటే మన శాసనసభ ఐదు రోజులే వర్కింగ్ డేస్. ఐదు రోజులలో నిన్న అయిపోయింది. ఈరోజు కూడా ఇదే పరిస్థితి వచ్చింది. ఈరోజు పూర్తికాకపోతే.. ఇంకా మూడు ఇష్యూలు ఉన్నాయి. నాలుగు బిల్లులు ఉన్నాయి. ఇది అంతా బిజినెస్ కావాలి. అంచేత దయచేసి ప్రతిపక్షం సహకరించండి. ఈరోజు కంప్లీట్ చేసుకుంటే కంప్లీట్ చేసుకున్నట్టు లేకపోతే ఇంతటితో ఈ ఇష్యూ క్లోజ్ అవుతుంది.

(ఈ సందర్భంలో శ్రీ పి.విష్ణుకుమార్ రాజు ప్రతిపక్షసభ్యుల దగ్గరికి వెళ్లడం కనిపించింది)

(అధ్యక్షా, మైకు ఇవ్వండి అంటూ ప్రతిపక్షసభ్యులు అంతరాయం కలిగించసాగారు)

మిస్టర్ స్పీకర్ః రాజు గారూ,

శ్రీ పి.విష్ణుకుమార్‌రాజుః అధ్యక్షా, ప్రతిపక్ష సభ్యులు ఒకసారి కూర్చుంటే.. రోజాగారు బయటికి వెళ్లడానికి నిర్ణయించుకున్నారు.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేయగా, అదే సమయంలో కొందరు ప్రధాన ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోనికి వస్తూ సభకు అంతరాయం కలిగించబోగా, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు వారిని వారిస్తూ, వారి వారి సీట్ల నుంచి వచ్చేయమని సైగ చేయడం కనిపించింది)

MR.SPEAKER: Please leave the House

(ఈ సందర్భంలో శ్రీమతి ఆర్.కె.రోజా బయటికి వెళ్లిపోయారు)

Yes. Jaganmohan Reddy garu…

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, ఒక సభ ఒక శాసనసభ్యున్ని సస్పెండ్ చెయ్యగలిగింది కేవలం ఆ సభ జరుగుతున్న సమయం వరకు మాత్రమే. ఆ సమయాన్ని దాటి సస్పెండ్ చెయ్యాలంటే, without referring to the Privileges Committee, వన్ ఇయర్ సస్పెండ్ చేసే అధికారం లేదని రూల్ పొజిషన్ చెబుతోంది.

(ఈ సందర్భంలో శ్రీవై.ఎస్.జగన్మోహన్ రెడ్డి రూల్స్ పుస్తకం చూపించారు)

(అధికార పక్షసభ్యులచే అంతరాయం)

రూల్ చదవండి. రూల్ 340 చదవండి. Suspension of a Member చూడండి. అయినా protest తెలపడానికి కూడా రోజమ్మకు కనీసం అవకాశం కూడా ఇవ్వలేదు. దుర్మార్గపు పరిపాలన మధ్య ఈరోజు అసెంబ్లీ జరుగుతుంటే...

(షేమ్ షేమ్ అని ప్రతిపక్షసభ్యులు అరవసాగారు)

నిజంగా బాధ అనిపిస్తోంది.

6.00pm

*** విషయంలో అమ్మాయిలను విజయవాడలో అధిక వడ్డీకి డబ్బులిచ్చి, వాళ్లు డబ్బులు కట్టలేని పరిస్థితుల్లో వాళ్ల మాన, ప్రాణాలతో అడుకుంటూ ఉంటే..., 200, 300 పైచిలుకు విడియో టేపులు దొరికితే ..., అలా చేసిన వాళ్ళతో సాక్షాత్తూ ఎమ్మెల్యే గారికి సంబంధాలు ఉన్నాయి. ముఖ్యమంత్రి గారికి సంబంధాలు ఉన్నాయి. ఎమ్మెల్సీ గారికి సంబంధాలు ఉన్నాయి.

(అధికారపార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

*** Expunged as ordered by the Chair

సాక్షాత్తూ  ఇంటెలిజెన్స్ డిజీతో నిందితుడు సంభాషణ జరుపుతూ ఉన్న ఎవిడెన్స్ దొరుకుతూ ఉంటే  (ఫొటోను సభకు చూపిస్తూ) ముఖ్యమంత్రిగారు పలుకరు. చివరకు ఏదేదో పెద్ద పెద్ద మాటలు మాట్లాడతారు. నాకు నిజంగా ఆశ్చర్యం అనిపిస్తుంది. చర్చ మొదలు పెడుతున్నాను. అధ్యక్షా,  బాబు గారి మ్యానిఫెస్టో  ఒకసారి చదువుతాను. ఆడవాళ్ల భద్రత గురించి చంద్రబాబు నాయుడు గారు తెలుగుదేశం పార్టీ మ్యానిఫెస్టోలో ఈవిధంగా పెట్టారు. ఆర్థిక చిక్కుల్లో పడిన డ్వాక్రా సంఘాలకు పునరుజ్జీవింపచేసే ప్రక్రియలో భాగంగా డ్వాక్రా సంఘాలు తీసుకున్న రుణాలన్నింటిని అధికారంలోకి రాగానే మాఫీ చేస్తాం. మహిళా సంఘాలకు లక్ష రూపాయల వరకూ వడ్డీ లేని రుణాలు ఇస్తాం. ఆహా... గొప్ప గొప్ప అబద్ధాలు. అధ్యక్షా, GPS టెక్నాలజీని వినియోగించి ప్రమాదంలో ఉన్న మహిళల రక్షణ కొరకు సెల్‌ఫోన్ల ద్వారా పనిచేసే ఆల్‌రౌండ్ వ్యవస్థను పోలీసు స్టేషన్‌కు అనుసంధానిస్తాం. ఐదు నిమిషాలలో సహాయం అందించగల రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేస్తాం. ఆహా... ఒక ఫోన్ కొడితే చాలు ఐదు నిమిషాల్లో ఆడవాళ్లను కాపాడతాం. గొప్ప గొప్ప మాటలు మాట్లాడారు మ్యానిఫెస్టోలో. ఇవాళ ఇంత దారుణమైన పరిస్థితిలోకి ఈ వ్యవస్థ పోవడం విజయవాడలో జరిగిన ఒక ఘటనను, ఒక మాఫియా ముఠాను, ఆడవాళ్ల మాన, ప్రాణాలతో ఆడుకున్న ఈ ముఠాను కాపాడుకునేందుకు ముఖ్యమంత్రిగారు పడుతున్న అగచాట్లను చూస్తే... నిజంగా ఈ వ్యవస్థను చూసినప్పుడు బాధ అనిపిస్తోంది. అధ్యక్షా, ఈ వ్యవస్థ ఇంత దిగజారడానికి గల కారణం....

(అధికార పక్షం నుంచి మీరే అని వినిపించింది. )

మొన్న చంద్రబాబు నాయుడు గారి సమక్షంలోనే 192వ SLBC మీటింగ్ జరిగింది.

(అధికార పక్ష సభ్యులు SLBC కి,  దీనికి సంబంధం ఏమిటని ప్రతిపక్షనేతని అడిగారు.)

ఉంది అన్నా ఉంది. తెలుస్తుంది రవీ, కొంచెం ఓపిక పట్టు రవీ. డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు సంబంధించి  మొన్న చంద్రబాబు నాయుడు గారి సమక్షంలో SLBC జరిగింది. డ్వాక్రా అక్కచెల్లెమ్మల పరిస్థితి 2015-16కు సంబంధించి 10వేల కోట్ల రూపాయలు వీళ్లకు డబ్బులు రుణాలు ఇవ్వాలని టార్గెట్ పెట్టుకున్నారు. ఇచ్చినది ఎంతో తెలుసా అధ్యక్షా?  కేవలం రూ. 3, 600కోట్లు బ్యాంకులు ఇచ్చాయి. అతి దారుణమైన పరిస్థితిలో డ్వాక్రా సంఘాలు నడుస్తున్నాయి. మీ SERF rating డ్వాక్రా అక్కచెల్లెమ్మల గురించి మొత్తంగా 6లక్షల 80వేల 656 గ్రూపులు ఉంటే, ఈ గ్రూపుల్లో A గ్రేడ్‌ల్లో ఉన్న గ్రూపులు కేవలం 16,018 గ్రూపులు. ఇంత  దారుణంగా జరుగుతోంది.

(అంతరాయం)

మీ పరిపాలనలో  అప్పులు పుట్టడం లేదు. అప్పులు పుట్టక, అధిక వడ్డీ ఇచ్చే చోటికి  పోయి అప్పులు తెచ్చుకొనే పరిస్థితి. అప్పులు తెచ్చుకున్న తర్వాత విజయవాడలోనే వాళ్లు చేస్తున్న కార్యక్రమాలు మనమంతా చూశాం. వాళ్లను, వాళ్ల అవసరాన్ని ఏరకంగా ఉపయోగించుకొని, ఏరకంగా వాళ్లను ***గా చేసే కార్యక్రమం విజయవాడలో ఏరకంగా జరిగిందో చూశాం. అందుకనే ఒకసారి తెలుసుకోండి. డ్వాక్రా సంఘాల పరిస్థితి నెలకు 70కోట్లకు పైగా ఉండాల్సిన పొదుపు కేవలం 2కోట్లకే పరిమితమైంది. ఇవాళ కౌలు రైతుల పరిస్థితి, బీసీ ఫెడరేషన్‌లో ఉన్న మహిళల పరిస్థితి ...(మైకు కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్ ః మృణాళిని గారూ. క్లారిఫికేషన్ ఫర్ యువర్ డ్వాక్రా.

(ఇంకా మాట్లాడాల్సింది ఉందంటూ శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గౌరవ సభాపతితో అన్నారు)

మిస్టర్ స్పీకర్ ః క్లారిఫికేషన్ ఫర్ యువర్ డ్వాక్రా.

శ్రీమతి కిమిడి మృణాళిని (చీపురుపల్లి)ః అధ్యక్షా, ఈరోజు గౌరవ ప్రతిపక్ష నాయకులు గారు మాట్లాడుతున్నది వింటుంటే నిజంగా చాలా బాధనిపిస్తోంది. ఏవిధంగా మంచిని చెడుగా చిత్రీకరిస్తున్నారో, ఏవిధంగా జరుగుతున్న దానిని జరగడం లేదని చిత్రీకరిస్తున్నారో అనే దానికి గౌరవ ప్రతిపక్ష నాయకులు గారి యొక్క వాఖ్యలు తెలుపుతున్నాయి. ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఏదైతే ఎన్నికల మ్యానిఫెస్టోలో మాట ఇచ్చారో, దానికి అనుగుణంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అనుకూలించనప్పటికీ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలనే ఉద్దేశంతో రాష్ట్రంలో 90లక్షల మంది SHG మహిళలకు వడ్డీ రాయితోపాటు 10వేల 200కోట్లు పెట్టుబడి నిధి కింద ఇవ్వడం జరిగింది. (అధికారపక్ష సభ్యులు బల్లలు చరుస్తూ హర్షతిరేకాలు తెలియజేశారు) దానికి గాను మొదటి విడతగా ఇప్పటికీ రూ. 2వేల 423కోట్లు మహిళలకు పెట్టుబడి నిధి కింద  అదేవిధంగా 1,338కోట్ల రూపాయలు వడ్డీ రాయితీ క్రింద ఇవ్వడం జరిగింది. మరి ఎందుకు ఈ విధంగా మాట్లాడుతున్నారు?  డ్వాక్రా మహిళలకు ఈరోజు ఏదైతే మాట ఇచ్చారో, SLBC అంటున్నారో అది, రూ  9వేల 737కోట్ల 33లక్షల రూపాయలను ఈ 2015-16వ సంవత్సరానికి టార్గెట్‌గా పెట్టుకుంటే, ఈరోజుకు

*** Expunged as ordered by the Chair

రూ. 4వేల 769కోట్ల 39లక్షల రూపాయలను బ్యాంకులు SHC linkage క్రింద ఇవ్వడం జరిగింది. మిగతా డబ్బులు కూడా ఏప్రిల్ నెలాఖరు లోపల ఇవ్వడం జరుగుతుంది. ఇంత పెద్ద మొత్తాల్లో గవర్నమెంట్ నివేదిక ఉంటే ఆ నివేదికను తప్పుగా చూపించి మరీ డ్వాక్రా మహిళలకు ఏమీ జరగలేదనడం చాలా హాస్యాస్పదంగా ఉంది. ఎందుకు ఈవిధంగా మాట్లాడాల్సి వస్తుంది? కాల్‌మనీ గురించి మాట్లాడాల్సివుంటే ఈరోజు డ్వాక్రా మహిళలను తీసుకువస్తున్నారు.

అదేవిధంగా మా ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు మొన్నే ఒక మీటింగ్ పెట్టారు. అది ఏపీ రూరల్ ఇన్‌క్లూజివ్ గ్రోత్ ప్రోగ్రామ్. దానికింద రూ. 642కోట్ల రూపాయలతో మహిళలకు లైవ్‌లీహుడ్ గురించి గానీ, అదేవిధంగా ఫుడ్ అండ్ హాబీటేషన్స్ గురించి గానీ ఇంప్రూవ్‌మెంట్స్ చేయాలనీ, ఆర్థికాభివృద్ధి సాధించాలనే ఉద్దేశంతో ఈ ప్రాజెక్టును ప్రారంభించి, దానికి World Bank సహాయం క్రింద రూ.450కోట్లు అయితే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.192కోట్లతో ఈ కార్యక్రమాన్ని చేపడుతుంది. దీనికి గాను 150 మండలాలను ఐడెన్టిఫై చేయడం జరిగింది. ఈ 150 మండలాలను కూడా ఎస్సీ, ఎస్టీ పాపులేషన్ ఎక్కడైతే ఎక్కువగా ఉందో, అదేవిధంగా మహిళల లిటరసీ ఎక్కడైతే తక్కువగా ఉందో, అదేవిధంగా ఇరిగేషన్ ఎక్కడైతే తక్కువగా ఉందో దానిని ప్రాతిపదికగా తీసుకొని, ఈ ప్రోగ్రామ్ 150మండలాలను ఐడెన్టిఫై చేయడం జరిగింది. అదేవిధంగా ఈరోజు మహిళలకు ఆర్థికాభివృద్ధి ఇవ్వాలనే ఉద్దేశంతో 140 Generic Medical shops ప్రారంభించడమైంది. అన్ని మండల కేంద్రాలలోను మరియు పట్టణ కేంద్రాలలోను కూడా ప్రారంభించడమైంది. (బెల్) అదేవిధంగా నవంబరు 31వ తేదీన 342 కేటరింగ్ సెంటర్స్ ప్రారంభించడమైంది. ఇంకా 1400 సెంటర్లు మే 16 లోపల ప్రారంభించాలని...,(బెల్) ఒక్క నిమిషం అధ్యక్షా.. అదేవిధంగా 108 టైలరింగ్ సెంటర్లు ఇవ్వడం జరిగింది. లక్ష గొర్రె పిల్లలను ఇవ్వడం జరిగింది. దీనికి 15,430 యొక్క యూనిట్లు గొర్రె పిల్లలను పెంచుకొనే విధానం మహిళలో ప్రోత్సహించాలనీ, అదేవిధంగా 100 డ్వాక్రా బజార్స్ ఇప్పటికే ప్రారంభించడమైంది. సిటీ లైవ్‌లీహుడ్ సెంటర్స్ కూడా ప్రారంభించి మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలనేది ఉద్ధేశంతో, అదేవిధంగా ఆన్‌లైన్ మార్కెటింగ్ ఫ్లిప్ కార్ట్స్ కూడా... (బెల్)

మిస్టర్ స్పీకర్ : అమ్మా, చాలు.

**సా. 6.10**

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా, ప్రస్తుతం మాట్లాడడానికి మీరు అవకాశమిచ్చింది నాకా లేక గృహనిర్మాణ శాఖ మంత్రి గారికా అని ఒక నిమిషం ఆశ్చర్యపోయాను. అధికా

రంలోకి రాగానే డ్వాక్రా అక్కచెల్లెమ్మల రుణాలు పూర్తిగా మాఫీ చేస్తామన్న మీ మాటలు విన్న డ్వాక్రా అక్కచెల్లెమ్మలు ఇవ్వాళ చంద్రబాబు నాయుడు గారు ఎక్కడైనా కనపడితే ***(అధికార పక్ష సభ్యులచే తీవ్ర అభ్యంతరాలు) కౌలు రైతుల విషయానికొస్తే నిజంగా 16లక్షల 25 వేల మంది కౌలు రైతులకు రుణాలివ్వాలని....( మైకు ఆగిపోయింది.)

శ్రీ పి.విష్ణు కుమార్ రాజు: అధ్యక్షా, సబ్జెక్ట్ డీవియేట్ అవుతున్నది. అనవసరంగా ఇటువంటి మాటలు మాట్లాడడం అంత మంచిది కాదు. డ్వాక్రా మహిళలు ఏవిధంగా ప్రవర్తిస్తున్నారో అందరికీ తెలుసు. అది అందరం చూస్తున్నాం. ప్రతిపక్షనేత అనవసరంగా టాపిక్‌ను డైవర్ట్ చేసి అధికార పక్షాన్ని రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారు. ప్రతిపక్షనేత మాట్లాడడానికి మంచి అవకాశమొచ్చింది. తప్పనిసరిగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరుతున్నాను.

(జగన్ గారు క్షమాపణ చెప్పాలన్న వ్యాఖ్యలు అధికారపక్షం వైపు నుంచి వినిపించాయి.)

శ్రీ పైడికొండల మాణిక్యాల రావు (తాడేపల్లిగూడెం): అధ్యక్షా, కాల్ మనీ వ్యవహారం ఈ రోజున రాష్ట్రంలోని సభ్య సమాజం సిగ్గుపడేలా ఉంది. దాని మీద చర్చ జరగాల్సింది పోయి డ్వాక్రా రుణాల మాఫీ అంశాన్ని తీసుకొచ్చి ఏదో రకంగా ఆ చర్చ సరైన కోణంలో జరగకూడదనేది ఆయన ఉద్దేశమనుకుంటున్నాను. ఇవతల అధికారపక్షాన్ని రెచ్చగొట్టే ఒక కార్యక్రమంగా తీసుకున్నట్లు భావిస్తున్నాను. ఈ చర్చను ఎందుకు తప్పుదారి పట్టించాలి? ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి గారిని కూడా నేను అభినందిస్తున్నాను. ఎందుకంటే తెలుగుదేశం పార్టీవాళ్లు కూడా 20 మంది గుర్తించబడ్డారని, మీ దృష్టిలో ఇంకా ఏవరైనా వుంటే వారి పేర్లివ్వండి, నేను చర్య తీసుకుంటానని, అవసరమైతే ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేసి దర్యాప్తు జరిపించి ఏ దోషిని కూడా వదలమని ఆయన ఏదైతే చెప్పారో దానిని సమాజం హర్షించవలసిన అవసరముంది. ఉదయం నుంచీ నేను చూస్తున్నా ఈ చర్చ జరగకూడదన్న భావన వారికి ఎందుకుందో నాకు అర్థం కావడం లేదు. నేను ఎవరినో సమర్థించాలన్న ఉద్దేశంతో చెప్పటం లేదు. ఈ సభ్య సమాజం సిగ్గుపడే ఈ చర్య ఏదైతే ఉందో దానిపై చర్చ జరగకూడదన్న ప్రధాన లక్ష్యంతో ఈ కార్యక్రమం జరుగుతున్నట్లుగా నాకనిపిస్తోంది. ఏదైతే జుడీషియల్ ఎంక్వయిరీ జరిపిస్తాం, కమీషన్ వేస్తామని ప్రభుత్వం చెప్పిందో దానిని శ్లాఘించవలసిన అవసరముంది. నిజాన్ని నిరూపించే ప్రయత్నం ప్రతిపక్షంగా చెయ్యాలి. నేను జగన్మోహన్ రెడ్డి గారిని రెండు చేతులూ జోడించి చెబుతున్నదేమంటే ఈ అంశంపై మన హౌస్‌లో జరుగుతున్న చర్చను సభ్య సమాజం గమనిస్తున్నది.

*** Expunged as ordered by the Chair

రాష్ట్రంలోని మహిళలందరూ ఏం జరుగుతుందన్నది టీవీల్లో చూస్తున్నారు. ఎంతో ఆస క్తిగా గమనిస్తున్నారు కాబట్టి అటు అధికార పక్షం కాని ఇటు ప్రధాన ప్రతిపక్షం కాని ఈ అంశంపై దయయుంచి సరైన కోణంలోచర్చ జరిగేలా చూడమని కోరుతున్నాను. గిరిజన ప్రాంతాలలోని గిరిజన మహిళల ఆర్థిక అవసరాల బలహీనతలను ఆధారం చేసుకొని వాళ్లను లోబరచుకునే ఈ కార్యక్రమం సభ్యసమాజం హర్షించదగ్గది కాదు. కాబట్టి ఈ విషయాన్ని సభంతా ఏకతాటిపై నిలబడి ఖండించాల్సిన పరిస్థితుల్లో కేవలం రాజకీయం చేసుకుంటూ పోడియం చుట్టూ నుంచుని వెకిలి నవ్వులు నవ్వుతుంటే చాలా బాధనిపిస్తోంది. ఈ బాధను నేను ఎలా వెళ్లగక్కాలా అని అర్థంగాక మాట్లాడుతున్న పరిస్థితి ఏర్పడింది. అన్ని పార్టీలకు సంబంధించిన ప్రతినిధుల పేర్లు ముఖ్యమంత్రి గారు చదివిన ప్రకటనలో వచ్చాయి. సమాజంలో మనందరినీ దోషులుగా చూసే పరిస్థితి కూడా ఉంది ఇవాళ. మేం ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులు కాని, రాజకీయపార్టీల నాయకులు కాని ఇంత వరస్టా అని *** అనే పరిస్థితి కూడా వస్తుంది. ఇలాంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే సభ ఏకతాటిపై ఉండి ఏ స్థాయి వ్యక్తి అయినా సరే అతన్ని శిక్షించే వి ధంగా ఉండాలి. కేవలం ఒక రాజకీయ నాయకుని పక్కన దిగిన ఫొటోను పట్టుకుని ఏవో కొంప లంటుకున్నట్లుగా ప్రచారం చెయ్యాలన్న ఆలోచన తగదు. దోషి అయితే కచ్చితంగా శిక్షించబ డాలి. మన దగ్గర ఎలాంటి ఆధారాలున్నా కమీషన్ ముందుకు తీసుకెళదాం. ప్రజలకు మన మీద ఏహ్యాభావం కలగకుండా ప్రజలేదైతే ఆశిస్తున్నారో దాన్ని నెరవేర్చడానికి మనమంతా ఏక తాటిపై నిలబడాలి. వారు ఆశిస్తున్న విధంగా మనం ప్రవర్తించాలని నేను రెండు చేతులు జోడించి మనవి చేస్తున్నాను.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, వ్యవస్థ ఎంతగా దిగజారిపోయింది, ఆర్థిక పరిస్థితులు ఎంత దయనీయంగా ఉన్నాయన్నవి తెలుసుకోవడానికి కేవలం రెండుమూడు నిమిషాలు పట్టే సమయం. దానికి సంబంధించి డ్వాక్రా రుణాల పరిస్థితి, కౌలు రైతుల పరిస్థితి బీసీ ఫెడరేషన్ల పరిస్థితి గురించి చెప్పడానికి ఒక్కొక్క దానికి ఒక నిమిషం చొప్పున మూడే మూడు నిమిషాలు పడుతుంది. అది చెబుతుంటే తెలుసుకునే ఆలోచన కూడా లేదు. మూలమేమిటో తలిసినా ఇగ్నోర్ చేసే కార్యక్రమం చేస్తున్నారు. కాస్త ఓపిక పట్టి రెండుమూడు నిమిషాల టైం కేటాయిస్తే అర్థమవుతుంది. ఆ తరువాత చంద్రబాబు నాయుడుగారు ఏంచేశారు, మీరు ఆ కండువా కప్పుకొని ఏం చేశారన్నదీ బయటపడతాయి. అధ్యక్షా, 16 లక్షల 25 వేల మంది కౌలురైతులకు రుణాలివ్వాలని నిర్దేశిస్తే.....

*** Expunged as ordered by the Chair

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః   అధ్యక్షా,   మనం గుర్తుపెట్టుకోవలసిందేమిటంటే ఈ హౌస్ ద్వారా  మనం ప్రజలకు ఎలాంటి మెసేజ్ ఇస్తున్నామన్నది. అసెంబ్లీలో ఈరోజు అతి ముఖ్యమైన విషయం కాల్‌మనీకి సంబంధించిన స్టేట్‌మెంట్. కాల్‌మనీ అన్న అంశం కింద కొంత మంది అత్యాచారాలు చేయడం, లైంగిక వేధింపులు చేయటం అన్నది ప్రధానాంశం. దానిపై నేను చాలా స్పష్టంగా చెప్పిందేమిటంటే అందులో 65 మంది వైఎస్సార్ కాంగ్రెస్ వాళ్లు,20 మంది తెలుగుదేశం వాళ్లు 12 మంది కాంగ్రెస్ వాళ్లు ఇంకా  కొంతమంది మిగిలిన పార్టీలవాళ్లు కూడా ఉన్నారని చెప్పాను. ఒక మహిళ....  ఆమె పేరు చెప్పకూడదు. ఎందుకంటే మహిళల పేరు చెప్పడం కరెక్ట్ కాదని సుప్రీం కోర్టు జడ్జిమెంట్ కూడా ఉంది. ఎవరైనా  విక్టిమ్స్ ఉన్నప్పుడు అలాంటివారి పేరు బయటపెట్టి అలాంటి వారికి  సమాజంలో  ఒక  స్టిగ్మా ఇవ్వడం కరెక్ట్ కాదన్న ఉద్దేశంతో నేను ఆ పేరు చెప్పడం లేదు.  వారు 10వ తారీఖున కంప్లెయింట్ ఇస్తే అది 11వ తారీఖున నా నోటీసుకురాగానే నేను కమీషనర్‌ను పిలిచి ఇమ్మీడియట్‌గా ఆదేశాలిచ్చాను. డీజీకి కూడా ఆదేశాలిచ్చాను.  ఇవ్వగానే కేసు రిజిస్టర్ చేశారు.  నేను ఇంతకుమునుపే చెప్పాను. Sec.420- cheating, Sec.376-Rape , Sec.354-outrasing the modesty of  women with criminal force and assault, Sec.384-extortion, Sec.509- insulting modesty of women by  criminal gesture or act or word, Sec.506- criminal intimation, Sec.`120(b)-criminal transpierce.

ఇన్ని చట్టాలుపయోగించి మొత్తం కేసులు పెట్టాం.  నా నోటీసుకురాగానే మేం కేబినెట్‌లో మాట్లాడుకొని జుడీషియల్ ఎంక్వయిరీ  వేశాం.  మీరడగలా. నేనే వేశాను.  జుడీషియల్ ఎంక్వయిరీ వేసి మీదగ్గరున్న సమాచారాన్ని  ఎంక్వయిరీ కమీషన్‌కివ్వండి వారు తగిన చర్యలు తీసుకుంటారని చెప్పాను. నిర్భయ చట్టమనేది దీని కోసం  చాలా పటిష్టంగా దేశంలో  ప్రత్యేకంగా తీసుకొచ్చిన చట్టం. ఆ చట్టం ప్రకారం ఒక స్పెషల్ కోర్టును ఏర్పాటు చేసి ఎవరైతే బాధితులున్నారో వారికి న్యాయం చేయడం కోసం ఉద్దేశించింది ఈ చట్టం.   ఇక్కడ ఒక విషయాన్ని గుర్తు పెట్టుకోవలసిన అవసరముంది.  ఒకే ఒక్క మహిళ ఇందులో కేసు వేసింది.  అందులో ఏడుమంది పేర్లొచ్చాయి.  అవి యలమంచిలి శ్రీరామ్ మూర్తి అలియాస్ రామ్  ఎ-1 అతను 2014 ఎలక్షన్లలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి పనిచేశాడు. కాదని చెప్పమనండి. అది చెప్పకుండా మిగతా విషయాలతో  ముందుకెళ్లిపోతున్నారు.  పోలురౌతు భవానీ శంకర్   ఎ-2.  ఇతనో పహిల్వాన్ అక్కడ.   చెన్నుపాటి శ్రీను  ఎ-3.   మీ పార్టీ తరఫున  పోటీ చేసిన మాజీ శాసనసభ్యుడు వంగవీటి రాధాకృష్ణ మేనమామ.(ఆయన  మీ పార్టీ మనిషే కదా అని శ్రీ కొడాలి నాని వ్యాఖ్యానించారు.)  మీ పార్టీకే పనిచేశాడు మొన్న.  సత్యానందం   డిఈ, ఏపీట్రాన్స్‌కో.

**సా.6.20**

వెనిగళ్ల శ్రీకాంత్, పెండ్యాల శ్రీకాంత్ వీరిద్దరూ ఇండిపెండెంట్లుగా ఉన్నారు. దూడల రాజేశ్ మొన్న కార్పోరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి మరలా శాసనసభ ఎన్నికల సమయంలో మీ పార్టీ తరపున పనిచేశారు. నిందితులు ఏ పార్టీ వారైనా గానీ చర్యలు తీసుకుంటాం. మీరు చట్టంలో ఇంకా ఏమైనా సెక్షన్లు ఉంటే చెప్పండి. మా పార్టీ వారైనా వదలిపెట్టను. చట్టంలో ఉండే సెక్షన్లు అన్నీ చెప్పాను. కొత్త చట్టం గురించి మీకేమైనా తెలిస్తే చెప్పండి. స్పెషల్ కోర్టు వేస్తామని కూడా చెప్పాను. అధికారంలో ఉంటే చెప్పండి, వీరిని డెమాన్స్ట్రేటెడ్‌గా శిక్షిద్దాం. భవిష్యత్తులో ఎవరికీ ఇలాంటి ఆలోచన కూడా రాకుండా వారిపైన చర్యలు తీసుకోవాలని ఆలోచన. కానీ కేసునంతా డైల్యూట్ చేసి డ్వాక్రాలకు  చేయలేదు, బీసీలకు చేయలేదు, రాష్ట్ర ప్రభుత్వం ఏమీ చేయలేదని చెబుతున్నారు. ఇదేమీ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం కాదు. (జగన్మోహన్‌రెడ్డిని  ఉద్దేశించి) ఏమి మాట్లాడుతున్నారు మీరు? విజయవాడ పోలీస్ కమీషనర్ ఎపుడో సెలవుపై వెళ్లాలని, కుటుంబంతో గడపాలని సెలవు ఫిక్స్ చేసుకుంటే దానిని కూడా వివాదం చేస్తూ సాక్షి దినపత్రికలో రాస్తున్నారు. ఇలాంటి తప్పుడు వార్తలు తప్ప ఇంకొకటి రావడంలేదు. ఆయన భయపడి ఈ సమయంలో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని ఆలోచించి తనకు తానే స్వచ్ఛందంగా సెలవును రద్దుచేసుకొని నేను సెలవులో వెళ్లడంలేదు, ఇక్కడే కంటిన్యూ అవుతున్నానని చెప్పారు. ఏదో ఒక విధంగా బురదజల్లే ప్రయత్నం, బట్ట కాల్చి మొఖాన వేయాలనే ప్రయత్నంతోబాటు వారిష్టం వచ్చినట్లు చేయాలని అనుకోవడం మంచిది కాదు.

(శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి నుంచి అంతరాయం)

నేను నిర్ధిష్టంగా అడుగుతున్నాను. ఈ సభలో చాలా స్పష్టంగా అడిగాను. చాలా స్పష్టంగా ఈ సభను కోరేదేమంటే నేను చాలా స్పష్టంగా ప్రకటన చేశాను. ఇప్పుడు ఒక పాలసీ కింద ఆలోచించాల్సి ఉంది. కానీ వారేమి చెప్పారు?

(శ్రీవై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి వారు మనుషులా, రాక్షసులా అని అన్నారు)

అధ్యక్షా, వారలా మాట్లాడుతుంటే ఎవరికైనా రోషం రాదా? మేమంతా చెవులలో దూది పెట్టుకోవాలా? నేనేమి మాట్లాడాను? ప్రతిపక్షనాయకులు గారూ, జగన్మోహన్‌రెడ్డి గారూ అంటున్నాను, కానీ ఆయనేమి మాట్లాడుతున్నారు? ఎందుకో చాలా డిస్టబ్ అవుతున్నాడు. తన బండారం బయటపడిందనా, తన కార్యకర్తలు బయటపడ్డారనా? రేపు శిక్షింపబడతారనా? దేనికోసం మీకు భయం? చిత్తశుద్ధి ఉంటే భయపడాల్సిన అవసరంలేదు. ఒకవేళ ఏమైనా తప్పు చేస్తే అతనికి శిక్షపడక తప్పదు. ఎమోషన్‌లో, లాలూచీలో ఎవరైనా తప్పు చేశారో వారికి

తప్పకుండా శిక్షపడాలి. అది మా పాలసీ. నేను ఆ విషయంలో చాలా క్లియర్‌గా ఉన్నాను. గత 35 సంవత్సరాలుగా నేను రాజకీయాల్లో వ్యక్తిత్వం కాపాడుకుంటున్నాను. నాకొక క్రెడిబిలిటీ ఉంది. ఎన్ని పనులు చేసినా రాత్రి ఇంటికి పోతే ఆనందంగా పడుకుంటున్నాను అంటే నేను ఏ తప్పూ చేయలేదు, ఇక ముందు కూడా చేయను, చేయబోను కాబట్టే ధైర్యంగా పడుకుంటున్నాను. కానీ మీరెందుకు భయపడుతున్నారు? ఒక విషయం చెప్పడానికి ఊరు చుట్టూ తిప్పుతున్నారు. మీరు ఆరోజు చెప్పింది ఏమిటి? ఇపుడు మాట్లాడింది ఏమిటి? ఈ చర్చలో మేం భాగస్వాములం కాలేము, అడగడానికే వీలు లేదని చెప్పారు. తరువాత అధ్యక్షులవారు అవకాశమిచ్చారు. ప్రస్తుత అంశంపై మాట్లాడకుండా నేను చెప్పినట్లు జరగాలని అంటున్నారు. నేను నిర్థిష్టమైన సమాచారం ఇచ్చాను, మీ దగ్గర అదనపు సమాచారం ఉందా, శాసనసభ్యులు, శాసనపరిషత్తు సభ్యులు ఎక్కడైనా ఇన్‌వాల్వ్ అయ్యారా, వారి మనుషులున్నారా చెప్పండి. ఎవరినీ వదలిపెట్టను. సాక్ష్యాధారాలు ఉంటే ఎవరినీ వదలిపెట్టను. చాలా కఠినంగా చర్యలు తీసుకుంటాను. దానికి మీరు కన్‌ఫైన్ కాకుండా ఊరంతా తిప్పడం ఏమిటి? ఎవరిని మోసం చేశారో చెప్పండి? మేం పాలసీ ప్రకారం పని చేస్తాం, ప్రజలు గర్వపడేలా పనిచేస్తాం. దానిలో ఎటువంటి సందేహం లేదు. చాలా ఫోరమ్స్ ఉన్నాయి. వాటి గురించి మాట్లాడుకుందాం.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిః అధ్యక్షా, నేను పక్కాగా గమనించాను. మూడు నిమిషాలు మాకు, 30 నిమిషాలు వారికి. కనీసం వ్యవస్థ ఇంతగా దిగజారిన పరిస్థితులలో అత్యధిక వడ్డీలకు బయట అప్పులు తెచ్చుకొనే పరిస్థితి ఎందుకు వచ్చిందని కనీసం తెలుసుకోవాల్సిన ఆలోచన కూడా వీరికి లేకపోతే నిజంగా వీరు పరిపాలనకు ఏవిధంగా అర్హులో నాకు అర్థం కావడంలేదు. కేవలం మూడు నిమిషాలలో అయిపోయే పనిని పెద్దగా చిత్రీకరించి మాట్లాడే కార్యక్రమం చేస్తున్నారు. ఇది నిజంగా ఆశ్చర్యంగా ఉంది. చంద్రబాబునాయుడుగారికి అర్థం కావాలి. ఈ ఫిగర్స్ చెప్పే కొద్దీ చంద్రబాబునాయుడుగారికి వెన్నులో నుంచి భయం వస్తుంది. తన పరిపాలన చేస్తున్నారు కాబట్టి ఆర్థికవ్యవస్థ ఇంత దిగజారిపోయింది కాబట్టి ఎక్కడ వాస్తవాలు బయటకు వస్తాయోనన్న భయం చంద్రబాబునాయుడుగారికి ఉంది. కాబట్టే చంద్రబాబునాయుడు గారు ఈ విషయాలను మాట్లాడనివ్వడంలేదు.

అధ్యక్షా, ఈ ప్రభుత్వానికి సిగ్గుండాలి. 16.25లక్షల మంది కౌలురైతులకు రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకుంటే రుణాలిచ్చింది కేవలం 70వేల మందికి. బీసీ ఫెడరేషన్‌లో 1,03,891 మందికి రుణాలివ్వాలని లక్ష్యం పెట్టుకుంటే ఇచ్చింది 1120 మందికి. వారికి ఇచ్చింది కూడా రు.2.8కోట్లు. ఈ రకంగా వ్యవస్థలున్నాయి కాబట్టే అప్పులు పుట్టడం లేదు. బ్యాంకులు కూడా రుణాలు మంజూరు చేయడం లేదు. జీరో పర్సెంట్ వడ్డీ పోయింది, పాత

అప్పులు తీర్చలేక మీరిచ్చిన మాటలు నమ్మి జీరో శాతానికి వడ్డీ పోయి బయట ఇవాళ ఈ పరిస్థితులలో లక్షకు నెలకు రెండువేల రూపాయల చొప్పున వడ్డీ తెచ్చుకొనే అధ్వాన్న పరిస్థితి తయారైంది.

ఈ విషయం రెండు నెలల క్రితమే బయటికి వచ్చింది. ముఖ్యమంత్రిగారికి చెప్పినా స్పందించలేదని ప్రతి పేపర్‌లో వచ్చిన విషయం. విజయవాడలో జరిగిన ఘటనకు కేవలం ఒక సాదాసీదా వడ్డీ వ్యాపారం కింద చూపించి దోషులను, చంద్రబాబునాయుడుగారు దోషిగా ఉండే పరిస్థితిని తప్పించుకొనేందుకు రకరకాల అవస్థలు పడుతున్నారు. సెక్స్ రాకెట్ నడపడం చంద్రబాబు నాయుడుగారి దీవెనలతోనే జరుగుతున్నది. దానిని అరికట్టాలి. ఆ విషయంలో మీరేమి చేస్తున్నారని చెప్పడానికి రెండు నెలల క్రితం ముఖ్యమంత్రిగారికి చెప్పామని, పట్టించుకోలేదని బాధితులు చెప్పారు. పేపర్లలో కాల్‌మనీ గురించి వచ్చిన వార్తలు చదువుతాను. మీ పార్టీ గెజిట్‌లోకి కూడా వెళతాను. కాస్త ఓపిక పట్టండి. కాల్‌మనీ వ్యాపారుల ఆగడాలపై సాక్షాత్తూ ముఖ్యమంత్రిగారికి చెప్పినా న్యాయం జరగలేదు. అజిత్‌సింగ్‌నగర్‌కు చెందిన అన్నారి శ్రీనివాసులు, చిన్నారి దంపతులు ఆరోపించారు. రమేష్ ఆగడాలపై కన్నీటి పర్యంతంగా వివరించారు. ఆదివారం వీరు టాస్క్‌ఫోర్స్ కార్యాలయానికి చేరుకొని రమేష్ ఆగడాలపై ఫిర్యాదు చేశారు. తమ కుటుంబ అవసరాలకోసం అతనివద్ద లక్షన్నర రూపాయల అప్పుగా తీసుకొన్నామని, వడ్డీ కింద రూ.9లక్షలు చెల్లించామని చెప్పారు. అప్పులవారి వేధింపులతో రెండు నెలల కిందట ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారిని కలిసి గోడు వెళ్లబోసుకున్న తనకు ఇంతవరకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికీ తమ ఇంటి కాగితాలు అతని వద్దనే పెట్టుకోగా కనీసం స్థలంలోకి రానివ్వడంలేదని పేర్కొన్నారు. మీ గెజిట్ ఈనాడులో. ఇద్దరు శాసనసభ్యులతో "కాలాంతకుల జల్సాలు" అనే శీర్షికతో ఈనాడులో వచ్చింది. మరలా ఈనాడులో డిసెంబర్ 13వ తేదీన మహిళలతో గడిపిన అశ్లీల చిత్రాలు, సంభాషణల రికార్డులు దొరికాయి. తమకు పెద్ద దిక్కు అయిన పోలీసు ఉన్నతాధికారి ద్వారా మేనేజ్ చేయడం కోసం ముమ్మరంగా ప్రయత్నిస్తున్నారు. మీ గెజిట్ అయిన ఈనాడు డిసెంబర్ 14వ తేదీన వచ్చింది. ఇతనికి కృష్ణా జిల్లాలో ప్రధాన రాజకీయ నాయకుడు రూ. కోటి వరకు సొమ్ము ఇచ్చారు. నెల వడ్డీలో ఇద్దరూ సగం సగం పంచుకుంటున్నారని తెలిసింది. నెలకు పది లక్షల రూపాయల చొప్పున వడ్డీ సొమ్మును ఆ నాయకుడికి ఇచ్చినట్లు సమాచారం.

**సా.6.30**

ప్రధాన రాజకీయ పార్టీకి చెందిన ఒక రాజకీయ నాయకుడు రెండు కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టగా నెలకు వచ్చే వడ్డీ రూ.40లక్షలవరకు ఉంటుందని వినికిడి. ఈనాడు పత్రికలోనే ఈ విషయం ఎలా వెలుగులోకి వచ్చిందంటే, ముఖ్యమంత్రి దగ్గరకు వెళితే స్పందన లేదని

వచ్చింది. డిసెంబరు 14వ తేదీన ఉపాధి కోసం ఒక మహిళ వస్త్ర దుకాణం నడుపుతోంది. దురదృష్టవశాత్తు పడమటలో ఒకరిని అప్పు కోసం కలిసింది. అయితే పది లక్షల రూపాయలు ఇచ్చినట్లు ఖాళీ నోటు రాయించుకొన్నారు, వడ్డీ అక్కర్లేదని మూకుమ్మడిగా ఆమెను లోబరుచుకొని దారుణానికి ఒడిగట్టారు. ఆడ్డు రావద్దని ఆమె భర్తను బెదిరిస్తున్నారు. బిక్కచచ్చిపోయిన  బాధితురాలు పోలీసు కమీషనర్ గౌతం సవాంగ్‌ను కలిసి గోడు వెళ్లబోసుకుంది. ఆమె ఫిర్యాదుతో పోలీసు కేసు దర్యాప్తు జరిపారు. విజయవాడలో సాక్షాత్తూ ముఖ్యమంత్రిగారి కార్యాలయం పక్కనే జరుగుతున్న సంఘటన. ముఖ్యమంత్రి చట్టాల గురించి చెబుతున్నారు. వారు ముఖ్యమంత్రి అయి దాదాపు 19 నెలలు కావస్తుంది. 14వ తేదీన ఈనాడులో ఇంకొక స్టోరీ. తెలంగాణ వడ్డీ వ్యాపారులపై నియంత్రణ చట్టం ఉన్నా ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం దాని ఊసే లేదు. వారు గత 19 నెలలుగా ఏమి చేస్తున్నారో నాకైతే తెలియదు. డిసెంబర్ 15వ తేదీన ఇంకొక వార్త. "ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌తో వెళ్లిన నిందితుడు ఎక్కడ?" పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్ బ్యాంకాక్ పర్యటనకు వెళ్లిన వెనిగళ్ల శ్రీకాంత్ ఆచూకీ మిస్టరీగా మారింది. అతను గురువారం సెక్స్ రాకెట్ వార్త రాగానే శాసనసభ్యునితో ఉన్న శ్రీకాంత్ హడలిపోయినట్లు తెలుస్తున్నది. విజయవాడ వస్తే అరెస్ట్ తప్పనిసరని గ్రహించి బ్యాంకాక్‌లోనే ఆగిపోయినట్లు సన్నిహితులు చెబుతున్నారు. మరికొందరు ఢిల్లీలో గానీ దేశంలోనే ఎక్కడో తలదాచుకొని ఉంటారని, బహుశా హైదరాబాదు, బెంగళూరులో ఉండవచ్చునని పోలీసులు అనుమానిస్తున్నారు. శాసనసభ్యులతో వెళ్లిన నిందితుడు ఎక్కడ? ఎమ్మెల్యే తిరిగివచ్చాడు కానీ నిందితుడు అక్కడే  ఉండిపోయాడు. బాధితులకు బెదిరింపులు అని మరో వార్త. పోలీసులకు ఫిర్యాదులు చేస్తే కష్టాలు తప్పవు, మీ ఆస్తులు మా గుప్పెట్లోనే ఉన్నాయి, బజారు పాలవుతారని సెక్స్ రాకెట్ నిందితులు, వారి మనుషులు బాధితులను బెదిరిస్తున్నట్లు తెలిసింది. కొత్తగా ఫిర్యాదులు చేయకుండా, చేసినవారిని వెనక్కి తగ్గేలా చేస్తున్నారు. (మైక్ కట్)

శ్రీ బోడే ప్రసాద్ (పెనమలూరు): అధ్యక్షా, ఈ శాసనసభలో గౌరవ ముఖ్యమంత్రిగారి సమక్షంలో ప్రజాసమస్యలపై మాట్లాడాలని చాలా కోరికగా ఉండేది. కానీ ఈరోజున ఈ అంశంపై మాట్లాడాల్సి రావడం చాలా బాధ వేస్తుంది. నేను ఒక చిన్న రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిని. మా తాతగారు గానీ,  మా తండ్రిగారు గానీ గత వంద సంవత్సరాలలో దాదాపు 80 సంవత్సరాలు కోఆపరేటివ్ బ్యాంకు అధ్యక్షులుగా చిన్న మచ్చ కూడా లేకుండా బ్యాంకు లాభాలు పట్టేలా నడిపించిన చరిత్ర కలిగిన కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిని. ఒక సర్పంచ్ పదవికి పోటీచేసి క్రియాశీల రాజకీయాలలోకి అడుగుపెట్టి పోటీ చేస్తే వెయ్యి ఓట్ల తేడాతో ఓడిపోయాను. కానీ ఎంతో పట్టుదలతో, తపనతో ప్రజాసేవ చేసి 3300 ఓట్ల మెజారిటీతో ఉపసర్పంచ్‌గా ఎన్నికై సర్పంచ్‌గారి అధ్యక్షతన పనిచేసి ఆ గ్రామానికి నా సొంత నిధులు రూ.25

లక్షలు వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టాను. కోట్ల రూపాయలతో ఆ గ్రామాన్ని అభివృద్ధి చేసి మరలా వచ్చిన సర్పంచ్ ఎన్నికలలో మా గ్రామం రిజర్వేషన్‌లలో ఎస్సీ అభ్యర్థికి కేటాయించగా ఆ ఎన్నికలలో 9000 ఓట్ల పైగా మెజారిటీ సాధించి, రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో ఒక సర్పంచ్‌గా ఎస్సీ మహిళను ఆ గ్రామం నుంచి గెలిపించిన చరిత్ర నాకుంది. ఈరోజు కాల్‌మనీ విషయంలో నామీద అనేక ఆరోపణలు చేస్తున్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారిపై కూడా చేశారు. ఇక్కడ ఒక చిన్న విషయం గురించి ఆలోచిస్తే మొన్న చెన్నైలో వచ్చిన వరదలకు, విదేశాలలో జరిగిన తీవ్రవాద దాడులకు, విమానాల కూల్చివేతకు నాకూ, ముఖ్యమంత్రిగారికి సంబంధం ఉందని చెప్పగలిగిన ఘనుడు ప్రతిపక్ష నాయకుడు. ఈరోజున నేను నా గ్రామానికి చెందిన చిన్ననాటి స్నేహితునితో ఈ కాల్‌మనీ ఆరోపణలు రాక ముందు భార్యాపిల్లలతో విదేశాలకు వెళితే ఈరోజున వాటిని కూడా ఈ ప్రతిపక్ష నాయకుడు నేను మహిళలతో జల్సా చేస్తున్నానని విమర్శలు చేసే స్థాయికి దిగజారారు. ఇంతకన్నా దిగజారుడు రాజకీయాలు మీకు చేత కావని చెబుతున్నాను. ఈ రోజు ముఖ్యమంత్రిగారికి షికాగో విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ఇచ్చింది. అలాగే ప్రపంచంలో ఏవైనా నీచ బిరుదులుంటే ప్రపంచంలోని అన్ని యూనివర్సిటీలలో కన్నా అవినీతి చక్రవర్తి, అవినీతి సామ్రాట్ లాంటి బిరుదులు కూడా ఏకపక్షంగా ఈయనకు ఇస్తారు. నేను ఒక నిందితునితో, ముద్దాయితో విదేశాలకు వెళ్లానని ఆరోపిస్తున్నారు. గంగిరెడ్డి, మంగళి కృష్ణ, ఎర్రచందనం కేసులో కోట్ల రూపాయల విలువైన స్మగ్లింగ్ చేసినవారు నేను జగన్మోహన్‌రెడ్డి గారి కుటుంబ సభ్యుడనని చెప్పిన సందర్భాలున్నాయి. నేను ఒక స్నేహితునితో విదేశాలకు వెళితే నేను దోషిని అయితే ఇంతమంది నేరగాళ్లతో సంబంధం ఉన్న నువ్వు ఎన్ని ఘోరాలు చేశావో ఒకసారి ఆలోచించుకోవాలని కోరుతున్నాను.

శ్రీ వై.ఎస్.జగన్మో హన్‌రెడ్డిః అధ్యక్షా, ఈనాడు దినపత్రికలో డిసెంబర్ 15వతేదీన వచ్చిన వార్త. పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్‌తోబాటు బ్యాంకాక్ వెళ్లిన ఎ5 నిందితుడు వెనిగళ్ల శ్రీకాంత్ రాకపోవడం మిస్టరీగా మారింది. బోడే ప్రసాద్‌గారు బ్యాంకాక్‌లో చక్కగా నిందితులతో ఫోటోలు దిగారు. నాకు ఆడవాళ్ల ఫోటోలు కనపడలేదు. మగవారు మాత్రమే కనిపిస్తున్నారు. వారిపక్కన శ్రీకాంత్ చక్కగా కనిపిస్తున్నారు. ఇదే సందర్భంలో ఇద్దరూ చక్కగా వెళ్లారు, మంచిదే. తరువాత బోడే ప్రసాద్ ఒక్కరే తిరిగివచ్చారు? కానీ శ్రీకాంత్ రాలేదు. అది కూడా ప్రధాన వార్తగా వచ్చింది. ఎందుకు అక్కడే ఆ మనిషి ఉన్నాడు, ఈయన మాత్రమే ఎందుకు వచ్చారు? వచ్చిన తరవాత ఈ మనిషిపై పోలీసులు ఎందుకు కేసు పెట్టలేదు, విచారణ చేయలేదని గట్టిగా అడుగుతున్నారు. అదే మాదిరిగా ముఖ్యమంత్రిగారు...........

శ్రీ బోడే ప్రసాద్ః అధ్యక్షా,గంగిరెడ్డిలాంటి ఆర్థిక నేరస్తులను ఇంటర్‌పోల్ సహాయంతో అరెస్ట్ చేశారు. ఇపుడు ప్రస్తావిస్తున్న వెనిగళ్ల శ్రీకాంత్ అనే ముద్దాయిని అరెస్ట్ చేయడం పెద్ద

కష్టం కాదు. ముఖ్యమంత్రి గారు పట్టుదలతో ఉన్నారు కాబట్టి తప్పకుండా అరెస్ట్ చేసి తెస్తారు, లేకపోతే అతనే సరెండర్ అవుతాడు. నా మీద ఇన్ని ఆరోపణలు చేస్తున్నారు కాబట్టి ఈ విషయంలో ఎంక్వైరీ వేయమని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. కాల్ మనీ విషయంలో నా ప్రమేయంపై ఎలాంటి రుజువులున్నా స్వచ్ఛందంగా రాజకీయాల నుంచి తప్పుకొని ఎటువంటి శిక్షను అనుభవించడానికైనా సిద్ధమని తెలియజేస్తున్నాను.

6.40pm

శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ః అధ్యక్షా, మా కర్మ ఏమంటే సాక్షాత్తూ ఎమ్మెల్యేను అసెంబ్లీలోకి తీసుకొచ్చి ఇక్కడే కూర్చోబెట్టినా, ఇంతవరకు ఈ కాంట్రవర్సీ వారం రోజుల నుండి జరుగుతోంది, ఆయన్ను పోలీసులు తీసుకుపోయి కనీసం ప్రశ్నించలేని పరిస్థితుల్లో పోలీసు వ్యవస్థ ఉంది. ఇటువంటి ఆయన సవాలును అటువంటి ముఖ్యమంత్రి గారికి ఇస్తుంటే ఆ ముఖ్యమంత్రి గారు ఆయనకు ఏ రకంగా సపోర్టు చేస్తున్నారనేది చెప్పడానికి ఇంకొక ఉదాహరణ అధ్యక్షా ఇది (ఫోటోను చూపిస్తూ) ముఖ్యమంత్రి గారు చక్కగా పోజ్ ఇస్తూ... (మైక్ కట్ అయ్యింది)

(ఈ దశలో గౌరవ మంత్రివర్యులు శ్రీ కె.అచ్చెన్నాయుడు తమకు అవకాశం ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరసాగారు)

మిస్టర్ స్పీకర్ ః ఎస్.. అచ్చెన్నాయుడు గారూ..

శ్రీ కె.అచ్చెన్నాయుడుః అధ్యక్షా, రెండు రోజుల నుంచి ఈ ఫోటోల వ్యవహారాన్ని తీసుకొస్తున్నారు. ఎవరైనా ఫోటో తీసుకోవాలని వస్తే తల మీద వాడు ఆర్థిక నేరగాడు లేకపోతే వాడు ఎర్రచందనపు స్మగ్లర్ అనో లేకపోతే రౌడీ షీటర్ అనో ఎవడి నుదుటి మీద రాసి ఉండదు. కాబట్టి ఫోటో తీసుకుంటాం. దురదృష్టవశాత్తు ఏదైనా జరిగితే దాని మీద ఎంక్వైరీ ఉంటుంది. నేను ఒకటి అడుగుతున్నాను, మా పార్టీకి చెందిన ఎమ్మెల్యే గారి మీద శాసనమండలి సభ్యుడి మీద మీరు ఆరోపణలు చేస్తున్నారు. ప్రభుత్వానికి గానీ కమీషనర్‌కి గానీ వాళ్లిద్దరి మీద, ఏ ఒక్కరూ కూడా ఇంత వరకు ఫిర్యాదు చేయలేదు. ఏ పోలీసు స్టేషన్‌లో కూడా ఏ ఒక్కరు కూడా ఫిర్యాదు చేయలేదు. నీకు ఒకవేళ దమ్ముంటే, నీవు ఆరోపణలు చేస్తున్నావు కనుక నీ దగ్గర ఏదైనా చిన్న ఆధారం, బోడే ప్రసాద్ మీద గానీ, శాసనమండలి సభ్యుడి మీద గానీ, నీ దగ్గర ఏదైనా ఒక ఆధారం ఉంటే నువ్వే వెళ్లి ఒక ఫిర్యాదునివ్వు మా పోలీసులు వచ్చి యాక్షన్ తీసుకుంటారు. మీరు ఈ రకంగా పేపరు చూపించి ఈ డిస్కషన్ అంతా చూస్తుంటే కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుగా ఉంది. మొత్తం కొండంతా తవ్వుతున్నాడు. చివరికి వచ్చేసరికి..

మీరంతా సభ్యులున్నారు, చాలా మంది సీనియర్ నాయకులు ఉన్నారు. ఆయన మాట్లాడిన దానికి, ఇంత సీరియస్‌గా అయిదు రోజుల నుంచి అసెంబ్లీ పెడుతున్నారు. మొత్తం ఎగబొడిచేస్తూ చంద్రబాబు నాయుడి గారిని తెలుగుదేశం పార్టీని నీవు బద్నాం చేయవలసిన అవసరం లేదు. ఇందులో నీ పాత్ర ఏ మాత్రం లేదు. ప్రభుత్వమే ముఖ్యమంత్రి గారే, చిన్న వాసన తెలిసిన తర్వాత ఎంక్వైరీ వేయడం జరిగింది. మీరొక్కసారి చూడండి ఏ రాజకీయ పార్టీ నాయకుడైనా సొంత పార్టీ మనుషులను కొంతలోకొంతైనా కాపాడుకునే ప్రయత్నం చేస్తాడు. అది సహజం. 10 సంవత్సరాలపాటు మీరు కావాలని మమ్ములను చాలా చిత్ర హింసలు చేశారు. అయినా సరే ఈరోజు ఒక ఇష్యూ జరిగిపోయింది. ఇంత ఓపెన్‌గా ఇంత ధైర్యంగా అందరం మాట్లాడుతున్నాం. మీరు కావాలంటే రాజకీయంగా, ఏదో ఒక రకంగా మీరు ఆరోపణలు చేయాలంటే చేయవచ్చు. అది రాజకీయంగా తప్పదు. మీ బాధ్యత అది. కానీ ప్రతిదానికి మీరు ఈ రకంగా చేయడం వల్ల, ప్రజలు నష్టపోతున్నారు. ఈరోజు ఇంత సీరియస్ ఇష్యూ. అధ్యక్షా తమరి ద్వారా జగన్మోహన్‌రెడ్డి గారిని కోరుతున్నాను. దీన్నొక మంచి పరిణామంగా తీసుకోవాలి. భవిష్యత్తులో ఎవరైనా ఆంధ్రప్రదేశ్‌లో ఇటువంటి ఘటనలకు పాల్పడాలంటే చండశాసనం జరుగుతుంది, ఉరిశిక్ష కూడా వేస్తారని భయపడే విధంగా మనందరం చర్చించాలి తప్ప, ఇటువంటి పరిణామాలను కూడా రాజకీయంగా వాడుకోవాలనుకున్నారు. నేను అడుగుతున్నాను. ఈ ఫోటో (ఒక ఫోటోను చూపిస్తూ) దూడల రాజేష్ అయిదవ ముద్దాయో ఆరో ముద్దాయో మా సిఎం గారు చదివారు. నీతో (గౌరవ ప్రతిపక్ష నేత శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి) ఫోటో దిగినట్లుంది. నీకు ఈయన దగ్గర బంధువా? లేక ఈ ఆరోపణలతో నీకు కూడా పాత్ర ఉందా? చెప్పు అలా మేము విమర్శిస్తున్నామా చెప్పండి. గంగిరెడ్డి గారు ఉన్నారు. రెండు సంవత్సరాలపాటు వెతికితే దొరికాడు. ఆయన ఎక్కడ ఉన్నాడు. (ఫోటో చూపిస్తూ) మీ ప్రక్కనే ఉన్నాడు. ఈయన నీకు బంధువా? ఈయన చేసిన ప్రతి నేరంలో నీకు సాక్ష్యం ఉందా రుజువుందా అని మేము అంటున్నామా? ఇవి అనుకోకుండా జరుగుతాయి. ఎంత దౌర్భాగ్యం అంటే, సమైక్యాంధ్రా ఉద్యమంలో ఒక డి.ఇ వచ్చి ముఖ్యమంత్రిగారి ప్రక్కన నిలబడి ఫోటో తీసుకుంటే దాని గురించి వంద సార్లు చెప్పారు. ఆ విషయాన్ని ముఖ్యమంత్రి గారు ఖండించారు. తర్వాత కూడా మాట్లాడుతున్నావు. ఒక ఇంటెలిజెన్సి ఐజీ ఆయన విజయవాడ నుంచి బదిలీ అయ్యేటప్పుడు ఉద్యోగ సంఘాల వారు ఎవరైతే సమైక్యాంధ్రా ఉద్యమంలో పాల్గొన్నారో వాళ్లందరూ ఫోటో తీసుకుంటే ఇంటెలిజెన్స్ డీజీకి కూడా ఇందులో భాగస్వామ్యం ఉందన్నారు. ఇది చాలా తప్పుడు సంకేతాలండీ జగన్మోహన్‌రెడ్డి గారు. మీరు ఇంకొక మాట అన్నారు. మీ రికార్డుల్లో కూడా ఉంది. నేను అడగాలనుకున్నాను నాకు సమయం దొరకలేదు. నా దగ్గర ఆధారాలతో సహా 200 క్యాసెట్లు ఉన్నాయని చెప్పారు. నేను ఇంకొకటి అడుగుతున్నాను. మీరు ఆ క్యాసెట్లను ఇవ్వకపోతే తప్పనిసరిగా మీ మీద కూడా కేసు పెట్టాల్సి ఉంటుంది. ఎందుకంటే నిండు శాసనసభలో,

రికార్డులు చూడమంటున్నాను. నేను ఒకవేళ తప్పు మాట్లాడితే విరమించుకోవడానికి కూడా సిద్ధంగా ఉన్నాను. మీరు మాట్లాడేటప్పుడు ఆధారాలతో సహా 200 కేసెట్లు, సీడీలు దొరికాయి మా దగ్గర ఉన్నాయని చెప్పారు. ఆధారాలు మీ దగ్గర ఉన్నప్పుడు ఒక నాయకుడిగా మీ దగ్గర పెట్టుకోవడం అది కూడా నేరం. మీ మీద కూడా కేసులు పెట్టాలి. పోలీసులు నిన్ను కూడా ఇంటరాగేట్ చేయాలి. ఎందుకుంటే వాస్తవానికి కేసులో దొంగే తప్పుడోడు కాదు, తెలిసినవాడు కూడా సమాచారాన్ని ఇవ్వకపోతే దొంగకంటే పెద్ద దొంగ అవుతాడు. కాబట్టి ఈ విషయాలన్నీ కూడా పూర్తి స్థాయిలో విచారణ జరగాలి. వాస్తవాలు బయటకు రావాలి. ఇంకా ఏ ఆధారమైనా సరే అచ్చెన్నాయుడు చేశాడా, రామకృష్ణ గారు చేశారా, ఇంకొకళ్లు చేశారా? మీ దగ్గర ఏ ఆధారమున్నా ఇవ్వండి. తప్పేమి లేదు. ఎందుకంటే మనం వాస్తవంగా ఇటువంటివి బయటకు తీసుకురావాలి. కొత్తగా రాష్ట్రం వచ్చింది. అమరావతిని రాజధానిగా పెట్టుకున్నాం. ఇంతసేపు చర్చించడానికి కారణం మీకు భయపడి కాదు. కొత్త రాజధాని, ఎవరికీ ఎటువంటి అనుమానాలు ఉండకూడదు. రాజధానిని అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలి. ఈ దేశంలో ప్రపంచంలోనే ఆంధ్రప్రదేశ్‌ను ఒక అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ఒక తపనతో పని చేస్తున్నాం. అందులో మీరు ఎక్కడ అవకాశం దొరుకుతుంది ఆంధ్రప్రదేశ్‌ను చెడగొట్టాలి, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జరగకుండా ఉండాలనే ఒక తాపత్రయంతో మీరు ప్రయత్నం చేస్తున్నారు. అది మంచి విధానం కాదు. ఒక పౌరుడుగా, రాజకీయ పార్టీగా కాదు, ఆంధ్రప్రదేశ్ పౌరుడిగా రేపు భవిష్యత్ తరాలకు ఒక దిక్సూచిగా మనం ప్రయత్నం చేయాలి. ఎవడు తప్పు చేసినా సరే మనం పనిష్ చేయాలి. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలి. ఎంత దారుణమంటే సెక్స్ రాకెట్టు ముఖ్యమంత్రి గారి కనుసన్నల్లో జరుగుతోందని ఒక ప్రతిపక్ష నాయకుడు ఈ సభలో మాట్లాడితే ఎంత కోపం వస్తోందంటే, ఎంత బాధనిపిస్తోందంటే ఏమి చేయలేని పరిస్థితి. ఎక్కడైనా సరే మీరు చూడండి. కేసు బలపడాలంటే సభ్యులం ఏవరిమైనా సరే ఆధారలతో సహా మాట్లాడాలి. ఈ కేసుని బలహీనం చేయాలని మొదటి పదంతో ఈరోజు కాల్‌మనీ వ్యవహారం ముఖ్యమంత్రి గారు, ముఖ్యమంత్రిగారి కొడుకు లోకేష్‌బాబు గారే ఈ కాల్‌మనీని నడుపుతున్నారని, మీరు ఇంత దౌర్భాగ్యంగా మాట్లాడితే ఈ కేసును బలోపేతం చేయాలనా లేక ఎవరైతే ముద్దాయిలున్నారో వారిని శిక్షించాలని మీ ఆలోచన ఏమైనా కనిపిస్తుందా? ఈ కేసు ప్రక్కదారి పట్టాలని ఎవరైతే మీ పార్టీకి చెందిన వారున్నారో వాళ్లని రక్షించుకునే ఆలోచేయడం లేదా? ఓ.కె.. మేము చెప్పాం, మీకు ధైర్యం ఉంటే ఈ సోదంతా చదవక్కర లేదు, నీవు చదివిన పేరు మా పార్టీ వాడు కాదు నీ పార్టీ వాడు, ఇతర పార్టీవారు. ఈ సభకు ముఖ్యమంత్రిగారు తప్పుడు సమాచారాన్ని చెబుతుంటే, మీరు చెప్పండి, తప్పులుంటే మేము సరిచేసుకుంటాం. ఆ రకంగా ముందుకు వెళ్లండి. దయచేసి ఈ ఇష్యూని మాత్రం రాజకీయం చేయొద్దు. మీ దగ్గర ఏ ఆధారం ఉన్నా సరే, మీరు ఆధారతో సహా ఇవ్వండి. ఏ పార్టీ వాడైనా ఏ బంధువైనా సొంత దగ్గర మనిషైనా

సరే, యాక్షన్ తీసుకోవడానికి, ఓపెన్ మైండ్‌తో ఈ రాష్ట్రానికి వచ్చిన ఈ చిన్నచెడ్డపేరు కూడా పోవాలని ఒక తపనతో పని చేసేటప్పుడు అందరం సహకరించాలని, ఆ విధంగా సహకరిస్తారని ఇప్పటికైనా సరే, ఈ తప్పుడు ఆరోపణలకు స్వస్తి పలికి సమాచారం ఏదైనా ఉంటే ప్రభుత్వానికి ఇవ్వండి. దాని మీద మేము యాక్షన్ తీసుకుంటామని తమరి ద్వారా ప్రత్యేకంగా జగన్మోహన్‌రెడ్డి గారిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి.విష్ణు కుమార్‌రాజు : అధ్యక్షా ఇప్పుడు ఒక ట్రైన్‌లో హైదరాబాద్ నుంచి బయలుదేరి శ్రీకాకుళం వెళితే ఎంత టైమ్ పడుతుందో, అంత టైమ్ వరకు గౌరవ మంత్రివర్యులు అచ్చెన్నాయుడు గారు మొదలు పెడితే ఆపకపోతే అంతసేపు లాగుతూ ఉంటారు. చాలా మంచిగా చెప్పారు. ఆయన చెప్పిన దాంట్లో వాస్తవం ఉంది. మన ప్రతిపక్ష నేతగారు చూపించిన ఫోటోలను చూసి చూసి మాకు కూడా విసుగొచ్చేసింది. రాజకీయ నేతలన్నప్పుడు ప్రతి ఒక్కరూ వచ్చి ప్రక్కన నిలబడి ఫోటోలను తీయించుకోవడం సర్వసాధారణమైన విషయం. అట్లాగే జగన్మోహన్‌రెడ్డి గారితో కొన్ని వేల మంది లక్షల మంది ఫోటోలను తీయించుకొని ఉండొచ్చు. అట్లాగే గౌరవ ముఖ్యమంత్రివర్యుల దగ్గర కొన్ని కోట్ల మంది ఫోటోలను తీయించుకొని ఉండొచ్చు. ఫోటోలను చూసి మనం దాని మీద బ్లేమ్ చేయడమనేది అది తప్పుడు సంకేతం. తప్పుడు సంస్కారం ఆ విషయం జగన్మోహన్‌రెడ్డి గారికి కూడా తెలుసు. అట్లాగే అధికార పక్షం నుండి కూడా కొంత మంది సభ్యులు ఫోటోలను చూపించి మాట్లాడారు. కానీ వారేమి ఆరోపణలు చేయలేదు. దయచేసి ఫోటోలను ప్రక్కన పెట్టి మనం constructive way గా అందరం కలిసి, ఏ విధంగా ఇటువంటి కాల్‌మనీ అండ్ సెక్స్ రాకెట్ రెండు అంశాలను క్లబ్ చేసి ఈ రాకెట్‌ని ఎట్టి పరిస్థితుల్లోనూ మనం కంప్లీట్‌గా నిర్మూలించాల్సిన అవసరం ఉంది. అట్లాగే గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న చర్యలు నిజంగా అభినందనీయం. తప్పనిసరిగా అందరూ కన్‌స్ట్రక్టివ్ సజెషన్స్ ఇవ్వండి. జగన్మోహన్‌రెడ్డి గారు మాట్లాడాలి, కాబట్టి వారు మాట్లాడిన తర్వాత మరలా నేను మాట్లాడతాను.

రా. 6.50

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల): అధ్యక్షా, final గా మాకు మైక్ ఇచ్చారు. చివరిగానైనా మాకు మైక్ ఇచ్చారు. చాలా థ్యాంక్స్.

అధ్యక్షా, డిసెంబర్ 13వ తేదీ నాటి ఈనాడు దినపత్రికలోని వార్తా కథనాలను చదివి వినిపిస్తాను. మహిళలతో గడిపిన అశ్లీల చిత్రాలు, సంభాషణలు, రికార్డులు దొరికాయి. ఈనాడు దినపత్రిక సార్.......... ఈనాడు పేపర్........

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి రూరల్): అధ్యక్షా.....

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: ఈనాడు దినపత్రిక సార్. కొంచెం confusion అయినట్టున్నావ్. నేను అన్నానని చెప్పి........

నేను కాదు అనింది. ఒకసారి మీ గెజెట్ చదవండి.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి: అధ్యక్షా........

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: ఈనాడు గెజెట్ పేపర్ సార్, మీదే. అదే రకంగా ఇంకో మాట ఏమన్నారంటే, ఫోటోలు తీసుకోవడం సర్వ సాధారణం. మామూలే అన్నారు. కరెక్టే సార్. మనం సాధారణంగా విదేశాలకు మాత్రం అప్పుడప్పుడు పోతాం, చాలా ముఖ్యమైన స్నేహితులతో మాత్రమే ఇలా ఫోటోలు తీసుకుంటాం.

(ఆ సందర్భంలో ప్రతిపక్షనాయకుడు తన చేతిలో ఉన్న ఫోటో క్లిప్పింగ్స్‌ను గౌరవ సభాపతి మరియు అధికారపక్షం వైపు చూపించారు)

ఇలా, ఇలా విదేశాలకు పోతాం. ఆరోపణలు వచ్చినప్పుడు ఆ స్నేహితుడిని అక్కడే వదిలేస్తాం, మనం మాత్రమే వెనక్కు వస్తాం. చాలా చాలా ఇదిగా చేస్తాం.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి: ఎర్రచందనం స్మగ్లర్ గంగిరెడ్డిని ఏం చేశావ్........?

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: గంగిరెడ్డి ఎవరో నాకు తెలియదు సార్. తెలుసుకో ఫస్ట్. ఆ గంగిరెడ్డి ఎవడో నాకు తెలియదు, ఫస్ట్ అది తెలుసుకో. ఒక ఫోటో ఈ మాదిరిగా చూపించు, సరేనని ఒప్పుకుంటాను. నీకు ఫస్ట్ గంగిరెడ్డి ఎవడో తెలియదు. ఊరికె ఎందుకు మాట్లాడతారయ్యా? సగం తెలిసి, సగం తెలియక ఊరికె మాట్లాడతారు.

శ్రీ కూన రవికుమార్ (ఆముదాలవలస): పేపర్లల్లో ఉంది సార్.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: ఏముందయ్యా? అది ఏముందయ్యా?

MR. SPEAKER: Please........ Jagan Mohan Reddy garu......

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా, ఈ రకంగా నిందితుడితో ఫోటో దిగినందుకు తప్పుపట్టడమనే విషయమై వీళ్లు ఏదైతే చెబుతున్నారో, నేను కూడా వారి వాదనతో ఒప్పుకుంటాను. Yes...... సి.ఎం.గారితో నైనా, నాతో నైనా చాలా మంది ఫోటోలు దిగుతూ ఉంటారు. నేను కాదనడం లేదు. నేను కూడా వాళ్ల కోరిక మేరకు వాళ్లతో ఫోటో దిగుతుంటాను. ఇలా నిందితుడు దిగుతుంటేనే సి.ఎం. వేలెత్తి చూపించడం కరెక్ట్ కాదు. నేను కూడా ఒప్పుకుంటాను. కరెక్ట్ కాదని నేను కూడా ఒప్పుకుంటాను. ఇంతవరకు నేను కూడా ఎవరినీ ఏమి అనేవాడిని కాదు, ఆరోపణలు చేసేవాడిని కాదు.

(ఆ సందర్భంలో ప్రతిపక్షనాయకుడు తన చేతిలో ఉన్న వార్తా క్లిప్పింగ్స్ మరియు ఫోటో క్లిప్పింగ్స్‌ను గౌరవ సభాపతికి మరియు అధికారపక్షం వైపు చూపించారు)

అంతటితో ఆగిపోయి ఉండి ఉంటే, నేను కూడా ఆ ప్రసక్తి జోలికి వెళ్లే వాడిని కాదు. కానీ, అది ఇంతటితో ఆగిపోలేదు. ఇదే వ్యక్తి ఇంటెలిజెన్స్ డి.జి.తో చాలా casual గా ఈ విధంగా కూర్చొని మాట్లాడుతున్న పరిస్థితిని చూసినప్పుడు మాత్రం కచ్చితంగా ఎవరైనా దీన్ని ఏమంటారు? ఇంత క్యాజువల్‌గా, ఇంటెలిజెన్స్ డి.జి.తో అదే వ్యక్తి ఇలా ప్రక్కనే కూర్చొని మాట్లాడుతున్నప్పుడు ముఖ్యమంత్రి గారి blessings ఉన్నాయా, లేదా అనే దానికి ఇంతకంటే మళ్లీ ఏమైనా నిదర్శనం కావాలా? సాక్ష్యాలు, సాక్ష్యాలు, సాక్ష్యాలు అని అడుగుతున్నారు.

అధ్యక్షా, నేను అదే చెబుతున్నాను. శ్రీ బోడె ప్రసాద్ గారు ఇలా.......

(ఆ సందర్భంలో ప్రతిపక్షనాయకుడు తన చేతిలో ఉన్న ఫోటో క్లిప్పింగ్స్‌ను గౌరవ సభాపతికి మరియు అధికారపక్షం వైపు చూపించారు)

ఎమ్మెల్సీ శ్రీ బుద్దా వెంకన్న గారు చంద్రబాబు నాయుడు గారికి ఇలా...........

(ఆ సందర్భంలో ప్రతిపక్షనాయకుడు తన చేతిలో ఉన్న ఫోటో క్లిప్పింగ్స్‌ను గౌరవ సభాపతికి మరియు అధికారపక్షం వైపు చూపిస్తూ..)

ఇలా సాష్టాంగ నమస్కారాలు పెడుతున్న ఫోటో. అందుకే ఆయన్ను చంద్రబాబు నాయుడు గారు ఎమ్మెల్సీగా చేశారు. ఆయన మీద ఎంతో అభిమానంతో ఉండి, నామినేటెడ్ పద్ధతిన ఎమ్మెల్సీగా చేశారు. ఎమ్మెల్సీగా చేసిన తరువాత ఏమిటంటే.........

అధ్యక్షా, ఒకే ఇంట్లో అన్నా మరియు తమ్ముడు నివాసం ఉంటారు. ఈయన బ్రదర్ మాత్రమే తప్పు చేశాడట. ఈయన మాత్రం తప్పుచేయలేదట. ఆ కారణంగా కనీసం విచారణ

చేయడం కానీ, కేసు నమోదు చేయడం వంటివేవి జరగవు. ఎమ్మెల్సీ మీద కేసు నమోదు చేయడం జరగదు, విచారణ జరగదు, అదే విధంగా ఎమ్మెల్యే మీద కేసు పెట్టడం జరగదు, విచారణ జరగదు. చివరకు చంద్రబాబు నాయుడు గారే దోషిగా నిలబడి, ఇంటెలిజెన్స్ డి.జి.తో మాట్లాడిస్తున్న పరిస్థితుల్లో ఉన్నా కూడా చంద్రబాబు నాయుడు గారు కూడా ముద్దాయి కాదు. ప్రక్కకు వెళ్లిపోతాడు. ఆయనే విచారణ చేయించే పరిస్థితిలోకి వస్తాడు.

అధ్యక్షా........

శ్రీ గద్దె రామ్మోహన్ (విజయవాడ ఈస్ట్): అధ్యక్షా........

మిస్టర్ స్పీకర్: గద్దె రామ్మోహన్ గారు.......... మాట్లాడండి............

శ్రీ గద్దె రామ్మోహన్: సార్, ఒక విషయాన్ని క్లారిఫై చేయడానికి నేను నిలబడ్డాను. ఎవరైతే బుద్దా వెంకన్న గారు, బుద్దా నాగేశ్వరరావు గారు ఒకే ఇంట్లో నివాసం ఉంటున్నారనే విషయాన్ని చెబుతున్నారో, అది చాలా అవాస్తవం.

అధ్యక్షా, బుద్దా నాగేశ్వరరావు గారు విజయవాడ నగరంలోని పటమట ఏరియాలో ఉంటుండగా, బుద్దా వెంకన్న గారు వన్‌టౌన్‌లో నివాసం ఉంటున్నారు. వాళ్లిద్దరు కూడా వారి యొక్క ఏ కుటుంబ ఫంక్షన్స్‌లో కూడా కలిసి పాల్గొనలేదు. ఈ విషయాన్ని మీ దృష్టికి తీసుకురావడానికి, మీ ద్వారా ప్రతిపక్షపార్టీ నాయకులకు చెప్పడానికి నేను నిలబడ్డాను. ఇదే క్లారిఫై చేస్తున్నాను.

(ఆ సందర్భంగా అధికార పక్ష సభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి తన స్థానం నుంచి ప్రతిపక్ష నాయకుడినుద్దేశించి మైకు లేకుండా He is a liar అని వ్యాఖ్యానించారు.)

SRI GORANTLA BUCHAIAH CHOWDARY:

శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా, "గుమ్మడికాయల దొంగ అంటే రామ్మోహన్ గారు భుజాలు తడుముకుంటున్నట్లుగా ఉంది. అది చూస్తుంటే ఆశ్చర్యమేస్తోంది. రామ్మోహన్ గారు ఇలా విందు చేస్తూ....(ఆ సందర్భంలో ప్రతిపక్షనాయకుడు తన చేతిలో ఉన్న ఫోటో క్లిప్పింగ్స్‌ను గౌరవ సభాపతికి మరియు అధికారపక్షం వైపు చూపిస్తూ) రామ్మోహన్ గారు ఇలా నిందితులతో కూర్చొని విందు చేస్తోన్న ఫోటో..........

శ్రీ గద్దె రామ్మోహన్: అధ్యక్షా........

మిస్టర్ స్పీకర్: ఓ.కె. రామ్మోహన్ గారు........

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా......... ఏమిటిది సార్?..........

మిస్టర్ స్పీకర్: మీరు ఆయన పేరు లేవనెత్తినప్పుడు, ఆయన మాట్లాడకుండా ఎట్లా ఉంటారండీ? .......... రామ్మోహన్ గారు మాట్లాడండి.

శ్రీ గద్దె రామ్మోహన్: అధ్యక్షా, బుద్దా నాగేశ్వరరావు గారు లబ్బిపేటలో శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం ప్రక్కన పర్మనెంట్ హౌస్‌లో.., ఆయన సొంత ఇంట్లో నివాసం ఉంటున్నారు. బుద్దా వెంకన్న గారు వన్‌టౌన్‌లో తన సొంత ఇంట్లో నివాసం ఉంటున్నారు. వాళ్లిద్దరు ఒకచోట ఉండటం లేదని చెబుతుంటే, liar అన్నారు. ఇంతకంటే దారుణం మరేదైనా ఉందా సార్?

సార్, రాజకీయం, నీ పేరు రాక్షసి అంటే అది నిజమనిపిస్తోంది. ఈరోజున సాక్షి దినపత్రికలో ఒక ఫోటో వేశారు. ఆఫోటోలో నాతోనూ, ఒక నిందితుడితోనూ శ్రీ బోడె ప్రసాద్ గెస్ట్‌హౌస్‌లో ఉన్నట్టుగా ఒక ఫోటో ప్రచురితమైంది. దాంట్లో 26.08.2014వ తేదీన అంటే 16 నెలల క్రితం ఒక టిఫిన్ సెంటర్‌ను నా చేత ప్రారంభింపజేస్తే, ఆ ఓపెనింగ్‌కు వెళ్లినప్పుడు అక్కడ తీసిన ఫోటో అది. అదొక చిన్న టిఫిన్ సెంటర్. ఆ టిఫిన్ సెంటర్ ప్రారంభం సందర్భంగా అక్కడ వంద మంది ఉండగా, అందులో ఆ నిందితుడు కూడా కూర్చొని ఉన్నాడు. ఆ ఫోటోలో నిందితుడి ఫోటో కూడా ఉంటే, దాన్ని పట్టుకుని అది బోడె ప్రసాద్ గారి గెస్ట్‌హౌస్ అని చెబుతున్నారు.

అధ్యక్షా, నేను ప్రతిపక్షనాయకుడిని మీ ద్వారా కోరుతున్నాను. మా కృష్ణాజిల్లాలో ఐదుగురు వై.ఎస్.ఆర్.సి.పి. ఎమ్మెల్యేలున్నారు. విజయవాడ వెస్ట్‌లో జలీల్ ఖాన్ గారు, తిరువూరులో రక్షణనిధి గారున్నారు, గుడివాడలో నాని గారున్నారు. పామర్రులో శ్రీమతి ఉప్పులేటి కల్పన గారున్నారు. అదే విధంగా నూజివీడులో శ్రీ వెంకట ప్రతాప్ అప్పారావు గారున్నారు. ఈ ఐదుగురి చేత కమిటీ వేసి, ఆ ఫోటో నిజమని, అది శ్రీ బోడె ప్రసాద్ గారి గెస్ట్‌హౌస్‌లో జరిగిన సంఘటనే అని రుజువు చేయమని చెప్పండి. నాకు తెలిసి బోడె ప్రసాద్ గారికి గెస్ హౌస్ లేదు. ఆయనకు ఒక ఇల్లు ఉంది, పార్టీ ఆఫీస్ ఉంది. గెస్ట్‌హౌస్ మాత్రం లేదు. ఆ పార్టీ ఆఫీస్‌లో ఏమైనా కార్యక్రమాలు నిర్వహిస్తే, వాటికి ముఖ్య అతిధిగా వెళ్లాను తప్ప మరొకటి కాదు. మాజీ పార్లమెంట్ సభ్యుడిగానో, ఒక ఎమ్మెల్యేగా ఉన్న సందర్భంలో ముఖ్య అతిధిగా అటువంటి కార్యక్రమాలకు నేను వెళ్లడం జరిగింది. వెళ్లినప్పుడల్లా ఐదు వందల మందితో అటువంటి కార్యక్రమాలకు వెళ్లాను. కానీ, ఎప్పుడు కూడా భోజనాలు చేయడం వంటివి జరగలేదు. కానీ, గౌరవ ప్రతిపక్షపార్టీ నాయకులు ఏ ఫోటోనైతే పట్టుకుని అది

గెస్ట్‌హౌస్‌లో నిన్నో, మొన్నో జరిగినట్టుగా చెబుతున్నారో, ఆ ఫోటోను నేను హోటల్ యజమానికిచ్చాను. వారి పార్టీకి చెందిన కృష్ణా జిల్లాలోని ఐదుగురు శాసనసభ్యులను అక్కడకు వెళ్లి, పరిస్థితులను పరిశీలించి వచ్చిన తరువాత వారి గుండెల మీద చెయ్యి వేసుకుని, వాళ్ల పిల్లలను ఒకసారి తలుచుకుని, ఈ ఫోటో నిజమని చెబితే వాళ్లు అబద్ధం చెప్పినా, నిజం చెప్పినా నేను శాశ్వత రాజకీయ సన్యాసం చేస్తాను, శాశ్వతంగా నేను ఈ భూమి నుంచి వెళ్లిపోతాను.

(ఆ సందర్భంగా ట్రెజరీ బెంచ్ వైపు సభ్యుల నుంచి సభలో చప్పట్లు వినిపించాయి)

శాశ్వతంగా ఈ భూమి నుంచి వెళ్లిపోతాను. వెళ్లి అక్కడ రాజశేఖర రెడ్డి గారు ఎక్కడైనా కనబడితే ఆయన్ను అడుగుతాను. మీరు ఏమిటి, ఈ విధంగా ఫోటోలు మార్చి ఎడా, పెడా......

ఆయన భార్య, కూతురితో ఫారిన్ వెళ్లితే ఆ ఫోటోలను మార్ఫింగ్ చేసి, ఆ విషయాన్ని రాజకీయం చేసి, ఆడవాళ్లతో వెళ్లారని చెప్పిన ఇంతకంటే నీచమైన రాజకీయం మరెక్కడైనా ఉందా? దీన్ని రాక్షసి అంటారా, రాజకీయం అంటారా? ప్రతిపక్షనాయకులను గౌరవంగా అడుగుతున్నాను. మీ పార్టీకి చెందిన ఐదుగురు శాసనసభ్యులచేత విచారణ జరిపి నిజాలను చెప్పించండి. వాళ్లతో నిజమైనా, అబద్ధమైనా సరే వాస్తవాన్ని చెప్పించండి. ఈఫోటో కచ్చితంగా శ్రీ బోడె ప్రసాద్ గారి గెస్ట్‌హౌస్‌లోనిదేనని, పార్టీ చేసుకున్నట్టుగా చెప్పించండి.

అధ్యక్షా, నేను నా జీవితంలో బయట ఎక్కడ కూడా భోజనం చేయలేదు. నా ఇంట్లో తినడం తప్ప బయట తినను. ఎంత పెద్ద పెళ్లికి వెళ్లినా, ఎంతటి శుభకార్యాలకు వెళ్లినా కేవలం కలిసి రావడం తప్ప భోజనం చేయడమంటూ ఉండదు. పెద్ద వాళ్ల ఫంక్షన్ అయినా, చిన్న వాళ్ల ఫంక్షన్ అయినా సరే నేను బయటెక్కడ కూడా భోజనం చేయను. ఆ విషయం వీళ్లకు తెలియకపోవచ్చు గానీ, ఆ విషయం విజయవాడ నగరం మొత్తం జనానికి తెలిసిన విషయమే. కృష్ణా జిల్లాలో ప్రతి ఒక్కరికి కూడా నా సంగతి తెలుసు. అందువల్ల వాళ్ల పార్టీ ఎమ్మెల్యేలైన ఐదుగురితో కమిటీ వేయమనండి. ఈ ఫోటో నిజమని చెబితే, నేను శాశ్వతంగా రాజకీయాల్లో నుంచి, ఈ భూమి నుంచే వెళ్లిపోతానని మీ అందరికీ తెలియజేస్తున్నాను.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా, ఇక్కడ ఈయన చెప్పినట్టుగా ఏదో gathering మాదిరిగా కనబడటం లేదు. ఎక్కడో గెస్ట్‌హౌసో, హోటలో తెలియదు. గానీ, ఒక చిన్న రూమైతే కనిపిస్తోంది.

మిస్టర్ స్పీకర్: No......... జగన్మోహన్ రెడ్డి గారు, మీరు ఎంత సేపు టైమ్ తీసుకుంటారు? చెప్పండి? ఎంత సేపు టైమ్ ఇంకా మీరు తీసుకుంటారు? Please conclude.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: రూమ్‌లో ఒక టేబుల్ ఉంది, టేబుల్ ప్రక్కన ఆయన కూర్చోని సన్నిహితులతో బాగా విందు చేస్తున్నట్టుగా కనబడుతోంది.

అధ్యక్షా, శ్రీ అచ్చెన్నాయుడు గారు మాట్లాడుతూ, శ్రీ దూడల రాజేష్ అనే ఆయన ఫోటో నాతో ఉన్నట్టుగా అలా చూపించారు.

(ఆ సందర్భంగా శ్రీ కె.అచ్చెన్నాయుడు వారి స్థానంలో నిల్చొని ఫోటోను ప్రతిపక్ష పార్టీ సభ్యుల వైపు చూపిస్తూ)

బాగా చూపించండి అచ్చెన్నాయుడు గారు. అందరికి కూడా తెలియాలి.

శ్రీ కె.అచ్చెన్నాయుడు (టెక్కలి): అధ్యక్షా........

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: మైక్ ఇవ్వాల్సిన పనిలేదు. మీ దగ్గర ఉన్న ఫోటో అందరికి చూపిస్తే చాలు. అందరికి ఆ ఫోటో కనిపిస్తే చాలు. ఎందుకంటే, చంద్రబాబు నాయుడు గారిచ్చిన స్టేట్‌మెంట్ ఇది.

శ్రీ కె.అచ్చెన్నాయుడు: అధ్యక్షా.........

మిస్టర్ స్పీకర్: Yes........ అచ్చెన్నాయుడు గారు....

శ్రీ కె.అచ్చెన్నాయుడు: నేను తెలియకుండా మీ మీద ఆరోపణ చేయలేదు. మీ ప్రక్కన ఈయన ఉన్నాడు. ఈయనతో మీకు సంబంధాలున్నాయా అని మేం అనుకోవాలా అని మిమ్మల్ని అడిగాను.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: ఏంది సార్ ఇది?........

MR SPEAKER: Please do not question the Chair. మీరు అచ్చెన్నాయుడు గారి పేరు చెప్పారు కాబట్టి వారు మాట్లాడుతున్నారు.

శ్రీ కె.అచ్చెన్నాయుడు: నేను ఏది vague గా ఇష్టానుసారంగా మాట్లాడటం, మళ్లీ ఎవరైనా చెబితే నేనలాగా అన్నానని చెప్పడం సబబు కాదు. ఒక ప్రతిపక్షపార్టీ నాయకుడిగా మీరు అలా మాట్లాడకూడదు. మీ దగ్గర ప్రూఫ్ ఉంటే మాట్లాడాలి. సబ్జెక్ట్ లేకపోతే సబ్జెక్ట్ లేదని చెప్పాలి. కానీ, నేనన్నదేమిటి? ఇందులో మీ ఫోటో ఉంది. ఆయన చేసిన దౌర్జన్యాలు, దొంగతనాలకు మీ పాత్ర ఉందని మేమనాలా? ఉందని నేను అనలేదు కదా! ఉంటే, అది మీ కర్మ. ఇంక నేనేమి చేస్తాను.

7.00pm

శ్రీ వైఎస్. జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా సంతోషం ఇప్పటికైనా ఒప్పుకున్నారు. చంద్రబాబు నాయుడు గారు ఇచ్చిన స్టేట్‌మెంట్ అధ్యక్షా ఇది చదువుతున్నాను. దూడల రాజేష్.. ఇతను ఉద్రిక్త స్వభావి గతంలో పలు క్రిమినల్ కేసుల్లో ముద్దాయి. విజయవాడ కార్పోరేషన్ ఎన్నికల్లో 9వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేశారు. వైఎస్‌ఆర్ పార్టీ కాదు కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేశారని మీరే చెప్పుకునే పరిస్థితి. అధ్యక్షా నిజంగా ఇంతటి దారుణంగా..

(అధికారపక్ష సభ్యులచే అంతరాయం )

నిజంగా అధ్యక్షా, చంద్రబాబునాయుడు గారు ఎక్కడ నుండి వచ్చారో ఒక్కసారి అడగండి. ఆయన కూడా కాంగ్రెస్ పార్టీ నుండే వచ్చారు. చాలామంది శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ నుండి వచ్చారు. చంద్రబాబు నాయుడు గారు అయితే మొన్నటి ఎన్నికలో 33 మంది కాంగ్రెస్ పార్టీ వాళ్లను పిలుచుకొని అదేపనిగా టిక్కెట్స్ ఇచ్చారు అది కూడా అడగండి. అదే రకంగా అధ్యక్షా విజయవాడలో సెక్స్ రాకెట్ నిర్వహిస్తున్న ఒక ముఠాకు సంబంధించిన విషయం, ఇదేదో సాదాసీదా విషయం అన్నట్లుగా చిత్రీకరించేందుకు, కప్పిపుచ్చేందుకు రాష్ట్ర వ్యాప్తంగా వడ్డీ వ్యాపారస్తుల మీద దాడులు జరుపుతున్నారు. దాడులు చేసి అక్కడ అరెస్ట్ చేశాం, ఇక్కడ అరెస్ట్ చేశామని చెబుతూ, అందులో 40మంది వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీ వాళ్లను అరెస్ట్ చేశాం, అందులో 20 మంది కాంగ్రెస్ పార్టీ వాళ్లను అరెస్ట్ చేశాం, కమ్యునిస్ట్ వాళ్లను అరెస్ట్ చేశాం, లోక్ సత్తా వాళ్లను అరెస్ట్ చేశాం అంటూ రకరకాలుగా చెప్పుకునే కార్యక్రమాలు చేస్తున్నారు. ఇక్కడ విషయం ఏమంటే విజయవాడలో సెక్స్ రాకెట్‌కు సంబంధించి, అధిక వడ్డీలకు ఇవ్వడమే కాకుండా, అన్యాయంగా వాళ్లను మభ్యపెట్టి వాళ్ల పరిస్థితిని వీళ్లు ఆసరాగా తీసుకొని, వాళ్లమీద వత్తిడి తెచ్చి వాళ్లను వీడియో టేప్‌ల ద్వారా పర్మినెంట్‌గా వేశ్య వృత్తిలోకి దింపి ఘాతుకమైన, హేయమైన కార్యక్రమం చేస్తుంటే దానిని ప్రక్కదారి పట్టించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా వడ్డీ వ్యాపారస్తుల మీద దాడులు చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వడ్డీ వ్యాపారస్తులమీద ఏ రకంగా దాడులు చేశారో అదేరకంగా ఈనెల 17వ తేదీన జరిగిన శాసనసభా వ్యవహారాల సమావేశంలో చర్చించిన లిస్ట్‌లో అంబేడ్కర్ గారి విషయం లేకపోయినా కూడా అదేపనిగా అంబేడ్కర్ గారిని

తీసుకొచ్చి ఏరకంగా అంబేడ్కర్ గారిని కూడా రాజకీయాల్లోకి తీసుకొచ్చి ఉపయోగించుకునే కార్యక్రమం చేశారో అందరం చూశాం.

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్ కంక్లూడ్ ..

శ్రీ వైఎస్. జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా ఇంతటి దారుణమైన పరిస్థితి ఈ రాష్ట్రంలో ఎందుకుందంటే ముఖ్యమంత్రి అనే ఆయన ముఖ్యమంత్రిగా సక్రమంగా పరిపాలన చేసే పరిస్థితి ఉంటే ఇంతటి దారుణం ఉండదు అధ్యక్షా. ఎంఆర్ఓగా పనిచేస్తున్న వనజాక్షి గారు ఇసుక మాఫియాను అడ్డుకుంటే వనజాక్షి గారిని ప్రొటెక్ట్ చేయాల్సింది పోయి, వనజాక్షి గారి మీద అక్షింతలు వేసి చింతమనేని ప్రభాకర్ గారిని ఏవిధంగా ప్రొటెక్ట్ చేశారో అందరికీ తెలుసు. ఆ రకమైన ప్రొటెక్షన్ చేయకపోయి ఉంటే, ఈరోజు ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదు. ఇదే రకంగా రిషితేశ్వరి ఘటన జరిగింది. ఆవిద్యార్థిని చనిపోయిన ఘటనలో ప్రిన్సిపల్ బాబురావు గారిపై చంద్రబాబు నాయుడు గారు చర్యలు తీసుకొని ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. అదే విధంగా స్థానికంగా ఇక్కడే ఉన్న ఇదే ఎంఎల్ఏ అడ్డగోలుగా కొల్లేరులో రోడ్డు వేస్తుంటే, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు అడ్డు చెప్పినా కూడా ఫారెస్ట్ డిపార్ట్మెంట్‌ను కాదని రోడ్డు వేస్తుంటే, వాళ్లను తిట్టి రోడ్డు వేస్తుంటే, ఏ కేసూ ఈ ఎంఎల్ఏ మీద పెట్టలేదు. ఆ ఫారెస్ట్ అధికారిని కూడా బహుశా తిట్టి ఉండొచ్చు. కాని, ఆ ఎంఎల్ఏ మీద కేసుపెట్టలేదు. ఇదే ఎంఎల్ఏ అంగన్‌వాడీ మహిళలను అన్యాయంగా నోటికి వచ్చినట్లు మాట్లాడినప్పుడు ఆ అంగన్‌వాడి మహిళలు చివరకు ధర్నాలు చేసే పరిస్థితికి వచ్చింది. చంద్రబాబునాయుడుగారు ఆరోజు ఆ ఎంఎల్ఏ గారిని పిలిచి మందలించి ఉండి ఉంటే ఈరోజు ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదు. అధ్యక్షా చివరకు మొట్టమొదటి కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో...

(అధికారపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

MR.SPEAKER: Chintamaneni Prabhakar, MLA, which you have mentioned.

శ్రీ చింతమనేని ప్రభాకర్ (దెందులూరు): అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు నోటికి అడ్డు అదుపు లేకుండా, సత్యదూరమైన మాటలు, అసత్యాలు చెబుతున్నారు. సత్యమేవ జయతే అని ఎదురుగా బోర్డు పెట్టుకుంటే, ఈయన అసత్యాలు చెబుతున్నారు అధ్యక్షా. ఒక్కొక్కటిగా మాట్లాడమనండి. వనజాక్షి గారిని నేనేమి దుర్భాషలాడలేదు. ఆమె డ్వాక్రా మహిళలతో గొడవ పడుతోంది. డ్వాక్రామహిళకు ఆమెకు జరిగిన సంఘటనలో నన్ను వీళ్ల టీవీ,

వీళ్ల పేపర్ అల్లరిచేశాయి. ఈరోజు అసెంబ్లీలో లేవనెత్తిన అంశం అ సంఘటన జరిగిన తరువాత ఒక అసెంబ్లీ సమావేశం జరిగింది. అప్పుడు ఈయన ఎక్కడ పడుకున్నారు? అప్పుడు ఎందుకు మాట్లాడలేకపోయారు ఈయన? మాట్లాడటానికి ఈయనకు ధైర్యం లేదు. ఈయనకు దమ్ము ధైర్యం ఉంటే రమ్మనండి, ఏ విచారణను అయినా ఎదుర్కునేందుకు నేను సిద్ధమే. నీలాగా 11 దేశద్రోహం కేసుల్లో ఛార్జ్‌షీట్స్ వేయించుకోలేదు. నీతండ్రి, నీతాత, మీ చరిత్ర మొత్తం చూసుకో, కావాలంటే, నీకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉంటే వాస్తవం చెప్పాలి.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం )

కొల్లేరులో రోడ్డు వేశానని అంటున్నారు. మీరు చూశారా? కనిపించిందా? మీరు చూశారా? మీ పత్రిక రాసింది. కంప్లైంట్ ఇచ్చారంటున్నారు. కంప్లైంట్ ఇస్తే, చట్టప్రకారం చర్య తీసుకుంటారు. మీరు అసత్యాల్ని లేవనెత్తుతున్నారు. మీరు అంగన్ వాడీ వర్కర్ల గురించి అసత్యాలు చెబుతున్నారు. నేను అంగన్‌వాడి వర్కర్లను తీసుకొచ్చి వారి సమస్యలపై ముఖ్యమంత్రి గారికి దరఖాస్తు ఇప్పించాను. ఈయన పేపర్, టీవీ నిజ నిర్ధారణా కమిటి కాదు. ఈయనకు ధైర్యం, ఉంటే, నాదగ్గర తప్పు ఉంటే రుజువు చేయాలి తప్ప అవాస్తవాలు చెప్పకూడదు. ఈరోజు ఈయనకు ఇచ్చిన సభా సమయం కేవలం కాల్‌మనీ గురించి చర్చ కోసం పెట్టారు. ఈయన నా చరిత్ర గురించి మాట్లాడుతున్నారు. ఈయన తాత ఒక గని యజమాని దగ్గర గని లీజుకు తీసుకొని యజమానిపై హత్యాయత్నం చేసినటువంటి చరిత్ర వీళ్లది. వీళ్ల నాయనది ఏ చరిత్ర? ... ఈయనది ఏచరిత్ర?...

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః ఓకే.. ప్లీజ్..

శ్రీ వైఎస్. జగన్మోహన్ రెడ్డి ః అధ్యక్షా, మా కర్మ ఏంటంటే, ఇలాంటి వాళ్లను మందలించకనే ఈ వ్యవస్థ ఇలా ఉంది.

(అంతరాయం)

మొట్టమొదటి కలెక్టర్ల కాన్ఫిరెన్స్‌లో చంద్రబాబు నాయుడు గారు అన్న మాటలు అధ్యక్షా, టైమ్స్ పత్రికల్లో వచ్చిన మాటలు అధ్యక్షా. You will not come to our rescue, once we loose power.. No Official will be around,. It is our Party workers, who will stay with us, says Naidu.

MR.SPEAKER: Leader of the House.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : ఈ సభలో వైఎస్ఆర్ కాంగ్రెస్, బీజేపి, తెలుగుదేశం మూడు పార్టీలు ఉన్నాయి. నేను స్పష్టంగా చెబితే ఏం మాట్లాడుతున్నారు అధ్యక్షా? ఒక్క ఎవిడెన్స్.. ఈయొక్క కాల్‌మని అనేది ఇప్పటిది కాదు 9 జూన్ 2013న కూడా కాల్ నాగులడొంక అంటూ అన్ని పత్రికల్లో వచ్చింది. శీర్షికలుగా వారం, పది రోజులపాటు వరుసగా కథనాలు వచ్చాయి. కొన్ని అరెస్ట్‌లు కూడా జరిగాయి. నేను చెప్పాను ఏడుగురులో ముగ్గురు మీ పార్టీలో పనిచేశారు అని చెప్పాం. మిగిలిన వాళ్ల పేర్లు చెప్పాం. ఏ చట్టం ప్రకారం కేసు నమోదు అయ్యాయో చెప్పాం. వారు చేస్తున్న గెస్ట్‌హౌస్ ఆరోపణలపై, రుజువు చేయాల్సిందిగా సవాల్ చేస్తే సమాధానం లేదు. మరో సభ్యునిపై ఆరోపణ చేశారు, వారు కూడా రుజువు చేస్తే తాను రాజీనామా చేస్తానంటే అందుకు సమాధానం లేదు. ఎప్పుడో జరిగిన సంఘటనలపై మాట్లాడటం సమంజసం కాదు.

**7.10pm**

ఇది కావాలని చెప్పి, సమస్యను డైల్యూట్ చేయడంకోసం లేకుంటే డైవర్ట్ చేయడం కోసం వీళ్లు ప్రయత్నం చేస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. ఇప్పటికైనా సరే, మీ దగ్గర సమాచారం ఉంటే మాకివ్వండి. పేపర్లు చదువుతున్నారు. నేను అది కూడా అడుగుతున్నాను. ఆ పేపర్ల వాళ్ల దగ్గర సమాచారం ఉంటే ఇవ్వండి. టీవీలలో కూడా వేశారు. వాళ్లకి కూడా నోటీసులు పంపియ్యమన్నాను. వాళ్లు కూడా సమాచారం ఇస్తే దానిపైన కూడా యాక్ట్ చేస్తాం. ఒకవేళ పేపర్ వాళ్లు సమాచారం పంపియ్యకపోతే ఇష్టానుసారంగా రాయడం కరెక్ట్ కాదు. జరిగింది ఒకే ఒక కేసు. ఒకతను డబ్బులిచ్చి, కావాలని చెప్పి మా హజ్బెండ్ లేనప్పుడు నామీద హత్యా ప్రయత్నం చేశాడని, మిగిలిన వారు లైంగిక వేధింపులు చేస్తున్నారని ఒకే మహిళ ఫిర్యాదు ఇచ్చింది. (ప్రతిపక్షాన్ని ఉద్దేశించి) మీ పరిస్థితి చూస్తుంటే విజయవాడలోనే మొత్తం జరిగిపోయిందని చెబుతున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. ఒక ప్రదేశం గురించి చులకనగా మాట్లాడటం, రాష్ట్రాన్ని చులకన చేయడం, అమరావతిని డ్యామేజ్ చేయాలనే ప్రయత్నం మీరు చేస్తున్నారు, కొత్త రాజధానికి చెడ్డ పేరు తేవాలని మీరు ప్రయత్నం చేస్తున్నారు.

నేను అడిగేది ఒక్కటే. మీ దగ్గర సాక్ష్యాధారాలుంటే ఇవ్వండి. డెఫినిట్‌గా 100 శాతం మీరు ఊహించనిదానికంటే ఎక్కువ యాక్షన్ తీసుకుంటాను. డిమాన్‌స్ట్రేట్‌గా యాక్షన్ తీసుకుంటాను. వాళ్లు ఎవరైనా కావొచ్చు. మీ పార్టీ, ఇంకో పార్టీ, ఏ పార్టీ అయినా నేను పట్టించుకోను. చివరకు మా పార్టీ అయినా పట్టించుకోను. అలాంటివి చెప్పమంటే, ఏంటి

అధ్యక్షా ఇది? డొంకతిరుగుడుగా చెబుతూనే ఉండడమేంటి? (ప్రతిపక్షనాయకుని ఉద్దేశించి) నీకు అనుభవం లేకపోతే నేర్చుకోవాలి. ఎవరు అధ్యక్షా వీళ్లు? ఎయిర్‌పోర్టులో... ఎయిర్‌పోర్ట్ మేనేజర్లు.... అవన్నీ నేనిప్పుడు మాట్లాడను గానీ, మళ్లీ మాట్లాడతాను. నేను డైవర్ట్ చేయదలుచుకోలేదు. కానీ, ఇప్పటికైనా సరే సాక్ష్యాలుంటే ఇవ్వమనండి. మీకు సమాధానం చెప్పాం. తప్పకుండా యాక్షన్ తీసుకుంటాం. సబ్జెక్ట్ క్లోజ్ చేయండి అధ్యక్షా. అది పద్ధతి గానీ, మూడున్నర గంటలు. ప్రతిపక్ష సభ్యులు టైం కావాలని అన్నారు. టైం దేనికి అధ్యక్షా? వాస్తవాలు ఇవ్వాలి. ఒక్క evidence ఇచ్చారా? పేపర్ల వాళ్లకి, టీవీల వాళ్లకి కూడా తప్పకుండా నోటీసులిస్తాం. సమాచారమిస్తే I will be very happy. అది కూడా ఆధారం చేసుకుని యాక్షన్ తీసుకుంటాం. సమాధానం ఇవ్వలేకపోతే వాళ్లు కూడా ఇష్టప్రకారం రాయడానికి వీల్లేదు. ఆ విషయం కూడా గుర్తు పెట్టుకోవలసిన అవసరముంది. ఏ మీడియా వాళ్లయితే ఉన్నారో అందరికీ బాధ్యత ఉండాలి. ఏదో బాధ్యత లేకుండా డ్యామేజ్ చేసేవిధంగా చేయడం కరెక్ట్ కాదు. ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛ ఉంది. అదేమాదిరి వాస్తవాలు రాయడానికి స్వేచ్ఛ ఉంది తప్ప గాసిప్ లేదా ఏదిబడితే అది రాసేసి డ్యామేజ్ చేయడం మంచిది కాదు. ఇప్పటికైనా మీరు సహకరించాలి. ఇంకా చాలా ప్రోగ్రామ్స్ ఉన్నాయి. ఈరోజున నేను పెట్టుకున్న ప్రోగ్రామ్స్ అన్నీ రద్దు చేసుకున్నాను. కానీ పట్టుదలగా, రేపు బయటకు పోతున్నాం కాబట్టి అవన్నీ వాయిదా వేసుకొని నేను కూర్చున్నానంటే ఈ సమస్యపైన ఏమైనా సమాచారం చెబుతారేమో చూద్దామనుకుంటే ఏ సమాచారం లేకుండా డొంక తిరుగుడు సమాధానంతో మాట్లాడుతున్నారు, ఇది కరెక్ట్ కాదు.

MR. SPEAKER: O.K., Please conclude Jaganmohan Reddy garu.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిః అధ్యక్షా, ఇక్కడ చంద్రబాబునాయుడిగారి మాటలు వింటుంటే నిజంగా నాకు ఆశ్చర్యంగా ఉంది. సాక్ష్యాధారాలు పూర్తిగా ప్రవేశపెడితే కూడా, సాక్షాత్తూ ఎమ్మెల్యేతోపాటు విదేశీ పర్యటనలో ఉన్న వ్యక్తి ... (మైక్ కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్ః జగన్మోహన్‌రెడ్డి గారూ రిపిటీషన్ ఆపేయండి ప్లీజ్.. The issue is serious.. మీకు సమాచారం ఉన్నా, నేరాల గురించి గానీ, నేరగాళ్ల గురించి గానీ మీరు చెప్పండి. అలాంటివి జరగకుండా ఏ శిక్ష వేయాలో చెప్పండి, సూచనలు ఇవ్వండి. అంతేగానీ, there is no use of beating around the bush. Please conclude..

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిః అధ్యక్షా, ఎందుకు అధ్యక్షా అంత తొందర? ఏమి అధ్యక్షా? ఎందుకు అధ్యక్షా అంత తొందర? వాళ్లు అంతసేపు మాట్లాడొచ్చు..

మిస్టర్ స్పీకర్: మీరూ మాట్లాడండి. పూర్తి చేయండి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి: సబ్జెక్ట్ మీద అరగంట సేపు వినడానికే వీళ్లకు ఓపిక లేదు.

మిస్టర్ స్పీకర్: మీది అయిపోతుంది అయిపోతుందని చెప్పి కంక్లూడ్ చేస్తామని చెబుతున్నారు. ఇక కంక్లూడ్ చేయండి. మీరు దయచేసి కంక్లూడ్ చేయండి. Yes. Conclude చేయాలి. Please conclude..

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి: కంక్లూడ్ చేసే టైంలో కంక్లూడ్ చేస్తాం. మేం మాట్లాడేది ఏంటి అధ్యక్షా? వాస్తవాలను మాట్లాడుతున్నాం.

MR. SPEAKER: Please conclude.. You have got only 2 or 3 minutes time. Please...

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి: అధ్యక్షా, చంద్రబాబునాయుడుగారు మాట్లాడుతూ సాక్ష్యాలు లేవని అంటారు. నాకు నిజంగా ఆశ్చర్యంగా ఉంది. సాక్ష్యాలు ఇన్నిన్ని చూపించినా కూడా చంద్రబాబునాయుడుగారికి సాక్ష్యాల కింద కనపడలేదు. ఎమ్మెల్యేతోపాటు నిందితుడు విదేశీ పర్యటనలో ఉంటాడు. ఎమ్మెల్యే తిరిగొస్తాడు గానీ విదేశీ పర్యటనలో ఉన్న నిందితుడు అక్కడే ఉండిపోతాడు. అది సాక్ష్యం కింద కనిపించదు. అధ్యక్షా, డైరెక్ట్‌గా ఎమ్మెల్సీ వాళ్ల బ్రదర్, కేసులో నిందితుడిగా ఉంటాడు. కానీ ఎమ్మెల్సీ దాంట్లో ఉన్నాడనే దానికి మాత్రం కనీసం విచారణ కూడా చేసే కార్యక్రమం జరగదు.

మిస్టర్ స్పీకర్: మీరు చెప్పారు. ఇందాక చెప్పారు. ఎస్..

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి: అధ్యక్షా, చంద్రబాబునాయుడిగారితో ఫొటో తీసుకున్న వ్యక్తి ఆ తర్వాత ఇంటెలిజెన్స్ డి.జి.తో కూడా కలిసి సంభాషణ చేస్తున్నట్టుగా evidence చూపిస్తే, ఆ evidence, evidence కింద కనిపించదు అధ్యక్షా. అవన్నీ evidence కింద కనిపించవు. ఏమాత్రం evidence కింద కనిపించవు. చివరకు విజయవాడలో పోలీసు కమీషనర్‌ను వీళ్లు ఒత్తిడి చేసి, చివరకు పోలీసు కమీషనర్‌ను ఏదో వీళ్లు గట్టిగా నిలబెట్టుకున్నట్టుగా మళ్లీ ప్రచారం. నాకు నిజంగా ఆశ్చర్యంగా ఉంది. అసలు వీళ్లు చెప్పే మాటలు వింటుంటే వీళ్ల ఒత్తిడికే చివరికి ఆయన ఉండిపోయారా లేక వేరే కథ ఏదైనా ఉందా అనేది నాకైతే నిజంగా అర్థం గాని విషయం.

అధ్యక్షా, అదే రకంగా, ఇవాళ ఇంతటి దారుణమైన పరిస్థితిలో విజయవాడ సంఘటన జరుగుతూ ఉంటే, (కొన్ని ఫొటోలను సభకు చూపిస్తూ) మహిళల మీద వీళ్లు చూపించే ప్రేమ, మహిళలకు సంబంధించి వీళ్లిచ్చే రక్షణ, మహిళల మీద వీళ్లకున్న ప్రేమ, ఆప్యాయత ఎలా ఉందంటే ఇలా మహిళలను ఇష్టమొచ్చినట్లు కొడతారు.. వాళ్లు న్యాయంగా అడిగే డిమాండ్లు ఏవైతే ఉన్నాయో, సెప్టెంబరు 1వ తేదీకి ఇస్తామని వీళ్లే చెప్పారు. అదే సెప్టెంబరు 1వ తేదీకి వీళ్లే ఇస్తామని చెప్పిన వాళ్లు, ఇవాళ సెప్టెంబరు 1వ తేదీన ఇస్తామన్న మాట పోయింది, మళ్లీ ఏప్రిల్‌కు వెళ్లిపోయింది. ఇస్తారో ఇవ్వరో తెలియదు. దారుణంగా కొట్టడం మాత్రం జరుగుతోంది.  వనజాక్షిని కొడతారు, రిషితేశ్వరిని చంపేస్తారు. (కొన్ని ఫొటోలను సభకు చూపిస్తూ) అంగన్‌వాడీ మహిళలను ఈ మాదిరిగా పోలీసులు ఈడ్చుకొంటూ వెళ్లి, స్టేషన్లలో పెడతారు. ఇవన్నీ ఇక్కడే జరుగుతున్నాయి.

MR. SPEAKER: Please conclude.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిః కళ్ల ఎదుటనే ఆడవాళ్లను వంచించి సెక్స్ రాకెట్లలో భాగం చేస్తారు. ఇవన్నీ ఇక్కడే జరుగుతాయి. భాగం పంచుకున్న వ్యక్తులు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు అయినట్లయితే ఎవరిమీదా ఎటువంటి కేసులూ ఉండవు. చంద్రబాబు నాయుడుగారి బ్లెస్సింగ్స్‌తో ఇవన్నీ జరుగుతూ ఉంటే, చివరకు చంద్రబాబునాయుడుగారే దీనిమీద ఎంక్వయిరీ చేసే అన్యాయమైన పరిస్థితిలో ఇవాళ మన వ్యవస్థ ఉంది. అధ్యక్షా, న్యాయం జరగాలంటే సిట్టింగ్ జడ్జి చేత దీనిమీద ఎంక్వయిరీ చేస్తే న్యాయం జరుగుతుంది. కానీ ఇవాళ చంద్రబాబునాయుడుగారు సిట్టింగ్ జడ్జి గురించి మాట్లాడరు. రిటైర్డ్ జడ్జిల గురించి మాత్రమే మాట్లాడతారు. కారణాలేంటి అనేవి చంద్రబాబునాయుడుగారికి బాగా తెలుసు. ఏదైనా తొక్కేసేయాలి. ఇటువంటి అన్యాయమైన పాలన జరుగుతోంది.

(ఈ సందర్భంలో బి.జె.పి. సభ్యులు శ్రీ పి. విష్ణుకుమార్ రాజు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు.)

MR. SPEAKER:  Now, the House is adjourned to meet again at 9.00am tomorrow.

**(The House then adjourned at 7.17 PM to meet again at 9.00 a.m. on Saturday, the 19th December, 2015)**